


విప్రోషిత

చిత్రకారుఁడు: కె. అచ్యుతన్‌గారు, మదరాసు.



చెన్నపట్టణము, ఏప్రిల్ ౧౯౩౭

సంపుటము ౧ ఆంగీరస సంవత్సరము చైత్రమాసము సంఖ్య ౪

మా కవిత

కవిరాజహంస, బాలాంత్రపు వేంకటరాయకవిగారు

శ్రీవారికిఁ గాళిందీ - శ్రీవారికి విష్ణుపదకుశేశయనిలయ
శ్రీవారి కరఁగి ముక్కవి-తావారికిఁ గూర్తు విమలతావిస్ఫూర్తిన్.

వాల్మీకి భాస్కరాహ్వాయగాయకులచేత మ్రోఁగించె నేదేవి ముక్తివీణ
వ్యాసవాఖ్యానసవదవదాన్యులచేతఁ బూరించె నేదేవి భుక్తిపాత్ర
బాదరాయణ పోత భద్రనాదికులచేఁ బట్టించె నేదేవి భక్తినౌక
బాణసూర్యప్రతిభాచిత్రకరులచే రచియించె నేదేవి రక్తివల్లి
ఆదికవులకు మున్నె తా నవతరించి - జ్ఞానదానవిజ్ఞానప్రదాన యగుచు
నిత్యసంకీర్తనంబుల నేఁడు నాఁడుఁ - దనరు నాదేవి మా కవితాకుమారి.

చనవిచ్చి పలికెనా చదువుసోమరులైన భారతీకాంతులై తీరవలయు
మనసిచ్చి మసలెనా పునుకమేపరులైన స్థిరమంగళాంగులై తీరవలయు

కనువిచ్చిచూచెనా కడుపుఁగాఁపరులైన శ్రీరమారమణులై తిరవలయు
తనువిచ్చితనిపెనా తబిసితక్కరులైన స్వారాజ్యవిభవులై తిరవలయు
తనకువాయిల్లె మేయిల్లె యనఁగనేల? - తనకు శివమిల్లె ఉవమిల్లె యనఁగనేల?
తెలిసిజగమిల్లెయని చెప్పితీఁవలయు - శ్రీకుమారియె మా కవితాకుమారి.

గండపెండెరమన్న ఘనతసేయదుగాని కవిచంద్రుఁడే వంశకర్తయనును
వందిమాగధులన్న వంకసేయదుగాని సత్యపాలుఁడె మతాచార్యుఁడనును
రణకిణాంకములన్న గణనసేయదుగాని శౌర్యధుర్యుఁడె కులస్వామియనును
దానకంకణమన్నఁ దలఁపుసేయదుగాని త్యాగమూర్తియె సహాధ్యాయియనును
సాధుమణియన్న మెచ్చుకోఁ జనదుగాని - ధర్మరతుఁడే తనదైవమనును
ప్రకృతిపురుష స్వభావతత్త్వములుగన్న - భావమణిపేటి మా కవితావధూటి.

ఎండమావుల నీటు లెత్తనేర్చుటకాదు హృదయేశ్వరున కర్ఘ్యమీయనేర్చు
ఆకాశకుసుమంబు లందనేర్చుటకాదు జీవితేశ్వరుపూజ సేయనేర్చు
నిండువెన్నెలవల్వ నేయనేర్చుటకాదు చిత్తేశుమేనఁ గైసేయనేర్చు
గాలిలో మేడలఁ గట్టనేర్చుటకాదు ప్రాణేశుకొల్వుఁ గూర్పంగనేర్చు
శూన్యమున వంకమెన్న నేర్చుటయెకాదు - విశ్వవిభునందు నిల్పి సేవింపనేర్చు
నేర్చునేర్పునఁ బ్రకృతి మన్నించుబోటి - తలఁపుఁ బువ్వుఁదేటి మా కవితావధూటి.

నునుసోగతీగల నొక్కిమీటఁగలేదు జీవంబదేటికే చేతరించు?
పవడంపుఁజివురుల బారుమెట్టఁగలేదు ప్రాణంబదేటికే పట్టుదప్పె?
విరిపూవుగుత్తుల విరియఁజిమ్మఁగలేదు భావంబదేటికే పరువులెత్తు?
కపురంపుఁబలుకులఁ గలయఁగ్రుమ్మఁగలేదు హృదయంబదేటికే కదలఁబారు?
పలుకవిదియేమి ప్రకృతి? — నేఁ బలుకకున్నఁ - బలుకరింతువె? పరమేశ? — భ్రాంతి? — కాక!
పలుకుమని నవ్వె పరమేశు ప్రకృతిలీల - మాకవిత పాడుచున్నది మాపురేపు. —

ఆంధ్రకవిత్వచరిత్రము

భోగరాజు నారాయణమూర్తిగారు

(నాల్గవ భాగము)

ప్రాబన్ధ్యయుగము

(వెనుకటి సంచిక తరువాయి)

గాంగరాజులభాష

“తెలుగునకును, కళింగమునకును, ఎట్టి సంబంధము లేదు. క్రీ. పూ. ౭ వ శతాబ్దమునుండియు, తత్పూర్వమునుండియు అనగా వేదసూత్రకాలమునుండియు అంగవంగదేశములమార్గమున కళింగము కొట్టకొనదైనను ఆర్యావర్తమునకు జెందిన దేశము. ప్రాచీనార్యవాఙ్మయమున అంగవంగకళింగములందు ముఖ్యముగా వంగకళింగములు నిరసనభావముతో పేర్కొనబడియుండుట సత్యము. దానికి కారణమా దేశముల నప్పుడు పూర్తిగా నార్యులు స్థాన మాక్రమించకపోవుటయే. హిందూదేశమున నార్యదేశమనియు ద్రావిడదేశమనియు జాతీయవిభాగము లేదు. ద్రావిడదేశమునకు సమముగా నార్యావర్తమును ద్రావిడరక్తపూరితమే. కాని విద్యాభాషాసాంప్రదాయవిషయములనే యార్యద్రావిడభేదము కలుగుచున్నది. ఈరీతిని గమనించగా ఆర్యులును కాళింగులును వేర్వేరుజాతులకు చెందినవారు. ఆర్యసాంప్రదాయము కళింగదేశపు దక్షిణసరిహద్దువరకును జయముగాంచి, దక్షిణదేశమున ద్రావిడవిద్యయు భాషయు బలిష్ఠములును, జీవకళోద్భాసితములు నగుటచేత, మొక్కవోయి యేమార్పును కలిగించలేకపోయినవి. ఇప్పటికిని ఆంధ్రకళింగముల విభాగము, ఆంధ్రద్రావిడభాషలుకలియు దేశమే అయియున్నది. మనకు తెలిసినంతవరకు ఆంధ్రులు విద్యావిషయములందును చరిత్రయందును కళింగులకన్న నెక్కుడు ఘనతగాంచినారు. అనేకశతాబ్దముల వారి రాజులు చక్రవర్తి పదవిని పొందిరి. పురాణములందు ఆంధ్రరాజులు భారతవర్షములోని క్షత్రియవంశపురాజులుగా పరిగణింపబడిరి. మహాభారతములో నొకచోట ఆంధ్రదేశ మార్యావర్తదేశములలో నొక్కటిగ లెక్కింపబడినది. కాని యెన్నిచూచినను నాంధ్రవిద్యయు, నాంధ్రభాషయు ద్రావిడములుగా నిలిచినవనియే చెప్పవలెను. వారియూహలకు తోచినరీతిని నాంధ్రమునకును కళింగమునకును సంబంధము కల్పింపనెంచుట చరిత్రశోధకుల కుతగనిపని...”*

ఇదియొక యూహ. కళింగమున దెనుఁగుండెననియు, గాంగరాజులు తెలుఁగువారై యుండురనియు మఱియొక యూహ కూడఁ గలదు. శాసనములయందలి లిపినిబట్టియు,

* కళింగదేశచరిత్రము, పే. ౨౭౬.

గ్రామనామములనుబట్టియు నైదారు శతాబ్దములయందును, దత్పూర్వమునందును గళింగమునఁ దెలుఁగుండవచ్చునని పరిశోధకు లూహించుచున్నారు. ఈయూహ యెంత వఱకు నిలువఁగలదో చూతము. గంజాం మండలమున "కౌటూరక"మను నొక గ్రామముండెను. ఈగ్రామనామము ౫-వ శతాబ్దమునకుఁ బూర్వము సముద్రగుప్తుని శాసనమునందుఁ బేర్కొనఁబడినది.—

"కౌసలకమహేంద్ర మహాకాంతారకవ్యాఘ్రరాజ, కౌరాళకమణ్టరాజ పైష్టపురకమహేంద్రగిరి కౌటూరక, స్వామిదత్తైరణ్డపల్లకదమనకాఞ్చేయక విష్ణుగోప......"

ఇందుఁ బేర్కొనఁబడిన రాజులెల్లరు సముద్రగుప్తునిచే జయింపఁబడినవారు. వీరిలో 'కౌటూరక' స్వామిదత్తుఁ డొకఁడు. ఈశాసనమును శోధించిన పరిశోధకులు కౌటూరకమనఁగా "కొత్తూరు" అని వ్రాయుచున్నారు. ఈకొత్తూరు (కొత్త+ఊరు) పదము కేవలము తెనుఁగుగ్రామనామమే. అందుచే కౌటూరకముగాక కొత్తూరేయైనయెడల సముద్రగుప్తుని కాలమందును, దత్పూర్వమునందును గళింగమునఁ దెలుఁగుండెననుకొనుటకు సందియము లేదు. కాని కౌటూరకము కొత్తూరెట్లగునో యను విషయము మాత్రమే భాషాతత్త్వవేత్త లూహింపఁదగినది. కౌటూరక ప్రకృతినామమునకు కొత్తూరు తద్భవరూపమని శాసనపరిశోధకుల యభిప్రాయము కావలయు. సంస్కృతభాషాజన్యవైకృతముల మర్యాద ననుసరించి కౌటూరకము కొత్తూరుగా మారఁగూడదు. 'కొడూర' మని కాని, 'కోడూర' మని కాని, 'కోడూరు' అని కాని తద్భవరూపము లేర్పడవలయును. సంస్కృత పద 'ట' వర్ణము తద్భవరూపమున 'డ' వర్ణమగుట వ్యాకరణమర్యాద. అటవి = అడవి; వాటిక=వాడ; ధాటి = దాడి; చేటి = చేడె; ఘోటిక = గోడిగ; ఇట్లే వందలకొలఁది వైకృతము లేర్పడుచున్నవి. ఇంతేగాక ప్రకృతి పదమైన కౌటూరకము వ్యస్తపదము. వైకృతమైన 'కొత్తూరు' సమాసపదము. మఱియు, కౌటూరకము 'కోటూర' పదమునకుఁ దద్ధిత రూపముగాఁ గానవచ్చుచున్నది. ప్రకృతిపదము కోటూరమే యైనయెడల వైకృతము 'కోడూరు' కావలసియున్నది. గంజాంమండలములో నీకోడూరుగ్రామములు రెండున్నవి. కావున సముద్రగుప్తుఁడు జయించిన స్వామిదత్తుని రాజధాని కోడూరేగాని కొత్తూరు కానేరదు. 'మంజూష' 'మందసా' యైనట్లే కోటూరకము కాలక్రమమునఁ గోడూరుగా మాఱియుండును. గంజాంమండలమున నిపుడు 'జిర్జింగి' యని వ్యవహరింపఁబడుచుండిన గ్రామ మొకశాసనమునందు 'జిజ్జికా' యని పేర్కొనఁబడినది. ఇట్టి మంజూషా జిజ్జికా కోటూరకాదిక గ్రామనామములు ప్రాచీనకాలమునాటి ప్రకృతిరూపము లనియు, వానికిఁ గాలక్రమమున మందసా జిర్జింగి కొడూరు నను వైకృతరూపము లేర్పడె ననియు నూహింపవలయునే

కాని, నేఁటి వైకృత ములనుబట్టి ప్రాచీనకాల భాషానిర్ణయమునకుఁ గడంగుట సాహస మైన పని.

గాంగరాజులు తెనుఁగువారై యుందురని యూహించువారి కాధారముగా, "తిరిలింగ ము", "కందలివాడ" అను రెండుగ్రామనామ ములు గాంగశాసనములయందుఁ గానవచ్చు చున్నవి. తిరిలింగపదమున్న శాసనములో, "వ్రాతలో వర్ణక్రమభేదములు కొన్నియున్న" వని పరిశోధకులు వ్రాయుచుండుటచే, 'త్రిలిం గ' మనుపేరు శాసనమువ్రాఁతలో "తిరిలింగ" ముగాఁ గానవచ్చుచున్న దేమో యని సంశ యము కలుగుచున్నది. రెండవదియగు 'కం దలివాడ' యనుపేరు తెనుఁగుమాటయే గాని మఱియొకభాషలోనిపదము కాఁగూడదు. ఇం తకు నీరెండుమాటలును గల గాంగశాసన ములు ౭-వ శతాబ్దమునకు ముందున్నవిగాక తరువాతి వగుటచే నైదారుశతాబ్దములలో నీ మాత్రపు తెనుఁగుపోలికలుగూడఁ గళింగమున లేవనియే చెప్పవచ్చును.

తెలుగన్నడలిపి

క్రీ. శ. ౫౩౨-వ సం. ప్రాంతమువాఁ డైన గాంగరాజగు మహారాజేంద్రవర్మ యొక్కయు, మఱికొందఱు రాజులయొక్కయు శాసనములయందలి లిపి, తెలుగన్నడలిపి యగుటచే, "వీరిని తెలుగురాజులుగా నెంచ వలెను. వీరిదేశమునందలి ప్రజలును తెలుగు భాషకు జెందిన కళింగాంధ్రులే కాని వేరు కాదు. కటకమునకు రాజధానినిమార్చి ఓఢ్ర దేశీయులపై రాజ్యమేలు సందర్భమున ఓఢ్ర భాషను నేర్చినను తెలుగుభాషను కూడ పోషించుచున్నట్లు శ్రీకూర్మమునను ముఖలిం గమునను గల వీరి తెలుగుశాసనములే సాక్ష్య ములు"*. అని కళింగదేశచరిత్రము చెప్పు చున్నది. ఈతెలుగన్నడలిపి జైనమతబోధ కుల మూలమునఁ గర్ణాటమునుండి కళింగ మునఁ బ్రవేశించినదే కాని గాంగరాజుల శాసనరచనాసంప్రదాయ లిపియై యుండదు. ఇది వారి సంప్రదాయమే యైయుండినయెడల గాంగరాజులెల్లరుఁ దమశాసనములను దెలు గన్నడలిపియందే వ్రాసికొనియుందురు. కాని వీరిశాసనము లనేకములు ప్రాచీననాగరిలిపి యందుఁగూడ వ్రాయఁబడినవి. శాసనలేఖకున కభ్యాసమైన లిపినిబట్టి, తెలుగన్నడలిపియందో, ప్రాచీన నాగరిలిపియందో యీ రాజుల శాసనములు వ్రాయఁబడుచుండెనే కాని వీరి భాషనుబట్టికాని, సంప్రదాయమును బట్టికాని కాదు. వీరి శాసనములన్నియు సంస్కృత భాషయందే వ్రాయఁబడుటచేత నీరాజుల మాతృభాషయేదియో తెలియదు. తెలిసి కొనుట కాధారములు లేశమును లేవు.

గాంగరాజగు నింద్రవర్మ జిజ్జికాశాసనము వ్రాసిన లేఖకునిపేరు "దేవసింఘదేవు". పేరునుబట్టి యీలేఖకుఁడు ఓఢ్రుఁడు కావల యును. దేవసింఘదేవు, విక్రమదేవు, నారా

* కళింగదేశ చరిత్రము, పే. ౪౭౭.

యణదేవు, కృష్ణమణిచంద్రదేవు మున్నగు నిట్టినామము లోఢ్రులకు, నోఢ్రరాజులకు వర్తించునేకాని తెలుఁగువారి కెన్నఁడును జెందినవికావు. కావున నీ శాసన లేఖకుఁ డోఢ్రుఁడనక తప్పదు. ఈతఁడు తన దేశము నకుఁగాని, భాషకుఁగాని సంబంధింపని తెలుగన్నడలిపియందు శాసనమును వ్రాసెను. ఓఢ్రభాషయు, లిపియుఁ గ్రీస్తుపూర్వమునుం డియుఁ దమకుఁ గలవని యుత్కళపండితులు వ్రాసికొనుచున్నారు. అయిదాఱు శతాబ్దముల యందలి కళింగము జైనమతస్థులైన ప్రజలచే నధికభాగము నిండియుండినకారణమున మణి సింఘుదేవు శాసనములు వ్రాయుటకుఁ దెను గన్నడలిపి నేర్చుకొనెననుటకు సందియము లేదు. శాసనములు ప్రజలకొఱకే గావున శాసన లిపియుఁ బ్రజాబాహుళ్యమునకుఁ దెలిసినది గానే యుండవలయును గావున నీతెలుగన్నడ లిపి నాఁటి కళింగము జైనమత ప్రజాక్రాంత మనియే రుజువుచేయును గాని గాంగరాజులు తెలుఁగువారని కాదు. వారు తెలుఁగురాజు లైనయెడఁ, గళింగప్రజలుఁగూడ నాంధ్రులైన యెడ గాంగరాజులు తమశాసనము లాంధ్ర భాషయందే వ్రాయించికొనియుందురు. ఒక్క సంస్కృతమునఁదప్ప మఱియొకభాషలో వారు శాసనములు వ్రాయింపలేదు. సర్వకాలముల యందు, సర్వదేశములయందు సర్వసామాన్య మగు నొక్క సంస్కృతమునకు మాత్రమే యిట్టి జాతి మతభేదము లేదు. అందుచేతనే ప్రాచీనకాలమునందలి రాజులు దఱుచుగాఁ దమశాసనములను సంస్కృతభాషయందే వ్రాసికొనుచుండిరి. ఈభాష యాద్యంతరహితమై సర్వవ్యాప్తిగాంచిన పరబ్రహ్మమువంటిది.

ఇంక శ్రీకూర్మముఖలింగాదిప్రదేశముల యందలి గాంగరాజుల తెలుఁగుశాసనములను బట్టికూడ నీపూర్వగాంగులు తెలుఁగువారే యని చెప్పుట కవాంతరములు కలుగుచున్నవి. గాంగరాజులవని చెప్పఁబడుచున్న తెలుఁగు శాసనములు పదునొకండవశతాబ్దమునుండియు వ్రాయఁబడినవే కాని తత్పూర్వలిఖితములు గానరావు. ఈతెలుఁగుశాసనములకు సంబంధించిన రాజులు పూర్వగాంగులో, గాంగవాడి రాజ్యమునుండి వచ్చిన దక్షిణగంగులో నిర్ణయింపవలసియున్నది. మఱియుఁ బదునొకండవ శతాబ్దాంతమునాఁటి యాంధ్రదేశము, ౫-౬ శతాబ్దములయందలి యాంధ్రదేశము వంటిది గాదు. ౭-వ శతాబ్దములో హూను త్సాంగువర్ణించిన తక్కువ జనసంఖ్యతోఁ గాక పట్టణము లత్యధికప్రజాబాహుళ్యముతో నొప్పుచుండెను. రాజరాజుమూలమున నాంధ్ర భాష సకలప్రజాభిమానము నొందఁగలిగినది. గ్రామములయందు మతాందోళనముగూడ శాంతించినది. ఈకాలమున నొక్క గాంగ రాజులేగాక చాళుక్యులు, చోళులు, పల్లవులు మున్నగు రాజులెల్లరునుగూడఁ దెలుఁగున శాసనములు వ్రాయింపనారంభించిరి. ఆయా రాజుల తెలుఁగుశాసనములు పండ్రెండవ శతాబ్దమునుండియుఁ గానవచ్చుచున్నవి. శాసనములు ప్రజలకొఱకే కావున నాకాల

మునాటికిఁ దెలుఁగుమాటాడిన ప్రజలకొఱకుఁ దెలుఁగుదేశమునఁ దెలుఁగుననే శాసనములు వ్రాయు నాచారము ప్రబలినదని యూహింపవలయునే కాని, యీ తెలుఁగుశాసనములు వ్రాయించిన పల్లవులు, చోడులు, గాంగులు మున్నగు రాజు లాంధ్రు లనియు, నాంధ్రభాషోద్ధారకు లనియుఁ జెప్పుట చారిత్రకసత్యమునకు భంగమనియే నామనవి. ఇ ట్లెన్నివిధముల నాలోచించినను గళింగ మేలిన గాంగరాజులు తెలుఁగువా రనుట కెట్టి నిదర్శనములును గానరావు.

సమన్వయము

ఐదవ శతాబ్దమునుండి యేడవశతాబ్దమువఱకు నాంధ్రదేశ మాంధ్రవాఙ్మయాభావమైయుండుటకుఁ గారణమేమని యాంధ్రసాహిత్యవిద్యార్థి ప్రశ్నింపఁబడునెడ నింతవఱకుఁ జెప్పఁబడిన చారిత్రకాంశములెల్ల సమన్వయించి సమాధానము వ్రాయవలసియుండును. పదునొకండవ శతాబ్దమునాఁటి రాజనరేంద్రుని వంటి విద్వత్ప్రియులును, విద్వాంసులును నైన మహారాజులచే నాంధ్రదేశము పరిపాలింపఁబడక పోలేదు. కాని యియ్యేనూఱేండ్లలో నాంధ్రదేశము నేలిన రాజులకు మనయాంధ్రభాష మాతృభాషయుఁ గాదు, అభిమానభాషయుఁ గాదు, ఆరాజులైన పల్లవుల భాష తమిళభాష. అట్లయ్యుఁ బల్లవరాజులు తా మేలుచుండిన దేశములోని ప్రజలభాషను ప్రోత్సహింపవలసిన స్వభావము కలవారనియే తోఁచుచున్నది. క్రీ. శ. ౫౦౦-వ సంవత్సరమునకుఁ బూర్వము—అనఁగా వేఁగీరాజ్యాధిపతులు గాకపూర్వము పల్లవులు కర్ణాటచాళుక్యుల నోడించి వారిరాజ్యమును గొంతకాలము పరిపాలించిరి. ఆకాలములో వారు తమశాసనముల నచ్చటి దేశభాషయైన కన్నడము నందే వ్రాయించిరి. ఆ కాలమునఁ బల్లవులు కన్నడవాఙ్మయపోషకులై యుండిరని రైసుదొరగారి కన్నడవాఙ్మయచరిత్రము చెప్పుచున్నది. కాని కర్ణాటకవిచరిత్రయందు మాత్ర మీవిషయము పేర్కొనఁ బడలేదు. కర్ణాటమునుండి వేఁగిదేశమునకు వచ్చినతరువాత నచ్చటిదేశభాషయగు తెలుఁగున శాసనములు వ్రాయించుటగాని, తెలుఁగును బోషించుటగాని పల్లవులు గావింపలేదు. తాము పరిపాలించిన రెండువందలయేండ్లలోఁ గేవలమొక్క— మతవిషయమున వారు కృషిసలిపిరి. గాంగవాడినుండి గాంగరాజులును, వారిమిత్రులైన రాష్ట్రకూటులును, కర్ణాటరాజ్యమునుండి పశ్చిమచాళుక్యులును, పాండ్యదేశమునుండి పాండ్యరాజులును, కళింగమునుండి పూర్వగాంగరాజులును వేఁగీదేశమును గబళింప మాటిమాటికి నెత్తివచ్చుచుండుటచేఁ బల్లవరాజు లిందఱితోడను బోరాటములు సలుపవలసినవారగుచుండిరి. ఈరాజకీయశత్రువులకుఁ దోడుగ మతశత్రువులైన జైనులు దేశము నాక్రమించియుండుటచేత, వారి బారినుండి బ్రాహ్మణమతమును గాపాడవలసిన కార్యభారముగూడఁ బల్లవులకు విశేషముగా నుండెను. కావున బాహ్యశత్రువులను, సంతశ్శత్రు

వులను నడఁగఁద్రొక్క ప్రయత్నములయందే నిరంతరము నిమగ్నులైయుండిన పల్లవులకు దేశభాషలను బ్రోత్సహింప లేశము నవకాశము లేకపోయినది.

మత రాజకీయవిప్లవములచే నానాఁటి యాంధ్రదేశప్రజలలో గొప్ప సంచలనమేగాని లేశమును స్థైర్య ముండియుండదు. జైనమతావలంబనము వలనను రాజాజ్ఞలు-వానిపైఁ బ్రజలలో భిన్నాభిప్రాయములు-అంతరంగిక సభలు - బహిరంగసభలు - వివాదములు మున్నగు విధములతోడనే నాఁటియాంధ్ర దేశప్రజలు కాలమును గడపుచుండిరి. దీనికిఁ దోడుగఁ బ్రభుత్వ మేక్షణమున మాఱి యెట్టి క్రొత్తప్రభుత్వమువచ్చునో యను నాందోళనములు—గంగచాళుక్య పాండ్యచోళాది ప్రభుత్వములలోఁ దమ కెయ్యది మేలుగూర్చునను చర్చలు—ఆనాఁటి వేఁగినాఁటి తెనుఁగువారిట్టులే కాలముగడపుచుండిరి. ఇట్టి పరిస్థితులలోఁ బ్రజలకుఁగూడ భాషావాఙ్మయములపై శ్రద్ధ లేకపోయినది.

ఈనైదవశతాబ్దమునాఁటికే యవిభక్తభాషా కుటుంబమునుండి మన యాంధ్రభాష విభక్తమై స్వతంత్రముగా వ్యవహరించుచుండెనను టకుఁ దార్కాణముగా, శాలంకాయన నందివర్మ పెదవేఁగిశాసనమునందు, "ప్రాలూరు", "కంబురాచెఱువు", "చెంచెఱువు" నను శుద్ధాంధ్రపదములు కానవచ్చుచున్నవి. ఈశాసనము క్రీ. శ. ౪౫౦–౪౭౦ న సంవత్సరముల మధ్య కాలమున రచింపఁబడినదని కీ. శే. కొమర్రాజు లక్ష్మణరావుపంతులుగారును, మ. రా. శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారునుగూడ నిర్ణయించిరి. పైనిజెప్పిన మూఁడుగ్రామనామములు నీశాసనమునందుఁ బేర్కొనఁబడినవి. వీనిలో కంబురాచెఱువు ఏలూరుతాలూకాలోని కమ్మరచెఱువై యుండునని సోమశేఖరశర్మగా రూహించుచున్నారు.* 'కంబురా' శబ్దమునకు మాత్ర మర్థ మూహింపఁదగినది. ఇది కమ్మరపదముగా భావింపఁబడకపోయినను, చెఱువుమాత్రము శుద్ధాంధ్రపదము. 'ప్రాలూరు'అను సమస్తపదమందలి ప్రాలు + ఊరు అను రెండుపదములుఁగూడ నిట్టివే. ప్రాలు అనఁగా బియ్యమని యర్థము.

ఆ. వె.—

పూరిపంటప్రాలు నారుకబియ్యంబు
జంబువునఫలంబు శ్రాద్ధకృతికిఁ
గావు................" భార. అను. 3 ఆ.

ప్రాలూ రనునది † బియ్యాలపేట యను నర్థమిచ్చు గ్రామనామము. టాలెమీ యను భూగోళశాస్త్రజ్ఞుఁడు శాలంకాయన రాజ్యములో 'పాలూ' రను రేవుపట్టణము కలదని తెలిపియున్నాఁడు. ఈప్రాలూరే పాలూరయిన యెడల, పాలు + ఊరు అనికాని, పాలి + ఊరు అనికాని మనము పదవిభాగము చేసికొనవచ్చును. రాజుల దానాదికవ్యవహారములలో నొకపాలుగా నిర్ణయింపఁబడినయూరు

* భారతి సంపుటము ౧. సం. ౭. పుట ౧౧౬. † ఈగ్రామము విజయనగరమునకు మూఁడుమైళ్లలో నున్నది.

పాలూరు కావచ్చును. లేదా యట్టిపాలు కల వాఁడే పాలి కావున నాపాలియూరు పాలూ రైనను గావచ్చును. మూఁడవది యగు చెంచెఱువుగ్రామనామము మొదట చెంచు + చెఱువై యుండి క్రమముగాఁ జెంచెఱువై యుండును. రెండు సమానవర్ణము లొకదాని పై నొకటి యుచ్చరింపవలసి వచ్చినప్పుడు వానిలో నొకటి యుచ్చారణలో లోపించు చుండుట వ్యవహారప్రసిద్ధము. చెన్నప్పపట్టణము చెన్నపట్టణ మైనట్టులే చెంచుచెఱువు చెంచెఱువు కావచ్చును. లేదా చెన్నుఁడను వానియొక్కగాని, చెన్నఁడను వానియొక్క గాని చెఱువు చెంచెఱువగుటకుఁగూడ నవకాశ మున్నది.

చెన్న + చెఱువు }
చెన్ను + చెఱువు } = చెంచెఱువు.

మన్ను = మంటి, కన్ను = కంటి మున్నగు పదములలో ద్విత్వ నకార మనుస్వారముగా మాఱుచుండుట ప్రసిద్ధము. ద్విత్వ నకారములేగాక, పనిచి = పంచి, అనిచి = అంచి మున్నగుపదములలో నద్విత్వనకారములు గూడ ననుస్వారము లగుచున్నవి. అందుచే చెన్ను చెన్నలచెఱువులలో నేచెఱువునకైనను 'చెంచెఱు'వను రూపమేర్పడుటకు సంశయ ముండదు.

ఈపెదవేఁగిశాసనమునందలి తెనుఁగుగ్రామనామముల యవయవార్థముల నిట్లెన్ని విధములఁ దర్కించినను గూడ నయ్యవి యచ్చ తెనుఁగుమాటలే యగుచున్నవి. క్రీ. శ. ౮౫౦-వ సంవత్సరప్రాంతమునాటికే తెనుఁగు మాటల కిట్టి పరిపక్వరూపము లేర్పడియుండి నప్పుడు, ౫-వ శతాబ్దమునకు మఱిరెండు మూఁడుశతాబ్దముల పూర్వమునుండియైనను ద్రవిడభాషలలో నాంధ్రభాష స్వతంత్రవృత్తి ప్రారంభించి యుండునని భాషావేత్త లూహింపకపోరు.

తమిళవాఙ్మయము

మత రాజకీయ విప్లవతరంగముల నెదురీఁదుచుండిన పల్లవరాజులు ప్రజాభాషనే గాక తమ మాతృభాషను గూడ నుపేక్షించిరనియే చెప్పవలసియున్నది. పల్లవపరిపాలనమునఁ దమిళవాఙ్మయ మున్నతిగాంచిన జాడలు గానరావు. తమిళవాఙ్మయచరిత్రములో, క్రీ. శ. ౯-వ శతాబ్దము వఱకు జైనయుగముగాఁ బేర్కొనఁబడినది. క్రీ. శ. ౫౦౦ మొదలు ౯౫౦ వఱకు బ్రాహ్మణయుగము. ఈ కాలములో 'తేవారమ్', 'తిరువాచకమ్', 'తిరువాయ్‌మొఱి' మున్నగు భక్తిరసప్రధానములగు యక్షగానములు వ్రాయఁబడినవి. ఆరేడు శతాబ్దములలోఁ దమిళవాఙ్మయమునఁ జెప్పవలసినవి వ్యాసములు—కరపత్రములు—చిన్న చిన్న పద్యములు మాత్రమే. (A period of essays, pamphlets and short poems) మఱియు 'నాలడియార్' అను చతుశ్శతపద్యగ్రథిత మగు నొకగ్రంథమును మధురానగరమునఁ బూజ్యపాదశిష్య స్థాపితమైన దిగంబరసంఘమునందలి జైనులు వ్రాసినట్లు వాడుక. కాని యేతద్గ్రంథకర్తృత్వకాలాదికములు సంశయగ్రస్త

ములు. ఒకప్పుడు మహాక్షామకము సంఘ టిల్లుటచే నెనిమిదివేలమంది జైనులు పాండ్య రాజుకడకుఁ బోయి వాని నాశ్రయింప, నారాజు వారల నాదరించి స్థానము లిచ్చి పోషించుచుండెనఁట. కొంతకాలమునకుఁ గాటకము తొలంగినంతనె, జైనులు తమతమ స్వస్థానములకుఁబోవ ననుజ్ఞ వేఁడ రాజు వారి సాంగత్యమును విడువలేక, వారికిం బోవ సెల వీయనందున జైనులు చేయునది లేక యొక్కొక్క రొక్కొక్క పద్యమును వ్రాసి తమ స్థానములయం దుంచి రాజుతోఁ జెప్పకయే వెడలిపోయిరఁట. ఆవార్త పాండ్యరాజు విని జైనులయం దాగ్రహించి, వారు వ్రాసిపెట్టిన పద్యములను, దెప్పించి వానిని వైగైనదిలోఁ బాఱవేయింపనందు నాలుగువందల పద్యములు మాత్రము నదీవాళ్ళ మొుదక తీరము చేరు కొనెనఁట. ఆపద్యసముదాయమే నాలడియా రను గ్రంథము.

పల్లవులే గాక తమిళులైన పాండ్య చోళాదిప్రభువులుఁగూడ నీకాలములోఁ దమ వాఙ్మయమునకుఁ బోషకులైన జాడలు గాన రావు. కాని కన్నడాంధ్ర వాఙ్మయముల కంటెఁ దమిళవాఙ్మయము మిక్కిలి ప్రాచీన మనియే కొంతకాలమువఱకు భావింపఁబడు చుండెను గాని యిటీవల నీవిషయములో నభిప్రాయభేదములు కలిగినవి.—

"But now it is challenged by critical *scholars both Indian and European* on the ground that it is full of improbabilities and inconsistancies, and draws too much on the marvellous as it gives an incredible longevity to each poet and prince who had any thing to do with the Sangams. They believe that these Academies must have been the fragments of some poetic imagination akin to that of Vellala Senan in his Bhoga-prabandham".

S. P. P. Tam-Lit.

కన్నడవాఙ్మయము

ఈకాలమునఁ బ్రసిద్ధులైన రాజులలోఁ బల్లవపాండ్యచోళప్రభువులు తిమిళులైయుండఁ జుట్టుప్రక్కలంగల తక్కినరాజ్యములయందైన నాంధ్రభాషను మాటాడునట్టిగాని, మన్నించి నట్టిగాని రాజు లుండినజాడలు గానరావు. వాతాపినగరాధీశ్వరులైన పశ్చిమచాళుక్యులు- గాంగవాడిరాజ్య మేలుచుండిన గంగరాజులు- మాల్యకేతనము రాజధానిగ మహారాష్ట్ర మేలిన రాష్ట్రకూటులు-ఈకాలమందే యొక ప్పుడు వాతాపిరాజ్యాధీశ్వరు లైయుండిన కదంబులు మున్నగు మండలేశ్వరులు కన్నడ మును వాడుకొనుచుండినవారేగాని యాంధ్ర భాషతో లేశమును సంబంధించినవారు కారు. కన్నడవాఙ్మయచరిత్రలో నీరాజులందఱుఁ గన్నడ వాఙ్మయపోషకులైనట్లు చెప్పఁబడు టయు, దీనికిఁదోడుగ వీరు తమశాసనములను గన్నడభాషయందు వ్రాయించుటయు నీరాజు లందఱిభాషయుఁ గన్నడమే యని నిర్ణయిం చుచున్నవి. మఱియు నీరాజ్యాధీశ్వరులు జైన మతస్థులేయని దక్షిణహిందూదేశ జైనమత చరిత్రము చెప్పుచుండుటకూడ వీరిభాష కన్నడ

భాషయను విషయమును మఱింత బలపఱచుచున్నది.

ఐదారు శతాబ్దములలో రచింపఁబడిన కన్నడగ్రంథ మొక్కటియైన నింతవఱకు లభింపనందున నీరాజ్యాధీశ్వరులు ప్రోత్సహించిన వాఙ్మయమెట్టిదో నేఁటికిని గన్నడవాఙ్మయ చరిత్ర మెఱుఁగదు. గ్రంథములు గానరాకున్నను నీకాలమునకుఁ జెందిన కొందఱు పండితకవులపేరులుమాత్రము వినవచ్చుచున్నవి. అట్టివారిలో ముఖ్యముగాఁ బేర్కొనవలసినవాఁడు గంగరాజైన దుర్వినీతుని యాస్థాన కవియగు పూజ్యపాదుఁడు. ఇంతకుమున్నే యాతనింగూర్చి కొంత తెలిసికొంటిమి. శ్రీవర్ధదేవుఁ డను నొక కర్ణాటవిద్వత్కవి 'చూడామణి' యను నొక మహాశాస్త్రగ్రంథమును వ్రాసినట్లును, ఆఱవశతాబ్దమువాఁడైన దండి మహాకవి శ్రీవర్ధదేవకవిని మిక్కిలి శ్లాఘించినట్లును గన్నడశాసనములవలనఁ దెలియుచున్నది. చూడామణియను నీమహాగ్రంథము మూలమున నైదారు శతాబ్దములలోఁ దమ భాష మిక్కిలి యౌన్నత్యము వహించినదని కన్నడచరిత్రకారులు వాకొనుచున్నారు. మఱియుఁ దొమ్మిదవశతాబ్దమున రచింపఁబడిన 'కవిరాజమార్గ'మను లక్షణగ్రంథమునుబట్టి యైదాఱుశతాబ్దములలోఁ గన్నడభాష కావేరీ గోదావరీనదులకు మధ్యనున్న దేశమునందంతటను వ్యాపించియుండెననియు, ననేక కన్నడ గ్రంథములు రచింపఁబడెననియుఁ దెలియుచున్నది. ఒక్క తమిళభాషకుమాత్రమే యగ్రస్థానమిచ్చి తక్కిన ద్రవిడభాష లన్నింటికంటెఁ దమ కన్నడమే మిక్కిలి ప్రాచీనభాషయని కర్ణాటపండితులు వ్రాసికొనుచున్నారు.

సంస్కృతవాఙ్మయము

ఈ యుగమునందలి సంస్కృతవాఙ్మయములో ముఖ్యముగాఁ బేర్కొనవలసినది భారవి కిరాతార్జునీయము. క్రీ. శ. ४८० ప్రాంతమువాఁడైన పూజ్యపాదుఁ డిందలి పదునైదవ సర్గకు టీకాకారుఁ డగుటచే నిమ్మహాకావ్య మింతకుముందే రచింపఁబడియుండవలయును. లేదా, భారవిపూజ్యపాదులు సమకాలికులైనఁ గావచ్చును. తననాఁటి కావ్యమునకుఁ దాను టీక వ్రాయుటయే గాక, యయ్యది యొక మహాకార్యముగా భావించి పూజ్యపాదుఁడు శాసనమునందుఁ గూడ వ్రాయించుకొనుటచేఁ గిరాతార్జునీయము పూజ్యపాదునినాఁటికే దక్షిణహిందూదేశమున విశాలకీర్తిమంతమయ్యెనని తెలియుచున్నది. కావ్యము రచింపఁబడిన కాలమునకును, నయ్యది యత్యధిక కీర్తివిశ్రాంతమైన కాలమునకును మధ్యఁగొంత వ్యవధి యుండవలయునని యూహించుటయు సమంజసమే. అట్టియూహంబట్టియైనను భారవి యైదవశతాబ్దము ప్రారంభమువాఁడైనఁగావలయునుగాని నాలవ శతాబ్దములోనివాఁడు మాత్రము కాఁడు. చరిత్రకారులు భారవికవి నైదవ శతాబ్దమునందే యేదోయొక చరణమునఁ జేర్చుచుండిరేగాని నాల్గవశతాబ్దమువాఁడని వ్రాయలేదు.

'భారవే రర్థగౌరవ'మ్మను లోకోక్తికి మూలమైన మహాకావ్యమగు కిరాతార్జునీయ మీకాలమున రచింపఁబడిన దేయయ్యు సంస్కృతవాఙ్మయచరిత్రమున నైదారు శతాబ్దముల కాలము గద్యయుగమని చెప్పవలసి యున్నది. అల్పసంఖ్యాకములైన సంస్కృత గద్యకావ్యములలోఁ బ్రథమగద్యకావ్యమని చెప్పనొప్పు దశకుమారచరిత్ర మీయుగము ననే రచింపఁబడినది. కవిలోకవిఖ్యాతుఁడగు దండి వ్రాసిన యీదశకుమారచరిత్రము నే పదుమూఁడవ శతాబ్దమునాఁటి యాంధ్రకవి కేతన తెనుఁగునఁ బద్యకావ్యముగా వ్రాసి,

"పరగదశకుమారచరితంబుఁ జెప్పిన
ప్రోడనన్ను వేఱ పొగడనేల."

అని చెప్పికొని యభినవదండియను ప్రఖ్యాతిఁ గాంచెను. పరిశోధకు లాచార్యదండిని క్రీ. శ. ౫౫౦-౬౫౦ సంవత్సరములమధ్య నుండిన వానిగా నిర్ణయించిరి. ఈతఁడు దక్షిణదేశస్థుఁడు. ఇంతవఱకు సామాన్యభావములతోఁ జిన్నచిన్న వాక్యములనొప్పుచుండిన సంస్కృత గద్య దండిచేత నూతనగౌరవమునొంది దశకుమారచరిత్రమున నుద్భావసంపన్నతయు, ననల్పకల్పనాశిల్పమును, బదలాలిత్యమును, సాహిత్యప్రసిద్ధియుఁ గాంచినది. కావ్యములయందే గాక శాసనములయందుఁగూడ,

"ప్రతాపాతిశయానమిత సమస్త సామన్త చూడామణిప్రభామఞ్జరీపుఞ్జరఞ్జితచరణో..."

అను నిట్టివాక్యములచే సంస్కృతగద్యరచన యొకదశనుండి వేఱొకదశ నొందినతీరు గానవగును. దండినాఁటికి సంస్కృత వచన రచన కొకవిధమైన క్రొత్తమార్పు కలిగిన దనియు, మహాప్రౌఢగద్యకావ్యకారు లైన బాణసుబంధాదులకు దండి పూర్వుఁడై యుండవలయు ననియుఁ బరిశోధకు లీవిధముగ నిర్ణయించుచున్నారు.*

"He appears to have been one of the pioneers who introduced the new style of writing. Of the three romantic prose compositions, the Dasaka, the Kadambari and the Vasavadalta, the Dasaka seems to be the earliest production. The style of Subandhu and Bana is more artificial and elaborate, that of Dandin is not often of a high poetical elevation, as he does not aim to produce a work purely poetical, but to offer an example of classical prose composition written in a language simple elegant and intelligible. Our author belonged to that period of sanskrit literature, when style was in a transitional state, being developed from the simple to the complex and the elaborate. Had Dandin lived after Bana his work could not but have received some tinge from the writings of his predecessor. His description of Rajahamsa, of the hero and heroine of the education of prince Rajahvahana etc. could not have been so tame, terse and unornamental as it is. Hence we consider

* Introduction to Dasakumaracharitram, by M. R. Kale.

that there are reasonable grounds for placing our author before Bana and Subandhu".

దండి వ్రాసిన రెండవ గ్రంథము కావ్యాదర్శమను లక్షణశాస్త్రము. ఆచార్యదండి భారవికవికి మనుమఁడనియు, గాంచీపురములోఁ బల్లవరాజుల యాస్థానపండితుఁడైయుండి రాజకుమారులకుఁ బాఠములు చెప్పుచుఁ గావ్యాదర్శము వ్రాసెననియు వాడుక. ఇదియే నిజమైనయెడలఁ బల్లవరాజులు సంస్కృత వాఙ్మయమును బోషించిరని చెప్పవచ్చును.

"According to that work (Avanthi-sundari katha) Bharavi flourished at about 570 A. D.; so Dandin who was Bharavi's great grandson, who was a court-poet of Pallava kings of Kanchi will have to be placed at about 650 A. D."—M. R. Kale.

అ ల ం కృ తి

పండిత శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రిగారు

నూనె రాసితి నిగనిగ లీనఁ గురుల
కది పసందు; బులాకి నాసాగ్రమందుఁ
బదిలపఱిచితి కళ లీన నది సెబాసు;
శ్రవణయుగ్మ మపూర్వసంపద వహింప
నమరిచితి ముద్దుగా దుద్దు లది బలారె;
కనులఁ గాటుక నిడితి దృగ్బాణములకు
నొదవఁ దరళాక్షి! నైశిత్య మదియు బాగు;
దిద్ది తీరిచి కస్తూరితిలక మిడితి
నుదుటఁ గలకలలాడంగ నదియు మేలు;
కూర్చితి విడెమ్ము రక్తిమ కొసరి కొసరి
రమణి! రుచు లూర బింబాధరమ్మునకును
అది మరీ మేలు ;—కాని—అత్యంతనిపుణ
వీవు మండనవిధులఁ—గాని—కపోల
ఫలకముల కిట్లు బంతిలో బాల పఱ.
మేల? అయ్యో! కడుంగడు జాలి పొడము;
అయిన గతము విమర్శించు టనుచితమ్ము;
తిరుగ నీవె కై సేయఁ బ్రతిజ్ఞ సెడును;
ఇంతమాత్రపు లోపాని కేమి యనినఁ
జిల్లిగవ్వకుఁ గాదు చేసినది యెల్ల.
పీఁకుచునె యుండు లోపమ్ము విశదపడిన
పిదప సవరించుకొనకున్న హృదయ మెపుడు;
కోరి కన్నులు మన కిష్టి కూర్చినట్టి
మైత్రి పాటింపకుంట ధర్మమును గాదు;
కాన దయ యుంచి, నామైత్రి గారవించి,
చూపు లటు నిల్పి, హృదయమ్ము చూరలిచ్చి,
యింతి! మొగ మోరసేయు మొక్కించుకంత
మురిపె మిగురొత్తఁ గమ్మని ముద్దు లుంతు.

విజయవిలాస వ్యాఖ్యాన విధానము

ఆంధ్రవిశారద, తాపీ ధర్మారావుగారు, బి.ఏ.

౨

మణిపురాధిపతియగు మలయధ్వజక్షితీశునికుమారి చిత్రాంగదను జూచి, హృదయంబునఁ బొడమిన యనురాగంబున నర్జునుండు తన్ముఖసౌందర్యంబును మెచ్చికొనుచు,

కన్నె నగుమోముతోడన్
బున్నమచందురుని సాటిఁబోలుపవచ్చున్
నెన్నుదురుతోడ మార్కొని
మున్నందఱుఁజూడ రేకమోవక యున్నన్.

అని వర్ణించెను. జూలూరు అప్పయ్యపంతులుగారు, వేదము వేంకటరాయశాస్త్రిగారు నీపాఠమునే యంగీకరించిరి. నోరి గురులింగశాస్త్రిగారును, తిరుపతి వేంకటేశ్వరకవులును నాల్గవచరణమును

'మున్నందఱుఁ జూడ రేక మోయక యున్నన్.'

అని పఠించిరి. 'మోచు' ధాతువు, 'మోయు' ధాతువు నొకే యర్థముగలవి గావున పాఠభేదము నంతగఁ బరిగణింప నక్కఱలేదు. (బహుజనపల్లి సీతారామాచార్యుల వారును జూలూరివారిపాఠమునే యంగీకరించి రని ముందుముందు తెలియఁగలదు.)

ఈపద్యమునకు వ్యాఖ్యానము వ్రాయుటయందెందఱు వ్యాఖ్యాతలును జాలకష్టమును గాంచిరనుట సత్యము. కావున విమర్శనవిధానమును, వ్యాఖ్యానసౌష్ఠవమును, వావూలమునఁ, గవిగభీరహృదయమును గరతలామలకముగ నెఱుంగుట కాయావ్యాఖ్యానముల నిట నుదాహరింపవలసియున్నది.

జూలూరు అప్పయ్యపంతులుగారు రచించిన వ్యాఖ్యాన మిట్లు గలదు:—

"కన్నె నగుమోముతోడన్ = యీకన్నె పడుచుయొక్క నవ్వుగల ముఖముతోటి, పున్నమచందురుని = పౌర్ణమినాటి చంద్రుణ్ణి, సాటిబోలుపవచ్చున్ = యీడుపోలిక సేయవచ్చును; నెన్నుదురుతోడ మార్కొని = శ్రేష్ఠమైన నొసటితోటి యెదురొడ్డారించి, మున్ను = మొదటను, అందరు జూడ = సమస్తమైనవారున్ను చూచేటట్టుగా, రేకమోవక యున్నన్ = రేక యనగా జాబుకమ్మ, అది మోసేపనికి యేర్పడకపోయినట్టయితేను;

అనగా, యీచిన్నదాని నొసటితో ప్రతిఘటించి సమానముకాలేక వోడిజాబులుమోసే'హర్కారా' వాడయినాడని యర్థము.

మొదట మాసాదియందు రేఖాకృతి వహించినాడని భావము."

వేదము వేంకటరాయశాస్త్రిగారీపద్యమున కిట్లు వ్యాఖ్యానము నొసంగిరి:—

"కన్నె = కన్యకయొక్క, నెన్నుదురుతోడన్ = శ్రేష్ఠమైన లలాటముతో, మార్కొని=ఒడ్డారించి, అందఱున్ చూడఁగ = ఎల్లవారియెదుట (అనఁగా బట్టబయలైన యవమానమునకు పాలై) రేక మోవక యున్నఁగ = జాబుమోయుపనిని (తపాలానౌకరీని) చేయకున్న యెడల.

నెన్ను...న్నన్ — విదియనాఁడు సాయంకాలమున ఎల్లవారును చంద్రరేఖను అభిముఖముగా చూచుట ప్రసిద్ధము."

ఇంక నోరి గురులింగశాస్త్రిగారన్నను తక్కిన భాగమునకు దాదా పెట్టి యర్థమునే యొసంగి,

"రేకమోయక=రచ్చనుపొందక"

అని యర్థమునిచ్చి, తాత్పర్యమున 'పూర్వముఫాలభాగములో ఎదుర్కొని యెల్లవారును చూచుచుండఁగా రచ్చనుపొందకున్న యెడల చంద్రుఁడు ఆకన్నెయొక్క ముఖముతో సమానమని చెప్పవచ్చును' అని వ్రాసిరి.

రచ్చయను పదమునకు సీతారామాచార్యులవారి శబ్దరత్నాకరమునందు (౧) రాజమార్గము, (౨) మండపము, (౩) సభ, (౪) గోష్ఠి, (౫) కలకలము, (౬) కలహము అను నర్థములు గలవు. ఇందెద్దియుఁ బద్యమునకనుకూలార్థము నొసంగకుండుట విదితము. గురులింగశాస్త్రిగారు రచ్చకు అవమానము అను నర్థము నూహించియుందురు. లేదా, కలహము అనుదానివలన స్ఫురించునని తలంచిరైన నుందురు. ఎట్టులయిన 'రేకమోవక యున్నన్' అనుపదము లవమానసూచకములనియే యందఱు వ్యాఖ్యాతలును భావించుట నిశ్చయము. అయిన నీయవమానార్థము నెట్లు సాధించిరో చూడఁదగును.

ముఖమునందలి యొకభాగమయిన నెన్నుదురుతోఁడఁ గొన్నిదినంబులకుఁ బూర్వము చంద్రుఁడెదురొడ్డి బహిరంగముగ నవమానము నందెను. ఆ పురాతనపుఁ గొఱంత యుండుటచేతఁ బున్నమనాఁటిచంద్రుని చిత్రాంగదవదనమోమునకు సాటి చేయుటకు వలనుగాకున్నదియని పద్యసారమును గ్రహింపవలయును. అవమానమును సూచించుపదము 'రేకమోవకయున్నన్' అనునది. చేమకూర వేంకటరాజకవి యాచారమును బట్టి చూడ నీ 'రేకమోవకయున్నన్' అనుపదములయందు నాఁటి చంద్రునికి సహజసిద్ధమగు గుణమును, నర్థాంతరమువలన తిరస్కారకారణమగు నవమానమును గలుగవలయునుగదా! కొన్నిదినంబులకుఁ బూర్వము, అనఁగా విదియనాఁడు చంద్రుఁడు రేఖాకృతినిఁగాంచి,-రేకమోసి,-యుండును. అప్పటిస్థితిలోనే చంద్రుఁడు నెన్నుదురున కుపమానముగును. ఆవిదియనాఁటి చందురు నందఱుఁ జూచుట (చంద్రున కొక్కనూలుపోఁగు నొసఁగుటయు) యాచారము. కావుననే కవి 'మున్ను' అనియు 'అందఱుఁజూడ' ననియు సాక్షిప్రాయముగఁ బ్రయోగించెను. ఆచారబలంబునఁ జిత్రాంగదయు విదియనాఁటిచందురునిఁ గాంచెను. అప్పుడు చందురుఁడు కన్నె నెన్నుదురు నెదుర్కొనెను. ఇయ్యదియే మార్కొనుటయు,నొడ్డారించుటయు. ఈమార్కొనుటయందుఁ జంద్రుఁ డోడిపోయెను; అవమానమును గాంచెను. ఆయవమానమును 'రేకమోవకయున్నన్' అనుపదములయం దర్థాంతరమున సాధింపవలయును. అట్టిపనికిఁ గడంగి జూలూరు అప్పయ్యదీక్షితులవారు రేక అనఁగా జాబు అనియు, దానిని మోయుట హర్కారా పనిచేయుటయనియు సూచించిరి. బహుజనపల్లి సీతారామాచార్యులవారును తమ శబ్దరత్నాకరంబున 'రేక' యను పదమునకు

> (౧) జాబు; "క. కన్నె నగుమోముతోడం, బున్నమ చందురుని సాటిపోలపవచ్చున్, నెన్నుదురుతోడ మార్కొని, మున్నందఱుఁ జూడ రేక మోవకయున్నన్"

అని విజయవిలాసమునందలి యీపద్యమునే, యీపాఠముతోడనే, ప్రమాణముగ నొసఁగిరి. బ్రౌనుదొరగారు మహాశ్రమనంది సిద్ధముచేయించిన గ్రంథపదసూచికలను చాలవఱ కనుసరించిన సీతారామాచార్యులవారీయర్థమునే యొసఁగుట వింత కానేరదు. అప్పయ్యపండిత వేంకటరాయశాస్త్రిగార్ల వ్యాఖ్యానములయందలి పర్యాయపదసాదృశ్యమును బట్టియు (ఉ. ఒడ్డారించి), వ్యాఖ్యానరచనాకాలోచిత యత్కించిత్పరివర్తనము బట్టియు (ఆ. ౧౨౩౦ లోని హర్కారా...౧౯౧౫ లోని తపాలానౌకరీ) వేంకటరాయశాస్త్రిగారు జూలూరివారివ్యాఖ్యానము నీక్షించిరే యుందురనియు, నాకారణమువలనను, సీతారామాచార్యులవారి యంగీకారమువలనను దానిఁ యితరయోజనకుఁ బాల్పడకుండిరనియు నెంచుట సమంజసము.

కాని మార్కొనినవారలలో నోడినవారు హర్కారా పనిచేయుటగాని, యట్లుఁ జేయ నియమితులగుటగాని వ్యవహారపారస్పర్యములనెందును గానరాదు. అంతియకాక యోడినవాఁడు శత్రువు; అనేకరాజ్యాంగ రహస్యములతోడి లేఖలతోఁ బనిగలవాఁడు హర్కారా. రాష్ట్రప్రాణములన్నియు నొక్కొకయప్పుడు హర్కారాచేతిలో నుండఁగలవు. అట్టిప్రధానకార్యమును శత్రుని కంటఁగట్టుదురా? అటుగాక నేఁటితపాలనౌకరీలవలె మారివారిజాబులను మోయ నియమితులగుదు రందుమేని, యప్పటికి లేఖాహరణ మింతప్రాచుర్యము నందలేదుగదా! కాదు, కలదన్నను జేయించికొనుట కన్ని

యేని నీచములను మాడిగంపుకార్యము లుండ నీకార్యమునకు మాత్రము పరాజితులను బ్రత్యేకింప నేల? కవిసమయమునుం గాదే. కావున రేకమోచుట యుద్ధపరాజితోచితావమానమని గ్రహింప నవునుగాకున్నది. గత్యంతరము గానక 'జాబులుమోయుపని' యని వ్యాఖ్యానము నొసంగినఁ గవిగుణముల నెఱిఁగినవారికి హృదయవ్యథను గలిగింపవలసివచ్చును. కావున దీనిఁగూర్చి యించుక యవలోకన మావశ్యక మగుచున్నది.

ఈకవియే యీగ్రంథముననే రఘునాథరాయని శోభనగుణముల నభివర్ణించుపట్టున నొకసీసగీతములో

'జోర, పెండ్లికి నేగిన ట్లనికి నేగి
యకుతంత్రంబు లివి యేటి లక్షమునను
రేకమోవక గెల్చుట నీకె చెల్లు
సమరనిశ్శంక, రఘునాథసాహసాంక.'

అని రచించెను. ఆపద్యమునకు వ్యాఖ్యానము వ్రాయుచు వేదము వేంకటరాయశాస్త్రిగారు "రేకమోవక = అవలీలగా" అని సులువయినయర్థమును స్థూలదృష్టిని రచించిరి. ఇది యెట్లు సమర్థనీయమగునో చింత్యము. ఈ గీతపద్యమును తిరుపతి వేంకటేశ్వరకవులు

'రేకమోయఁగ గెల్చుట నీకెచెల్లు'

అని పఠించి 'రేకమోయఁగ' ననినఁ 'బేరుమోయఁగ' నను నర్థమును సూచించిరి. ఈగీతపద్యమునందును యుద్ధము గలదు. యుద్ధమందు రేకమోవక గెల్చుట గౌరవాస్పదమగు విషయమని తేటపడును. కావున రేకమోచుట దీనికి విరుద్ధమయి యవమానకారణముగఁ బరిగణితము. కావున 'కన్నె నగుమోము.......'అనుపద్యమునందును, 'జోర పెండ్లికి నేగినట్ల.......'అనుపద్యమునందును 'రేకమోచుట' యం దుద్దిష్టమగు నర్థ మొక్కటియేగాని వేఱు కాదు. ఆయర్థము జాబుమోచుట, హర్కారాగానుండుట, తపాలానౌకరీయగుట కానేరదుగదా! రఘునాథరాయని వర్ణించుచు 'జోరా! యుద్ధమునకేగి హర్కారా కాకుండ (జాబులుమోయు పనిచేయకుండ) గెల్చుట నీకెచెల్లు' ననుట యెంత గౌరవసూచకమో స్పష్టము. ఈకారణమువలనఁగూడ జూలూరు అప్పయ్యదీక్షితప్రభృతులొసంగిన యర్థము త్యాజ్యమే యగును. అట్లయిన నీ ప్రధానపద్యమునందు సూచితమయిన యవమానమెయ్యది?

ఈవిజయవిలాసమునందే చేమకూర వేంకటపతి మతియొక్కపట్టున నీ రేకమోచుటను బ్రయోగించెను. ఈ మూఁడవరెయుడఁ గవి హృదయస్థభావము విస్పష్టమగుచున్న దని చెప్పవలయును. అర్జునుఁడు సుభద్రాద్వితీయుఁడయి ద్వారకనుండి వెడలిపోవుచుండిన యప్పుడు పృథుశ్రవసుఁ జేలికగాఁగల ప్రోలికాపరులతోఁ బోరాడెను. సుభద్ర విజయునకు సారథ్యము నెఱపెను. అవక్రవిక్రమంబున వారి నందఱి నోడించి "యక్కురువీరుండు సారథ్యనిపుణత్వమునకు మెచ్చి యచ్చిగురుఁబోడి ననివారితప్రేమాతిశయంబునం గౌఁగిలించి," తన వక్షస్థలంబునఁ జెమ్మటచిత్తడివంటికొనిన సుభద్రాకుచకుంకుమరేఖలం గాంచి తియ్యమును వియ్యమును నగు విధంబున

'ఒక్కెంచుక రేకమోవని వాయురస్థలంబున
నీకుచకుంకుమరేఖ లంటించి మీవారికి నూడు
దీర్చితిని'

అని సన్వేవని తృతీయాశ్వాసమునఁ జేమకూరకవి రచించెను. రేకమోవనియురస్థలంబు నీకుచకుంకుమరేఖలు రేకమోచినదానినిగ నొనర్చెనని కవియుద్దేశము స్పష్టము. దీనంజేసి రేకమోచుట యన గీఱనుగాంచుట—కత్తి మొదలగు వాయుధములవలని గంటునగలుగు గీఱనందుట- యని తేటయగును. కావుననే యుద్ధభూమి నొక్కగీఱ నయిన నందక—ఒక్కగంటునయిన గాంచక—గెల్చుట రఘునాథరాయనికి ప్రశంసాపాత్రమగు గుణమయ్యెను. అట్టిగీఱ—గంటు—గాంచుటయే 'కన్నెనగు...' అను పద్యమునం దర్థాంతరమున చంద్రున కవమాన కారణమయ్యెనని యూహింపవలయును.

తారాశశాంకవిజయమునందు శేషము వేంకటపతికవి

"......................ను
త్రామాదుల్ వడిఁజుట్టికొన్న శశిమీఁ
దన్ రేకఁగానిత్తునే."

అని రచించెను. 'శశివిూఁదన్ రేక రానిత్తునే' యని మఱొక్క పాఠముం గలదు. ఏపాఠమయినను గీఱ-అనఁగా, గంటు-అను నర్థము పొసఁగుచున్నయది.

మామిడిజింకయ్యగారు రచించిన యాంధ్రదీపిక యందు రేకయన గీఱ అని యర్థముగలదు.

బ్రౌనుదొరగారు వ్రాయించిన నిఘంటువునందు
'రేక—line, stripe, streak, రేఖ, గీఱ'
అనియున్నది. దీనినంతటినిఁబట్టి చూడ నాదినములలో రేకమోచుటయనునది యుద్ధవీరుల వ్యవహారమునందుండె నని యూహింపఁదగియున్నది. కావున మనపద్యమునందలి చంద్రుఁడు 'రేకమోవకయున్నన్' అనఁగా, గీఱను—దానికి కారణముగ దెబ్బను, గంటును—పొందకయే యుండిన యెడల సంపూర్ణుఁడయియుండు పున్నమవాఁడు చిత్రాంగద నగుమోముతోఁ సాటిసేయుటకుఁదగియుండ వచ్చును. విదియవాఁడు చంద్రుఁడందియుండు నాకారమునకును, యుద్ధమునందుఁ(మూర్కొనుటయందు)బొందఁదగిన యవమానమునకును రేకమోచుట యనుగుణముగ నుండి హృదయంగమమగుచున్నది.

అయినంతమాత్రమునఁగలిగిన ప్రయోజనమేమి? కవికిఁగల గభీరభావమేమి? అని ప్రశ్నింపక తప్పునా? చూచెదముగాక. ఒకనాఁడు చిన్నవాని నెదుర్కొని దెబ్బతినినవాఁ డావలఁ దా నెంత కృషివికాసము నందినను పెద్దవారితోడ సాటికి రానేరఁడనుట లోకసాధారణము. విదియవాఁ డందఱు చూచుచుండఁగా ముఖమునం దొక భాగమును నుదుటితోడ నొడ్డారించి యవమానముపాలయినవాఁడు గావునఁ, బున్నమనాఁటికిఁ దా నెంత పరిపూర్ణవికాసముగాంచినవాఁడయినను ఎల్లప్పుడు నవ్వుచుండునట్లేయుండు సంపూర్ణమగు ముఖముతోడ సామ్యము నందఁ జంద్రుఁడు తగఁడు. లోకధర్మవిదు లిట్టి యవమానదూషితుని నెనగా గణియింపఁజాలరు. ఒకనాఁటినికృష్టావమానము వీరున కామరణమును గొంతఱదే గదా! దీనినిఁ బట్టిచూడఁగవి యీపద్యమున రెండువర్ణనలను గావించిన యట్లు గానవచ్చును ౧. చిత్రాంగదనెమ్మెదురు విదియ చందురు నవమానముపాలుసేయుచున్నది. ౨. కన్నెనగు మోముతోఁ బున్నమనాఁటి చంద్రుఁడు సాటికానేరఁడు. రెండేసివర్ణనల నిట్లు జోడించుటయు నీకవి శ్లోకవినోదము. చూడుఁడు:

"రవరవలు నెఱపునీలపు
రవరవణంబునను జెలి యరాళకచంబుల్
కవకవనవ్వుఁ గెంపలిజ
క్కువకవ కలకంఠకంఠికఠినకుచంబుల్."

చక్కని యనుప్రాసముతోడనే సహృదయు లానందింపఁదగిన యీపద్యమునఁ దలవెంట్రుకలయందలి వంకరలును (నెఱులనుట), నైల్యమును నను రెండుప్రధానోత్తమగుణములను గవివర్ణించెను. అట్టులనే స్తనములయందు గణనీయములగు వర్తులాకార కాఠిన్యగుణములు వర్ణితములయ్యెను. అంతియకాదు, కచములు అరాళములు, వంకరలుగలవి, కుటిలములు; కావుననే లోచనానందకరమగు నింద్రనీలమణుల ప్రకాశమును గాంచి రవరవలు నెఱపి కంటగించుట. అట్టులనే యనురాగాస్పదములగు జక్కవజంటనుగాంచి కవకవనవ్వుపహాసన చేయునట్టి కుచములు కఠినములు (దాక్షిణ్యభావరహితములు) గదా! ముక్కలుచెక్కించికొని రవ్వలయిన యింద్రనీలములను గాంచి యవిచ్ఛిన్నశోభ నలరారు కచములును, సంజల నొండొంటిం బాయు చక్రవాకయుగ్మముంగాంచి జంటఁబాయకసతతమునుండు కుచములును నీసడించుటయు సహజమేయగును. ఇట్టుల నొక్కపద్యమున నింతభావము నిముడ్చుకవి 'కన్నెనగుమోము' పద్యమున నట్లు చేసెననుట విశేషార్థకల్పనము కానేరదు.

షోడశకలాసంపూర్ణుఁడగు చంద్రుఁడే నగుమొగమున కెన గాకుండుటకుఁ గారణము వాఁడు (విదియవాఁడు) రేకమోచుటయేకదా! చంద్రునందు మచ్చ గలదనియు, నాకారణమునఁ బ్రియాముఖమునకుఁ జంద్రుఁడు సాటిగాఁడనియుఁ గవులు వర్ణించుట చిరపరిచితము. ఒక కవి ముఖవికాసాధిక్యమును గనఁబఱుప నొకచంద్రగ్రహణకాలంబునఁ దన ప్రేయసికొసంగిన యుపదేశమిందు దనసంధించిన క్షమింతురుగాక.

"పంకేజానన, నేఁటిరేయివినుమా
ప్రాచీనభాగంబునన్
శంకాతంకము లేక షోడశకళా
సంపూర్ణుఁడౌ చంద్రునిన్
బొంకంబార్చెదనంచు రాహువెలమిన్
బొంచుండి(కి)యున్నాఁడు ; నీ
వింకన్ గస్తురిబొట్టుఁ బెట్టకుము త
న్వీ, ఫాలభాగంబునన్."

దీనినిబట్టిచూడఁ జంద్రునిరసనమునకుఁ గారణము తత్కళంకమని విశదమగును. మనపద్యమునందలి చంద్రున కారేకమెచ్చుటయే కలంకమయ్యెనని కవిహృదయము. చంద్రబింబమునందుఁగల మచ్చను గవు లనేకు లనేకవిధముల నుత్ప్రేక్షించియుండుట సారస్వతాభిలాషు లెఱుంగనిదిగాదు. జలనిధిపంకమనుచును, నలవడ్రమింగి సట్టి తమమంచును, వింతులవేచుపాతకమంచును గ్రహీసు లీ లక్ష్మను వర్ణించియుండిరి. చేమనూరకవి

'కన్నెనెమ్మదురుతోఁడ మార్కొనినప్పుడు చంద్రుఁడుగాంచిన దెబ్బ, దినములుగడచినను, మచ్చవలె నంటియున్నది.'

అని యుత్ప్రేక్షించుచున్నాఁడని' ధ్వనిత మగుచున్నది. విజయవిలాసకావ్య మిట్టిధ్వనులకుఁ బుట్టి నిల్లు.

మృతమూర్తి

వేంకట కాళిదాసకవులు (ఆం. గీ. సా. ప.)

బిగిసెడు నీనిశీథమున వెన్నెలరేకయొకండులేదు, చ
క్కఁగఁ దిమిరాలఁ జీల్చికొని కాంతులచూపులఁ దళ్కుతళ్కనన్
మొగుడక యీదరిద్రపథమున్ రుచిరమ్ముగఁ జేయుచున్న చు
క్కగములుతప్ప నా కిచటఁ గన్పడదింతయుఁ గాంతిలేశమున్.

వింతగఁ దోఁచుచుండెఁ దెలివెల్గుల చిన్నెలులేని యీ నిశీ
కుంతలముల్ వినీలములు గుత్తులుగుత్తులుగా నదీతట
ప్రాంతములన్ గనంబడు విభాతముచూడఁగ నోచుకోక, యీ
గొంతుకకోత మృత్యువునకున్ సమమీ నడిరేయిచీఁకటుల్.

నా కిఁక నీమృషాపథమునన్ బ్రణయార్ద్రవిలోకవాహినుల్
ప్రాకవు నందనప్రసవ వాసిత దివ్యసుగంధమాధురుల్
చేకుర, వంబుదాంతర విలీనతటిల్లతికారుచిప్రభల్
సోకవు కాలమే యిచట స్రుక్కును చీఁకటినీడమూలలన్.



జా ల రి

చిత్రకారుడు : శ్రీ జి. హనుమంతరావుగారు, చెన్నపురి.

పారశీక వాఙ్మయచరిత్ర

మొహమ్మద్ ఖాసిమ్‌ఖాన్ గారు (కవితాసమితి)

ద్వితీయ ప్రకరణము

౧

ఐదవశతాబ్దారంభము నాటికి గజనవీయుల సామ్రాజ్యము పతనోన్ముఖము కాజొచ్చెను. గజనీప్రభువులను తిరస్కరించి సల్జుకీయులు హి. శ. ౪౨౯లో నైషాపురమున తమ పతాకమును నెలకొల్పిరి. సల్జుకీయ ప్రభువులు ధర్మాత్ములును కళాపోషకులునునై ౧౬౩ ఏండ్లవిచ్ఛిన్నముగ శాంతముగ పరిపాలన మొనర్చిరి.

ఈరాజులకాలమున అన్నికళలతో పాటు కవితయు యౌవనపరిణామమునందెను. సామానీయప్రభువులకును గజనవీయప్రభువులకును బొఖారాగజనీనగరములు రాజధానులు. బొఖారాపౌరులకు తుర్కియు, గజనీపౌరులకు అఫ్ఘనీయు మాతృభాషలు. పారశీ మాతృభాష కాక పోవుటచే అప్పటికవుల శైలి స్వచ్ఛముగను, సహజముగను ఉండక కృత్రిమముగను, కటువుగను ఉన్నది. ఇప్పుడు సల్జుకీయులు పారశీకమునకు హృదయమువలె నున్న నైషాపురమును రాజధానిగా ఏర్పరచుకొనిరి. అందుచే ప్రజలకును ప్రభువులకును దగ్గర సంబంధ మేర్పడెను. సల్జుకీయుల కాలములోని కవు లందరకును మాతృభాష పారశీయే అగుటచే వారిశైలి పూర్వపు కవులకన్న మధురతరముగను, సహజముగను, మిక్కిలి జాతీయముగను ఉన్నది.

నాసిర్ ఖుస్రో, బాబాతాహిర్, అబూసయీద్, అబ్దుల్లాఅన్సారీ, ఉమర్ ఖయ్యామ్, అన్వరీ, నిజామీ— వీరు సల్జుకీయకవులలో ప్రఖ్యాతులు. సనాయీకవి కూడ వీరికి సమకాలికుడు. సనాయీ కొన్నాళ్లు గజనవీయాస్థానము నలంకరించినవా డగుటచే అతనిని సల్జుకీయకవివర్గమున చేర్పనైతిని. సల్జుకీయుల పరిపాలనకాలము పారశీకవాఙ్మయమునకు వసంతోదయము. పారశీకకవితాలతాంగికి శిరోభూషణ మన దగు సూఫీకవిత ఈకాలముననే ఈభూమి నంకురించి బాగుగ వర్ధిల్లినది. పారశీకవాతావరణము దానిపెంపున కనుకూల్యము కల్పించినది.

నాసిరెఖుస్రో ఈకాలపు ప్రఖ్యాతకవులలో ప్రథముడు. రాజాస్థానముల నొల్లక ఎనిమిదేండ్లు నిరంతర దేశాటనముచేసి తనజీవితము నంతను మతప్రచారమునకై వినియోగించిన మహాపురుషు డితడు. ఇతడు కొన్నాళ్లు ఖురాసాన్ పురములో ప్రభుత్వప్రతినిధిగ నుండి, పిదప కేవల కుక్షింభరణజీవితమునెడ నేవకలిగి తన నలుబదవయేట మక్కాయాత్రకు వెడలెను. అక్కడినుండి సిరియా, ఈజిప్టుదేశములు తిరిగి ఎనిమిదేండ్లకు గృహమునకు మరలెను.

కవితవలన ప్రయోజనము కేవలము మనోరంజనము కాదనియు, అది మానవహృదయసంస్కారక మనియు ఇతని ఉద్దేశ్యము. అందుచే ఇతడు స్తుతిపద్యములను, చమత్కారరచనలను, అతిశయోక్తులను తీవ్రముగ ఖండించెను. ఇతనికావ్యములలో రచనాస్వాతంత్ర్యము, అపారపాండితి గమనింపదగినవి. మతమునందును తన సందేశమునందును ఇతనికి దృఢవిశ్వాసము. తనసందేశమును చెప్పునపుడును, మతమును బోధించునపుడును, ఇతడు నాటిసంఘమును, రాజులను, రాజోద్యోగులను తనకావ్యములలో నిర్భయముగ ఖండించెను. ఇతని దివాన్ (ఖండకావ్యసంపుటి) నిండా ఇట్టి పద్యములున్నవి.

దివాన్ కాక మరి ఆరుకృతుల నితడు రచించెను.— ౧. సఫర్ నామా, ౨. రౌషన్ నామా, ౩. సఆదత్ నామా, ౪. జాదుల్ ముసాఫెరీన్, ౫. కౌజుల్ హాఖాయఖ్, ౬. అల్ ముస్తౌఫీ. ఇవికాక ఖుర్ అన్ పై ఒకభాష్యముకూడ ఇతడు రచించెను. పైకావ్యములలో రౌషన్

నామా, సఅదత్ నామా అను కావ్యములు నీతిబోధకను లగు ఆఖ్యాయికలు.

ఇతని దివాన్ నుండి ఒకఖండిక ఇట ఉదాహృతము:—

“భగవద్వాక్కు (ఖుర్ ఆన్) రత్నములతోను, మెరయుచున్న ముత్యములతోడను నిండిన వచస్సాగరము.

సముద్రజలమువలె అది పైకి ఉప్పగనున్నను, దాని అంతరంగము జ్ఞానికి అమూల్యమౌక్తికము.

కడలిలోతులో ధగధగ మెరయు రత్నములును, ముత్యములును ఉన్నవి. నీవు కుశలివగుదేని ఇంకఒడ్డునకు తుది నమస్కారమిమ్ము.

నీహృదయ మసూయాద్వేషములచే నిండిన దగుటచే నీచేతికి ఉప్పునీరున్ను తప్ప మరేదియు రాలేదు.

బాహ్యమునుండి అంతర్విశ్వమును చేరుటకు ప్రయత్నింపుము. ఖరమువలె మందబుద్ధివికాక తీవ్రకృషి సల్పుము.”

౨

సనాయీ, బాబాతాహిర్, అబూసయీద్, అబ్దుల్లాఅన్సారీ, నిజామీ, ఉమర్ ఖయామ్ మున్నగు కవులందరును సూఫీలు. ఇప్పటినుండి సాధారణముగ పారశీకకవులందరును సూఫీలే. అందుచే సూఫీమతమును గురించి ఇచ్చట ఇంచుక ప్రసంగించు టుచితము.

‘సూఫీ’ అన ‘కంబళినిధరించువాడు’. ఐహిక భోగములను విసర్జించుడని ప్రవక్తఆదేశము. ప్రవక్త పిదప నూరేండ్లవరకు ప్రజలు నిరాడంబర నిర్మల జీవితముల గడుపుచుండిరి. రెండవఖలీఫాఅగు ఉమర్ కంబళినే జుబ్బాగా కుట్టుకొని ధరించువాడని చరిత్రప్రసిద్ధము. కాని తరువాత తరువాత సంఘమున ఐహికేచ్ఛలు ప్రబలి ఆడంబరజీవితమునకు ప్రజ లలవడసాగిరి. ఐహికేచ్ఛలకు లొంగక నిరాడంబరులై చరించువారికి సూఫీలని పేరు వచ్చెను.

ఆదిమసూఫీలనుగురించి జామీ ఇట్లు చెప్పుచున్నాడు:—‘సూఫీలలో అబూహాషిమ్ ప్రథముడు. ఈయన అరేబియాలో జన్మించినను తనజీవితకాలము నంతను ఈజిప్టుదేశమున గడిపెను. తరువాత ‘దున్నూన్’, సూఫీమతసిద్ధాంతములను బోధించెను. అతని పిదప బాగ్దాదు పురవాసుడను ‘జునైద్’ ఆసిద్ధాంతములను గ్రంథరూపమున వెలువరించెను. షిబ్లీ వానిని బహిరంగముగ ఉపన్యసించెను. ఇబ్రాహీమ్ఆదమ్, దావూద్, ఫుదైలిబిన్ ఇయాద్, మఅరూఫ్, రాబియా—వీరు తొలిప్రఖ్యాత సూఫీకవులు.

ఆదిమసూఫీలు కేవలము భక్తులు. గురుపరంపరాగతములైన ప్రవక్తగుప్తసిద్ధాంతములను వారు తమ శిష్యులకు బోధించుకొనుచు తపోనిరతులై యుండిరి. బహుదైవతారాధనమునకు ప్రతికూలముగ ప్రవక్త ఉపదేశించిన ఏకేశ్వరోపాసనమును, ద్వైతతత్త్వమును నాటిపండితులయందును, ప్రజలయందును దృఢముగ పాదుకొనియుండెను. బహుదైవతారాధనపరులై అజ్ఞానకూపమున పడియున్న నాటి ఆదేశపు ప్రజలకు ప్రవక్త సామాన్యజ్ఞానదుర్గ్రాహ్యమగు అద్వైతతత్త్వమును బహిరంగముగ బోధించలేదు. ‘నీవు బోధించువారి మేధాశక్తికి ఉచితమగునీతిని బోధించుము’ అని ఆయన ఉపదేశము. ఆయన భావిని గ్రహించెను. పరమేశ్వరైక్యమున ప్రవర్తించిన బుద్ధి క్రమముగా అద్వైతమునకు పరిణమించునని ఆయనకు తెలియును:

“సర్వాజీవే సర్వసంస్థే బృహంతే తస్మిన్హంసో
భ్రామ్యతే బ్రహ్మచక్రే,
పృథగాత్మానం ప్రేరితారంచ మత్వాజుష్టస్తత
స్తేనామృతత్వమేతి.”

(ఈశ్వరునకు తాను భిన్నుడనని తలచి జీవుడు, అన్నిటికి జీవనరూపమును, లయస్థానమును, విస్తారమును అగు ఈ బ్రహ్మచక్రమున తిరుగుచున్నాడు. అట్లు ద్వైతభావముతో భగవంతుని సేవించి ‘నేనే బ్రహ్మస్వరూపమైతిని’ అని తన్నుతాను తెలిసికొని అమృతత్వమును బడయుచున్నాడు.) అని శ్వేతాశ్వతరోపనిషత్తు. ఇట్టి పరిణామమునే ప్రవక్త అభిమతించెను. ఈపరిణామ ఫలము సూఫీమతము.

ఆత్మ పరమాత్మతత్వము దుర్బోధ మనియు, అజ్ఞానము స్వయంకృషిచేగాని లభ్యము కాదనియు ప్రవక్త చెప్పెను. 'ఆత్మయనగేమి?' అని ఆయన నొకరడుగగా, 'అది భగవంతుని ఒకఆజ్ఞ' అని ఆయన ప్రత్యుత్తరము. 'సృష్టిప్రకారమును చెప్పుడు' అని మరియొకరడుగగా 'సఈక్షత లోకాన్ను సృజాఇతి,... సఇమాల్లోకానసృజత' అనునట్లే 'కున్‌ఫయకూన్' (సృజించుదునుగాక అని సంకల్పించగా సర్వసృష్టియు నాయెను) అని ఆయన ప్రతివచించెను. మానవుడు సహజముగ జిజ్ఞాసువు. జంతుప్రపంచమున లేని ఈ మహద్గుణము మానవజాతియం దుండుటవలననే మానవజాతి జంతుజాతికన్న నగ్రగణ్యమైనది. మానవుడు దేనినైనను చూచి ఊరుకొనలేడు. 'ఇది ఏమి' అని తర్కించును. అతనిబుద్ధికి అనుగుణమగు సమాధానమే అతనిని తృప్తిపరచును. పైరెండుప్రశ్నలకును ప్రవక్త యొసగిన ప్రత్యుత్తరములు సమాధానములు కావు; ప్రహేళికలు. ఆప్రశ్నలకు జవాబు "తపసా బ్రహ్మ విజిజ్ఞాసస్వ" అనియే.

ఇట్టితపసి సూఫీ. 'కో౽హం? ముక్తిః కథం? కేన సంసారం ప్రతిపన్నవాన్?'—వీనిసమాధానముల నతడు అన్వేషించినది. ఈప్రశ్నలకు బాహ్యమతము చెప్పిన సమాధాన మిది:—'నీవు దేవునిచే సృజింపబడిన ఒక వ్యక్తివి. దేవుడు నీప్రభువు. నీ వాతనిసేవకుడవు. ఆ దేవుని మానసికముగ ప్రార్థించి, మతవిధులను నెరవేర్చుచు, నిషిద్ధముల దరిచేరక నీతిమార్గమున చరించిన ముక్తి కలుగును. అట్లు కానిచో నరకమునకు పాల్పడుదువు. ఈప్రపంచము నీకొరకు నిర్మితము. ఋజుమార్గమున దీని ననుభవింపుము. దీనికి భయపడి సన్యసించకుము. ధీరుడవై పురుషార్థముల నిర్వర్తించుము'.

సూఫీచెప్పెడి సమాధానము వేరు. వినుడు:

"నాఆత్మ! నేను ఎంతయో గాలించి చూచితిని. నాప్రియుడు తప్ప మరేదియు నీయందు కాన్పింపలేదు. నీవే అతడు."—రూమీ.

"ఆమహత్తర తేజస్సులో 'నేను', 'మనము', 'నీవు'—ఇవి లేవు. 'నేను', 'నీవు', 'మనము', 'అతడు' అంతయు నొకటే పరమార్థము."—హల్లాజ్.

'నీవు', 'నేను' అనుభేదము నశించినగాని మానవునకు ముక్తిలేదు. మానవుడు తన అజ్ఞానముచే లోకమును భిన్నముగ చూచుచున్నాడు. ఈ అజ్ఞానము నశించిన ముక్తి సిద్ధించును.

ఈప్రపంచము భిన్నభావమున కాన్పించుచున్న ఒక మాయాజాలము. దీని భేదించుకొని బయటకు రమ్ము.

బాహ్యమతస్థు లీసమాధానములను ఏవగించుకొనును. అందుచేతనే బాహ్యమతగురువులగు ఖాజీలు సూఫీలను కాఫరులని పిలుచుచు వారిని హింసించుచుండిరి. రాజులుసైతము ఖాజీలప్రోద్బలమున వారిపై వివిధ దండనలను విధించుచుండిరి. మన్సూర్, జునైద్, దున్నూన్, ఉమర్ ఖయామ్ మున్నగు సూఫీ లందరును వీరి అవజ్ఞలకు పాల్పడినవారే. ఈ దురాత్ములు వారిపుస్తకములను కాల్చియు, తత్పుస్తకపఠనమును నిషేధించియు ఎట్లో సూఫీమతము నణగద్రొక్క ప్రయత్నించిరి.

ఇట్టి పరిస్థితులలో సూఫీలు కవిత నాలంబనముచేసికొని తమ సందేశమును నిర్వహించుకొనదలచిరి. కవితాప్రతిభగల సూఫీలు తమ సిద్ధాంతములను ఖండకావ్యాంతస్థమొనర్చి శిష్యులతో తాము భిక్షాటనముచేయుచు ప్రతిగృహద్వారమునను నిలిచి పాడుచుండిరి. ఈవిధముగ సూఫీసిద్ధాంతములు ఇంటింటను ప్రాకిపోయెను. ప్రవక్త అభిలషితార్థము సిద్ధించెను. క్రమముగ ప్రజలు సూఫీల అర్థమును గ్రహించసాగిరి. సూఫీలు ఖురాన్‌లోని అంతరార్థము తీసి ప్రజలకు చూపించిరి. ఈసారి పండితులుకూడ వారిని నిరసించలేదు; మహాత్ములుగా వారిని స్వీకరించిరి. ఇప్పుడు సూఫీలు కాఫరులు కారు; మొహామ్మదీయతాపసులు.

ఇంక సూఫీమతచరిత్రము నింతటితో విరమించి, పారశీకమున ఈకవిత ఎట్లు మొలకలెత్తినదియు, ఎట్లు పరివృద్ధి నందినదియు తెలిసికొందము.

3

సల్జుకీయులకాలమున గజనవీయస్థానమున సనాయీకవి మన్ననల బడయుచుండెనని పైన చెప్పియున్నాను. సూఫీకవితను కాలానుక్రమముగ నెరుగ

గోరుచో సైషాపురమున వీడి గజనీనగరమున కొకసారి మరలక తప్పదు.

సైషాపురమున సల్జుకీయులు పరిపాలించుచుండగా అప్పటికి కొనఊపిరితో నున్న గజనీప్రభుత్వము బహరామ్‌షాః కాలమున ఒకింత తలయెత్తెను. ఈ ప్రభువుఆస్థానకవి సనాయీ. బహరామ్‌షాః తనపితామహుండగు మహమూద్ వలె కవిపక్షపాతి. సనాయీ ఇతనికి ప్రత్యేకము ప్రేమపాత్రుడు. తన చెల్లెలి నతని కిచ్చివివాహము చేయవలెనని బహరామ్‌షాః ఉద్దేశించెను. ఇంతలో సనాయీ సూఫీమతమును గ్రహించెను.

సనాయీ సూఫీయైనవృత్తాంతము వింతయైనది. హిందూదేశముపై దండయాత్రకు వెడలనున్న బహరామ్‌షాఃను పొగడుచు పద్యముల రచించి సనాయీ ఒకనాడు రాజాస్థానమునకు వెళ్లుచుండెను. ఆసమయముననే రాజసౌధమునకు ద్రాక్షాసవము గొనిపోవుచున్న సాఖీ నొకపిచ్చివాడు మార్గమున నాపి 'అంధుడగు బహరామ్‌పానపాత్ర నిమ్ము; అంధుడగు సనాయీ పానపాత్రనిమ్ము' అని కేకలు వైచెను. సాఖీ అందుకు కోపించి 'ప్రభువగు బహరామ్‌షాఃను, కవితిలకుడగు సనాయీని ఏల అట్లు నిందించెదవు' అని అడుగగా ఆపిచ్చివాడు, 'క్షీణించి కొనఊపిరితో నున్న గజనీరాజ్యమును చక్కబెట్టుకొనకుండ పరదేశములపై దాడివెడల నిశ్చయించిన బహరామ్ అంధుడుకాడా? పొట్టకూటికై పలుకల్లల నాడి బంటువలె దుష్టులగు రాజులను పొగడెడు సనాయీ అంధుడుకాడా?' అని వెడలిపోయెను. తత్క్షణమాతడు తనచేతనున్న పద్యములను చించివైచి ఇంటికి మరలెను. అబూయూసుఫ్ ఆకాలపు సుప్రసిద్ధయోగి. సనాయీ ఆమహాత్మునియందు శాంతి బడయగోరి ఆయనకు శిష్యుడాయెను. నాటినుండియు సనాయీ సూఫీ.

రాజసోదరికరము నొల్లక, సమస్తభోగములకు ఆలవాలమగు రాజాస్థానమును తృణప్రాయముగ నెంచి, సత్యప్రచురణమే తన జీవితవిధిగా గ్రహించిన మహాత్ముడు సనాయీ. ఈయన ప్రతిజ్ఞ వినుడు:

"బాధాదుఃఖములచే పీడితముకాని హృదయము ప్రేమచిహ్నిత మెట్లగును?

నీప్రేమనే నే నభిలషించితిని; నాకు సంపద లక్కరలేదు.

సంపదలు ప్రాపంచికములు. ప్రపంచముతో ప్రేమ కలిసి మను టెట్లు?

నా హృదయసీమ నీ వలంకరించినంతకాలము శోకము నన్ను బంధింపజాలదు."

సనాయీ పారశీకమున సుప్రసిద్ధసూఫీకవులలో ప్రథముడు. ఇతని ప్రతిపద్యమునందును నవీనత, భావగాంభీర్యము, రచనాసౌలభ్యము కాన్పించుచుండును. పెక్కుఖండకావ్యములనేకాక సనాయీ మరి ఆరు కావ్యముల రచించెను: హదీఖతుల్ హఖీఖత్ (సత్యారామము), తారీఖాతహఖీఖ్, సైరుల్ ఇబాద్ ఇలాముఆద్ (మానవుని పరలోకయాత్ర), ఇష్క్ నామా (ప్రేమ), అఖల్ నామా (బుద్ధి), కార్ నామా (కర్మ). తుది మూడుకావ్యములు కేవలము తాత్త్వికములు.

ఇతని దివాన్‌నుండి ఒకఖండిక నిట ఉదాహరింతును:

"ప్రియతమా! నీకు నాహృదయము సమర్పించుకొంటిని. ఈ దీనుని హృదయము ప్రేమపరిపూర్ణమని ఎరుగుదువుకదా? సెలవిమ్ము, పోయివచ్చెదను.

నీపునర్దర్శనభాగ్యము మరి కలుగదు. ఈఎడబాటు క్షణమునేని కౌగిలించుకొనెదను. ఇంక సెలవిమ్ము.

ఓ కఠోరమాయావినీ! నీవినీలకుంతలములను, నీవినిర్మలాస్యమును దివ్యతేజోవిభాసితమగు నాజీవితమున అంధకారమును, శూన్యమును సమకూర్చినవి.

నీయావనము, నీముంగురులు నన్ను సందేహమువలె, భయమువలె వేధించుచున్నవి.

తడిలేక బీటలువారిన పెదవులతోడను, అశ్రుధారలు కురియు నయనములతోడను నేను జ్వాలల మధ్యమున నున్నాను; నన్ను వీక్షింపవా? నెచ్చెలీ! సెలవిమ్ము."

౪

౧. నేడు పారశీకమున ఫకీరులు పల్వురు బాబా తాహిర్ పాటలనే పాడుచుందురు. ఉత్తరహిందూస్థానమున కబీర్ పాటలకుగల స్థానము పారశీకమున బాబా తాహిర్ పాటలకు కలదు. సర్వజనసుబోధ మగునట్లు సూఫీతత్త్వమును ఇతడు వ్యావహారికభాషను రచించెను. ఈమహాత్ముడు తనజీవితకాలముననే పరమయోగియని పేరువడెను. పల్వురురాజులు అతడు నివసించు కొండ కడకు పోయి అతనిని దర్శించుచుండిరి.

హమదాన్ నగరమునకు సమీపమున ఖిదర్ అను కొండపై బాబాతాహిర్ బాబాజాఫర్, ఫాత్మా అను మరిఇద్దరు సూఫీలతో వాసముచేయుచుండెను. ఒకనాడు తుఘ్రిల్ బేగ్ చక్రవర్తి వీరిని దర్శించగా బాబాతాహిర్ "ఓయీరాజా! దేవుని ప్రజలకు నీవేమి చేయనెంచితివి?" అని ప్రశ్నించెను. "తమ ఆజ్ఞానువర్తిని" అని రాజు ప్రత్యుత్తరమిచ్చెను. "నాఆజ్ఞానువర్తి వగుటయేల, భగవదాజ్ఞానువర్తి వికమ్ము. క్షేమ భగవంతుని అభిలాషము." అని బాబాతాహిర్ ప్రత్యుత్తర మిచ్చెను.

౨. నాటిసూఫీలలో అబూసయీద్ ఒక ప్రఖ్యాత కవి. ఇతనిపద్యములు ఉమర్ ఖయ్యామ్ పద్యములవలె పొందికగునవ్కము కలదిరైయుండును. ఇతని ప్రతిభ అసామాన్యము. తత్త్వజ్ఞశిరోమణియగు అబూఅలీసీనాను ఇతడు కలిసినపుడు అబూఅలీసీనా ఈక్రింది భావముగల పద్యమును చెప్పెనట:

"భగవత్కృప మన కాలంబనీయము. ఈశ్వరుడు మనపాపముల నశింపజేయును. అతనికృప కలిగినచో అసంభవము సంభవమగును."

దానికి అబూసయీద్ ఇచ్చిన ప్రత్యుత్తరము చూడుడు:

"ఓపాపీ! నరకమునకు భయపడి నీదుష్కర్మలను మరపింపజాలుదువా? వ్యర్థముగ భగవత్కృపను అలంబనీయముగ గ్రహించుచున్నావు. నీపాపములు నశించు టెట్లు? నీదుష్కర్మలు మంచి వెట్లగును?"

ఉమర్ ఖయ్యామ్ కూడ ఇట్లే నుడివెను:

"నీఅశ్రువులును, నీమతవిధులును నీపాపగ్రంథము నుండి ఒకపంక్తినైనను చెరుపజాలవు."

అబూఅలీసీనా తత్త్వజ్ఞుడు. ఐనను బాహ్యమతవాసన పూర్తిగా అతనిని విడువలేదు. అబూసయీద్ తన్నుతాను తెలిసికొనిన ముక్తజీవుడు; ప్రేమయోగి. అతనిసమాధిపైని ఈక్రిందివాక్యమును చూడుడు:

"ఇట నొకప్రియుడు సమాధి విష్టుడైనాడు."

'ప్రేమరహస్యము నెరిగిన మరియొకప్రియుఁ డెవడేని నాసమాధికడ నాగి నాప్రేమ నభినందించును.' ఇతనిసమాధిపై ఈ వాక్యమును చెక్కించుటందలి ఉద్దేశమిది.

ఇతని మరికొన్ని పద్యములను చూడుడు:—

"'ఎవరిది ఈసౌందర్యము?' అని నేనడిగితిని. 'సర్వమును నేనేకనుక నాయదియే' అని అతడు ప్రత్యుత్తరమిచ్చెను. ప్రేమ, ప్రియుడు, ప్రేమసి—అంతయు నేనే. సౌందర్యము, దర్పణము, నేత్రములు—అంతయు నేనే."

"హృదయాహ్లాదకరమగు చంద్రుని అందమును తిలకింపుము. అతని సౌందర్య మత్యంతము. సూర్యప్రభతో కూడిన అతనిముఖమును చూడుము. అతని ముఖముపై జారిపడుచున్న ఆ నల్లని ముంగురులను చూడుము."

3. షేక్ అబ్దుల్లా అన్సారీ ప్రార్థన పద్యములను రచించుటలో అసమానుడు. 'రుబాయీ' లను అధికముగ రచించిన కవులలో ఇతడొకడు. ఇతడు 'హీరటు' నగరమున జనించెను. ఇతని కావ్యములలో 'మనాజిలుల్ సాయెరీన్' (యాత్రికునివశలు), అన్వారెతహకీఖ్ (జ్ఞానదీపిక) అనునవి ప్రసిద్ధములు. ఇతని ఒకపద్యమును చూడుడు:

"నాకు మధువుగాని, మధుపాత్రగాని అక్కరలేదు; నేను నీయందు ప్రమత్తుడను.

ఇతర జాలములనుండి విడువబడిన నీమృగమును నేను.

కాబాయందును, సగోడాయందును నేను నిన్నే గాంచుదును. నాకు కాబారేమి, సగోడారేమి?"

ఆంధ్రకవుల ప్రతిభ

హరి రాధాకృష్ణమూర్తి గారు

౪. భానుకవి

కళింగదేశమునందు నొకప్పుడు కాటకము సంభవించినది. వర్షములు లేవు. పైరులా పదనునకు నీళ్లు గానక మలమల మాఁడఁజొచ్చినవి. గోదావరీస్వర్ణోదకములచే నింపఁబడిన అత్తినతటాకమునందు మాత్రము నీరున్నది. గత్యంతరము లేని ప్రజలు భానునియొద్ద కరిగి,—

పైరులు రుగ్మతన్ బడలి వంచిన శీర్షముఁ బైకి నెత్తకే
సోరును గోలుపోయె; నొకసారియుఁ బిల్చిన మారు పల్కవో
ధీర, భిషఙ్మణీ, సుకవిదేవుఁడ వీ విట మాదుపాల మా
పైరులఁ గాచి మాకుఁ గనుపండువు సేయు శుభంబు లయ్యెడున్.

వర్షము లేదు దైవ మది వంచనఁ జేయఁగఁ జూచెఁ బేదలౌ
కర్షకులన్; మహావిభవశాముకులం దలపెట్టఁబోఁ డిదే
ధర్షమొ యే మెఱుంగ మిఁక ధార్మికబుద్ధిని బూని మోదమా
వర్ష, యనుగ్రహించి పలుబాముల నొందెడి మమ్ముఁ బ్రోవుమా.

కంటికి మంటికిన్ వ్యవధి గానక యేడ్చుచునుంటి మయ్య, మా
యింటను భార్యలున్ శిశువు లింతకు జీవనవృత్తి లేమి; నే
మంటిమి నైన నిన్ను విడనాడము మాదు మొరాలకించి మా
పంటలు మాకు వచ్చు నొకవాక్యముఁ బల్కు శ్రవఃప్రియంబుగాన్.

భా ను క వి

అడలకుఁడు రైతు లడలిః — అడలును దేశంబు మీఱ లడిగిన యర్థం
బొడఁబడెదు గండివడి ంగా — మడు గది కేదారములను మన్ననఁ జేయున్.

*   *   *   *

ప్ర జ లు

దేవ భవత్సమానుఁడగు ధీయుతుఁ డెచ్చటనైన నున్నె? మా
జీవము లన్ని నిల్పితివి జీవసమాదరణంబుచేత నో
ధీవర, పంచభూతముల తేజము నైనఁ గలంచఁగల్గు నీ
భావము నెంచఁగల్గుదుమె పండితశేఖర, సత్కవీశ్వరా!

———

శ్రీ కం. వీరేశలింగకవి - నవలలు*

టి. రామేశ్వరరావుగారు

తెలుగుభాషలో నాటకాలు, ప్రహసనాలు, నవలలు, వ్యాసాలు మొదలైన వాఙ్మయభాగాలన్నీ నూతనయుగానికి సంబంధించినవే. పైవాఙ్మయశాఖ లన్నిటిలోను మొదట కృషిచేసినవారు శ్రీ వీరేశలింగకవి.

"..........తెలుగులో మొదటి వచనప్రబంధమును నేనే చేసితిని; మొదటి నాటకమును నేనే తెనిగించితిని; మొదటి ప్రకృతిశాస్త్రమును నేనే రచించితిని; మొదటి ప్రహసనమును నేనే వ్రాసితిని; మొదటి చరిత్రమును నేనే విరచించితిని; స్త్రీలకై మొదటి వచన పుస్తకమును నేనే గావించితిని."

(కం. వీ. స్వీ. చ. రెం. ౨౩౨ పుట. †)

ఆదినవలకర్తయైన వీరేశలింగకవి అయిదు వచనప్రబంధాలు రాసేరు. ఆఅయిదు యేవంటే—

౧. రాజశేఖర చరిత్రం—ఇదొక పెద్ద నవల. ౨. సత్యవతీచరిత్రం—ఇదొక నవలిక, అంటే చిన్ననవల. ౩. చంద్రమతీచరిత్రం—ఇదొక కథ. ౪. సత్యసంజీవిని—ఇదొక కథ. ౫. సత్యరాజాపూర్వదేశయాత్రలు —ఇది నవల జాతికి చెందిన కావ్యం. ఈవచనప్రబంధాలను రెండుమూడువిధాలుగా విభజించవచ్చు. వాటిలో యేవొక్క పద్ధతైనా అవలంబించి గ్రంథ విమర్శ ప్రారంభించవచ్చు. ఆవిధా లేవంటే- ఒకటి, పెద్దవచనప్రబంధాలను మొదట విమర్శించి తర్వాత చిన్నవాటిని విమర్శించవచ్చు. రెండు, నవలలను మొదట విమర్శించి తర్వాత కథలను విమర్శించవచ్చు. మూడు, గ్రంథాలను వాటి కాలానుక్రమంగా యేర్పరచి విమర్శించవచ్చు. తక్కిన పద్ధతులకంటె ఆఖరు పద్ధతి కొంత మేలైనది. గ్రంథకర్తయొక్క మానసికపరిణామం బాగా విశదంచేస్తూ గ్రంథాలను విమర్శించవచ్చు. ఈపద్ధతినే గ్రహించి విమర్శిస్తాను.

౧. రాజశేఖరచరిత్రము ‡

ఈనవలయొక్క ఉత్పత్తిచరిత్ర యేమంటే—

'.......కాని యింతలో నాబుద్ధి మాలి యింకొక వంకకు మరలినది. తెలుగులో వచనకావ్యము లంతగా లేవు. వచనకావ్యమని చెప్పదగినది చిన్నయసూరిగారి నీతిచంద్రిక యొకటి యున్నది; అదియు పూర్తిగాక యర్ధమే యయియున్నది. విక్రమార్కుని కథలు, పంచతంత్రము, కాశీమజిలీకథలు అను గ్రామ్యగ్రంథములు కొన్ని యున్నను వానిని పామరులే గాని పండితులు చదువకుండిరి. ఈస్థితి విచారింపగా దేశములో పద్యకావ్యములకంటె వచనకావ్యములను వ్రాయుట యెక్కువ యుపయోగకరమని నాకు తోచినది.'

(కం. వీ. స్వీ. చ. రెం. ౧౩౭-వ పుట.)

ఈయోచనవల్లే కవి మొదట విగ్రహతంత్రం రాసేడు. కవి అట్టిసంకల్పంలో వుండగా .ఎస్. రంగయ్యసెట్టిగారు

---

* ఈవ్యాసము ౨౬-౩-౧౯౩౧ నాడు భారతికార్యాలయమునకు చేరినది. —సం. భా.

† కం. వీ. స్వీ. చ. రెం. అనేది కందుకూరి వీరేశలింగ చరిత్ర రెండోభాగాన్ని తెలుపును.

‡ రాజశేఖరచరిత్రము ౧౮౭౮ - వ సం. లో ప్రకటింపబడింది.

"తెలుగులో నొక స్వయంకల్పితమైన వచన ప్రబంధమును వ్రాయుటకు మీరు పూనుకొనలేరా."

(కం. వీ. స్వీ. చ. రెం. ౧౮౧-వ పుట.)

అని ఒకవుత్తరంలో రాసేరు. కవియొక్క సంకల్పానికి యీసూచన తోడయింది. ఈ సూచనయొక్క ఫలితమే యీనవల. ఇట్టి గ్రంథరచనకు కొంతవరకు కారకులు శ్రీ సెట్టిగారు. అటుతర్వాత వీరేశలింగంగారు తమ యోచనలనుగూర్చి

"తెనుగులో నొకవచనప్రబంధమును వ్రాయుటకు మీరు పూనుకొనలేరా" యని రంగయ్యసెట్టిగారు తమ ప్రథమలేఖలో వ్రాసినప్పుడే యీపనికి పూనుకొనవలెనని నా కుద్దేశము కలిగినది. మొట్టమొదట నొక చిన్న యింగ్లీషు ప్రబంధమును దేనినైనను తెలిగించి శైలి కుదురుపఱుచుకొని తరువాత స్వకపోలకల్పితమైన వచన ప్రబంధమును వ్రాయబూనుకొనవలెనని తలచి గోల్డుస్మిత్తనెడి యింగ్లీషుకవి చేసిన "వైకార్ ఆఫ్ వేక్‌ఫీల్డు" అను కథను తెలిగింప నారంభించి రెండుమూడు ప్రకరణములు వ్రాసితిని. విదేశకథయు దాని భాషాంతరమును మనవారి కింపుగా నుండదని తోచి చేసిన భాగము నా మనస్సునకే తృప్తికరముగా నుండనందున దానిని మాని వేసి రాజశేఖరచరిత్రమును వ్రాయ నారంభించితిని. ఇంగ్లీషుకథకును దీనికిని విశేష-సంబంధము లేదు. అది యొకయుద్దేశముతో చేయబడినది; ఇది వేఱొక యుద్దేశములో జేయబడినది. మనలోగల మూఢవిశ్వాసములను పోగొట్టవలెనన్న ముఖ్యోద్దేశముతో నేను దీనిని వ్రాసితిని. ఇది యించుమించుగా స్వకపోలకల్పితమనియే చెప్పవచ్చును.'

(కం. వీ. స్వీ. చ. రెం. ౧౮౩-వ పుట.)

ఇట్టినవల ఆంగ్లగ్రంథాన్ని కొంత అనుసరించివుంది. కాని ఆగ్రంథంయొక్క వుద్దేశం వేరు, ఈగ్రంథంయొక్క వుద్దేశం వేరు. ఇంచుమించుగా యిది స్వకపోలకల్పితమే.

రాజశేఖరచరిత్రము ఈనవలయొక్క అసలుపేరు కాదు. ఇది నామాంతరం. ఈ నవలయొక్క అసలుపేరు 'వివేకచంద్రిక'. ఈ వివేకచంద్రికయొక్క గ్రంథపీఠికలో యీ విధంగా రాయబడివుంది:

'ఈవరకు మన యాంధ్రభాషలో జనుల ఆచార వ్యవహారములను దెలుపుచు నీతిబోధకములుగా నుండు వచనప్రబంధము లేమియు లేకపోవుట యెల్లవారికి విశదమయియున్న దిగదా......అటువంటి లోపమును తొలగింపవలయునని ......నే నీగ్రంథమును......ప్రకటించితిని.'

ఇట్టిగ్రంథం కేవలం నీతులు చెప్పేదిగానే గాక వాడుకలో నున్న ఆచారవ్యవహారముల దెల్పుచు నీతిబోధకంగా వుండేటట్లా గ్రంథకర్తచే నిశ్చయించబడింది. ఇంకా యేమిటంటే

'ఈగ్రంథముయొక్క కథను గల్పించుటలో గోల్డుస్మిత్తను నింగ్లీషుకవీశ్వరుని గ్రంథసహాయమును గొంత బొందితిను దానికిని దీనికిని విశేషసంబంధ ముండదనియు, దీనియందు వ్రాయబడిన విషయము లన్నియు నూతనములే యనియుగూడ విన్నవించుచున్నాడను.'

ఈరకంగా యీ గ్రంథ మాంగ్లగ్రంథ సహాయంకొంత పొందిందని తెలుస్తూంది. ఆసహాయ మేయేవిషయాల్లో వుందో ఆగ్రంథాన్ని, యీగ్రంథాన్ని సరిపోల్చి చూద్దాం.

ఈరెండు నవలలకు పోలిక కథాంశాల్లోను, పాత్రల్లోను, కావ్యవస్తువులోనుకూడా వుంది. ఈకథానాయకుడైన రాజశేఖరుడికి మూలగ్రంథ (మూలగ్రంథంపేరు వేక్‌ఫీల్డ్ యొక్క మతగురువు) కథానాయకుడైన డాక్టరుప్రిమ్‌రోజ్‌కు కొన్ని పోలిక లున్నాయి.

ఇద్దరూ ధనం పోగొట్టుకుని. దరిద్రస్థితికి వచ్చేరు. కాని ఆధనసష్టానికి కారణాలు వేరు వేరు. ఇద్దరూ అప్పు తీర్చలేకపోయి జైలులో పడ్డారు. ఇద్దరూ జైలులోంచి వుత్తరాలు తమ పాలకులకు రాసేరు. ఇద్దరూ అంత మీదు నష్టమైన ధనాన్ని పొందేరు.

ఈనవలలోని రామరాజుపాత్ర మూల గ్రంథంలోని బర్‌చల్ పాత్రను పోలివుంది. రామరాజుయొక్క అసలుపేరు శ్రీకృష్ణజగపతిరాజుగారు. బర్‌చల్ యొక్క అసలుపేరు సర్ విలియం తారన్‌హిల్. ప్రిమ్‌రోజ్ తన కొడుకైన జార్జిని వుద్యోగనిమిత్తమై స్థలాంతరానికి పంపుతాడు. అలాగే రాజశేఖరుడు కూడా తన కొడుకైన సుబ్రహ్మణ్యాన్ని పిఠాపురానికి పంపుతాడు. ప్రిమ్‌రోజ్ కూతురైన సోఫియా యితరులచేత యెత్తుకుపోబడి బర్‌చల్ చేత రక్షింపబడుతుంది. రాజశేఖరుడి కూతురైన సీతకూడ అట్లే యెత్తుకుపోబడి రామరాజుచేత రక్షింపబడుతుంది. లివీ(ప్రిమ్‌రోజ్ యొక్క పెద్దకూతురు) చావు, రుక్మిణి చావుకూడ వుత్తుత్తచావులే. ఆదశకు కారణాలు వేరువేరు. ప్రిమ్‌రోజ్ కు బర్‌చల్ కు ఒకవుత్తరంవిషయమై తగాదా వస్తుంది. కాని నిజస్థితి తెలియగానే ఆతగాదా తీరిపోతుంది. అలాగే రాజశేఖరుడికి రామరాజుకు. మిస్టర్ తారన్‌హిల్ వంటివాడు శోభనాద్రిరాజు. వీళ్లిద్దరూ ఆఖరున శిక్షపొందుతారు. జన్‌కిన్‌సన్ వంటివాడు మంచిరాజు పాపయ్య. ఈమోస్తరుగా కథాంశాల్లోను, పాత్రల్లోను కొన్ని కొన్ని పోలిక లున్నాయి. కాని యీసంబంధం మొత్తంమీద విశేషంగా లేదు. ఆఘటనలు కొంతవరకు సమానంగాని వాటికి సంబంధించిన ముందుకథ వెనుకకథ వేరే. ఆమాత్రపు అనుకరణ మెక్కువ లెక్కచేయతగింది కాదు. ఈవచనప్రబంధమందుకంటె మన పూర్వులు రాసిన పద్యప్రబంధాల్లో. మూలకథ యించుమించుగా అంతా గ్రహించబడివుండేది. అట్లుగాక యీనవల సాధ్యమైనంతవరకు స్వకపోలకల్పితమై వుంది. మూలకథలో లేని అంశాలు దీనిలో అనేక మున్నాయి.

ఈనవలలో ప్రకరణాలమొదట వున్న పాడిమాటలు మూలగ్రంథాన్ని అనుకరించి రాయబడ్డాయి. కావ్యవస్తువిషయమై యేమిటంటే మూలగ్రంథంలోని కొన్ని కొన్ని వాక్యాలే ఈనవలలోకి తర్జుమాచేసుకోబడ్డాయి. ఈనవల మూలనవలలాగే లోకవిషయమైన మెన్నో సాధారణధర్మసూత్రాలతో (Generalizations) నిండివుంది.

ఈగ్రంథనామం వివేకచంద్రిక. అంతమాత్రంచేత యిది కేవలం నైతికరచనఅని తలచ నవసరంలేదు. వినోదంగా చదువుకోవాలనుకునేవాళ్లు అలాగే చదువుకోవచ్చు. నీతిబోధ అడ్డురాదు. కథయొక్క కల్పన అంత ఆకర్షకంగా వుంటుంది. దీనివల్ల నీతిలాభం కూడా పొందుచూ మనుకునేవాళ్లు వినోదాన్ని నీతినికూడా పొందుతారు. కథలో ఈరెండు గుణాలుకూడా స్పుటంగా వున్నాయి.

ఈనవలపేరు వివేకచంద్రికకదా! ఈవివేకచంద్రికాప్రసరణానికి ముందు సంఘమందు అవివేకధ్వాంత ముండాలికదా! ఆఅవివేకధ్వాంత మెటువంటిది? అప్పటిసంఘంలో యెటువంటి అజ్ఞాన ముండేది? ఈగ్రంథంలో యెట్టి అవివేక మెత్తిచూపించబడింది? అన్న సంగతులు చూద్దాం.

విపరీతమైన ధర్మశాస్త్రాలయొక్క ఫలితం దురాచారాలు. కథాకాలంనాటి సంఘంలో ఆరకంగా వుండవలసిన దురాచారాలన్నీ వున్నాయి. అప్పటి సంఘంలో జ్యోతిశ్శాస్త్రమందు నమ్మకం; ధనార్జనకు బైరాగి వేషం; గ్రహాలు, పిశాచాలు, మంత్రశాస్త్రమందు నమ్మకం, దొంగమంత్రజ్ఞులు; స్త్రీవిద్య లేమి, స్త్రీస్వాతంత్ర్యవిహీనత; వివాహాలయం దధికధనవ్యయం; విగ్రహారాధనయందలి మోసం; స్వాములవారి విపరీతభిక్షులు; నాటు వైద్యంలోని బూటకం; ప్రజలు అసత్యాన్ని, అన్యాయాన్ని గౌరవించడం; ప్రకృతిశాస్త్రములయం దయిష్టం; ప్రతిఅల్పాంశానికీ యేదో ఒక ప్రకృత్యతీతకారణం కల్పించి పూజలు, జాతర్లు చెయ్యడం; దొంగతనాలు, దోపిళ్లు; ధనవంతులు చేసే దుర్మార్గాలు మొదలైనవన్నీ వుండేవి. అవే అవివేకధ్వాంతం, అజ్ఞానం. ఇట్లన్నివిధాలా పుచ్చిపోయిన హిందూసంఘం ఈ నవలలో చిత్రించబడింది. ఈఅవివేకధ్వాంతాన్ని భంజించడానికే వివేకచంద్రిక ప్రసరించబడింది.

కథాభాగం, పాత్రలు

రాజశేఖరుడుగా రనబడే స్థితిపరుడొకడు ధవళేశ్వరంలో వుండేవాడు. సామాన్యంగా స్తుతిపాఠాల నభిలషించే ధనికులందరిలాగ—లోభులుకానివారి సంగతి—ధనం వల్ల కన్నుగానక, ప్రపంచజ్ఞానం లేక, పాత్రాపాత్రతలు విచారించక ధనం వ్యయం చేసేడు. ఆయనయొక్క ధనానికి జలగలై పట్టిన ముఖ్యవ్యక్తు లెవరంటే—సిద్ధాంతి, నంబి రాఘవాచార్యుడు, దామోదరయ్య, నారాయణమూర్తి, నిత్యం యింట్లో వున్న యిద్దరు ముగ్గురు వ్యక్తులు. ఇదిగాక రాజశేఖరుడి గృహం సమస్తజనులకు ఉచితభోజనశాల; దానధర్మాదులకు ఉచితధనాగారం.

'ధనవంతుడు గనుక ఆయన కెల్లవారు మిత్రులుగా నుండిరి. ఆ మిత్రసహస్రములో నొక్కడైనను నిజమైన యాప్తు డున్నాడో, లేడో యన్న సంగతిని మాత్ర మాయనకు ధనలక్ష్మి తెలియనిచ్చినది కాదు.'

రాజశేఖరుడు తన పెద్దకుమార్తె అయిన రుక్మిణికి వివాహం చేసి మాన్యాలమీద కొంత ఋణం చేసేడు; దాని వడ్డీ పెరుగుతూంది. సప్తసంతానాల్లో ఒకటైన దేవాలయనిర్మాణం చేయించ నిశ్చయించుకుని ఆంజనేయుడికి గుడి కట్టించ ప్రారంభించేడు. నాలుగేళ్లనుంచి కడుతూన్న పని సగంకంటె యెక్కువ కాలేదు. కాని పనివాళ్లు, ఆశ్రితులు కొంతవరకు భాగ్యవంతు లయేరు. ఒక ఉత్సవ

సమయంలో రుక్మిణికాసులపేరు పోయింది. అది అట్లుండగా రుక్మిణికి వైధవ్యం సంభవించింది. ఆమెకు భూతవైద్యంకూడా చేయించవలసివచ్చింది—నిజంగా రుక్మిణి మొగుడు చచ్చిపోలేదు. కిట్టనివాడొకడు చెప్పిన కబురది. అందుచేత ఆఅంశంతో సంబంధించిన భూతవైద్యం, సోదెలు, పూనడం మొదలైన వన్నీ యెంతనిజమో, మంత్రవేత్త లంతా యెంత ధర్మవర్తనులో మనకురుజువౌతుంది. ఈమోస్తరుగా ఒక మూఢవిశ్వాసం ఖండించబడింది. ఖర్చుకు తగినంత ధనం లేకపోవడంవల్ల, పైగా డబ్బాశ ముదిరిపోయి బైరాగులవద్దవుండే స్వర్ణవిద్య నేర్చుకోవాలని రాజశేఖరుడు తలచి తన వెండిబంగారాలన్నీ ఒక బైరాగి చేతిలో పెట్టేడు. ఆబైరాగి ఆధనంతోకూడా అదృశ్యుడైపోయేడు. ఈ ఘటనతోకూడా రాజశేఖరుడికి నిజమైన దారిద్ర్యం పట్టుకుంది. బంధుమిత్రుల మునపటి ప్రవర్తన యిప్పటి ప్రవర్తన ఆయన కళ్లారా చూసేడు. ఇంట చిల్లిగవ్వ లేదు. పూలమ్మినచోట కట్టెలమ్మవలసివస్తూంది. అందుచేత ఆవూళ్లో వుండడానికి మనసొప్పక యిల్లు తాకట్టుపెట్టి బదులుచేసి రాజమహేంద్రవరం ప్రయాణమయేడు.

‘రాజమహేంద్రవరములో నున్నకాలములో రాజశేఖరుడుగారు పట్టణములో నుండెడు ప్రజలకును, పల్లెలలో నుండెడిప్రజలకును నడవడియందేమి వ్యత్యాసముండునో చూడవలెనని యెల్లవారియొక్క చర్యలను బరీక్షింపసాగిరి; కాబట్టి యిప్పుడిప్పు డాయనకు నిజమయిన ప్రపంచజ్ఞానము కొంతవరకు గలుగ నారంభించెను.’

ఆరంభించిందికాని పూర్తిగా ప్రవేశం కలుగలేదు. ఆయన కాశీయాత్ర చేయ సమకట్టి కాలినడకమీద కాశీకి పోతేగాని యాత్రాఫలం పూర్తిగా దక్కదని కాలినడకను సకుటుంబంగా కాశీకి బయలుదేరేడు. దారిలో బందిపోటు అడ్డగించి రుక్మిణిని చంపేరు. ఇంతలో దైవవశాత్తు రామరాజు వచ్చి వారిని రక్షించి రాజశేఖరుడికి కాశీయాత్ర మానుకొమ్మని చెప్పి పెద్దాపురంలో వొకవుద్యోగం చూసి పెడతానని బోధించేడు. రాజశేఖరుడు పెద్దాపురంయొక్క దుర్మార్గాలకు జడిసి ఆవూరు విడిచి ఆదగ్గరవున్న భీమవరం జేరేడు. తన కొడుకైన సుబ్రహ్మణ్యాన్ని ఉద్యోగంలో ప్రవేశించి తనకు సహాయం కమ్మని పిఠాపురం పంపి తాను కారాగృహాధిపతి అయిన శోభనాద్రిరాజుగారి దర్శనం చేస్తూవచ్చేడు. శోభనాద్రిరాజుశీలం రాజశేఖరుడికి మొదట్లో తెలియలేదు. శోభనాద్రిరాజు ఒక బందిపోటు గుంపుకు గురువు. ఆదొంగలు కొల్లగొట్టి తెచ్చిన ధనంలో ఆయనకు కొంత వంతు. రాజుగారి అసలు వుద్యోగమే యిది. ఈరాజుగారి అనుచరులే రాజశేఖరుణ్ణి దోవలో అడ్డగించి రుక్మిణిని చంపేరు.

రాజశేఖరుడి రెండవకుమార్తెఅయినసీతకింకా పెళ్లి కాలేదు. శోభనాద్రిరాజు, తనకు ముండలు తార్చువాడైన మంచిరాజు పద్మరాజుకు సీత నిచ్చి పెళ్లిచెయ్యాలని యత్నించేడు. రాజశేఖరుడు,పద్మరాజ శోభనాద్రిరాజుల చరిత్రలు తెలియనందువల్ల వొప్పుకున్నాడు. కాని

కలిగెను. రుక్మిణివివాహకాలమున చేసిన ధర్మములకై, చేసిన ఋణములవలని నష్టముల ననుభవించియుండుటం జేసి రాజశేఖరుడుగారిక నెప్పుడును పరులకు ఋణపడ కూడదని నిశ్చయము చేసికొనిరి. అంతటినుండి రాజశేఖరుడుగారు మితవ్యయమునే చేయుచు వ్యర్థదంభమునకై ధనము పాడుచేసుకొనక, తమ కీశ్వరుడు దయ చేసినదానితోడనే తృప్తినొందుచు, కలకొలదిని బీద సాదలకు దానధర్మము చేయుచు, కలలోనయిన సత్యము, ధూర్తదయయును దప్పక, "ధర్మోజయతి" యను నీతివాక్యమును సదా హృదయమునం దుంచుకొని సమస్తకార్యములందును నీతిపక్షమును నీగకాలంతేయు దాటక ఋజువుగా ప్రవర్తించుచు మంచివాడని లోకమున ప్రసిద్ధికెక్కి, పెక్కండ్రు మనుమలను మనుమరాండ్ర నెత్తి సిరియు సంపదయు గలిగి చిరకాలము సుఖింపుచుండిరి.'

ఇంతేగాక

'...కన్నులార గాంచి మనసు కరగి యట్టిబాల వితంతువుల దుర్దశను తొలగించుట కేమైన జేయవలయునని పలుప్రయత్నములు చేసియు...రాజశేఖరుడుగారు కొంతకాలమునకు లోకాంతరగతు లయిరి.'

ఆమోస్తరుగా మొదట అవివేకిగా వున్న రాజశేఖరుడు ఒక్క సామాన్యదురాచారాలను గ్రహించడమే కాకుండా సాంఘికదురాచారమైన నిర్బంధవైధవ్యఘోరాన్నికూడా గ్రహించి రూపుమాపడానికి ప్రయత్నించేడు. అవివేకస్థితి యెట్టిదో, వివేకస్థితి యెట్టిదో వొక్క రాజశేఖరుని జీవితమేకాకుండ తక్కిన కొందరి జీవితాలుకూడా నిరూపిస్తున్నాయి. దామోదరయ్య, తనకు గలిగిన కష్టాలన్నీ తాను ధూర్తవైద్యుడనని వేషం వేసుకోడం వల్ల కలిగిన పాపఫలంకదా అని తెలిసికొని పశ్చాత్తాపపడ్డాడు. నీలాద్రిరాజు తన భార్యజీవితాన్ని సంస్మరించుకుని పూర్తిగా పశ్చాత్తాపపడ్డాడు. మంచిరాజు పాపయ్యకూడా అలాగే వగచేడు. ఈమోస్తరుగా అనేక వ్యక్తులు మొదట అవివేకులుగా వుండి క్రమేణ వివేకులయేరు. ఇట్లు గ్రంథానికి వివేకచంద్రికయన్న నామం సార్థకమయింది.

ఈకథ రెండువందలేళ్ల కిందట జరిగినట్టుగా రాయబడింది. దేశంయొక్క అప్పటి స్థితి చిత్రింపబడిందిగాని యిప్పటిస్థితి చిత్రించబడలేదు. అందుచేత యిప్పటివారమైన మనం ఈగ్రంథంలోంచి నేర్చుకోవలసిన వివేక మేమీ వుండదని యెవరైనా అనవచ్చు. కాని అరకమైన సంశయ మక్కర్లేదు. రాజకీయవిషయంలో అప్పటి దశ, యిప్పటిదశ భిన్నంగా వున్నాయి కాని సాంఘికవిషయంలో కథాకాలంనాటిస్థితి గ్రంథరచనాకాలంనాటిస్థితీవొక్కలాగేవున్నాయి. అందుచేత యిప్పటివారు బోధచేసికోవలసిన వివేకమే యిందులో లిఖించబడింది. ఈగ్రంథంలోంచి జనులు నేర్చుకోవలసిన విషయాలెన్నో వున్నాయి. ఆచారాలను, ధర్మశాస్త్రాలను గుడ్డిగా గొర్రెలవలె అనుసరించకుండా విమర్శించి వివేకంతో చరించాలి. ప్రపంచజ్ఞానం, ప్రకృతిశాస్త్రజ్ఞానం అలవరుచుకోవాలి. పురుషులకు స్త్రీలకుకూడా విద్య అత్యవసరం. విద్యాప్రభావానికి సుబ్రహ్మణ్యంజీవితం, రుక్మిణిజీవితం నిదర్శనాలు. సంఘంలో గొప్ప సాంఘికపరివర్తన అవసరం. ఇటువంటి వివేకం సంఘంలో పూర్తిగా కలగాలి.

ఈకాలపువారమైన మనకు ఈకథలోని కొన్నికొన్ని అంశాలు విపరీతంగా కనపడవచ్చు. కాని ఆకాలాని కవి సహజాలే. రామరాజుచరిత్రమాత్రం కొంత విపరీతంగా వుంది. చారులు లేకుండానే ఈతడు సర్వవ్యాపిగా ప్రవర్తించేడు. ఇది విపరీతాంశం.

ఇది నీతిప్రధానమైన గ్రంథంకదా! అందుచేత గ్రంథంలో చదునుపాత్రలు (Flat characters) (చదునుపాత్ర అంటే గ్రంథమంతటా వొక్కటే గుణం కనపరచే పాత్ర) యెక్కువగా వుంటా యనుకొంటాం. కాని నిజమేమంటే దీనిలో చదునుపాత్రలు బహుస్వల్పం. సిద్ధాంతి, హరిశాస్త్రులు, రామశాస్త్రి మొ.వారుమాత్రమే చదునుపాత్రలు. ఇంచుమించుగా తక్కిన వన్నీ నిండుపాత్రలే (Round characters) (నిండుపాత్రఅంటే ఒకటికంటే యెక్కువగుణాలు కనపరచు పాత్ర). రాజశేఖరుడు, రామరాజు, శోభనాద్రిరాజు, సుబ్రహ్మణ్యం, రుక్మిణి మొదలైనవి నిండుపాత్రలు. గ్రంథమందు స్త్రీపాత్రలు తక్కువ, పురుషపాత్రలు హెచ్చు.

ఈనవల వివిధ-రకములైన పాత్రలతో నిండి యించుమించుగా సంఘంలోని అన్ని రకములైన లోపాలు, అక్రమాలు చుట్టివచ్చునట్టి కథాభాగంతో అద్భుతమైన ప్రజ్ఞతో రాయబడింది. కావ్యవస్తువందు, శైలియందు విశేషమౌలికత్వ (Originality) ముంది. కథలో అంతటా గ్రంథకర్తయొక్క అద్భుతమైన భావన వ్యక్తమౌతూంది. మనం సాధారణంగా అజ్ఞానంలో యెక్కువసౌఖ్యం, న్యాయం వున్నా యనుకుంటాం. కాని విద్యలేమివల్ల, అజ్ఞానం వల్ల సంఘం యెలాగ వుంటుందో ఈనవల చూపిస్తూంది. సరళజీవనం లేకపోవడమే కాకుండా అంతా కృత్రిమజీవనమే. అజ్ఞానమైన మనస్సు అన్నివిషయాలనుగురించి విపరీతంగాతర్కించి దురాచారాలను స్థాపించుకుంటుంది. ప్రతివస్తువుకూడ లోకాతీతప్రభావం కలిగి యెక్కుబల్లు జాతర్లు కోరుతుంది. ఇట్లు అనాచారాలతోను, అన్యాయాలతోను, వట్టివేషాలతోను నిండిన సంఘం సుఖపడుతుందా?

ఈనవలలో అనేక గుణాలు కనబడుతున్నాయి. ఇది ఒక్కసాంఘికనైతికనవలే కాదు. నిహూపకత్వం, నిగూఢత్వం (Mystery) గుణాలుకూడా కలిగివుంది. రుక్మిణీనృసింహస్వాములు బతికివున్న సంగతి చదువరికి ఆఖరున తెలుస్తుంది. ఇదే నిగూఢత్వం. నిహూపకగుణాన్నిగురించి వేరే చెప్పనక్కర్లేదు. శోభనాద్రిరాజు, నీలాద్రిరాజు,మంచిరాజుపాపయ్య మొదలైనవా రపరాధులు. రామరాజు, సుబ్రహ్మణ్యం పరిశోధకులు.

ఈనవలశైలి గ్రాంథికం. గ్రంథంయొక్క మొదటిసగంలో శబ్దాలంకారాలు కొంతవరకు కనబడుతున్నాయి. మొత్తంమీద భాష సరళంగా వుంది. జాతీయాలతోను, సామెతలతోను నిండివుంది. అయినా శైలి

యెక్కువ ప్రశస్తంగా లేదు. ప్రవాహం లేదు. చదువరికి తన్మయత్వం కలిగించదు. కుదుకు పోట్ల బండీలాగ యెక్కడి కక్కడే నిలిచిపోతుంది. గ్రంథకర్త చెప్పిన ట్లీగ్రంథ' శైలి కుదురు పరుచుకొనుచున్న'ట్లే వుంది. గద్యతిక్కన శైలి దీనిలో కానరాకుండా వుంది. నవలరచన కిది ప్రథమప్రయత్నంగదా! కనుక శైలి యీలాగు వుండడం సహజమే. కాకున్నా 'విగ్రహం' వంటి శైలిలో రాయడం అలవాటుపడిన కవికి ఈగ్రంథంవంటి సరళశైలిరచనలోకి దిగడం దుముకడంవంటిది. అలవాటు లేనిపనికదా! బహుకష్టం. ఈరకమైన కష్టాని కీశైలే నిదర్శనం.

గ్రంథమం దక్కడక్కడ లేతపరిహాసం (Irony) కనబడుతూంది. ఈహాస్య మెక్కడా వెగటుగా లేదు; ఆనందదాయకంగా వుంది. సంఘమునుగూర్చిన పర్యాలోచనలతోను (Reflections), సాధారణధర్మసూత్రాలతోను ఈగ్రంథం నిండివుంది.

గ్రంథకళనుగూర్చి యేమంటే – గ్రంథకర్త వివేకబోధను ప్రధానంగా పెట్టుకుని కళనశ్రద్ధ చేసినట్టున్నాడు. కథాకల్పనలో హెచ్చు ప్రజ్ఞ వున్నా కథాక్రమంలోను, సంభాషణల్లోను విశేషచాతుర్యం కనబడదు. కథాంశా లెక్కువ నేర్పుతో అతుకబడలేదు. ఇంకా, ఐక్యంలేని అనేకఅంశాలు ఒకొక్కప్పుడు చేర్చబడ్డాయి. పాత్రలతోగాని కథతోగాని వాటికి విశేషసంబంధం లేదు. ఆఅంశాలయొక్క వుద్దేశం కేవలం సంఘశీలం తెలియజేయడమే కాని మరేం లేదు. ఉదా:—తొమ్మిదో ప్రకరణంలోని గృహదహనము, గ్రహశాంతి, పదమూడో ప్రకరణంలోని వైష్ణవరాజశేఖరుల సంభాషణ, మొదలైనవి.

సంభాషణల విషయ మేమంటే—ఇందలి పాత్రలు సాధారణంగా స్వతంత్రంగా మాట్లాడరు. వారికి పూర్తిగా వ్యక్తిత్వ ముండదు. గ్రంథకర్త తన కనుకూలంగా వుండేటట్లా వారిచేత మాట్లాడిస్తాడు. ఈరకమైన సంభాషణ లుత్తమంకావని వేరే చెప్పనక్కరలేదు. ఈలోటుకు ముఖ్యకారణ మేమిటంటే గ్రంథకర్తయొక్క వ్యక్తిత్వ మధికం. ఈవ్యక్తిత్వంలో తక్కిన వ్యక్తుల వ్యక్తిత్వాలు మునిగిపోతాయి. సంఘసంస్కరణకు పూనుకున్న ఈ కవికి తన ఘోష హెచ్చు; తక్కినవారి ఘోష తక్కువ. అందుచేత వీరిపాత్రలు వీరిచేతిలోని కీలుబొమ్మలు; ప్రత్యేకచిత్తాలున్నవారుకారు. ఇట్లీగ్రంథం కొంత కళారహితంగా వుంది. వీరేశలింగకవి మౌలికప్రధానరచనల్లో యీలోపం సామాన్యంగా కనబడుతూవుంటుంది.

వర్ణించడంలో ఈకవికి గల సామర్థ్యం అసామాన్యం. విచిత్రమైన అల్పాంశాలను కూడా విడిచిపెట్టకుండా మన మాశ్చర్యపడేటట్లా వర్ణిస్తాడు. ఈకావ్యమంతా సహజవర్ణనసంశోభితమై వుంది. ప్రొద్దుటిపూట గోదావరీతీరంయొక్క వర్ణన, రాజశేఖరుడి గృహవర్ణన

ఈయన వర్ణనాసామర్థ్యానికి దృష్టాంతాలు. వీరేశలింగకవి మనుష్యస్వభావం యొక్క మారుమూలాలెరిగినవాడు. లోకపరిశీలన, లోకజ్ఞానము అత్యధికం. సంఘసంస్కరణకుపూనుకోడంచేత భావనాజీవితంగాక యథార్థజీవితం లిఖించడమే ఈయన ఆశయం. ఇది యీ గ్రంథమందు జయప్రదంగా నెరవేర్చబడింది. వీరేశలింగంగారి మహత్తరధీశక్తి కిసవలే తార్కాణం.


ఈకావ్యమందు గల ఒకవిశేష మేమంటే—యిది రచింపబడ్డకాలంలో ఈ భాషా శైలిని అంగీకరించేవారు లేరు. ఎంతసేపు అరసున్నలు, బండి ర లు, వ్యాకరణంకోసం, శబ్దాడంబరాలకోసం చూసేవారేకాని రస పుష్టికలిగిన సరళశైలి రాయడం వారి ఆశయం కాదు. (చిన్నయసూరిదైన నీతి చంద్రికయందలి మిత్రలాభ మొక్కటే సరళ శైలిగల గ్రంథం.) అట్టిస్థితిలో శ్రీ వీరేశలింగకవి అప్పటి సాంప్రదాయాలను త్యజించి తన స్వచ్ఛందతను దెలుపుచు స్వతంత్రశైలిలో రాయ ప్రారంభించేరు. అరసున్నలు, బండిరలు వాడితేమట్టుకేమి, పండితుల కభ్యాసం లేని తేటశైలిలో రాసేరు. ఇట్లు స్వతంత్రించి ప్రత్యేకశైలిలో రాయడం కవియొక్క అపూర్వ ప్రజ్ఞను తెలియజేస్తూంది. ఈయన సంఘ సంస్కరణకు వలెనే భాషాశైలి సంస్కరణకు కూడా పాటుపడ్డాడు. ఈవిశేషాన్ని అప్పటివారే కొంతవరకు గ్రహించి ఆశ్చర్యపడ్డారు.

"చిన్నయసూరియొక్క నీతిచంద్రిక కుత్తర భాగముగా నుద్దేశింపబడిన విగ్రహములయొక్క గ్రంథకర్త తన పూర్వసాహచర్యములను బూర్తిగా విడనాడి తెలుగువాఙ్మయమునందు సంపూర్ణనూతనమార్గము నవలంబింపగలుగునని మేము తలచియుండలేదు. కాబట్టి యిప్పుడు విమర్శనీయములైయున్న రెండు పుస్తకములయొక్క ఆవిర్భావమువలన మే మనుమాలముగా నాశ్చర్య పడితిమని యొప్పుకొనవలసియున్నది. తెలుగువాఙ్మయము యొక్క చరిత్రమునందు రాజశేఖరచరిత్రము నూతనశకమును ఏర్పఱుచుచున్నదని మేము చక్కగా జెప్ప నచ్చును."

(కం. వీ. స్వీ. చ. రెం. ౧౫౧-వ పుం.)

రాజశేఖరచరిత్రమును చదివినవారు ముందుముందు ఆంధ్రవాఙ్మయం బంగాలీనవలానువాదాలతో నిండుతుందని వూహించలేరు. ఇట్టి మౌలికస్వరచన కడి ఫలితమనీ, స్వతంత్రరచనాంకురం ప్రబలంగా విజృంభించకనీ యెవరనుకుంటారు? తక్కిన ప్రపంచమంతా గోడ్డువోయినట్టు మన కొక్క బంగాలీ భాషే కనబడింది. ఏభాషకైనా మరొకభాష లోని వుత్తమగ్రంథాలను అనువదించుకోడం స్వభావం. కాని మన కలాగుగాక బంగాలీ భాషలో వున్న మంచితోపాటు తుక్కు కూడా అనువదించుకోడమే ఆచారమైపోయింది. ఇది మనయొక్క ప్రజ్ఞలేమితంటె మనసోమరితనాన్ని తెలియజేస్తూంది. ఈసోమరితనాన్ని గ్రంథకర్తలు వదలగొట్టుకుని మౌలికగ్రంథ రచనలను ప్రారంభిస్తే (ఇప్పుడు తెలుగులో స్వతంత్రరచన లేమీ లేవని నాఅభిప్రాయం కాదు) ఆంధ్రవాఙ్మయ మభివృద్ధికాక యేమౌతుంది? అనువాదాల సంగతేమిటంటే, బంగాలీనవలలను కొంతకాలంవరకు తర్జుమా చెయ్యడం చాలించి తక్కిన స్వదేశభాషల్లోను, విదేశభాషల్లోను వున్న అమూల్యమైన నవలలను ఆంధ్రీకరించుకుంటే యెంతో వుత్తమం. ఈప్రకారంగా పాటుపడితే ఆంధ్రవాఙ్మయం కల్పవృక్షంలాగ విస్తరణ, అమృతత్వం, గౌరవం కలిగి వుంటుందని వేరే చెప్పాలా? (సశేషము)

ప్రాచీన చిత్రములు



౧. దుఃఖరంగము

(పదునారవశతాబ్దపు టుత్తరార్ధము చిత్రము)



౨. శ్వానదంశదండము
(పదునారవశతాబ్దపు పూర్వార్ధము చిత్రము.)

ఛందశ్శాస్త్రము—అధ్వభాగప్రత్యయము

గిడుగు వెంకటసీతాపతిగారు

గత ఫాల్గునమాసభారతిసంచికలో దువ్వూరి సూర్యనారాయణమూర్తిగారు ఛందశ్శాస్త్రమునుగూర్చి వ్రాసిన వ్యాసము చూచినాను. అనంతుని ఛందమునకున్ను, అప్పకవీయమునకున్ను నేను వ్రాసిన పీఠికలలో ఈఅధ్వభాగప్రత్యయమునుగూర్చి నేను ఏమీ వ్రాయలేదన్నమాట సత్యమే. అయితే, అనంతుడు అధ్వప్రక్రియగూర్చి చెప్పినవాక్యము సుబోధకముగా ఉన్నందున, ఆవిషయము విస్తరించి వ్రాయవలసిన ప్రసక్తి నాకు కనబడలేదు. అప్పకవి చెప్పిన పద్యముమాత్రము అంత స్పష్టముగా లేదు. దానిక్రింద నున్న టీకలో "కలియఁ గూడి" అన్నమాటలవల్ల అర్థము చెడినది. కనుక, ఈవిషయమును గూర్చి పీఠికలో వ్రాయవలసి ఉండెను; మరచిపోయినాను. అయినా, అప్పకవి వ్రాసిన పద్యములోని భావము అనంతుడు వ్రాసిన పద్యములోని భావమునకు భిన్నమైనది కాదు.

ఈవిషయమును విస్తరించి వ్రాయుటకు నాకు కొన్నికార్యాంతరములవల్ల అవకాశము చాలదు, గనుక అధ్వభాగప్రత్యయమును గూర్చి అనంతుడున్ను, అప్పకవిన్ని చెప్పినది ప్రాచీనమతానుసారముగానే ఉన్నదనిన్ని, లక్షణకర్తలకు ఐక్యము లేకపోలేదనిన్ని మాత్రము తెలియజేస్తున్నాను.

వృత్తప్రస్తారమునకు ఎన్నిఅంగుళముల భూమి కావలెను? ఇది అధ్వభాగప్రత్యయమునకు సంబంధించినప్రశ్న. బియ్యపుగింజపై పెద్దపేరున్ను, పైవిలాసమున్ను ఇమిడ్చి చిత్రించగల ఈదినములలో ఈప్రశ్న తెలివితక్కువ ప్రశ్నగా కనబడక మానదు. అయితే, లక్షణకర్తలకు ఈప్రశ్న "సాంకేతిక"మాత్రము. గురుచిహ్నా[౮]కు గాని, లఘుచిహ్నా[।]కు గాని, రెండుచిహ్నాలనడుమ నుండవలసిన అంతరమునకు గాని, ఒకచదరపుఅంగుళము-భూమి కావలె నన్న సంకేతము ననుసరించి లక్షణకర్తలు సూత్రములు రచించినారు. అనంతుడు చెప్పినసూత్రము ననుసరించి మూడవ ఛందమునకు వృత్తప్రస్తారము చేసి చూచిన యెడల తేలినవిషయ మేమంటే:

"ఛందోఽక్షరములు" "ద్విగుణములై" "ఒక్కడు తొలఁగఁగ"— మూడవఛందము గనుక 3 అక్షరములు, ద్విగుణము కాగా ౬, ఒకటి తొలగించగా ౫ గనుక ౫ అంగుళముల భూమి—ఇది వెడల్పు [illegible]

"వృత్తసంఖ్య" "ద్విగుణములై" "ఒక్కడు తొలఁగఁగ"—మూడవఛందములో పుట్టిన వృత్తములసంఖ్య ౮, ద్విగుణము కాగా ౧౬, ఒకటితొలగించగా ౧౫ గనుక ౧౫ అంగుళముల భూమి—ఇది పొడవు. [illegible] [illegible]]

ఈ "పరిశిష్టాంగుళములు" అనగా ౫ (వెడల్పు), ౧౫ (పొడవు) మూడవ ఛందము

నకు సంబంధించిన అధ్వభాగమును తెలియజేయును అని భావము.

ఈవిధముగానే అప్పకవి చెప్పినది సైతము అర్థము చేసుకోవచ్చును. "ఛందస్సంఖ్యయును వృత్తసంఖ్యయు రెంటఁ(బొందుగ) గుణించి యొక్కటి యందుఁ దిగియ నెన్ని యన్ని యంగుళము లగుఁ" — ఇందులో "పొందుగ" పాదపూరణము; "ఒక్కటి యందు దిగియ" అనుటకు మారుగా అనంతుడు చెప్పినట్లు "ఒక్కొక్కడు దిగియ" అని ఉంటే రెండు సంఖ్యలు వేరువేరుగా చూసుకోవలసినది అని స్పష్టమయి ఉండును. శాస్త్రవిషయము పద్యములో ఇరికించవలసినప్పుడు ఇటువంటి చిక్కులు అప్పుడప్పుడు సంభవిస్తూఉంటవి.

రంగరాట్ ఛందములో అధ్వప్రత్యయమునకు చెప్పినపద్యము అప్పకవి వృత్తసంఖ్యాప్రత్యయమునకు అంగముగా ఉక్తాదిజవృత్తసంఖ్యగురించి చెప్పినదానికిన్ని (౮.౧౩౮), అనంతుడు షట్ప్రత్యయములను వివరించి కడపట "సమవృత్తంబుల వెలసు" గూర్చి చెప్పినదానికిన్ని (౩.౬౭) సరిపడి ఉన్నది. అంతే కాని, అందులో తక్కినలాక్షణికులు చెప్పిన అధ్వభాగప్రత్యయమును అనుసరించిన విషయమే లేదు.

వలపుకలిమి

అధికార్ల సూర్యనారాయణ రావుగారు

చదల బక్షినై రెక్కల సాచి సాచి
 యాకసవ్యాప్తి(?) కంతంబు నరయనైతి!
అబ్ధి మీనంబు నై యీదులాడి యాడి
కడలిసీటికి పారంబు గాననైతి!
ధరణి జానకీవిభుడ నై తలచి తలచి
వలపుకలిమిని తుది మొదల్ తెలియనైతి!

చింతామణిసూత్రవిమర్శము

అవ్వారి సుబ్రహ్మణ్యశాస్త్రి గారు

'సర్వత్రా జ్వత్కార్యంజ్ఞేయంయస్య ద్రుత ప్రకృతికేభ్యః' అను నన్నయసూత్రముచే 'రాముఁ + యాచించెను' అనుచో 'రాము నాచించెను' అను చెడురూప మేర్పడుచున్నది. కావున నీసూత్రము తత్సమపదాది యకారమునకు సంబంధించినది కాదనుకో వలసివచ్చుచున్నది. అట్లనుకొనిన దీనికి లక్ష్యమే లేదు. తెలుఁగుమాటల మొదట యకారము లేమియే కారణము. కాని "అద్యః క్రియాసు భూతార్థ ద్యోతి సమాద్యగం వినాసర్వః" అను నన్నయసూత్ర మొకటి తెలుఁగుమాటల మొదట యకారమును స్థిర పఱుచుచున్నది. దీనిచేత నజాదులైన వికృతి పదముల (తత్సమతద్భవ దేశ్యముల) మొదటి యచ్చులెల్ల యకారపూర్వకములుగనే యుచ్చరింపఁబడెడి యిప్పటి యలవాటే పూర్వకాలమునఁగూడఁ దెలుఁగుదేశమున నుండెడి దని యు, నావాడుకబలమున దుస్సంధులు చేసికొని 'చేయుఁ + యితేఁడు, కొట్టుఁ + యింద్రుఁడు, ఇత్యాదుల 'చేయన్యితేఁడు, కొట్టన్యింద్రుఁడు' అని యుచ్చరింతురో యను భయమున నన్నయ సర్వత్రాజ్వ దిత్యాది సూత్రమును రచించె ననియు నొకసమన్వయము సంప్రదాయప్రాప్తమగుచున్నది. కాని యిందొక యిబ్బంది లేకపోలేదు. 'వాఁడు + యతేఁడు' అనుచో యకారమున స్వరదృష్టిని విధింపలేదు.

కాన 'వాఁడతేఁడు' అనుటకు సూత్రము లేకపోవుచున్నది. ఇట్టి దోషమును వారించుటకు "సర్వత్రాజ్వత్కార్యం జ్ఞేయం యస్య" అని కొందఱు విభజించి "ద్రుతప్రకృతికేభ్యః లుక్సంశ్లేషౌ నాచి" అను సూత్రమును గూర్చినారు. "ఉభయనిర్దేశే పంచమీనిర్దేశో బలీయాఁ" అను నియమము వ్యాకరణముల నొప్పెడిది కాన 'డస్నిధుట్' అను చోటవలె 'అచి' అనుదానికి విభక్తివిపరిణామము నొప్పుకొని ద్రుతప్రకృతికములమీఁది యచ్చునకు లుక్సంశ్లేషములు వచ్చునను విపరీతార్థము చేసికొనవలసివచ్చునేమో అనిపించుచున్నది. "న్నమ్మూ హ్రస్వాచ్చదే రమి శసిచ" అను నన్నయసూత్రములోఁగూడ నిట్టి పోకడ కన్పట్టుచున్నది. కాన యీదారి కాకుండ 'వాఁడతేఁడు, వాఁడచ్యుతుఁడు' అను నిట్టి సుసంధులకు సూత్రలోపము వాటిలకుండ మార్గాంతరముఁ ద్రొక్కెదము. 'వాఁడు + యతేఁడు, వాఁడు + యింద్రుఁడు' ఇత్యాదుల యత్వదృష్టియే తిరమై యుండిన 'సంహిత్నాచోచ్యనుతః' అను సూత్రము విధానమే వ్యర్థమగును. మఱియు 'నాకుఁ + యిచ్చెను' ఇత్యాదుల యత్వదృష్టియే యుండిఅజ్వద్భావము లేకున్న 'అనాదిషువిభక్తి

షూత్తోవా' అను సూత్రము విధానము విఫల మగును.

కాన సంధిర్నాఽచ్చో, అనాదిషు=ఇత్యాది సూత్రవిధానసామర్థ్యమునం జేసి "వాఁడతఁడు, వాఁడింద్రుఁడు, నాకిచ్చె" ఇత్యాదుల నుత్తర పదాదివర్ణమున నజ్వద్భావము ప్రాప్త మగుచున్నది. కాన తాదృశస్థలముల నజ్వద్భావ విధానమునకు నన్నయ సూత్రమును నిర్మించియుండ లేదు. 'కొట్టక్ + యరుదెంచె, చేర్రె + యింటికి' ఇత్యాదుల సంధివిధాయక సూత్రములే లేవు కావున విధానసామర్థ్యమున నిచ్చోటి యుత్తరపదాది యకారమున నజ్వద్భావము కలుగు ననుకొనుటకు వలనుపడదు. కావున నజ్వద్భావమును "సర్వత్రాజ్వత్కార్యం జ్ఞేయం యస్య ద్రుతప్రకృతికేభ్యః" అను సూత్రమునఁ బ్రత్యేకముగ విధించియే 'వచ్చెనింటికి, చేరునింద్రుఁడు' ఇత్యాదుల 'వచ్చెన్యింటికి, చేరున్యింద్రుఁడు' అను దుస్సంధిరూపము లేర్పడకుండ గ్రాంథికభాషను గాపాడుకొనుచు గ్రామ్యోచ్చారణానుసరణపూర్వకముగ భాషాసంస్కారము నుపదేశించు నన్నయ "సిద్ధిర్లోకాద్ధ్రుశ్యా" అను తన యచంచలసిద్ధాంతమందలి దృష్టిని మనకుఁ గనులఁ గట్టినట్లు చూపుచున్నాఁడు.

ఓ రు గ ల్లు

పాటిబండ మాధవశర్మ గారు

కాకతీదేవబంగరుపాదుకల ద్రాక్ష నేపట్టణమ్ము ఘంటాపథాల
నడురేల నేపట్టణమువీథివీథుల కాఁలా గాయు దుర్గాభవాని
రేలుం బవ ల్లోపురీదుర్గగర్భాన కోడెత్రాచులు బుసగొట్టుచుండు
మార్కోపోలో మహామహుఁడు స్వప్నభ్రాంతి వెఱ గంది చూచె నేవీటిలక్ష్మి
కంటివ్రేగైన యాయోరుగంటికోట - ఆంధ్రజనముల దౌర్భాగ్య మవతరించి
యేమహాపాపఫలమొ యేహీనజాతి-దృష్టిదోష మ్మొ సోకి జీర్ణించిపోయె.

కాకతీదుర్గతోంగలి రెప్ప లమృతమ్ము గురిసి యేవీట బంగరువు పండు
ఏనిండుకొలువు విద్యానాథకవి చక్రవర్తివాణికి ప్రతిధ్వనులు మోసె
సింహాసనమ్ము నైనేసి రుద్రమ్మ యేధర నేలె శాంతి సుస్థిరము గాగ
కోరమీసలు ద్రిప్పుకొనుచు నేవీటిలో సంచరింతురు మహాశౌర్యధనులు

ఈపురాస్మృతికేని చలింప దకట! - అనుకరాగతపారతంత్ర్యపతితమ్ము
నిలువునిలువున నీరయి నీరసించి - యణగిపోయిన యీనాటి యాంధ్రజాతి.

ఇంతింత లేసి వెల్లెత్తిరో బండలు కోటగోడలు మిన్నుకొమ్ము దాక
కల్పాంతకాలమ్ము గడవ నిల్చునొకో దుర్గద్వారబంధాలు కదలవయ్యె
అతుకు లేకుండ కట్టిరెట్లొకో మహోన్నతశృంగములతోడ నగళులిన్ని
నూటేసిపుట్ల యినుపకత్తళములనెటు మోసిరో సమిత్తటములందు
ఈమహాద్భుతవిషయము లిన్ని దలచి - యొక్కనిట్టూర్పు విడుచుట, యొక్కబాష్ప
కణము రాల్చుట, యొకపరి గళము నెత్తి - యేడ్చుటకు నేని యిచ్చ జనింపదయ్యె.

కను లెత్తి చూచి కాకతిదుర్గ సిగ్గుచే తల వంచుకొన్న రోజుల దలంచి
బారుగట్టిన సార్థవాహులమీదుగా తరలిపోయిన సంపదల దలంచి
ఎండకే కరగి ద్రవించిపోయినది హేమమయమ్ము సింహాసనము దలంచి
ఏముష్కరుని హస్త మెత్తినకత్తికో పొడియైన విగ్రహమ్ముల దలంచి
ఇంతకన్నీరు విడుచుటకేని బుద్ధి-గలుగ దీమేని రక్తనాళులకు వేడి
పుట్ట దీపారతంత్ర్యవిముగ్ధమైన-తనువు కెంతయు చేతనత్వము ఘటిల్లె!

ఏప్రాతరారంభ మీయోరుగంటిదుర్గముమీద జేగురు రాచినదియొ
ఏశరచ్చంద్రిక యీయోరుగంటిలో గ్రుమ్మరించెనొ సుధాకుంభవృష్టి
ఏకిన్నరాంగన లీయోరుగంటి వంశయశమ్ము గానమ్ము సల్పినారొ
ఏస్వర్భువనశిల్పు లీయోరుగంటిలో మెఱయించిరో శిల్పగరిమ మింత
నాటికి నేటికి తెల్గునాట నెచట-కనము విన మిట్టి దివ్యసంఘటనములను;
కఱకుతురక యేనా డిట కాలు వెట్టి-పఱచె నానాడె యాంధ్రసౌభాగ్యలక్ష్మి.

మరుద్వృధా: కావేరి

గోబ్బూరు వెంకటానంద రాఘవరావుగారు, B. A.
(కవితాసమితి)

౧

ప్రజోత్పత్తి సంవత్సర పుష్యమాసపు భారతిలో ౯-౫౩ పుటలలో మరుద్వృధానదినిగూర్చి శ్రీ కురుగంటి సీతారామయ్య (M. A.) గారు చక్కని వ్యాసము వ్రాసియున్నారు. అందులో వారు యజురారణ్యకమునుండి "ఇమంమే గం యమునే సరస్వతి...మరుద్వృధే..." అను మంత్రమును ఎత్తివ్రాసి ఆమంత్రము మహానారాయణోపనిషత్తునందలి స్నానసూక్తమునందు కలదని తెలిపిరి. మఱియు యాస్కాచార్యకృతనిరుక్తమునం దీ మంత్రమునకు చెప్పబడిన అర్థమును, నిరుక్తభాష్యకారు లగు దుర్గాచార్యులవారు చేసిన వ్యాఖ్యానమును, పై యజురారణ్యక భాగమునకు శ్రీసాయణాచార్యులవారి భాష్యమును వివరించిరి. కాని యజుస్సంహితా బ్రాహ్మణారణ్యకములందును, ఉపనిషత్తులందును ఋగ్వేదసంహితలోని మంత్రము లనేకములు చేరియున్నవి. యజురారణ్యకములోనిదని సీతారామయ్యగారు వ్రాసిన "ఇమంమేగంగే..." అను మంత్రము అసలు ఋగ్వేద సంహితలో దశమ మండలములోని ౭౫-వ సూక్తములోనిది. సింధుక్షితి ఋషిప్రోక్తము. నదీదేవతాకము. జగతీఛందము. ఆసూక్తము నిట వ్రాయుచున్నాము. —

"ప్రసువ ఆపో మహిమాన ముత్తమం
కారుర్వోచాతిసదనే వివస్వతః
ప్రసప్తసప్త త్రేధాహి చక్రముః
ప్రసృత్వరీణా మతి సింధురోజసా. ౧

ప్రతేరదద్వరుణో యాతవేపథః
సింధో యద్వాజా అభ్యద్రవ స్త్వం
భూమ్యా అధిప్రవతా యాసిసానునా
యదేషామగ్రం జగతామిరజ్యసి. ౨

దివిస్వనో యతతే భూమ్యోపర్యనంతం
శుష్మముదియర్తి భానునా,
అభ్రాదివ ప్రస్తనయంతివృష్టయః
సింధుర్యదేతి వృషభోనరోరువత్. ౩

అభిత్వాసింధో శిశుమిన్నమాతరో
వాశ్రా అర్షంతిపయసేవ ధేనవః
రాజేవయుధ్వానయసిత్వ మిత్సిచౌ
యదాసామగ్రం ప్రవతామినక్షసి. ౪

ఇమంమే గంగే యమునే సరస్వతీ
శుతుద్రి స్తోమం సచతా పరుష్ణ్యా
అసిక్న్యా, మరుద్వృధే వితస్తయా
ర్జీకీయే శృణుహ్యా సుషోమయా. ౫

తృష్టామయా ప్రథమం యాతవేస
జూః సుసర్త్వా రసయా శ్వేత్యాత్యా,
త్వంసింధో కుభయా గోమతీం క్రుముం
మేహత్న్వా సరథం యాభిరీయసే. ౬

ఋజీత్యేనీ రుశతీ మహిత్వా
పరిజ్రయాంసి భరతే రజాంసి
అదబ్ధాసింధు రపసామపస్తమా,
శ్వానచిత్రా వపుషీవదర్శతా. ౭

స్వశ్వాసింధుః సురథా సువాసా
హిరణ్యయీ సుకృతా వాజినీవతీ,
ఊర్ణావతీ యువతిః సీలమావత్యు
తాధి వస్తే సుభగా మధువృధం. ౮

సుఖం రథంయుయుజే సింధురశ్వినం
తేనవాజం సనిషదస్మిన్నాజౌ
మహాన్హ్యస్య మహిమా పనస్యతే
దబ్ధస్యస్వయ శసో విరప్శినః. ౯

ఇందు క్రింద గీతలుంచబడినవానిలో గంగ, యమున సుప్రసిద్ధములు. సరస్వతినిగూర్చి యాదినుండి కొంత వ్రాయవలసియున్నది. శ్రీ సీతారామయ్యపంతులుగారు వ్రాసినట్లు శుతుద్రి సట్‌లెజ్ (Satlej). అసిక్నియు,

పరుష్ణి 'రావి' యనియును, అసిక్ని 'చీనాబ్' అనియును, వితస్త, 'జీలమ్' అనియును, అర్జీకియా 'బియాస్' అనియును నేడు వ్యవహరింపబడుచున్నవి. చీనాబ్ అనబడు అసిక్నియే మన భాగవతాది పురాణములలో చంద్రభాగయని వర్ణింపబడినది. జీలమనబడు వితస్తనే అలెగ్జాండరుతో వచ్చిన గ్రీకులు 'హైడాస్పస్' అని వ్యవహరించినట్లు తెలియుచున్నది. సింధునదికి సుషోమ యను పేరు గలదు. ఇవన్నియు పైని ౫-వ సంఖ్యగల మంత్రములోనివి.

ఇక ౬ వ దానిలో కుభ, గోమతీ, క్రుమునదులు పేర్కొనబడినవి. కుభయే నేడు కాబూల్ (Kabul) అని వ్యవహరింపబడునది. గోమతి గంగను చేరుచున్న యుపనదులలో నొకటి. ఇందులోని క్రుమునదియును ౮-వ దానిలోని ఊర్ణావతీ సీలమావతీనదులును, ౫-వ దానిలో మరుద్వృధానదియును నిశ్చయించుటకు తగు నవకాశములు లేవు. ఇపుడు మనము గుఱుతింపజాలని కారణముచేత నా పేరుగల నదు లెప్పుడును లేవనుట యుక్తముగా తోపదు. నిరుక్తము రచింపబడునాటికే మరుద్వృధానామముగల నది అంతరించి యుండును. నిరుక్తకారుడు శబ్దార్థమునుబట్టి 'హేమరుద్వృధే గంగే...' అని ప్రతినదికిని విశేషణముగా వాడిన ట్లగపడుచున్నది. ఋగ్వేదమునందలి దశమమండలములోని ౭౫-వ సూక్తము ననగా నీనదీసూక్తము ప్రశంసించుచు శౌనకాచార్యులు వ్రాసిన బృహద్దేవత సప్తమాధ్యాయము ౧౧౫-౧౧౬ శ్లోకములలో నిట్లున్నది.—

౧౧౫-త్రీన్ప్రాచ్యః ప్రతీచ్యశ్చ
ప్రవర్త్యే దక్షిణాశ్చయాః,
౧౧౬-తాః సప్తసప్త కైర్వర్గైః
సంస్తూయ స్తే ప్రధావతః.

అనగా నీ నదీసూక్తమునం దాదేశమున తూర్పు, పడమట, దక్షిణమున ప్రవహించుచుండిన నదీజాలము ముఖ్యముగా వర్ణింపబడినదని తెలియుచున్నది. ఈనదీసూక్తముపై వ్యాఖ్యానము చేయుచు మాక్సుముల్లరు పండితుడు ఇట్లు వ్రాసెను:—

"The poet takes in at one swoop three great river systems. North-West, Indus; North-East Ganges and Jumna. How well three armies are determined! But he had nothing of a map! The author had only high Mountains and sharp eyes to carry out his trigonometrical survey. Now I call a man, who for the first time could see those three marching armies of rivers a Poet."

(ఈనదీసూక్తము రచించినకవి ఏకకాలమునందే మూడునదీసమూహములను గమనించుచున్నాడు. ఈశాన్యదిశను గంగా యమునాదిప్రవంతులను, వాయవ్యదిశను కుభాదిప్రవంతులను, నడుమ సింధునది యుపనదులను ఒక్కదృష్టిలో చూచుచున్నాడు. జనమున బలుతెంచు సేనలనదగిన యీప్రవంతుల గతు లెంతచక్కగా నిర్ణయింపబడినవి? ఇవి చూచుచు వర్ణించుట కతని యెదుట పట మెవ్వరును వ్రాసిపెట్టలేదే? మహోన్నత పర్వతములును, సహజసూక్ష్మదృష్టియు తప్ప నీయసాధ్యత్రిభుజగణితవ్యవహారమును సాగించుట కతనియొద్ద పరికర మేమియు లేదే? అయిననేమి? సేనావాహినుల వంటి యీమూడునదీనదముల సమూహమును మొదట గనిపెట్టి వర్ణించిన యిట్టి మేధాశాలియేకద 'కవి' నామము సార్థకము చేసినవాడు?) అని పొగడియున్నాడు. మఱియు గ్రీకులు హిందూదేశముపై దాడివెడలువఱకు నీనదుల నామములు మార్పులేక యుండుటకు కూడ మాక్సుముల్లరు పండితు డాశ్చర్యమును వెలిబుచ్చెను.

కాని "అంభోధిః స్థలతాం స్థలం జలధితాం..." అన్నట్లు కాలగతిచేతను, భగవంతుని సంకల్పబలముచేతను కొన్ని మార్పులు జరిగినవి.

"ఏకాచేతత్సరస్వతీనదీనాం శుచిర్యతీ గిరిభ్య ఆసముద్రాత్..."

(పర్వతమునుండి సముద్రముతో సంగమించు పర్యంతము సరస్వతీనది యొక్కటే శుచీభూతమై ప్రవహించుచు...) అని ఋగ్వేదము సప్తమమండలము (వసిష్ఠమండలము) ౯౫-వ సూక్తము, ౨-వ మంత్రమునందు స్పష్టముగా చెప్పబడినది. ఆసరస్వతీనది యిప్పు డేదీ? రాజపుటానా ఎడారిలో మాయమైనదని కొందఱును, గంగా యమునలు సంగమించు త్రివేణి అనబడుచోట నంతర్వాహినియై చేరుచున్నదని కొందఱును చెప్పుచున్నారు. అంతేగాని గంగా యమునానదులవలె సరస్వతి మనకు ప్రత్యక్షగోచరముగా లేదు. కారణము భూమ్యుపరిభాగమునందును, భూగర్భమునందును జరుగుచున్న మార్పులని భూగర్భశాస్త్రజ్ఞులు తెలుపుదురు. సప్తసింధుప్రాంతమునుచుట్టును నాల్గుసముద్రము లుండినట్లు

భూగర్భశాస్త్రజ్ఞులవల్ల ధ్రువపడినట్లు అవినాశచంద్రదాసుగారు 'ఋగ్వేదకాలమునాటి హిందూదేశ' మను తమగ్రంథమున తెల్పుచున్నారు. (A. B. Das. Rig-Vedic India) సింధునదిగూడ ఎప్పుడు నొక్కరీతినే ప్రవహించుచుండలేదు. అలెగ్జాండరు హిందూదేశము జయించినపుడు సింధునదీతీరమున నేవో కొన్ని స్తంభములు పాతించినట్లు ఆతని జీవచరిత్రలో ప్లూటార్కు వ్రాసియుండెను. ఈవాక్యము నాధారము చేసుకొని గవర్నమెంటువారిచే ప్రాచీనవస్తుపరిశోధనమునకు నియమింపబడిన బెనర్జీ పండితుడు (A. R. Bannerji) సింధునది పూర్వము ప్రవహించిన యానవాలుగలచోట్ల త్రవ్వించిచూడగా అలెగ్జాండరునాటి స్తంభము లింకను దొరకలేదుగాని అంతకంటె ప్రాచీనములైన కట్టడములు కొన్ని మొహింజోదారో, హరియూపియ ప్రాంతములందు దొరికినవి. ఇట్టి సందర్భములు పట్టిచూడగా 'మరుద్వృధా' శబ్దము సమస్తనదులకు విశేషణముగా గ్రహించుటకంటె అయ్యది సింధునదీపదములలో నొకటియైయుండి కాలగతిచేతను, భూగర్భవిశేషములచేతను మనకు కానరాకున్నదని తలంచుట యుక్తమని తోచుచున్నది.

౨

తరువాత నీ'మరుద్వృధా' నామము కావేరికెట్లు ముడిపెట్టబడినదో దురూహ్యముగానే యున్నది. సీతారామయ్యగారి వ్యాసము చదివిన పిమ్మట నేను అమరమును చూచితిని వారివర్గ-నదీభేదాదినామములలో (౧-౨౩౦) కావేరియనియే యున్నది. "కవేరపర్వతాత్ప్రభవతీతి కావేరీ" యనియు, "కవేరస్యరాజ్ఞోపత్యం స్త్రీ కావేరీ" యనియునున్నది. అమరమటుండ ౧౬-వ శతాబ్దమువాడగు భైరవకవి రచించిన శ్రీరంగమహాత్త్యమునుకూడ చదివిచూచితిని. అందు కావేరిమాహాత్మ్యము చక్కగావర్ణింపబడినదిగాని యీగ్రంథములో మరుద్వృధాప్రస్తావన మెచ్చటను కానరాలేదు. ౧౬-వ శతాబ్దాంతమువఱకు కావేరికి మరుద్వృధాయను నామమున్నట్లు గ్రంథస్థమైన సాక్ష్యము ఇంతవఱ కగుపడదు. ఆపిమ్మట ౧౭-వ శతాబ్దప్రారంభమున, శ్రీసీతారామయ్యగారు చూపినట్లు తంజావూరి రఘునాథరాయల యాస్థాన కవీశ్వరులలో నొకడగు యజ్ఞనారాయణదీక్షితులు శివసాహిత్యరత్నాకరమున కావేరిని మరుద్వృధాయను నామముతో వర్ణించినట్లున్నది. ఇంతకుపూర్వమే కావేరికీనామము రూఢమైయున్నయెడల శ్రీరంగమహాత్త్యమున కావేరీమాహాత్మ్యము వివరించి వర్ణించిన భైరవకవి యీపేరైన సూచించకుండుటకు కారణ మగపడకున్నది. కీ. శే. శ్రీమహామహోపాధ్యాయ పరవస్తు రంగాచార్యులవారు రచించిన సర్వశబ్దసంబోధినియను సంస్కృత తెలుగు నిఘంటువునందు ౬౯౦-వ పుటలో 'మరుద్వృతా' అనగా కావేరీనదియని యర్థము వ్రాసినారు. భైరవకవి క్రీ. శ. ౧౫౩౦ వఱకు నుండెనని శ్రీ మానవల్లి రామకృష్ణకవిగారు శ్రీరంగమహాత్త్యపీఠికలో తెలియజేయుచున్నారు. శ్రీనాథుని కాశీఖండ భీమఖండములతరువాత క్షేత్రమహాత్త్వ మింత ప్రౌఢముగా తెనిగించిన కవి యన్యుడెవ్వడు కానరాడనికూడ వారు తెలుపుచున్నారు. మఱియు నీ శ్రీరంగమహాత్త్వమును ఆరుగురుకవులు తెలిగించినట్లగుపడుచున్నది. కందాళ అప్పలాచార్యుల శిష్యుడగు ముకుందయోగి ద్విపదరూపమునను, వరముల వరహామాత్యుడు కందపద్యరూపమునను, భాగవతుల రామకవి, కట్టా వరదరాజకవి, భైరవకవి చంపూకావ్యరూపమునను శ్రీరంగమహాత్త్యము రచించిరి. విజయరంగచొక్కభూపాలుడు వచనకావ్యముగా రచించెను.

సంస్కృతములో గరుడపురాణమున నూరధ్యాయముల గ్రంథముగాను, బ్రహ్మాండపురాణమున తొమ్మిది యధ్యాయములుగాను శ్రీరంగమహాత్త్వము వర్ణింపబడినట్లు తెలియుచున్నది. భాగవతుల రామకవి, ముకుందయోగి బ్రహ్మపురాణాంతర్గత కథ ననువదించినట్లును, తక్కినవారు గరుడపురాణాంతర్గతకథను తెనిగించినట్లును కూడ తెలియుచున్నది. ఈగ్రంథములలో కావేరీప్రశంస యుండకమానదు. ఈగ్రంథములు చెన్నపురి, తంజావూరు గ్రంథభాండాగారములలో దొరకునుగాని ఇతరచోట్ల దొరకవు. ఆగ్రంథములను పరిశీలించుటకు కవకాశము గల పండితులు పరిశ్రమచేసి మరుద్వృధానామము కావేరి కెప్పుడెట్లు వచ్చెనో వివరించి యాంధ్ర పాఠకుల కృతజ్ఞతకు పాత్రులయ్యెదరుగాక.

అశోకుఁడు: కళింగయుద్ధము

దీ. వెం. అవధానిగారు

"పటిమ దాఁటె నాసుతు లవార్యపరాక్రమవిగ్రహుల్ విప
క్షక్షుభితాహవాంతరమహాంబుధి నీదఁగ నేగి నేటికిన్
శిక్షితవైరులై తిరిగి చేరరు నన్ను పరిస్ఫురించెడిన్
దక్షిణనేత్ర మాఁగక సదా గన నెట్టివిపత్తు మూఁడునో!

"విందు కళింగయుద్ధమున వేలకు వేలు గతించి రంచు నా
నందను లేటికో తడసినారలు; రారు వధించినట్టు లా
నందముతోడ; డెందము పునఃపునరుద్భవదార్తిలగ్నమై
కొందల మందు నెట్టు లోఁగూర్చెడినో భగవంతుఁ డక్కటా!

"సంగరభూగతాఖిలవిశాంపతిసైనికు లాత్తశేముషీ
రంగదతిప్రమోదభరలాంఛితులై యరుదెంచి సౌఖ్యవా
స్తుంగతరంగడోలికలఁ దూఁగుచు నుండ మదాత్మజుల్ సమా
లింగితసాంపరాయజయు లేల విలంబనముం బొనర్చిరో?

"పరమస్నేహము పాపశంకి యయి సంభావింపఁగాఁ జేయు ని
ట్లరయ న్నాసుతు లేమి హీనబలులా? అన్యప్రభీతాత్ములా?
పరిపంథిద్విపమస్తకస్రవదసృక్స్నానాభిలాషాపరా
సరదుచ్చైఃస్వనగర్జదుత్తమమృగస్వాముల్ సుసామాన్యులే!

"తడయక నేఁడో రేపొ లలితంపుకరాంగుళు లెత్తి పున్నెపుం
బడఁతు లొసంగు నారతుల బంగరుకాంతి ముఖాబ్జశోభకుం
దోడ వయి పెంపు నింప శుభతోయధులై చనుదెంచి నన్ముదం
పడఁగ నొనర్తు రింక వగపాటుకు లోనయి కుంద నేటికిన్?"

అని చింతించుచు వృద్ధ యోర్తు తనయాయాతప్రతీక్షాపునః
పునరాబద్ధబహిఃకవాటపథదృక్పుంజీకృతౌత్సుక్యయై
జనితామందరుజావికంపితమనశ్చాంచల్యనిర్దైన్యయై
ఘనవాతాభిహతచ్ఛదాంబురుహసంకాశాస్యయై యుండఁగన్.

తన రాజ్యాంగవిధాన మెల్లరకు నత్యంతమ్ము సౌఖ్యప్రసా
ధనమై యున్నదొ లేదొ చూచుటకునై ధర్మాత్ముఁడా మాగధా
వనిపాలుండు నిగూఢవేషమున తత్పౌరాంతభూమీపురా
తనరథ్యైకతమానుసారి యయి వింతల్ చూచుచుం బోవుచున్.

మూర్తీభవించిన యార్తిదేవతవోలె నుస్సురంచును పడియున్నదాని,
ననివార్యవేగనిర్యద్బాష్పధారార్ద్రగండస్థలీవళికములదాని,
బర్యాప్తనైరాశ్యపరితాపప్రదర్శితఘర్మాంబుపూరితాంగంబుదాని,
వాతాయనాయాతవాయవ్యపనిస్వనభ్రమితైకసుతపదస్వనముదాని,
నందనాంచితసుగుణపునఃపునరను-చింతనాగతదుఃఖమ్ముచేత నుక్త
తదభిధానుగతోచ్చరోదనముదాని-మాయ మెఱుఁగని యా వృద్ధమాతఁ గనియె.

కాంచి యమందశోకపరికంపితచిత్తసరోజుఁడై సమీ
పించి, సమగ్ర మామె వినిపించిన యార్తినిమిత్తముం బిమ
ర్శించి, తదంతరస్థవిపరీతఫలోద్గమనాపతిస్పృహా
తంచననిశ్చలీకృతపదద్వయుఁడై వచియించె నిట్టులన్ :

"అవ్వ! విచారముం విడువు మాహవదర్శితనైజతేజులై
క్రొవ్విన శత్రుసైనికుల గుండెలనెత్తురు నేల రాల్చి, యా
కవ్వడివోలె సద్యశము గాంచి సుఖించెడివారికోస మి
ట్లువ్విళులూర దేటికి జయోదయ మబ్బుట యున్న మాటలే!

"వీరు లపారపౌరుషగభీరులు పోర నరాతిసైన్యసం
హారముఁ జేసి యారవిశశాంకము సుస్థిరమై వెలుంగు వి
స్ఫారయశస్సమార్జనము సల్పఁగ నెంతురు గాని నారకా
పారరుజావిధాయి తమభాగముపై నభిమాన ముంతురే!

"రణరంగప్రతిగామిసైనికజనవ్రాతంబు ధృష్టారిసం
హననమ్మున్ బొనరించి వైజయరమాహ్లాదప్రదాలింగనో
న్మనులై వచ్చును గాక; కీర్తితనువుం బ్రాపించుఁగా కిట్టు లో
జననీ! నిర్గతధైర్యలై వెఱతురే సర్వజ్ఞులౌ భామినుల్ !

"హతప్రత్యర్థినృపాలసైనికరణవ్యాపారు లస్మచ్ఛమూ
స్థితయోధుల్ సమరావసానదినమందే శత్రుదావాస్ర
స్థితు లైరమ్మ! భవత్కుమారకులు నీ స్వైరంగరా రామరో
న్నతసౌధోపరిలబ్ధభూరిసుఖు లైనా రంచు నూహించెదన్.

"అవ్వ! నే మాగధాధినాయకుఁడ నీదు - కూర్మిబిడ్డల ప్రాణాలు గొన్న పరమ
పాతకుండను; వలయు సేవకులగణము - నంపుకొందును మన్నింపు మమ్మ నన్ను."

అనుపలు కామె కర్ణగత మైనదొ లేదొ, మృగేంద్రభీమగ
ర్జనశ్రవణార్త మయ్యును జరానచలీకృతపాదమౌ మృగాం
గనవలె నేలఁ గూలి క్షణకాలములో తెలి వొంది బాష్పసం
జనితగళస్థగాద్గదికసంచలితస్వర యాచు నిట్లనెన్:

"బారెఁడునేలకై కడుపు భగ్గున మండఁగఁ జేసినాఁడవో
క్రూరుఁడ! కింకరాళి సమకూర్చెద నందువు వార లాదరో
దారమనస్కు లైన నతితత్పరతం బరికింత్రు గాని దు
ర్వారఘురమ్ము నాకడుపుబాధ శమింపఁగఁ జేయ నేర్తురే?

"ఎనుబదియేండ్లు నెత్తిపయి కెక్కినదానను, కాలుసేతులన్
మనసుకు వచ్చినట్లు పెఱమానిసి లేక కదల్పఁజాల నా
తనయులు మాతృభక్తికి నిధానములై నను నేటిదాఁక ర
క్షణ మొనరించి రింకెటులు కాలము తీతెడి నో నరేశ్వరా!

"భావోత్పన్నసమానరూపులను నాబంగారపుంగొండలన్
హేవాకాబ్ధులఁ బొట్టఁ బెట్టుకొని న న్నేడ్పించుచున్నా విటుల్
నీవాల్లభ్యము భూప్రజాళికి సుఖానీకంబుఁ జేకూర్చనా?
జీవోపద్రవకారిసంగరములన్ సృష్టించి చంపింపనా?

"పూర్వోపార్జితరాజ్య మింత గలుగన్ భోగింపఁగాఁ జాలదే
యుర్వీపాలక! వెంటఁ గట్టుకొనిపో నూహించెదే? శేముషీ
సర్వస్వమ్మును గుత్తగొంట కిదియా సన్మార్గ మి ట్లూరకే
దుర్వారవ్యథ కల్గఁజేసి జనులన్ దూటాడఁగా పాడియే?

"నావలె నెంద ఱెట్టులు వినాశ్కృతనందనలై దురంతచిం
తావిలమానసంబుల నిరంతరము న్విలపించుచుండిరో!
ఆవితతాశ్రువాస్యముదయంబున రాజ్యము గెల్చుకొంటి నర
తావకమోద మెంత బహుధాలఘువో పరికించి చూడుమా!

"పాపము కోరి కోరి పరిపంథుల నోర్చి గడించుకొంటి వా
శాపరిణద్ధబుద్ధివయి సంపద లమ్ము కళింగరాజ్యముం
బాపమొ పుణ్యమో యిఁక శుభప్రతికూలపుమాట లేల నో
భూపతి! సత్వర మ్మరిగి భూరిసుఖానుభవమ్ము నందుమా!

"హాతపముూ యోధాంగనారబ్ధరోదనప్రతినాదములు మింటఁ బరఁగునాఁడు
సుతవియోగానలకృతనిరాశాత్మలై వృద్ధమాతలు మరణించునాఁడు
సతతభోజనవస్తుసంపాదనాశక్తు లౌచు భూప్రజ లంగలార్చునాఁడు
ధృతకర్కశాయుధాయతహస్తులై కాలకింకరు ల్విశ్రమోల కెరలునాఁడు
రాజ్యసంపాదనాశాకళంకితాత్మకుండవయి భండనపుమిషఁ గొలిపి ప్రజల
వేఁడినెత్తురు నేల గ్రోల్పించునాఁటి-ఘోరపాపమ్ము నెఱిఁగెదు ధారుణీశ!"

అని సుతమరణాకర్ణన-జనితానల్పార్తివిగతసదసద్జ్ఞాన
ప్రణిధాన యయి యశోకావనిపునకు పచించి యామె ప్రాణము విడిచెన్.

మా చందాదారులకు

మా కార్యాలయమునకు వ్రాయు ఉత్తరములు మొదలయినవానియందు తమ 'చందాదారు' సంఖ్య వ్రాయవలెను. లేకున్న ప్రత్యుత్తరములు మొదలయిన పనులను జరుపజాలము. చందాదారుసంఖ్య భారతి కవరుకాగితముపై తమ విలాసమునకు ముం దున్నది. చందాదారులకు భారతి ౧౦-వ తేది లోపల అందకపోయిన యెడల వెంటనే తపాలువారికిని, మా కార్యాలయమునకును తెలుప గోరెదము.

—మేనేజరు, 'భారతి.'

ఓబయ్య

వేలూరి శివరామశాస్త్రిగారు, శతావధాని

[అనువృత్తము]

౫

స్కూల్ ఫైనలు క్లాసు—బాలురు ఆంధ్రోపాధ్యాయునికడ బోధపడయుచుండిరి. క్లాసులోఁ గూరుచున్న బాలురందఱును నూఱుతలలు గల యొక యల్లరి జంతువు.

నూఱుతలలు గల యొక జంతువునకు బుద్ధిఁ డహింస బోధించెను. అది యఱిఁగించుకొనలేక పలుమాఱులు గమనము చేసికొని తుట్టతుదకు జీర్ణించుకొనెను గాని యీ క్లాసు-జంతు వెన్నఁటికిని జీర్ణించుకొనఁజాలదు.

ఈజంతువునకు మిగిలిన క్లాసులన్నియు బందిలిదొడ్లు. తెలుఁగుక్లాసు ముక్తి. 'స్వేచ్ఛగా తిరుగుదువా, లేక తెలుఁగుక్లాసులోఁ గూరుచుందువా,' యని యే బాలునడిగినను అతఁడు 'తెలుఁగుబడిలోఁ గూరుచుండుదు' ననును. అహోబలుఁడు తెలుఁగుబడిలో నడుమనడుమ నక్షత్రమువలె మినుకుమినుకు మనుచుండును.

ఉపాధ్యాయుఁడు బాలవ్యాకరణమును బోధించుచు అహోబలుని జూచి—'వాటీజ్ కళ?' అని యడిగెను.

'కళ యనఁగా ఆర్టు' అని అహోబలుఁ డనెను. కొందఱు బాలురు పాదములతో నేల మట్టిరి.

'వెఱ్ఱికళ, పిచ్చికళ'యని యుపాధ్యాయుఁ డనెను. అహోబలున కిపుడు స్మృతి వచ్చెను; తెల్లఁబోయెను.

అహోబలుని ప్రక్కనే పూర్ణచంద్రరావు. అతఁడు వామనమూర్తి. తెలుఁగుపండితుఁ డతనికి కుబ్జ యను పేరిడెను.

ఉపాధ్యాయుఁడు — 'ఏమిరా కుబ్జా! నీవు?' అనెను.

"'నీవు' అనునది మధ్యమపురుష!" అని పూర్ణచంద్రరా వనెను.

'స్టాండప్ ఆన్ ది బెంచ్.'

పూర్ణచంద్రరావు బల్లమీఁద నిలువఁబడెను. 'నీవు ప్రతిదినమును ఇటులు బల్లమీఁద నిలువఁబడియుందువేని పొడుగెదుగఁగల' వని ఉపాధ్యాయుఁ డనెను. 'కాదండీ. పాఠముతోపాటు వాఁ డెదుగుట మఱచిపోయెను. గొత్తి యెంత యెదిగినను తోఁక బెత్తెఁడే! ఇఁక మీకుబ్జను సాఁగదీయుటకు భార్యాదేవి శ్రీకృష్ణమూర్తి రావలెను.' అని సుబ్బారా వనెను. 'ఓహోహో! రైలులో నీకు నిండు టిక్కట్టా? సగము టిక్కట్టా?' అని యుపాధ్యాయుఁ డనెను. అందఱును 'గీ' యని యఱచిరి.

'నేను అర టిక్కెటుతోనే వెళ్లుచున్నాను గాని మొన్న హైదరాబాదు వెళ్లినప్పుడు మిగుల ఫరీక్షచేసిరి. తుదకు తూఁచిరి. ఇది సామానే యగుచో నాలుగురూపాయలు చార్జీ అయ్యెడి నని రెట్టిచార్జి వసూలుచేసిరి.'

'ఓకుబ్జా! నీపెండ్లాము పొడుగుదా? లేక పొట్టిదా?' అని యుపాధ్యాయుఁడు ప్రశ్నించెను.

'పెండ్లాము అనుపదమునకుమఁ గూడ నున్నదండి పొడుగు! అదేనండి చిక్కు! ఎపుడేని ప్రేమకలిగినపుడు ముద్దు పెట్టుకొనుటకుఁగాని, తిన్నగా సమాధానము చెప్పనపుడు లెంపకాయ పుచ్చుకొనుటకుఁగాని యెత్తుబల్ల యొకటి చేయించుకొనవలసి యున్నది.'

'మంచిది. మామగారు కరణ మిచ్చెదరులే.' తరువాత 'వెంకటరావ్రా! మధ్యమ పురుష యన నేమి?' అని యుపాధ్యాయుఁ డడిగెను.

'అహోబలుఁడును, కుబ్జయు, నేనును నిలువఁబడియుంటిమికదా! కుబ్జగనుక మగవాఁడగుచో మధ్యమపురుష;ఆఁడుది యగుచో మధ్యమస్త్రీ' అని వెంకటరా వనెను.

'కాపిటల్ పనిష్మెంట్' అని తెలుఁగు పండితుఁ డనెను.

ఆంధ్రోపాధ్యాయుల కాపిటల్ పనిష్మెంటునకు నోరు మూసికొని కూరుచుండుట అర్థము. వెంకటరావు వెంటనే చేతులతో నోరు మూసికొని కూరుచుండెను.

ఉపాధ్యాయుఁ డీమాఱు మొదటికిఁబోయి "'కళ' యన నేమి" యని గోపాలు నడిగెను.

'ద్రుతప్రకృతులుగాని శబ్దంబులు కళలనంబడు' అని గోపాలుఁడు చెప్పెను. క్లాసంతయును 'ద్రుతప్రకృతులుగాని శబ్దంబులు కళలనంబడు' అని అఱచెను.

లక్షణము మెల్లగా లక్ష్యములలోనికి దిగెను. ప్రసక్తానుప్రసక్తముగా శ్రీనాథుఁడును, రామలింగఁడును వచ్చిపడిరి. వారి చాటువులతో రసపుఁజెలమ బయటఁబడెను. బాలురందఱును ఓహోహో యని నవ్వుచుండిరి. నవ్వనివాఁ డొక యహోబలుఁడు.

తెలుఁగుపండితుఁ డది కనిపట్టెను. "ఏమోయి 'సరసగుణాహారి'" అనెను. బాలురందఱును 'ఓబయ నరసశౌరి' అని పూరించిరి. అహోబలుఁ డులికిపడెను.

'గోదావరి రెండొడ్లు దఱిసి పాఱుచున్నను నీకుఁ బుడిసెఁడు నీరు దొరకలేదా?' అని యుపాధ్యాయుఁ డనెను.

ప్రక్క నున్న పూర్ణచంద్రరా విటులనెను—'మందార మకరంద మాధుర్యమునఁదేలు మధుపంబు పోవునే మదనములకు?'

అహోబలున కందఱిచూపులును ముండ్లవలె గ్రుచ్చుకొనెను. ఉపాధ్యాయుఁడు లోఁగడఁ జెప్పుచున్న విషయ మతఁ డేమియు వినలేదు. కావున నతఁడు లేచి నిలుచుండెను.

'ఏల నిలిచితివి?' అని పండితుఁ డనెను.

ఎందులకుఁ దాను నిలువఁబడెనో యహోబలుఁ డెఱుఁగఁడు కావునఁ గూరుచుండెను.

'నిలుచుటయుఁ గూలఁబడుటయు నీ వంతేనా?' అని యుపాధ్యాయుఁ డనెను. అహోబలుఁడు నిలువఁబడియెను. అందఱును నవ్విరి.

'ఏల నిలువఁ బడితివి?'

'తమ యాజ్ఞచేత.'

'ఇపుడు గాదు; లోఁగడ?'

'తాము చెప్పుచున్నది నేను విన లేదు. ఆయపరాధమునకు నేను నిలువఁబడితిని.' అని యిటులు పలుకుచుండఁగా అహోబలుని కనులు తడిసికొనుచువచ్చెను.

ఈగుంజీలనడుమ నహోబలుని జేబునుండి తొంగిచూచుచున్నటు లున్న కవ రొకటి పూర్ణచంద్రరావు కనులఁ బడెను. మగవారి యక్కరము లాకవరుపయి నున్నచో పూర్ణచంద్రరా వంతగా పాటించియుండెడివాఁడు కాఁడు అవి యాఁడువారిచేతినుండి రాలిన ముత్తెములు. పూర్ణచంద్రరావుచేతిలో నిద్రజాలము కలదు. దానిబలమున నతఁ డాచీటిని వశపఱిచికొనియెను.

ఆంధ్రోపాధ్యాయుఁడు బోధించుచున్న విషయ మప్రకృతము. ప్రకృత మాబోధ వినకున్నను ఎవరికిని లోటు లేదు. కాని అహోబలుఁడు నిక్క మొప్పుకొనియెను. అహోబలుని బరిహాసించుటలోఁ దెలుఁగుపండితుఁ డిదివఱకు సరసభూపాలీయము నంతయు కొల్లపెట్టెను గాని నేటి యీఘటన యతని చిత్తమును ద్రవింపఁజేసెను. కొంతవడికిఁ దెలుఁగుపండితుఁ డిటు లనెను— 'నీ వేల విన లేదు?'

'నాకు నేఁ డందిన యొకయుత్తరమును గుఱించి యాలోచించుచున్నాను.'

'ఓహో మేఘసందేశము కాదుగదా!'

'పోస్టుసందేశము' అని పూర్ణచంద్రరా వనెను.

అహోబలుఁడు జేబు తడుముకొనెను. బాలురందఱును ఓహోహోయని నవ్విరి. అహోబలునిముఖము పాఱఁజీ యాయెను. అతఁ డాముఖముతో ప్రక్కనున్న పూర్ణచంద్రరావును జూచెను. సుబ్బారావుచేతి నుండి యాయుత్తరము క్రమక్రమముగా క్రిందిక్రిందికిఁ జనుచుండెను.

'ఆయుత్తర మిటు లిమ్ము' అని ఆంధ్రోపాధ్యాయుఁ డనెను. ఆపలుకుబడిలో రాజశాసనము గర్జించెను. ప్రక్కప్రక్కనే పితృవాత్సల్యము ప్రవహించెను. హాస్యోన్మత్తము లగు బాలుర మోము లన్నియు గంభీరము లాయెను. ఆకవరు ఉపాధ్యాయునిముందరి బల్లమీఁది కెక్కెను. అతఁ డాకవరుమీఁది యక్కరములఁ జూచి అహోబలుని 'ఇటు రమ్ము' అనెను.

తండ్రికడ కరుగు కుమారునివలె అహోబలుఁ డుపాధ్యాయునికడ కరిగెను.

'ఈయుత్తరమును నేను చదివికొనవచ్చునా?'

'నిస్సంశయముగా చదివికొనవచ్చును.'

'ఓ! చాలనాఁడలో ముంచితివే! అక్కఱలేదు గాని భద్రపఱచికొనుము.'

అహోబలుఁడు సంతుష్టుఁడాయెను. కవరు తీసికొని జేబునఁ బెట్టుకొని వెనుదిరిగివచ్చి తన తావునఁ గూరుచుండెను. ఒకతూరి కవ రెత్తి దులిపెను. ఇంతలో గణగణ మని గంట మ్రోఁగెను.

బాలు రంద ఱహోబలుని జూచుచుండిరి. అతఁడు మఱొకతూరి దులిపెను. ఉత్త కవరు!

బాలురందఱును కాళ్లతో నేలను బాది, అఱచి యీలలువైచి నవ్విరి. మఱు నిమిషమున ఆప్రదేశమంతయు అహోబలుని కవరుతోపాటు శూన్యమాయెను.

౬

కొండమీఁద నుండి సెలయేటివలె బాలురబారు స్కూలుననుండి నిర్గమించుచుండెను.

కొంత జట్టును వెనుక వేసికొని పూర్ణచంద్రరావు వడివడిగా నడచివచ్చి అహోబలుని బుజముమీఁద చేయివయిచెను. అహోబలుఁ డొక నిశితకటాక్షమును పూర్ణచంద్రరావు ముఖమున గ్రుచ్చి మెడమెడముగాఁ దొలఁగిపోయెను. పూర్ణచంద్రరావును, పూర్ణచంద్రరావుజట్టులోనివారును ఒకరి మొగము లొకరు చూచుకొనిరి. 'ఓరి ఓబయ్యా! ఇదిగో నీయుత్తరము!' అని పూర్ణచంద్రరావొక యుత్తరము నెత్తి పట్టుకొనెను.

తీసికొనుటకు దాపునకు వెళ్లినచో అది యొకరి చేతులనుండి యింకొకరి చేతులకుఁ బోయి మాయామృగ మగునని యహోబలుఁ డెఱుఁగును. కావున నతఁ డాప్రయత్నమును మానుకొని మాటాడక వడివడిగా నడవఁదొడఁగెను.

పూర్ణచంద్రరా వహోబలుని దాపునకుఁ బరువెత్తి 'ఇదిగో నీయుత్తరము' అని విసిరి పాఱవయిచెను.

ఈతూరి యహోబలునకుఁ గొంచెము లోభము కలిగెను. ఒకనిమేష మూఁగెను; అందఱను పరికించెను. ఉత్తర మందుకొనుటకుఁ బరువు లెత్తుకొని రాఁదొడఁగెను. ఆయుత్తరమును తన కందనీయకుండుట కాజట్టులోనివారెవరును ప్రయత్నము చేయకుండుటతని కక్కజము కలిగించెను.

అహోబలునకును ఉత్తరమునకును ఇఁక నొకగజ మెడ ముండెను. పూర్ణచంద్రరావు మరల నాయుత్తరమును దీసికొనుటకుఁ బోలెఁ బరువెత్తు టభినయించెను. అహోబలుఁడు ప్రాణపణముగాఁ బరుగెత్తెను. ఉత్తరమును దొరకించుకొనెను. వెను దిరిగి మరల రివ్వునఁ బరువెత్తఁ దొడఁగెను.

పూర్ణచంద్రరావు పరుగిడ నభినయించెనే కాని పరుగిడలేదు.

'పాపము! వాని యుత్తరమును వానికిమ్ము' అని జట్టులోనివా రందఱును అఱచిరి. అహోబలుఁడు దీర్ఘముగా వచ్చు శ్వాసలను



3. హైందవగాయకుఁడు
(పదునేడవశతాబ్దమునాటిది.)



౫. నీగ్రో గాయకుడు
(పదునేడవశతాబ్దమునాటిది.)

ఒకనిమిషములో నియమించుకొని నిలిచి చేతి లోని కాకితమును జూచుకొనెను. అది చిత్తు కాకితము!

అతనికి క్రోధమును దుఃఖమును వచ్చెను. అతనికి వలసినంత బలము కలదు. ఆబలమును ఉపక్షీణము చేయఁగలిగినంత అధైర్యము కలదు. అతనికి మనుజునకు రాఁగలిగినంత క్రోధము మొదలగు భావములు కలుగును. వానిని వెంటనే వశపఱచికొనఁగలుగునంత ధీరత కలదు. అతఁడు దెబ్బకు జంకఁడు. పరిహాసమునకు లొంగును. అతఁ డొకనిని దెబ్బ కొట్టఁడు. తాను దెబ్బలు తినఁగలఁడు.

అతఁడు వెనుకనున్న వారిమాటలు చెవిఁ బడకుండుటకుతూనీఁగవలెఁ బరుగిడఁజొచ్చెను. పట్టణమునందలి ఘంటాపథమున నిటులు పరుగిడుట అసభ్యమని యతనికిఁ దట్టలేదు. అతఁడిటులు చాల దవ్వు పరువెత్తి వెనుదిరిగి చూచెను. చూపుమేరలో బాలుఁ డెవఁడును లేఁడు. అతఁడు రోఁజక, యలయక మెల్లగాఁ దనగదిలోఁ బ్రవేశించి తలుపులను మూసికొనెను. అతఁడొక గవాక్షమునయినను దెఱవలేదు. పుస్తకములను అలమరులోఁ బెట్టి రొజాయిమీఁదఁ బడుకొనెను. ఏడుగంటలు ఎనిమిది గంటలు తొమ్మిది గంటలు వినఁబడెను. సద్దు మణఁగెను. కనులు మూసికొనియే యుండెనుగాని యతని మనస్సు తెఱచుకొని యుండెను.

తనతలక్రింది దిండు వేడిమెక్కి–యుండుటచే నతఁడు దానిని నేలమీఁదికిఁ ద్రోసివయిచెను. కొంచెముసేపు చెవులు దోరఁబెట్టుకొని యాలకించెను. వాకిట నేమియుఁ జప్పుడు లేదు. పిదప లేచి దీపము వెలిఁగించెను. దాని వెలుఁగతని కనులకు మొదట ముండ్లవలెఁ, బిదప దుమ్మువలె నాయెను. కనులు నులుముకొని కొంచెముసేపు కూరుచుండెను. మెల్ల మెల్లగా లేచి, యలమరు తెఱచి, కాకితమును కలమును గొనివచ్చి ముందిడుకొని కూరుచుండెను. చాలసే పాలోచించెను.

లోఁగడ నతఁ డుత్తరము వ్రాసి యెఱుఁగఁడు. ఉత్తరములు వ్రాయుట యొకకళ యని యతఁడు వినియుండెను. అతఁడు తనకళానైపుణ్యము చూపుట కిదియే మొదలు.

ఆలోచించి యాలోచించి తుద కొక యుత్తరమును తెలుఁగున వ్రాసి పూర్తి చేసెను. తిరిగి చదివికొనెను. చింపివయిచెను.

మరల నాలోచించి యొకయుత్తర మింగ్లీషులో వ్రాసెను. చాల సర్దుబాటులు చేసి దిద్ది తీర్చెను. దాని నొకకవరులో మడఁచి మూసెను. పయిపేరు వ్రాయవలసివచ్చునరికి తలప్రాణము తోఁకకు వచ్చెను. భార్యపేరు వ్రాయనగునా?

మామగారి పేరు వ్రాయఁ దలఁచెను. అటు లగుచో మామగారీయుత్తరము చదివికొందురు. అత్తగారిపేరు వ్రాయఁదలఁచెను. ఆమెకును ఉత్తరములు చదువుకొనుపాటి భాష వచ్చును.

భార్య భర్తపేరు వ్రాసెఁగదా! భర్త మాత్రము భార్యపేరేల వ్రాయరాదు?

కొంచె మాలోచించి యాథాతథ్యముగాఁ దలఁపోసి Vasumathi అని వ్రాసెను.

తనకడ బిళ్లలు లేవు. అదియు మంచిదే యనుకొనెను. పిదప 'నట్పేటు'నకు స్పెల్లింగు విచారించి యన్ యు టి=నట్, పి యే టి యి =పేట్ అని నిశ్చయించి Nutpate అని వ్రాసెను. కొంచెమునే పీనట్పేటును పరికించెను.

అహోబలునకుఁ జిన్ననాఁట నింగ్లీషు మీఁద నాదరము మెండు. ఇంగ్లీషు-అక్షరములు వచ్చినతరువాత తెలుఁగుమాటల నన్నిఁటిని అతఁడు ఇంగ్లీషులోనికి తర్జుమా చేయుచుండెడి వాఁడు—'వి యే=వా, డి యు=డు; వాఁడు, ఆర్ యే=రా, కె యస్ హెచ్ యే=క్ష, యస్ యు=సు, డి యు=డు; రాక్షసుఁడు=వాఁడు రాక్షసుఁడు.' ఇటులు తర్జుమాచేసి ఇంగ్లీషుభాషాజలధిని తరించితి ననుకొనెడి వాఁడు. ఈ Nutpate పద మాకోటిలోనిదే.

పదముల పుట్టుకనుగుఱించి ఫైలాలజిస్టులే తాఱుమాఱగుచుందురు! తపాలాభాష యెఱుఁగనివారికి 'Not paid' నట్పేటయినదో, నట్పేటే 'Not Paid' ఆయినదో యెటులు తెలియఁగలదు? అహోబలుని తెలుఁగు నట్పేటు ఇంగ్లీషులో Nutpate గా మాఱెను.

అతఁ డీనట్పేటును పరికించి డిక్షనరీ తెఱచిచూచెను. ఆపదము దాన లేదు. అపుడతనికిఁ దనచిన్నతనము నందలి తన యింగ్లీషు తర్జుమా గుఱుతువచ్చెను. దానితోపాటు కొంచెము నవ్వుగూడ వచ్చెను. పుస్తకము మూసి మరలఁ జూచుచుఁ గూరుచుండెను.

'నట్ పేట్--నట్ పేక్--నాట్ పేక్---నాట్ పెయిక్--ఛీ, Notpaid' అని యనుకొనెను. 'ఇట్టి యజ్ఞాన మీకవరులో నెంత యున్నదో' అని యనుకొని చింపి మరలఁ దెలుఁగున వ్రాసెను. కవరును అంటించెను. కవరును కలమును జేబునఁ బెట్టుకొనెను. దీపమును తగ్గించెను. మెల్లగా తలుపుతీసి వీథి యంతయుఁ బరికించెను. తలుపు తాళము పెట్టి, తపాలాకచేరికిఁ బోయి, యాయుత్తరమును పెట్టెలోఁ బడవయిచి వెనుదిరిగివచ్చి శయనించెను. పూర్వవృత్తాంత మంతయు నాలోచింపఁ దొడఁగెను.

అతనికనుఱెప్పలు చల్లగా వ్రాలెను. ఆలోచన క్రమక్రమముగా శూన్యమాయెను. శ్వాసలు సమాంతరాళము లాయెను. ఇంద్రియము లుపరమించెను. నిదుర తల్లియొడి!

రెండుమూఁడు కలలలో పూర్ణచంద్రరావు వచ్చి అల్లరిచేసిపోయెను. అతఁడు నిదుర నుండి లేచువఱకు బారెఁడు ప్రొద్దెక్కెను. కాల్యకృత్యములను ముగించుకొని యతఁడు కాఫీహోటలున కేఁగెను.

నాఁడు శనివారము. స్కూలుతొందర లేదు. కాఫీ త్రాగి బల్లమీఁదఁ బడియున్న పత్రిక నందుకొనెను. అది నడవలేదు. అతని లోలోపల పూర్ణచంద్రరావు పనిచేయుచుండెను. అతఁ డాపత్రిక నటఁ బడవయిచి వీథి

లోనికి వచ్చి యటిటు చూచెను. లోని కొక యడుగు వైచెను. పిదపఁ దనగదికి బయలు దేఱెను.

జవా నొకఁడు దారిలోఁ గనఁబడి సలాము చేసి 'అయ్యా, ఈయుత్తరముమీఁది పేరు కొంచెము చదివిపెట్టుఁడు' అని యడిగెను. అహోబలుఁడు కొంచె మెడము జరిగి 'ఒకరి చీటిమీఁది యక్షరములు మఱియొకరు చూడ రాదు. నేను చదువను పొమ్ము' అనెను. హతభాగ్యుఁడగు ఆజవాను అహోబలుని బెదరిబెదరి చూచుచు పరిక్రమించెను.

అహోబలుఁడు వడివడిగాఁ దనవీథిలోనికిఁ బోయెను. వీథితలనుండి పాఱఁజూచెను. తనగదితలుపులముందు అయిదాఱుగు రొక గుంపుగా నిలువఁబడి చూచుచుండిరి. వారి నతఁడు పరికించి చూచెను. వారు స్కూలు బాలుర కారు. ఇతరు లెవరును తనకొఱకు వచ్చు నలవాటు లేదు. నేఁడు తన కీస్వాహ్వాన మెక్కడనుండి?

అహోబలుఁడు వడివడిగా నడవఁదొడఁగెను. తనకంటె ముందు వెళ్లుచున్న పౌరు లొకరొక్కరే తనగదిముం దాఁగి తలుపుల కెదురుగా నిలిచి చూచుచుండిరి. తనగది ముందు ఏమి వింత గలదు?

అతఁడు చివాలున వెను దిరిగి, కొంత దవ్వరిగి, యచట నాఁగి వెనుకకుఁ జూచెను. గుంపు క్రమక్రమముగాఁ బెరుఁగుచుండెను. ఆగుంపుననుండి ఒకరిద్దఱు నవ్వుమోములతో వెడలిపోవుచుండిరి. కొంద అహోబలుని దెసకు వచ్చుచుండిరి. వారినిఁ జూచి యతఁడు మరల నడకను ముందులకు సాగించెను. కొంత దవ్వరుగునరికి 'ఇవి కొంటెకుఱ్ఱవాండ్ర పనులు' అనుకొనుచు నవ్వుచు ఇరువురు వచ్చుచుండిరి. అహోబలునిగుండెలు జల్లుమనెను. అతఁడు మాటాడక రివ్వున నడచెను. తనకును ఆగదికిని ఇసుమంతయు సంబంధము లేనటులు తలుపులమీఁద నంటించియున్న బొమ్మను, ఉత్తరమును జూచుచు ముందులకు నడచి సందుచివరకు వెళ్లి నిలువఁబడెను.

గుం పెక్కువ యగుచుండెను. అతఁడు రివ్వున వెనుదిరిగి వచ్చెను. గుంపును తప్పి కొని గదిమెట్లెక్కి గోళ్లతో కాకితమును చింపఁజూచెను. కాకితము రాలేదు. తాళము తీసి గదిలోనికివెళ్లి చాకు తెచ్చి కోసివైచెను. తలుపు అరంగుళము లోఁతు గాఁడిపడెను.

గుంపులోనివారిలోఁ గొంతమంది 'మీరే నటండీ ఓబయ్యగారు?' అని అడిగిరి. అహోబలుఁడు గదిలోని కేఁగి తలుపులు మూసికొనెను.

౭ -

ఆదివారమునాఁడు చీకటిపడఁగనే బిక్కుబిక్కుమనుచున్న యహోబలుఁడు ధైర్యముఁ బడసి బజారునకు బయలుదేఱెను. ఒకపెద్ద యంగడిలోనికిఁ జని ఒక పడకకుర్చీ, ఒక కాంప్ కాట్, ఒక అలారపుగడియారము

కొనెను. చదువునకు తిలోదకములు విడిచి యింటి కిది ప్రయాణసన్నాహము. పూర్ణచంద్ర రావు నిష్కారణముగా నొసరించిన యవమానమున కిది ప్రతిక్రియ! వసుమతి వ్రాసిన జాబున కిది జబాబు!

వసుమతి వ్రాసిన యుత్తరములో విశేష మేమియు లేదు. అం దెన్నియో పఙ్క్తులు లేవు. ప్రేమాలాప మిసుమంతయు లేదు. దాన నున్నవి కడుఁ గొలఁదిపఙ్క్తులు. కార్డుగూడ ఆపఙ్క్తులకు ఎక్కువ. ఆఁడువారి గౌరవము నకుమాత్రమే కవరు. ఆ కొలఁదిపఙ్క్తులలో నీపఙ్క్తియొకటి—'మీరు ప్యాసయినారా?'

ఈపఙ్క్తికి ప్రతిక్రియ యేది? ఇంటికి మూట కట్టుటయేనా? కాఁబోలు!

తా నీరాత్రిరయిలులో పూర్ణచంద్ర రావు కనులలో కారము చల్లి చల్లఁగా నింటికిఁ బోవచ్చును. కాని వసుమతి ప్రత్యుత్తరము నకు వేచియుండవలయును.

తాను కొనిన వస్తువుల నన్నిఁటిని భద్ర పఱచికొనెను. గడియారమునకు కీ పెట్టెను. పూఁటకూలియింటికిఁ బోయి భుజించి వచ్చు చుండెను. దారితల నున్న యొకయింటిచావ డిలో ఏసుదాసు ఉపన్యసించుచుండుట వినెను.

ఏసుదాసు కిరస్తానీ; బి. యే. విద్యార్థి. గంభియెడ నతని కాదరము మెండు. బడిలోని మాడరేట్లలో నతనికి 'జెంట్లిమన్' అని పేరు. ఎక్స్ట్రీమిస్టులలో క్రీస్తనియు, ఫూలనియు ఆద రము. పలువురు బాలు రతనికడ ప్రతిరాత్రి యు బైబిలుమంత్రములు వినుచుందురు.

మతమునెడ శ్రద్ధగల కొందఱు హైందవ విద్యార్థులు ఒకపఙ్క్తిగా మునుముందు కూరు చుండిరి. వారివెనుక మతము పుచ్చుకొని బోర్డింగులో నున్న బాలురు నాలుగయిదు పఙ్క్తులుగా కూలఁబడియుండిరి. వారిశరీరము లన్నియు తారువేయఁబడియున్నటు లుండెను. వారిబల మెల్లయు తేజోరూపముగా చక్షు రింద్రియమునుండి పోయియుండును. తేయ లేకయే వారిశరీరము లాతిపోయెను. ఆధ్యా త్మికశక్తిని ప్రవేశపెట్టుటకు ముందు వారిశరీర బలము నెల్ల మెల్ల మెల్లగా నచటి బోర్డింగు భవనము జలూకవలె లాఁగికొనుచుండఁబోలు. వారి వస్త్రములు బొచ్చుతో నేయఁబడిన గొంగళ్లు. వారికన్నులు దుఃఖములకు తూ ములు. వారిమోములు దయనీయములు. ఇట్టిసభలో విచిత్రమగు తెలుఁగుబాసలోఁ బడిన శుద్ధమగు బైబిలు సగ మఱవపలుకు బడితోడను, సగ మింగ్లీషు-ఆక్సెంటుతోడను మిళితమయి యేసుదాసుకంఠనాళమున నొక్కొ క్కమాట యొక్కొక్క కీచురాయివలె ధ్వనిం చుచుండెను.

లోఁగడ పలుమాఱు యేసుదాసుకంఠస్వర మహోబలు నాకర్షించియుండెను. అహోబలు నకు రాగజ్ఞానము కలదు. కంఠము శ్రవ్యము. స్వయముగా రాగ మాలపించుకొని ధ్యానం దింపఁగలఁడు. అతని శరీరము బలిష్ఠము.

కంకాళసారమయిన యాకిరస్తానీ బాలుర శరీరముగూడ నతని నేకవిధముగా నాకర్షించెను.

అహోబలుఁడు కొంచెముసేపు వాకిట నిలిచి వినెను. తన్నెవరును రమ్మనలేదు; పొమ్మనను లేదు. 'పెద్దమనిషి' తనమున కిదియే యొఱపిడిరాయి యని యతని కభిమతము. ఈపరీక్షతో నతఁడు మెల్లగా లోనికేఁగెను. దాపుననున్నవా రతనికిఁ జో టొసఁగిరి.

ఏసుదాసు తెలుఁగుబైబిలునుండి చదువఁదొడఁగెను: 'కంటికి కన్ను పంటికి పల్లు అని చెప్పఁబడినమాట మీరు విన్నారు.'

'ఎక్కడ విన్నారు?' అని అతఁడు బల్లగ్రుద్ది సభవారిని జూచి యొకసారి పుస్తకము క్రింది ఫుట్‌నోట్ చూచి, తలయెత్తి 'నిర్గమకాండలో' అని తెలిపి మరల బైబిలు చదువఁదొడఁగెను.

'అయితే నేను మీతో చెప్పేది ఏమనగా, దుష్టుని ఎదిరించక నిన్ను కుడిచెంపమీద కొట్టువానికట్టు రెండవదికూడ త్రిప్పుము. నీతో వ్యాజ్యమాడుచు, నీఅంగీ తీసుకొనకోరువానిని నీపైవస్త్రముకూడ తీసుకొననిమ్ము. ఒకడు ఒకమైలుదూరము రమ్మని నిన్ను బలవంతము చేసితే, వానితో రెండుమైళ్లు వెళ్లుము. నిన్ను అడుగుకొనువానికిమ్ము. నీయొద్ద అప్పు పుచ్చుకొన కోరేవానినుంచి నీముఖము త్రిప్పుకొనవద్దు.

అనఁగా తెలిసినదా? Turn not thou away సోదరులారా వినుడి! పిమ్మట: మీ శత్రువులను ప్రేమించుడి! మిమ్ము తఱుము వారికొఱకు ప్రార్థించుడి! మీరు ఆకాశమందున్న మీతండ్రికి కుమారులై యుండునట్లు అలాగు చేయుడి'.

'తెలిసినదా? అలాగు చేయుడి!' అని అర్థము చెప్పి ఏసుదా సొకతూరి కంటిజోడు సర్దుకొని అందఱను జూచి మరల పుస్తకమెత్తెను.

'ఆయన చెడ్డవారిమీదను మంచివారిమీదను తనసూర్యుని ఉదయింప జేసి, నీతిమంతులమీదను అనీతిమంతులమీదను వర్షము కురిపించును.'

ఏసుదాసు పుస్తకమును బల్లమీఁదనిడి తలయెత్తెను. "ఈవేదము తెలిగిన శాస్త్రులు ఘనము! అందఱకు తెలుసునటులు చేసును. మంచిశాస్త్రులు ఈబైబిలువేదము తెలుగు చెయ్యుటకు నచ్చకపోవుతే ఏమిచేసును? కొత్తశాస్త్రులు ఇటులు తెలుగను—'ఆయన పాడుమీదను మంచిమీదను సూర్యుని లేవుటకు చేసును—He maketh the sun to rise on the evil and on the good, and sendeth rain on the just and on the unjust—సరిమీదను అసరిమీదను వానపంపును' అని చేసును."

సభవారి నవ్వడఁగినతరువాత ఏసుదాసిటులు ఉపన్యసింపఁదొడఁగెను: 'హిందువులు

మాబాలురకు మా దిగెలకు చదువు చెప్ప నియ్యరు. చదువు చీకటికి వెలుగు. నేను చెప్పిన దేమనగా మీరు చీకటిని వెలుగుడి! తుంచివేయుడి! మీకు వచ్చియుండినదానిలో మీమీ పల్లెలలోనున్న చీకటివారికి వెలుగుడి! మామతమువారు బడులుపెట్టుదురు. ఏసుగుడులు కడుదురు. మీరును అటులు చేయుడి! ఆమెన్.'

అనంతరము సభవారిలోఁ గొందఱు మోఁకారిలఁబడి లేచిరి. ఒకొక్కరే నిర్గమించిరి.

అహోబలుఁడు దారిని బోవుచు 'నేను ఏసుదాసు నగుచోనా?' అని యనుకొనుచు తనగదిముంగలకు వచ్చెను. తలుపులు పరీక్షించెను. తాళముతీసి లోని కరిగి రొజాయి పఱచికొని పండుకొనియెను.

అతఁడు బడిని వదలెను. దయ్యమతనిని వదలెను. ఏసుదాసునుపన్యాస మాలకించెను. అనంతమగు నాకాశమున విహరింపఁజొచ్చెను.

గ్రామములనుండి బస్తీలకు వలసవచ్చి చదువుకొను బాలురను కనిపట్టి నడపించువాఁ డెవఁడును ఉండఁడు. కడుపు నిండెనో, యెండెనో కనుఁగొనుటకు తల్లి యుండదు. చదు వెటులున్నదో, వృత్తి మెటులున్నదో యాచార్యుఁడు కనుఁగొనఁడు. తనబుద్ధియే తనకుఁ దండ్రి. పూఁటకూటియిల్లే తల్లి. పూర్వజన్మ వాసనలు తోడిబాలుర సాహచర్యమున వికసించును. బడిలో నీతికి దోహదము లేదు. భగవంతునకు టికాణా లేదు.

ప్రతివాఁడును గొప్పఁదన మభిలషించును. ప్రతిబాలుఁడును ప్యాసగుటకే బడిలోఁ జేరును; లేక చేర్పఁబడును. కాని వాఁడు చేయు ప్రయత్నము సున్న. కాని వాఁడు గొప్ప వాఁడు కావలెను. అహోబలుఁ డీ యభిలాషలోఁ బడెను. లోకములోఁ దనకుఁ బేరక్కఱలేదు. కాని తాను గొప్పవాఁడు కావలెను. ఎటులు? తానొకబడి పెట్టవలెను. బాలుర కుచితముగా చదువు చెప్పవలెను. ఇదియొక గొప్ప పని. దీనిచేఁ దాను గొప్పవాఁ డగును.

నిక్కమున కహోబలుఁ డెన్నఁడును గొప్పఁదన మాసింపలేదు. అతఁడు పెండ్లియయిన క్రొత్తలోమాత్రము కాఫీ నేర్చికొనెను. నేటివఱకు బజారుమిఠాయి తినియెఱుఁగఁడు. సిగరెటు కాల్చియెఱుఁగఁడు. రైలులో ఇంటర్మీడియేటు టికెట్టు కొనియెఱుఁగఁడు. వస్త్రము లిస్త్రీ చేయించుకొనుట యెఱుఁగఁడు.

అతఁడు పాఠము నోటికి వచ్చినదాఁక కడు నోపికతో వల్లించును. నిదురించును. మేలుకనువఱకు మఱచిపోవును.

అతఁ డీబుద్ధిమాంద్యమును పలుమాఱులు ఉపవాసములచే శిక్షించెను. శరీరశోషణమే ఫలించెను. కొన్నాళ్లు కనులు వాఁచునటు లేడ్చెను. ఏడిచి లాభము లేదని తెలిసికొనియెను.

అతఁడు ప్రతిదినమును శరీరపరిశ్రమ మొనరించును. హృష్టపుష్టమగు నతని శరీరము చూడ ముచ్చటగా నుండును. దానికి చొక్కా దిష్టిబొమ్మ.

అతఁడు రోజాయిమీఁదనుండి గబగబ లేచి నాలుగుగంటలకు అలారపు కీ పెట్టి వచ్చి సుఖముగా నిదురించెను.

౨

కాలమునకుఁ బ్రతినిధియు, సోమరులకు విరోధియునగు గడియార మాయర్ధరాత్రము యొక్క జాడ్యగర్వమును భేదించి గణగణ లాడెను. అహోబలుఁ డులికిపడి లేచెను. అతని కింకను కనులమంపు విడలేదు. నాలుగుగంట లయినటులు తలపోసి యతఁడు శరీరపరిశ్రమ చేసి దీపపువత్తి యెక్కించి చూచెను. గడియారపుముల్లు ఒకటిమీఁద, అలారపుముల్లు నాలుగవగంటమీఁద.

అతఁడు మరల ఒంటిగంటమీఁద పదునేను నిమిషములకు అలార మిచ్చి ప్రతీక్షించుచుఁ గూరుచుండెను. పది నిమిషములు దాఁటెను. పదునేను నిమిషములు దాఁటెను. గడియారము సత్యాగ్రహ మొనరించి కూరుచుండెను.

'పదిరూపాయలు పాడుచేసితినే! తిన్నగా నడవనిచో పదిరోజులలోఁ దెచ్చియిచ్చినచో పుచ్చికొందు నన్నాఁడుగదా!' అని యనుకొని యతఁడు నిదురించెను. తెలవాఱుజామున లేచి కాల్యకృత్యములు నెఱవేర్చెను. 'భూనాబుడు తుమ్మాల్' అనుకొని మరల పరిశ్రమించెను. చెమట తూఁడిచెట్టుకొని నగుమొగముతో స్నానము చేసెను. కాఫీ త్రాగి పోస్టాఫీసునకు వెళ్లెను.

యూనీఫారము తొడుగుకొని తపాలా జవానులు ఉత్తరములను సార్టుచేసికొనిచుండిరి. వారిముందు పూర్ణచంద్రరావు!

అహోబలుఁడు జలదరించెను. అతఁడు మెల్లగాఁ బోయి పూర్ణచంద్రరావువెనుక నిలిచెను.

పూర్ణచంద్రరావు వెనుదిరిగి చూచెను. తనతలమీఁద బారెఁడెత్తున అహోబలుని ముఖము!

పూర్ణచంద్రరావు ముసిముసి నవ్వులు నవ్వుచు రోడ్డుమీఁదికిఁ బోయి నిలువఁబడెను.

సార్టు చేయుట అయిపోయెను. తపాలా వాఁడు తల యెత్తి చూచెను. లోఁగడఁ దాను జూచిన మనుష్యునకును ఈమనుష్యునకును హస్తిమశకాంతరము. అతఁడెంత వామనుఁడో, ఇతఁ డంత బేతాళుఁడు. కావున తపాలా వాఁడు తెల్లఁబోయి 'అహోబలుఁడుగా రేరండీ?' అని యడిగెను.

'నేనే'

పూర్ణచంద్రరావు నవ్వెను. అహోబలుఁ డతని కొక చెంపకాయ యీయఁదలఁచెను గాని రాత్రి వినిన యేసుదాసు నుపన్యాసము మనసు నంటియుండెను. 'భగవంతుఁడు నిన్ను మంచిదారికిఁ దెచ్చుఁగాక!' యని లోలోపల

నాశీర్వదించెను. పూర్ణచంద్రరావు పాఱి పోయెను.

'అతనిపేరు పూర్ణచంద్రరావు. నాయుత్తరము దొంగిలుట కతఁ డిచటికి నాపేరితో వచ్చెను' అని అహోబలుఁడు తపాలావానితోఁ జెప్పెను.

'మంచిది నాకు హెచ్చరిక చేసితి'రని తపాలావాఁడు కృతజ్ఞత తెలిపెను. అహోబలుఁడు తనగదికి వెళ్లిపోయెను. అతఁ డాంజనేయుని ప్రతిమను ముం దిడుకొని రామనామ మొనరించెను. రజస్తమస్సుల దాఁటి యతని మనస్సు సత్త్వప్రవాహమునఁ బడెను. దానికి గుఱుతుగా అశ్రుప్రవాహము కనులనుండి గండస్థలముమీఁదుగాఁ బ్రవహించెను.

భక్తులకును భామినులకును కన్నీ రొక యలంకారము, ఒక యూఱడ. దానితో ఆనాఁడు సార్థకము.

అహోబలుఁడు కనులు తెఱవఁగనే కానిపించినది గడియారము. అతఁడు దానిని విప్పెను. అలారపుచుట్ట వదులుగానుండెను. దాని కతఁడు కీపెట్టెను. అది ముడుచుకొనెను. కాని యది గణగణమని యలారముకొట్టదు. అతఁడు నేర్పుతో చుట్టను వదలించెను. వదలింపఁగనే యది పామువలె లేచి దవుడకుఁ దాఁకెను. దవుడ చీరుకొనిపోయెను. కొంచెము నెత్తురు స్రవింపఁదొడఁగెను. మరలు నెత్తురు చూచును గాబోలు!

పాములవాఁ డొకక్రొత్త త్రాఁచును స్వాధీనముచేసికొనునటులు అతఁ డాయలారపుచుట్టను స్వాధీనముచేసికొని యథాస్థానమున దాని నునిచి మరల మూసివయిచెను. పిదపఁ జెవికడ నిడికొని యాలకించెను. అది టిక్కు టిక్కు మనుచుండెను. సంతసించి యతఁడు దానిని గూఁటిలోనుంచి గాయమును శుభ్రపఱిచికొనెను.

అతఁడు చాలసే పాలోచించి గడియారపు షాపువానికి—'గడియారము అలారము కొట్టుటలేదు గాన మీకడనుండీ ప్రత్యుత్తరము రాఁగానే ఈగడియారము మీకిచ్చి మఱియొక గడియారము తీసికొనఁదలఁచితిని' అని యొక రిప్లైకార్డు వ్రాసెను. గడియారము దెసఁ జూచెను. పది!

కార్డు జేబులో వేసికొని నడిదారిలో టపాలోఁ బడవయిచి పూఁటకూలియింటికి వెళ్లెను.

సంతవలెనుండు పూఁటకూటియిల్లు పుంతవలె నుండెను. ఎక్కడి వక్కడ సవరించికొని యందఱును శయ్యలఁబఱచికొనిరి. శయ్యలనఁగా పీటలు, విస్తళ్లు, విసరుకఱ్ఱలు, చేఁటలు వగైరాలు. 'పదిగంటలకే యిదేమి చెపుమా!' యని యహోబలుఁ డనుకొనెను.

'ఇదేమండీ పంద్రెండుగంటలకు వచ్చితిరి?' అని పాచకుఁ డనెను. అహోబలుఁడు తెల్లఁబోయి 'నాగడియారమున పదియే యయినది'

అగెను. 'మీ గడియారము స్వదేశీ గడియారమా?' అని పాచకుఁ డనెను.

అహోబలుఁడు పీఁటమీఁదఁ గూరుచుండి యెదురుగానున్న గడియారమున ఒంటిగంట చూచెను. గడియారములమీఁదను, వాని నమ్మువారిమీఁదను అతనికి కినుక కలిగెను. పనిచేయనిచో వాపసు చేయుమన్నాఁడుగదా అని యనుకొనెను. అతఁ డెటులో భుజించి గదికడకు వెళ్లి తలుపుతాళము తీయఁదొడఁగెను. లోపల గణగణగణగణ! తాళము జాఱి యతని పాదముమీఁదఁ బడెను.

గడియార మొక వింతజంతువు.విశేషించి అలారపుగడియారము. ఒకతూరి గడియారము కొనినవాఁడు 'ఇంకొక గడియారము కొనినచో గాయత్రి సాక్షి' అని శపథముచేయును. గడియార మొక వ్యసనము. ఒట్టుపెట్టుకొన్న వాఁడు కొన్నాళ్లలోనే వెలగల మఱియొక గడియారము కొనును. లేదా ఇబ్బడి డబ్బిచ్చి దానిని బాగుచేయించుకొనును. కొలఁది నాళ్లలోనే యది మూలఁబడును. కానిచో బావమఱఁదికిఁగాని, యల్లునకుఁగాని బహుమతిగా పోవును.

గడియారము బలే మోసగాఁడు. అది టిక్కు-టిక్కు మనుచునే యాఁగిపోవును. నడచుచో గంట ముందు. పీఁకుచో గంట వెనుక. అది రైలును, పరీక్షలను తప్పించును.

కర్మముచాలక యది పనిచేయఁజొచ్చెనా నమ్మిన బంటు!

అహోబలుఁడు హాసన్ముఖముతో లోనికేఁగి గడియారమును జూచెను. దాని శ్వాస లాఁగిపోయెను. అతఁడు కీ యిచ్చెను. ఇచ్చిన కొలఁది తిరుగుచు నేయుండెను. పింగళివారి పేకి. కీ వదు లాయెనా, లేక పోయెనా?

అతఁడు దాని నొకమూల నుంచెను. తలుపుమూసికొని ప్రక్క పఱచుకొని చక్కగా శయనించెను.

కొన్నాళ్లవఱకు వసుమతికడనుండి గడియారపువానికడనుండియు ప్రత్యుత్తరము రాలేదు. అతఁడు గడియారపువానికి మరల నొక యుత్తర మిటులు వ్రాసెను:

"మీకడ నేనుకొన్న అలారపుగడియారమునుగుఱించి మీకు రిప్లై కార్డు వ్రాసికొనియుంటిని. దానికి సమాధానము వ్రాసితిరి కారు. పనిచేయనిచో వాపసుచేయుఁడని కొననపుడు మీరు మాటయిచ్చియుంటిరి. దీనిని దీసికొని మఱియొకదాని నిచ్చుట మంచిది. కానిచో డబ్బిచ్చినను మంచిదే. ఈరెంటిలో ఏపనిచేయుటకును వీలులేదని మీకు తోఁచిన యెడల గడియారమును పంపుచున్నాను. మీరు తీసికొనుఁడు. 'గడియారము కొనుట యొక తప్పు' అని నాకు, 'ఇట్టిగడియారము లమ్మఁగూడ' దని మీకును ఒక నీతిచిహ్నముగా నిది యుండఁగలదు. దీనిని మీరు శాంతముగా గ్రహింతురుగాక."

అతఁ డీయుత్తరమును గడియారమును పాచిపని చేయుదాని కిచ్చి పంపెను. కొలఁది

కాలమునకే యది తిరిగి వచ్చి యొక చీటి యిచ్చెను. అం దిటు లుండెను—"మీరు పంపిన గడియారము మరమ్మతు చేయుటకు రెండురూపాయ లగును. పైకము చెల్లించి నాలుగయిదు రోజులలో గడియారము తీసికొని పోవచ్చును."

ఈయుత్తరమును జూడఁగనే యొక యానందము విద్యుద్వేగముతో నతని శరీరమునఁ బ్రవహించెను. 'రెండురూపాయలకే యీతూరి క్రొత్తగడియార మొకటి వచ్చును!'

ఆమఱునాఁ డతనికి వసుమతికడనుండి ప్రత్యుత్తరము వచ్చెను. దానితోపాటు పూర్ణచంద్రరావుగూడ వచ్చెను. అతఁ డాయుత్తరమును గడు జాగ్రత్తగాఁ జదివికొనెను. పిమ్మట పూర్ణచంద్రరావును జూచి 'ఈయుత్తరమును జూడవలయునను కోరిక నీకున్నచో తీసికొనిపోవచ్చును' అని యహోబలుఁడు దాని నతని ముం దుంచెను.

పూర్ణచంద్రరావు తెల్లఁబోయెను. శుష్కపరిహాసమున కతనికి జిత్తులతోఁ బనిలేక పోయెను. జడిపింపఁబోయి తానే జడిసెను.

అహోబలుఁ డా యుత్తరమును గాని పూర్ణచంద్రరావును గాని చూడక ప్రక్కమీఁద కనులు మూసికొని పరుండెను.

ఉత్తర మున్నపాళముగనే యుండెను. గంభీరమగు ముఖముతో పూర్ణచంద్రరావు మాఱుమాట లేక వెళ్లిపోయెను.

(సశేషము)

క్లియోపాత్రా

ముద్దుకృష్ణ గారు

క్లియోపాత్రా ౨,౦౦౦ సం॥ల క్రితం ఈజిప్టు దేశపుమహారాజ్ఞి. ఎంతో సౌందర్యవతి, భోగి తీరనిప్రేమపిపాసి. ఈమె యౌవనం పుష్పించబోతూవున్న తొందరవయస్సులో ఇటలీదేశంనుంచి సీజరు దండెత్తి వచ్చినాడు, ఈజిప్టును స్వాధీనపరచుకోవలెనని. సీజరు మహాయోధుడు. రోమునుంచి సాధారణసేనానిగా బయలుదేరి అప్పుడు యూరపుఖండంలో జయించదగిన దేశాలను, గాలు, బ్రిటనులను (అనగా ఫ్రేన్సు, ఇంగ్లండులను) సంపూర్ణంగా స్వాధీనపరుచుకుని స్వదేశమన్ననకు పాత్రుడై ప్రజలు మూడుసార్లు కిరీటాన్ని పాదాలదగ్గర పెడితే వొద్దని నిరాకరించి మకుటంవినా చక్రవర్తిగా పాలించినాడు.

సీజరు క్లియోపాత్రామీద యుద్ధానికి వచ్చేప్పటికి అతనిజీవితంలో వసంతంమిసిమి తెల్లబారుతూ హేమంతాన్ని చేరుతూవుంది. ఇంత సీజరును, ఆపదహారేళ్లక్లియోపాత్రా, ప్రపంచాన్నంతా జయించిన ప్రతాపశాలిని, మేధాశక్తితో రోమును సామంతరాజ్యాలను ఎదిరింపు యెరగని తీవ్రతతో పాలిస్తూవున్న శక్తిమంతుణ్ణి, సీజరును, క్లియోపాత్రాముగ్ధ విప్పారుతూవున్నా యింకా స్వశక్తినైనాగ్రహించలేనియౌవనోద్రేకంలో వున్న క్లియోపాత్రా, బాలిక, ఒక్కచూపుతో, ఆసీజరును తనపాదాలదగ్గర కుక్కపిల్లనుగా చేసుకుని ఆసింహంతో చెలగాటలు ఆడుకున్నది. సీజరు, పాపం ఎంత చక్రవర్తియైనా ప్రకృతికి బద్ధుడేగా! పాపం జీవితభారం మోసుకుని అన్నీ గడచి సీతాకాలంవైపు కృశింపుదారి బడుతూ వున్న శరీరాన్ని మోసుకుపోతూ వున్నవాడికి క్లియోపాత్రావేడి మొదట హాయి మనిపించినది. వెనకకు తిరిగి తరలిపోయినఆమనిని త్రిప్పుకోవలెననే యత్నంతో బ్రతుకు మళ్లించేడు; కాని అనుని మేషాభివృద్ధి పొందుతూ వున్న క్లియోపాత్రా వేడికి ఆగలేకపోయినాడు. ఈప్రచండత్వానికి తాళలేక తరలిపోయాడు.

సీజరుగతించగానే మళ్లీ అంతశక్తితో అంత తీవ్రతతో ఆసామ్రాజ్యానికంతకూ చేయూతనిచ్చి పునః దిగ్విజయంచేసినాడు, ఏంటొనీ. ఏంటొనీమంచియౌవనం పొగరులో వున్నాడు. వీరరసంతో ప్రపంచాన్ని దిగ్భ్రమజేసి తన కీర్తి దిక్కుల పిక్కటిల్లజేశాడు. క్లియోపాత్రా పొగరుబోతుతనం ధిక్కారం అణచవలెనని బయలుదేరినాడు. అప్పటిప్రపంచంలో రెండే మహారాజ్యాలు రోము, ఈజిప్టు. అప్పుడు యిద్దరే ప్రపంచాతీతవ్యక్తులు రోమువీరుడు ఏంటొనీ, ఈజిప్టుమహారాజ్ఞి క్లియోపాత్రా. ఏంటొనీ ఈజిప్టుజయించడానికి బయలుదేరేడు. క్లియోపాత్రాకు చాలాపౌరుషంగా పరు

షంగా వార్తనంపేడు, "లొంగుతావా, లొంగ దీయమంటావా?" అని. నిరసనగా నిశితంగా జవాబుపంపినది. పరస్పరం కలుసుకుని ముఖాముఖిని సంధికియత్నించి సరిపడకపోతే యుద్ధం అనుకున్నారు.

ఏంటొనీ ఈజిప్టునుకూడా లొంగదీసి దాసిగాచేయగలడని అటునుంచి రోమూ సామంతరాజ్యాలూ వొరిగి చూస్తూన్నవి; తమ గౌరవాన్నీ దేశాన్నీ కాపాడుతుంది ఈమహాశక్తిని గెంటివేసి అని ఈజిప్టుసర్వప్రజా ఊపిరి ఆపి చూస్తూవున్నది.

ఏంటొనీ సేనలతో కొంతదూరం వచ్చి అక్కడ వేచివున్నాడు. క్లియోపాత్రా కొంత దూరం ఎదురువెళ్లినది. సేనలతో కాదు. తన సౌందర్యసర్వస్వంతోనూ, తనసమస్తవిలాసంతోనూ, చుక్కలవంటితన చేటికలతోనూ. సస్యశ్యామల ఫలప్రద రత్నగర్భఅయిన ఈజిప్టు తన అమూల్యాన్నంతా ఆమె అలంకారములకు వెచ్చించివేసినది ఆదినం. ఏంటొనీ, నాగరకప్రపంచాని కంతకూ నడకలు నేర్పుతూవున్న రోములోని రేఖినసౌందర్యాలను కాంచినవాడే. కాని ఈమెరుపు చూసి సొలసిపోయాడు.

ఒక్క కనురెప్ప. ప్రపంచం మారిపోయినది.

ఈజిప్టు రోము పాదాలక్రింద సింహాసనములు.

క్లియోపాత్రా, చండశాసనురాలు మహారాజ్ఞి; ఏంటొనీ,వీరాధివీరుడు చక్రవర్తి, కారు, క్లియోపాత్రా సౌందర్యసర్వస్వాన్ని ఒడిగట్టుకునివచ్చిన మహావిలాసిని. ఏంటొనీ ఒడలునీరుగా మూగవడి మైమరచిన అయోమయం.

ఒక్క త్రుటి.

అటు రోమూసామంతరాజ్యాలూ చూస్తూనేవున్నవి. ఇటు ఈజిప్టు యింకా ఆతురతతోనే వున్నది.

ఏంటొనీ క్లియోపాత్రాను వొళ్లంతా కళ్లుచేసుకుని మూర్ఛతో చూశాడు.

క్లియోపాత్రా వొళ్లంతా సౌందర్యం తెరుచుకుని ఆతన్ని మాయగా కప్పివేసి తానూ తెలిసికోవడంలేదు.

ఒక్క త్రుటిలో, ప్రపంచం అంతా మారిపోయినది. ఏంటొనీ ఏమీ తెలియక అన్నాడు "నీయంత సౌందర్యాన్ని చూడలే!" అని.

"ఏమిటీ! ఏంటొనీ ఇంతమెచ్చుకుంటూడా" అన్నది క్లియోపాత్రా.

యుద్ధసన్నద్ధమైన ఆప్రపంచం అంతా మారిపోయినది: పుష్పశయ్యగా ఆప్రేయసీప్రియులకు.

ఆవీరాధివీరుడు ఆబాహులతలో సొమ్మసిల్లిపోయినాడు. ఆవిలాసిని అతనిజీవితంవెన్నెలగా విరిసినది. సంజమబ్బుల రంగులకన్నా తొందరగా వింతవింతగా మారిపోయే క్లియో

పాత్రాచిత్తవృత్తులను అనునిమేషం ఆనందం తో విలోకించడం, వాటిని అనుకూలంగా అను సరిస్తూవుండడం ఏంటొనీ పని.

రెండుమహారాజ్యాలనూ తమ ప్రేమ కోరిన కోర్కెలకు సాధనసామగ్రిగా వాడు కున్నారు. రెండు రాజ్యాలలోనూవున్న విలు వనంతా కొల్లగొట్టి తమసయ్యాటలకు ఖర్చు పెట్టేరు. రోమూ, ఈజిప్టూ తహతహలాడి పోయినవి ఈవొళ్లు తెలియని ప్రేమకై పెక్కిన ప్రియులసేవ చేయలేక.

వీరి ఎడతెగనికౌగిలింతలలో నలిగిపోయి నవి ఈమహారాజ్యాలు రెండూ.

వీరి ఆనందానికి చేసేసేవలో ఏకొద్దిలో పంకలిగినా కోపాగ్నికితహతహలాడిపోయినవి.

ఈ ఊపిరిసలపని ఆనందాలలో ఆటలలో ఆర్భాటలలో అలసిపోయినవి. వీరి కౌగిలింత లలో నలిగిపోయినవి. వీరి అకారణకోపాలకు తహతహలాడిపోయినవి. రెండు రాజ్యాలూ కుములుకుని బాధపడడం ప్రారంభించినవి.

ఇది అదనని ఆక్టేవియానసు ఎంచుకు న్నాడు. ఏంటొనీ నిస్సత్తువగా ఉన్నప్పుడే దం డెత్తి రెండురాజ్యాలను స్వాధీనంచేసుకుని ఏక ఛత్రాధిపత్యం సాగించవలెనని. తగినసమయం చూసుకుని మహాసైన్యాన్ని గొప్పనౌకాద ళాన్ని కూర్చుకుని ఈజిప్టుదండయాత్రకు బయ లుదేరేడు.

వేగులు ఏంటొనీకి ఈ వార్త తెలిపినారు. ప్రేమపొంగిస్తూ వున్నారక్తంలోనికి రంయిమని ప్రాతవీరరక్తం ప్రవహించినది. శరీరమంతా నెత్తురుజిమ్మే కెంపులు చెక్కినట్లున్నది. కెంపె క్కిన నేత్రాలతో దిశలంటూ సింహావలోకనం చేసి ‘ ఈజిప్టు, లే యుద్ధానికి ’ అన్నాడు.

ప్రేమతో మెత్తనతో తన్నువలయించు కుంటున్న ఏంటొనీనేకాని ఈరుద్రమూర్తిని ఈప్రచండాన్ని చూడలేదు క్లియోపాత్రా ఇంత వరకు. నిండుగర్వంతో అచ్చుపడేటట్టు చూసు కుంది ఆఏంటొనీని, ఈవీరమూర్తినిజస్వరూపం ఆజిలో తిలకించవలెనని అభిలాష పుట్టినది. “సరే”అన్నది. ఈజిప్టు యావత్సైన్యం, నౌకా దళం, ఏంటొనీ మహాసైన్యం, ఆరితేరి నూరేసి యుద్ధాలు గెలిచిన అతిరథులతో ఏంటొనీ క్లియోపాత్రాలు ఆక్టేవియానసుకు ఎదురు వెళ్లేరు.

యుద్ధం ప్రారంభమైనది. ఏంటొనీ వెయ్యి కళ్లతో చూస్తున్నాడు. ఆప్రాతవీరుడికి తెలుసు తానువిజృంభించేసమయం ఎప్పుడువొచ్చేది. అదనుకోసం వేచిఉన్నాడు. రక్తం వేడియెక్కు తూవుంది. క్లియోపాత్రాఓడదగ్గరగానే వుంది. ఆమె అంతా విలాసంగా చూడబోతూవున్నది.

ఇంతలో విధిలో ఏదో సుడిపుట్టినది. గభీమని క్లియోపాత్రా ఓడను మళ్లించి పారి పోతూంది. ఏంటొనీ ఓడకూడా తిరిగిపోయి నది. క్లియోపాత్రా వెంటనే పోతూవుంది. ఏంటొనీ ఒక్కడే నిలవగల సమర్థుడే! ఆలో చనలేదు. క్లియోపాత్రా వెళ్లిపోతూవుంది. ఏంటొనీ వెళ్లిపోతూవున్నాడు. క్లియోపాత్రా చుక్కాను. ఏంటొనీ ఓడ.

ఒకదానివెనుక ఒకటి ఆ రెండు ఓడలూ యుంటిదారిపట్టగానే ఆక్టేవియూనసు విజృంభించాడు. నౌకాదళాన్ని తుత్తునియలుచేశాడు. ఇక ఎలక్జాండ్రియూను ముట్టడించినాడు. క్లియోపాత్రా ఖంగారుగా కోటలోనికి పారిపోయి ద్వారాలు మూయించివేసినది. ఏంటొనీ వేరే క్లియోపాత్రాభవనంలోనికి వెళ్లిపోయాడు. దెబ్బతినినసింహం. ఓ రక్తంచిందిపోతూవున్నది. పరాభవం. జీవితంలో యిన్నివందలయుద్ధాలలోనూ యెన్నడూ ఎరగనిది. క్లియోపాత్రా రహస్యంగా ఆక్టేవియూనసుతో సంధిచేసుకుని పారిపోయినదని మండిపోతున్నాడు. రగులుతున్న తీవ్రాగ్ని దగ్గర రాలేరు యెవ్వరూ.

క్లియోపాత్రాకు ఏమీ తోచలేదు. భయంకరంగా వున్నది అంతా. ఏంటొనీకి ఏమని కబురు? ఎలాక్షమించుతాడు? ఏమీ తోచలేదు. 'విషంతిని చచ్చిపోయినది' అని కబురుచేసినది. ఈవార్త చెవులబడినది. ఊరికే అటూయిటూ పచారుచేస్తున్నవాడు స్తంభంలా నిలబడిపోయూడు. "క్లియోపాత్రా చచ్చిపోయినదా! ఇంక ఏంటొనీకి ప్రపంచంలేదు. ప్రపంచంలో వున్న ప్రేమా సౌందర్యమూ అన్నీ నశించిపోయినవి. ఐరాస్, నిన్ను ఒక బీదకుటుంబంలోనుంచి తీసి యింతస్థితికి తీసుకునివొచ్చేను. నీవు నీప్రభువుసేవజేసేసమయం వచ్చినది. నీకత్తితీసి నన్ను పొడిచివేయి," అన్నాడు. ఏంటొనీ దృఢసంకల్పం యెరుగును ఐరాస్. కత్తిదూసి తన్ను తానే పొడుచుకున్నాడు. "భలేనౌఖరువు, గొప్పవిశ్వాసం చూపించినావు, నాకు దారిచూపినావు" అని కత్తితీసి గుండెల్లో పొడుచుకుని పడిపోయినాడు. భూమి దద్దరిల్లినది.

క్లియోపాత్రాకు వెంటనే వార్త తెలిసినది. గొల్లుమని ఒక్క ఓ యేడ్పు. మృత్యువుదరి జేరుతూవున్న ఏంటొనీని తనకోటలోనికి రప్పించుకున్నది. ఈమరణం ఆయేడుపు చూస్తూవున్న ప్రపంచంఅంతా కొయ్యబారి కారిపోతూవున్న కన్నీళ్లు తుడుచుకుంటూవున్నది. ఏంటొనీ అన్నాడు, "ఏడుపుయెందుకు; ఇటురా, పక్కను పడుకో" అని. తొలిసమావేశంలో కలుసుకున్నట్టు అన్నీ మరిచిపోయూరు. ఓ ముద్దులు, ఆలింగనములు, అరక్తప్రవాహంలో. వాళ్లు మరిచిపోయి చిన్నపిల్లలవలె ఏవో అర్థంలేని మాటలన్నీ చెప్పుకున్నారు. కాలం భూతభవిష్యత్తులు ముడుచుకొని అక్కడ ఒక్క వర్తమానంగా నిలిచిపోయినది. ప్రాతసంగతులుఅన్నీ చెప్పుకుంటున్నారు. ఓ వాళ్లుమరిచిపోతున్నారు. ఆపొంగులో, ఆవొడలు తెలియని ప్రేమలో ఏంటొనీ శిరస్సు క్లియోపాత్రా వొడిలో జారి నిద్రించాడు స్థిరంగా. బ్రహ్మాండంగుండె బ్రద్దలగొయ్యేటట్టు యేడ్చివేశినది. హఠాత్తుగా ఆపుకున్నది. ఒక్కచిటికలో సునాయూసంగా ప్రాణం హరించేవిషాన్ని తీసుకురమ్మన్నది.

తొలినాడు ఏంటొనీని చూడడానికివెళ్లిన నాటి దుస్తులు అలంకారములు అన్నీతీయించినది. మహావైభవంగా తొలిసమావేశం అంత ఆడంబరంగా అలంకరించుకున్నది.



౫. శివాజీ చక్రవర్తి
(పదునేడవశతాబ్దమునాటిది.)



౬. నిద్రిత

(పదునెనిమిదవశతాబ్దము ప్రారంభకాలమునది.)

నాకే శాస్తి చేశావా?

కనుపర్తి వరలక్ష్మమ్మ గారు

౧

సత్యవతి పిల్లవాడిని మంచంమీద పడుకోబెట్టి చిచ్చి కొట్టుతూ పడక కుర్చీలో కూర్చున్న పెనిమిటి వంక జూచి, "పిల్లవాడు నిద్రబోయినాడు. లేచి కాళ్లు కడుక్కోండి వడ్డిస్తా" నన్నది.

"ఆకలికాలేదు"

"మళ్లీ క్లబ్బుకు వెళ్లివచ్చారూ."

"లేదు."

"లేకపోతే ఆక లెందుకు కాలేదూ? ఒంట్లో బాగుండలేదా?"

"మాస్నేహితు డొకడు తాలూకాబోర్డులో మెంబరైనాడు. అతనికి మాక్లబ్బుమిత్రు లందరూ యివ్వాళ పార్టీ చేశారు. దానికి వెళ్లాను."

"చందా యేమాత్ర మిచ్చారు."

"పదిరూపాయలు."

"అమ్మో, పదిరూపాయలే! వాలుగగాదు, అయిదుగాదు, పదిరూపాయలే యిచ్చారూ! మీకు యెన్ని విధాల విన్నవించుకున్నా మీపని మానరుగదా."

"అయితే ఏమిచేయమంటావు. క్లబ్బు మెంబర్లందరూ యిస్తూంటే నేను యెట్లా ఊరుకునేది?"

"అవును, క్లబ్బులో ఉంటే యిటువంటి పెంగమాటాలు ఉండేమాటే నిజము. ఆక్లబ్బుతో సంబంధమే వదులుకుంటే యీబాధ ఉండదుగా."

"క్లబ్బు మానడం నాచేత గాదు."

"అవును; ఆమెత్తని సోఫాలమీద, నిగనిగలాడే బల్లలమీద, విద్యుద్దీపాలు వెలుగుతుంటే, విసనకర్రలు విసురుతుంటే, వెండిప్లేట్లలో ఫలహారాలు, పమికికప్పులలో పానీయాలూ, గాజుకోపాలతో సీమసారాయసులూ సేవించి కాసేపు ఆడిపాడి వస్తారు. అనుభవించేది పదినిముషాలే అయినా, నిజంగా అది దేవేంద్రభోగమే. ఆకాసేపు సుఖానికి అయ్యే కర్చంతో చూడండి. పల్లు పోయినాయి, మాన్యాలు పోయినాయి. తోటలు పోయినాయి, దొడ్లు పోయినాయి. నగలు పోయినాయి, నాణ్యాలు పోయినాయి. మేడలు మిద్దెలు కూడా పోవడానికి సిద్ధమైనాయి. ఇంకా మీకు మనుఖుపుట్టక పోయె. మోటారు దిగరాయె. క్లబ్బు మానరాయె. పైన ఓట్లగో లాకటారాయె. వట్టి కోడిపుంజుల పోట్లాటేగాని ఆతాలూకాబోర్డు మెంబరైనంతమాత్రాన మనకు ఒరిగేదేమిటి? రేలమునిగి తాటిప్రమాణంగా ఉన్నమనకు గోషవగూడా యెందుకు? ఓడితే పైకేడుపు, గెలిస్తే లోపలయేడుపు. అంతేగాని యీ మెంబరుపనుల వల్ల అనుభవించే అధికారా లేమున్నాయి. పైగా వాటికి క్లబ్బువిందులు, తోటవిందులు, ఇవొకట్యా? అమ్మో! పండువంటి సంసారాలు పాడైపోవటానికి గొజ్జూలే ఉన్నాయనుకుంటే ఇప్పుడీ ఓట్లుగూడా వాటికి తోడైనాయి. ఇదియేమి పిలయమో! మనస్థితి మనకు మనస్థితి ఆలోచించండి. ఎంతసంసారం ఎంతకు వచ్చిందో! మామగారు ఉండగా మనకాపుర మెట్లా ఉన్నది? ఇంటినిండా ధాన్యము! దొడ్డినిండా పశువులు! పెట్టెలనిండా ధనము! ఎటుచూచినా మహాలక్ష్మి తాండవమాడుతుండేది గదా. మామగారుమాత్రము దానము ధర్మము, అతిథి అభ్యాగతి, చుట్టము పక్కము అనకుండా ఉన్నారా? దేవతార్చన బ్రాహ్మణుడు, పురాణపు శాస్త్రులుగారు, అధ్యయనపు పిల్లకాయలు, అతిథి అభ్యాగతి, చుట్టము పక్కము, కూలిగాండ్లు కమతగాండ్లు! ఎంతమంది! ఒకరా యిద్దరా? ఏపూటా పాతికమందికి తక్కువయ్యేవారుకారు. పైగా ద్వాదశి, పునర్వసు, జయంతి, బారసాల, అన్నప్రాశన, కేశఖండనము, వడుగు, పెండ్లి, యేదో వెపము, మూడుమూడు వాళ్లకు గ్రామసమారాధన, నిత్యకల్యాణం పచ్చ తోరణంగా

ఉండేది. ఆవిధంగా జరిగినా ఆయన హయాములో లేదన్న మాట వినలేదు. అటువంటికాపురానికి నేడు యెటువంటిపాట్లు వచ్చినాయి. పిడికెడు గింజలు భిక్షం పెడ్తే ఈపిడికెడు రాత్రికుండవేమో అనిపిస్తున్నది ప్రాణం. ఇదిగో యిటుచూడండి,మీపాదాలు ముట్టి చెప్తున్నా; నామాటవిని ఆమోటారమ్మివేయండి. ఆక్లబ్బుకుపోవడం మానివేయండి. నూరురూపాయలాదా, పిల్లలు మనమూ కడుపునిండా తినవచ్చు. మీరు యేమిచేసిపెట్టమంటే అదిచేసిపెడ్తా. మీరూ పిల్లలూగూడా తినవచ్చు. ఎంత కాళ్లకు చుట్టుకొని యేడ్చినా ఆపసివెధవలకు కానీ మరమరాలు కొనడానికి కటకటలాడుతున్నా. మనకడుపు గట్టుకొని వాళ్లను పోషించాలంటారుగదా, వాళ్లకడుపు గొట్టి మనం తినడం న్యాయమా? ఏమి మాట్లాడరు? నామీదా బిడ్డలమీదా మీకు నెనరు లేదూ? నామనవి వినరూ." సత్యవతి పెనిమిటిపాదాలమీద పడి భోరున యేడ్చింది. మాధవరావుకుగూడా దుఃఖంవచ్చింది. కన్నీరు ఉత్తరీయపుకొంగులో తుడుచుకున్నాడు కాని భార్య చెప్పిన హితవుమాత్రం ఆమోదించలేక పోయినాడు. మాధవరావు బస్తీకాపురం మొదలుపెట్టిందిమొదలు అతనికి చాలాప్రియమైంది క్లబ్బే. మొత్తంమీద అతని కాపురం యింత దిగదీసిందీ క్లబ్బే. అయినా అతను క్లబ్బుమీదివ్యామోహం వదులుకోలేక పోయినాడు. సత్యవతికిక యేమని సమాధానం?మాధవరావు నిరుత్తరుడైనాడు.

తాను యెన్నివిధాల చెప్పినా, ఎంత కనికరంగా విలపించినా ఆయనకు జాలిగలుగనందుకు సత్యవతికి మఱీ దుఃఖం వచ్చింది. "ఏమి,క్లబ్బుకు వెళ్లడంమానరూ? ఆకటిచిచ్చుతో మలమలమాడే ఈ పిల్లలనూ నన్నూ చూస్తే మీకు దయలేదూ? క్లబ్బుకోసం భార్యాబిడ్డలను క్షోభపెడ్తారా?" అని యేడుస్తూ సత్యవతి పెనిమిటిపాదాల మీద మళ్లీ పడిపోయింది. మాధవరావు యిక నిబ్బరించుకోలేకపోయినాడు. అసలే హృదయ దౌర్బల్యంచేత హిస్టీరియవ్యాధితో పీడింపబడుచున్న తనభార్యకు మనస్సంక్షోభం పనికిరాదని డాక్టర్లు చెప్పినమాట అతనికి జ్ఞాపకం వచ్చింది. తాను క్లబ్బును వదిలానంటేగాని ఆమెకు మనశ్శాంతి కలుగదని అనుకున్నాడు. "సత్యవతీ! ఏడవబోకులే. ఇక క్లబ్బుకుపోనులే. ఏదో అలవాటు చొప్పున దానిని విడవలేక యేడవడమేగాని మనకాపురపుస్థితి నాకుమాత్రం తెలియదా? ఈమోటారుగూడా త్వరలో పోకడబెట్టాలనే చూస్తున్నా" అన్నాడు. మాధవరావు పలికినపలుకులు సత్యవతి చెవులకు అమృతపుసోనలు వర్షించినట్లు అనిపించింది. మహాసంతోషం కలిగింది. "క్లబ్బుకు పోరుగదా. పోరుగదా. అదే నాకు కావలసిం" దని ఆహ్లాదంగా పలికింది. "ఆ ఆర్తరక్షకుడు మీ కీమాత్రం మంచియోచన యిస్తే మనకాపురం మళ్లీ యెప్పటిలాగా కాదా" అన్నది. మరి వివాదం లేకుండా రేయి గడిచిపోయింది.

౨

మఱునాడు నాలుగుగంటలైంది. మాధవరావు రాత్రి తనభార్యకిచ్చిన వాగ్దానంప్రకారం క్లబ్బుకు పోకుండా యింట్లోనే ఉన్నాడు. ఇంతలో డాక్టరు గోపాలస్వామినాయుడుగారి జవాను వచ్చి, "అయ్యా! డాక్టరుగారు తమరు క్లబ్బుకు వెళ్లేటప్పుడు తమయింటిమీదుగా దయచేయమనిచెప్పిరమ్మన్నారండీ"అన్నాడు. మాధవరావుకు యేమీ తోచలేదు. రాత్రి భార్యకు క్లబ్బుకు పోనని వాగ్దానంచేసి యీపూట పోవడానికి అతని మనస్సు వెనకదీసింది. క్లబ్బుపేరు తలంచుకుంటేను, అందులో ప్రియమిత్రుడు రమ్మని కబురుపంపితేను రాననడానికి అతనిమనస్సు తల్లడించిపోయింది. కానేపు నిస్తబ్ధుడై క్లబ్బుకు పోదాము పోదాము అని ఉరుకులుపెట్టే చిత్తాన్ని యెట్లో బిగపట్టుకొని మొఖం వాల్చుకొని, "నేనీదినం క్లబ్బుకురానని చెప్పు" అని చెప్పి పంపాడు. లోనుండి ఆమాటలు శ్రద్ధతో వినుచున్న సత్యవతి తనపెనిమిటి మనస్సు తిరిగిందని సంతోషంతో పొంగిపోయింది. కాని ఆమె సంతోషం యెంతోసేపు నిలుపలేదు భగవంతుడు. జవానుపోయి చెప్పగనే పాపము మాధవరావుగారికి యేమి అస్వస్థతగా ఉన్నదో క్లబ్బుకురానన్నారుట అని తానే కారు వేసుకొని చూడటానికి వచ్చాడు క్షణంలో డాక్టరునాయుడుగారు. నాయుడుగారు రాగానే 'రాండి రాండి' అని

నాకేం శాస్త్రి చేశావా?

కనుపర్తి వరలక్ష్మమ్మ గారు

౧

సత్యవతి పిల్లవానిని మంచంమీద పడుకోబెట్టి దిబ్బి కొట్టుచూ పడక కుర్చీలో కూర్చున్న పెనిమిటి దగ్గరకు వచ్చి, "పిల్లవాడు నిద్రపోయినాడు. లేచి కాస్త కూర్చోండి పడిపోతా" నన్నది.

"ఆకలిగా లేదు"

"మళ్లీ క్లబ్బుకు వెళ్లి వచ్చారూ."

"లేదు."

"లేకపోతే ఆకలెందుకు కాలేదూ? ఒంట్లో బాగుండలేదా?"

"మాస్నేహితుడు లోకను తాలూకాబోర్డులో మెంబరైనాడు. అతనికి మా క్లబ్బుమిత్రులందరూ యిన్వైట్ పార్టీ చేశారు. వారికి వెళ్లాను."

"వంటా యేమాత్రం మిగిల్చారు."

"పదిమందికి సరిపోతుంది."

"అమ్మో, పదిమందికా? బాగుంది, అయినా, పదిమందికి వండే ఉన్నారూ! మీకు యెన్ని విధాల చెప్పినా మీ మనసు మారదుగదా."

"అయితే ఏమిచేయమంటావు. క్లబ్బు మెంబర్లందరూ యిన్నారంటే నేను యెట్లా మానుకు వేది?"

"అవును, క్లబ్బులో ఉంటే యిటువంటి మెంగ ఖర్చులు ఉండకపోతే నిజము, అక్లబ్బుతో సంబంధమే వదులుకుంటే యీ బాధ ఉండదుగా."

"క్లబ్బు మానడం నాచేత కాదు."

"అవునా! ఆమె తన పోషాలమీద, నిగనిగలాడే బట్టలమందు, విద్యుద్దీపాల వెలుగుకుంటే, విసనకర్రలు విసురుకుంటే, పంకాక్రింద ఫలహారాలు, పనికిరాని ఆటలు ఆడుకుంటూ, గాలికోసాలతో కీమసాలాలు

ఇలా సేవించి కాలక్షేపం ఆడిపాడి చేస్తారు. అనుభవించేది పడిపోయినా లేక అయినా, నిజంగా అది దేశోపయోగకమే, కాలక్షేపం సుఖానికి అయ్యే ఖర్చుతో చూడండి. పల్లెలు పోయినాయి, మాన్యాలు పోయినాయి, తోటలు పోయినాయి, కొమ్ములు పోయినాయి, పసులు పోయినాయి, నాణ్యాలు పోయినాయి. మేడలు మిద్దెలు కూడా పోవడానికి సిద్ధమైనాయి, ఇంకా మీకు బుద్ధిపుట్టక పోయె. కొత్తగా తీరరాదా. క్లబ్బు మాన రాదా. హైదరాబాదు టోట్టుగో లాకటూరు. పట్టి కోడిపుంజాల గొట్టా తెగాడి ఆలోచించాలోయ్ మెంబర్ నైపండితమాత్రాన మనకు ఒరిగేదేమిటి? తెలుసుకొని తాలూక్రమణంగా ఉన్న మనకు నోములగూడా రెండుకు? ఓకటే దైవదేవుడు, లీవ్లీ లోపలనేమంది. అంగేగాది యీ మెంబరుపదవుల ల్లో అనుభవించే అధికారా లేమున్నాయి. పైగా నాటికి క్లబ్బువిందులు, తోటవిందులు, ఇవేకదా? అమ్మో! పండువంటి సంసారాలు పాడైపోవటానికి కార్యాలే ఉన్నాయనుకుంటే ఇప్పుడే కొట్లుగూడా నాటికి తోడైనాయి. ఇవిదేమి విలయము! మనస్థితి మాటుకు మనస్థితి ఆలోచించండి. ఎంతసంసారం ఎంతకు వచ్చిందో! మామగారు ఉండగా మనకాపుర మెట్లా ఉన్నదో? ఇంటినిండా ధాన్యము! దొడ్డినిండా పశువులు! పెట్టెలనిండా ధనము! ఎటుచూచినా మహాలక్ష్మి తాండవమాడుతుండేది గదా. మామగారుమాత్రము దానము ధర్మము, అతిథి అభ్యాగతి, చుట్టము పక్కము అన కుండా ఉన్నారా? దేవతార్చన బ్రాహ్మణులు, పురోహితు శాస్త్రులుగారు, అన్యాయమైన పిల్లకాయలు, అతిథి అభ్యాగతి, చుట్టము పక్కము, తీరగాండ్లు కవుతగాండ్లు! ఎంతమంది! ఒకరా యిద్దరా? ఏపూటా పాతికమందికి తక్కువ పడ్యేవారుకారు. పైగా ద్వాదశి, పునర్వసు, జయంతి, బారసాల, అన్నప్రాశన, కేశఖండనము, వడుగు, పెండ్లి, యేడోనెలము, మామనుమడు వార్షిక గ్రామసమారాధన, వెల్లికల్యాణం వచ్చి తోరణంగా

ఉండేది. ఆవిధంగా జరిగినా ఆయన హయాములో లేదన్న మాట వినలేదు. అటువంటికాపురానికి నేడు రోటు వంటిపాట్లు వచ్చినాయి. పిడికెడు గింజలు భిక్షం పెడ్తే ఈపిడికెడు రాత్రివుండవేమో అనిపిస్తున్నది ప్రాణం. ఇదిగో యిటుచూడండి,మీపాదాలు ముట్టి చెప్తున్నా; నామాటవిని ఆమోటారమ్మివేయండి. అక్లబ్బుకుపోవడం మానివేయండి. నూరురూపాయలాదా, పిల్లలు మనమూ కడుపునిండా తినవచ్చు. మీరు యేమిచేసిపెట్టమంటే అదిచేసిపెడ్తా. మీరూ పిల్లలూగూడా తినవచ్చు. ఎంత కాళ్లకు చుట్టుకొని యేడ్చినా ఆపసినెపవలకు కానీ మర మరాలు కొనడానికి కటకటలాడుతున్నా. మనకడుపు గట్టుకొని వాళ్లను పోషించాలంటారుగదా, వాళ్ల కడుపు గొట్టి మనం తినడం న్యాయమా? ఏమి మాట్లాడరు? నా మీదా బిడ్డలమీదా మీకు నెనరు లేదూ? నామనవి వినరూ." సత్యవతి పెనిమిటిపాదాలమీద పడి భోరున యేడ్చింది. మాధవరావుకుగూడా దుఃఖంవచ్చింది. కన్నీరు ఉత్తరీయపుకొంగుతో తుడుచుకున్నాడు కాని భార్య చెప్పిన హితవుమాత్రం ఆమోదించలేక పోయినాడు. మాధవరావు బస్తీకాపురం మొదలుపెట్టిందిమొదలు అతనికి చాలాప్రియమైంది క్లబ్బే. మొత్తంమీద అతని కాపురం యింత దిగదీసిందీ క్లబ్బే. అయినా అతడు క్లబ్బుమీదివ్యామోహం వదులుకోలేక పోయినాడు. సత్యవతికిక యేమని సమాధానం? మాధవరావు నిరుత్తరుడైనాడు.

తాను యెన్నివిధాల చెప్పినా, ఎంత కనికరంగా విలపించినా ఆయనకు జాలిగలుగనందుకు సత్యవతికి మరీ దుఃఖం వచ్చింది. "ఏమి, క్లబ్బుకు వెళ్లడంమానరూ? ఆకలి చిచ్చుతో మలమలమాడే ఈ పిల్లలనూ నన్నూ మాస్తే మీకు దయలేదూ? క్లబ్బుకోసం భార్యాబిడ్డలను శోధ పెడ్తారా?" అని యేడుస్తూ సత్యవతి పెనిమిటిపాదాల మీద మళ్లీ పడిపోయింది. మాధవరావు యిక నిబ్బరించుకోలేకపోయినాడు. అసలే హృదయ దౌర్బల్యంచేత హిస్టీరియవ్యాధితో పీడింపబడుచున్న తనభార్యకు మనస్సంక్షోభం పనికిరాదని డాక్టర్లు చెప్పినమాట అతనికి జ్ఞాపకం వచ్చింది. తాను క్లబ్బును వదిలానంటేగాని ఆమెకు మనశ్శాంతి కలుగదని అనుకున్నాడు. "సత్యవతీ! ఏడవబోకులే. ఇక క్లబ్బుకుపోనులే. ఏదో అలవాటు చొప్పున దానిని విడవలేక యేడపడమేగాని మనకాపురపుస్థితి నాకుమాత్రం తెలియదా? ఈమోటారుగూడా త్వరలో పోకడబెట్టాలనే మాస్తున్నా" అన్నాడు. మాధవరావు పలికినపలుకులు సత్యవతి చెవులకు అమృతపు సోనలు వర్షించినట్లు అనిపించింది. మహాసంతోషం చెందింది. "క్లబ్బుకు పోరుగదా. పోరుగదా. అదే నాకు కావలసిం" దని ఆహ్లాదంగా పలికింది. "ఆ ఆర్తరక్షకుడు మీకీమాత్రం మంచిబోచన యిస్తే మనకాపురం మళ్లీ యెప్పటిలాగా కాదా" అన్నది. మరీ విచారంలేకుండా రేయి గడిచిపోయింది.

౨

మరునాడు నాలుగుగంటలైంది. మాధవరావు రాత్రి తనభార్యకిచ్చిన వాగ్దానంప్రకారం క్లబ్బుకు పోకుండా యింట్లోనే ఉన్నాడు. ఇంతలో డాక్టరు గోపాలస్వామినాయుడుగారి జవాను వచ్చి, "అయ్యా! డాక్టరుగారు తమరు క్లబ్బుకు వెళ్లేటప్పుడు తమయింటి మీదుగా దయచేయమనిచెప్పిరమ్మన్నారండీ" అన్నాడు. మాధవరావుకు యేమీ తోచలేదు. రాత్రి భార్యకు క్లబ్బుకు పోనని వాగ్దానంచేసి యీపూట పోవడానికీ అతని మనస్సు వెనుకదీసింది. క్లబ్బుపేరు తలుచుకుంటేను, అందులో ప్రియమిత్రుడు రమ్మని కబురుపంపితేను రాననడానికీ అతనిమనస్సు తల్లడించిపోయింది. కాసేపు నిస్తబ్ధుడై క్లబ్బుకు పోదాము పోదాము అని ఉరుకులుపెట్టే చిత్తాన్ని యెట్లో బిగపట్టుకొని మొఖం వాల్చుకొని, "నేనీదినం క్లబ్బుకురానని చెప్పు" అని చెప్పి పంపాడు. లోనుండి ఆమాటలు శ్రద్ధతో వినుచున్న సత్యవతి తనపెనిమిటి మనస్సు తిరిగిందని సంతోషంతో పొంగిపోయింది. కాని ఆమె సంతోషం యెంతోసేపు నిలుపలేదు భగవంతుడు. జవానుపోయి చెప్పగనే పాపము మాధవరావుగారికి యేమి అస్వస్థతగా ఉన్నదో క్లబ్బుకురానన్నారుట అని తానే కారు వేసుకొని చూడటానికి వచ్చాడు క్షణంలో డాక్టరునాయుడుగారు. నాయుడుగారు రాగానే 'రాండి రాండి' అని

ఎదురు పోయి చేయిబట్టుకొని కుర్చీలో కూర్చుండచేశాడు మాధవరావు.

"ఓహో! మీరు ఈదినం క్లబ్బుకు రావంటే ఏదో అస్వస్థతగా ఉన్నదని చూడడానికి వస్తే మీరు ఎదుర్కొని స్వాగతాలిస్తున్నారే! అయితే క్లబ్బుకు యెందుకు రారు?" అన్నాడు డాక్టరు.

మాధవరావుకు యేమి చెప్పడానికీ తోచలేదు. క్లబ్బుకుపోకపోవడం తనకైనా మనస్ఫూర్తిగా హితకరమైన విషయం కాకపోవడంచేత ఏదో తడుముకొంటూ, "నెలనెలకూ క్లబ్బుకర్చు జాస్తీఅవుతున్నదండీ, అందుచేత" అన్నాడు. "హ! హ! హ! ఆడాలోపడ్డారు. ఏమిటి చెప్పరు? జనానావారి హుకుం గాబోలు" లన్నాడు నాయుడు. మాధవరావు మౌనం అర్థాంగీకార మన్నట్టుగా నిరుత్తరుడైనాడు.

డాక్టరు గోపాలస్వామి నాయుడు ఆబ్కారీ డిపార్టుమెంటును పోషించడానికి పూనుకున్న మహాపురుషులలో ఒకడు. కాబట్టి భార్యమందలింపులు ఆతనికి నిత్యపాఠం. అందువల్లనే నిత్యం వేళతప్పకుండా క్లబ్బుకు హాజరయ్యే మాధవరావు క్లబ్బుకు రావడానికి భార్యపోరే కారణమని ఆతని త్రాగుబోతుబుద్ధికి క్షణంలో తోచింది. కాబట్టి మాధవరావు మౌనం తన ఊహను బలపరచినందున "మన ఆడంగులగోలేకాని క్లబ్బుకు పోయినందువల్ల పోయేదేమున్నదండీ. కాసేపు ఖులాసా, కాసేపు ఆనందం, కాసేపుహాయి. ఈ వెధవకొంపలో ఉదయాస్తమానం కూర్చుంటే మనిషికి జబ్బుతీరిపోదా. అందులో మావంటివాళ్లకైతే ఏమందు లియ్యడమో, ఏకేసులు చూడడమో ఉంటుంది గనక పోకపోయినా పొద్దుపోతుంది. మీరు యితర వ్యాపారమేమీ లేనివారుగూడాను, పొద్దుపోయేదెట్లా? శ్రోత్రియందారులే. మీరుగూడా యిట్లా క్లబ్బుకర్చులకు వెనుదీస్తే మన దేశంలో సొసైటీలు ఎట్లానిలుస్తాయి? రండి, క్లబ్బుకు పోదాము. సగం కర్చు నేనైనా భరిస్తా" నన్నాడు డాక్టరు.

మంచిదైనా చెడుదైనా ఒక సంఘంతోగాని ఒక మనిషితోగాని ఒక వ్యాపారంతోగాని పరిచయం కలుగచేసుకున్నతర్వాత దానితో శీఘ్రంగా సంబంధం వదులుకోడం మనిషికి సాధ్యమైన పనిగాదు. అందులో క్లబ్బులోని క్రీడా వినోదాలకూ ఆహారవిహారాలకు పాక్షికుగా అలవాటుబడ్డ మాధవరావు, నాయుడు వంటి ప్రియస్నేహితుడు వచ్చి రమ్మని బలవంత పెడ్తుంటే రావనడానికి యెట్లా సాధ్యమౌతుంది. డాక్టరుగారికి యేమీ బదులుచెప్పకుండానే మెల్లగా పిల్లివలె వంటయింట్లోకి పోయి "యేమి డాక్టరుగారు క్లబ్బుకురమ్మని బలవంత పెడ్తున్నారు. ఒక్కమాటువెళ్లి క్షణంలోవస్తా" నన్నాడు. సత్యవతి యేమీ మాట్లాడలేదు. ఆమె విశాలనేత్రాలు కన్నీటితో తొణికిసలాడుతుండగా ఒక్కమాటు భర్తవంక దీనంగా చూచి తలవంచుకుంది. ఆ సమయంలో సత్యవతిముఖాన ప్రతిబింబించిన విషాదచ్ఛాయలు ఆమె హృదయవేదనను వెల్లడించినవి. కాని మాధవరావు ఆమె ఉమ్మలికం గ్రహించలేదు. నేను క్లబ్బుకు పోతానన్నప్పుడల్లా నీముఖం యిట్లాగే మాడుకుంటుం దన్నట్టుగా అసహ్యభావంతో ఆమెవంక చూచి నిర్లక్ష్యంగా డాక్టరు గారితో వెళ్లి కారు యెక్కాడు.

3

దుర్వ్యసనలాలసులను లొంగదీయడానికి తల్లిదండ్రులు సమర్థులుగారు; ఉపాధ్యాయులు సమర్థులుగారు; భార్యలు సమర్థులుగారు; బంధుజనులు సమర్థులుగారు. దీనికి భగవద్దత్తమైన మహౌషధమొక్కటే. అది దారిద్ర్యము. ఔషధమునకు అనుపానం తోడు చేసినట్లుగా భగవంతుడొకప్పుడు యీదారిద్ర్యమునకు రోగమునుగూడ జోడుచేసి మింగిస్తుంటాడు యిట్టివారిచేత. ఇక నేమున్నది? ఈరెండు జోడైతే ఆటకట్టు. మాధవరావు ఒక్కమాటుగా ఈఔషధానుపానములకుసదైనాడు. పగలు ఆహారనియమం, రాత్రులు నిద్రానియమం పాటించకుండా చెడతిని చెడతిరగడంచేత అజీర్ణవ్యాధి పట్టుకున్నది. సొమ్మంతా ఇచ్చవచ్చినట్టుగా వెచ్చపెట్టడంచేత చేతిలో చిల్లిగవ్వ లేదు. దుర్వ్యసనం, నిర్వ్యాపారం అంటే సామాన్యమా మరి? గొప్పగొప్ప సంస్థానాధిపుల సంస్థానాలు సైతము నిష్పచ్చరమైనాయి. ఇక మాధవరావు ఆస్తి నశించడ మొక లెక్కా? ఇప్పుడు

మాధవరావుకాపురము పశువులపాకలో. అదైనా ఋణదాతలు పిల్లలు గలవాడని అనుగ్రహించి యిచ్చినదే. కాపురం రొత్తుపడటంతోపాటు మాధవరావుగూడా రొత్తుబడ్డాడు. జబ్బుచేతా దిగులుచేతాగూడా అతను బయటికి పోవడం లేదు. దేహరుజ, మనోరుజ లేనివానికి యింట్లో ఉన్నా ఆనందమే, బయటికిపోయినా ఆనందమే కాని, అన్ని విధాల క్రుంగిపోయినవానికి సంతోషం ఎక్కడినుంచి వస్తుంది? జరుగుబాటు తక్కువైన కొద్దీ చీకాకు ఎక్కువైంది మాధవరావుకు. భార్యను చూస్తే అసహ్యము, బిడ్డలనుచూస్తే అసహ్యము. పాపం! తండ్రిని చూడగానే భయంతో బల్లులవలె గోడకంటుకు పోతారు పిల్లలు. ఇట్లా ఉన్నా రోజూ యేదో నెపాన వాళ్లకు దెబ్బలుతప్పవు. ఇక సత్యవతి అగచాట్లకు అంతు లేదు. డబ్బులేకపోయినా, ఆరోగ్యం లేకపోయినా యిప్పటికీ దినుసుదినుసు తిండ్లమీదా అపేక్ష మాధవరావుకు. ఆకోరిక యేదోవిధంగా కొంచెమైనా తీరిననాడు ఒక మాదిరిగా ఉంటాడు. పూర్తిగా పూర్ణానుస్వారం ఆయెనా, ఆరోజున ఉన్నది సత్యవతి దురవస్థ. నరుడికి ఇతరుల తప్పును క్షమించడం కష్టంగాదు. వాళ్లయందు కనికరంగలిగో, తనకు పేరువస్తుందనో, క్షణంలో యితరుల లోపాలను క్షమిస్తాడు. కాబట్టి నిజమైన కష్టం తన తప్పును క్షమించుకోవడంలోనే ఉంది. ఇదిగో నేనీతప్పు చేశానంటే, పోనీలే అనడం, ఇదిగో నీవీతప్పుచేశావంటే మండి పడిపోవడం మనుష్యసామాన్యం. ఈ నైజం మాధవరావులో యిప్పుడు ప్రకోపించింది. ఐశ్వర్యంతో తులతూగుతున్న కాపురాన్ని ఇంత నిప్పచ్చరంగా చేసింది తానని, తానేమీ సంపాదించకపోయినా కొంచెం మెలకువగా ప్రవర్తించినట్లయితే తనతరంలోనే గాకుండా తన పుత్రపౌత్రులతరంలో గూడా దారిద్ర్యాన్ని కళ్ల చూడవలసిన పనిలేదని మాధవరావుకు బాగా తెలుసు. ఈవేదనతో అతనికి నిశలుపవళ్లుగా వేగిపోతున్నాయి. కాబట్టే యితరులవల్లగూడా యీ వేదనాకరములైనమాటలు పడటానికి అతను సహించలేకుండా ఉన్నాడు. ఏమాత్రమైన చనువుగా మాట్లాడితే భార్యనోట యీమాటలువస్తాయేమోనని అతనికి భయం కనుక తాను చేసినలోపం కప్పుకోడానికీ, తన్ను భార్య లాఘవం చేయకుండాఉండటానికే కాకుండా యిట్లాచేశారేవని అడగటానికైనా వీలుగాకుండాఉండటానికీ, యింకా యేమేమి ఊహాలు మనస్సులో పెట్టుకొనో కసిబోక కారాడుతుంటాడు మాధవరావు సత్యవతిని. సత్యవతి మానవతి. ఏస్థితిలోనైనా భర్తమనస్సు నొప్పించడం ఆమె ఉద్దేశ్యంగాదు. నాభర్తకు మంచిబుద్ధినిస్తే మంచిగా ఉండడా? ఇది దైవవిధి. కలిమినాడు ఆతనితో కాపురం చేసి లేమినాడు లేచిపోతాననడం సాధ్వీధర్మమా అని సత్యవతి ఆస్తి పోయీపోకుండా ఉన్నస్థితిలో పొదుపు చేయకండని వేడుకొనేదికాని, పూర్తిగా పోయినతరువాత పల్లెత్తలేదు. అతనికి జబ్బుగూడా చేసినతరువాత బొత్తిగా ఆతలంపే మానుకున్నది. కడచిపోయిన సంగతులు ప్రస్తావించి అతని మనస్సు కలంచినచో, అతని వ్యాధి ప్రబలమౌతుందని ఆమెకు భయం. బిడ్డలకైనా తనకైనా మానుకొని ఏదోవిధంగా పెనిమిటికి కావలసిన ఆహారపానీయాలూ, ఔషధాలూసమకూర్చి అతనిమనస్సు సంతృప్తిపరచి దేహమనోవ్యాధులనుండి అతనిని ముక్తి నొందించడమే ఆమెలక్ష్యం. ఈవిధంగా పతిని పరిచరిస్తూ "అఖిలదుఃఖరోగార్తుల కౌషధంబు | భార్యయె చూవె" అన్న భారతమహావాక్యమును సార్థకం చేస్తున్నది సత్యవతి.

౪

పగలు మూడుగంటలు దాటింది. సత్యవతి అప్పటికప్పుడే పాలుపొయ్యిమీద పెట్టి కాఫీనీళ్లు వడగట్టుతున్నది. మాధవరావు అప్పుడే పగటినిద్రబోయి లేచి ఆవలించుకుంటూ ఒళ్లు విరుచుకుంటూ వచ్చి 'వట్టి కాఫీనా' అన్నాడు.

"అయితే యేమి చేయను: ఉప్మా చేయనా?"

"ఛూ; వద్దు."

"పోనీ దోసె చేయనా?"

"తగలెయ్, నేర్చావు వెనవపిండివంటలు?"

"అయితే ఏమిచేయమంటారు?"

"పకోడీలు."

"ఇవ్వాళ నెయ్యి లేదే."

"ఎప్పుడూ లేనన్నదేడ్పే."

"రాత్రికి పాటాపాటీగా సరిపోయేటట్టున్నది. ఆకాస్తా యిప్పుడు కర్చుపెట్టుకుంటే యీరాత్రి యెట్లాగడుస్తుంది? ఇవ్వాళిటి కెట్లాగైనా కాఫీపుచ్చుకొండి; రేపు తప్పకుండా పకోడీలు చేస్తా."

"అయితే రేపే త్రాగుతాలే ఆకాఫీకూడా."

"అయితే యీచేసినకాఫీ యేమిచేయను?"

"నీ ముఖాన పోసుకో."

సత్యవతికి కళ్లనీళ్లు గిఱ్ఱున దిరిగాయి. అప్రయత్నంగా కొన్నిచుక్కలు నేలమీదకూడా బడ్డవి. మాధవరావు ఆ నీళ్లు చూచి మరింతమండిపడుతూ "ఆయేడుస్తూయిచ్చేకాఫీ నాకక్కర్లేదు" అంటూ దబదబా షర్టు తొడుక్కొని ఉత్తరీయం వేసుకొని యెక్కడికో వెళ్లిపోయినాడు. పెనిమిటి కోపంవచ్చి వెళ్లిపోవడంచూచి "కాఫీత్రాగి మరీవెళ్లం" మని అడ్డొడ్డాలువచ్చి బతిమలాడింది సత్యవతి. కాని చేతితో ఆమెను ఒక్కత్రోపు త్రోసి వెళ్లిపోయినాడు మాధవరావు.

భార్యచేసిన వివిధోపచారాలచేత కాస్త తేరుకొన్నతరువాత మాధవరావు బజారుకువెళ్లడం యిదే మొదలు. పాపం! మాధవరావుజిహ్వ పసితనంనుండీ చవియైన తిండ్లకు అలవాటుపడ్డది. గుజగుజలాడేటట్టువేయించినకూరా గడ్డపెరుగూ దప్ప ఉడికినకూరా చిలికిన మజ్జిగా అతడు జిహ్వమీద పెట్టుకొని యెఱుగడు. కాఫీ క్లబ్బుల్లో చిలుతిండ్లు మరగిన తరువాత అతని జిహ్వచాపల్యం మరీ విస్తరించింది. మనుష్యులేయింద్రియచాపల్యమునైనా అరికట్టగలరు గాని జిహ్వేంద్రియచాపల్యంమాత్రం జయించలేరు. అందులో కొంతకాలం పోషలిన్నవాళ్లు మానుకోడమంటే అది మరీ అసాధ్యమైన విషయం. కాబట్టి మాధవరావు రోగంతో దారిద్ర్యంతో క్రుంగిపోతూ మంచంలో లేవలేక పడిఉన్నా అతని చిత్తం క్లబ్బుల్లోని నానావిధ రుచ్యభక్ష్యాలల్లోను విహరిస్తుండేది. కనుకనే అతను నేడు భార్యమీద కోపంవచ్చి అడుగు వీథిలో పెట్టగానే సరాసరి వెంకటయ్యరు లక్ష్మీవిలాస కాఫీక్లబ్బుకు నడిపించింది దరిద్రుని చిత్తం. మాధవరావు సగం ముక్కాలుఆస్తి యీక్లబ్బు యజమానికే చెందింది. మాధవరావువంటి శ్రీమంతులు అభిమానించబట్టే మూటీకుండమాత్ర ద్వితీయుడై వచ్చిన వెంకటయ్యరు యెలెక్ట్రిక్కు పంకాలతోనూ, వీవనలతోను, దీపాలతోను శోభాయమానంగా వెలిగిపోయే ఒక గొప్ప కాఫీక్లబ్బుకు యజమానియై చేతైనా దిగకుండా శ్రీమంతులతో సల్లాపాలాడుతున్నాడు.

※

"వెంకటయ్యరూ! నాకు యివ్వాళ మీక్లబ్బులో టిఫిన్ యిప్పించరూ" అన్నాడు ప్రాధేయపూర్వకంగా మాధవరావు.

"దుడ్డు తెస్తివా."

"లేదు."

"దుడ్డు లేకపోతే టిఫిన్ యెట్లా వస్తుందయ్యా?"

"నీనయ, యెట్లా యిచ్చినా సరే."

"అయితే నాక్లబ్బులో నౌకరుగా ఉండు. రోజూ కాఫీ యిడ్లీ పకోడా బూందీ మస్తుగా యిస్తును."

మాధవరావువద్ద వందలువందలకు బిల్లు చేసి ఆతనికొంప దోచేసిన అయ్యరు మాధవరావుకుచేసిన సత్కారమిద్ది. నిజంగా పౌరుషశాలియైన మగవాడికి యింతకంటే అవమానకరమైన సంగతి యింకొకటి లేదు. కాని వివిధ దుర్వ్యసనాలచేత మనుష్యత్వం చచ్చిపోయిన మాధవరావు కీమాటలోవున్న అవమానం ద్యోతకంకాలేదు. పైగా తనకు కాఫీ ఫలహారం యివ్వకుండా తిప్పలుపెట్టుతున్న భార్యకిది తగినశాస్తి అనుకున్నాడు. "అట్లాగే చేస్తాను అయ్యరూ" అన్నాడు. మాధవరావు తెలివిమాలినతనానికి తాంబూలపుగార పట్టిన పండ్లు కనపడేటట్టుగా ఒక్కవికృతపునవ్వు నవ్వి అయ్యరు "అయితే రేపు ప్రొద్దుటినుంచీ నౌకరీకి రా" అని, "అరే పయ్యాన్, ఒక కాల్ సేరు పకోడా, ఒక కప్పు కాఫీ యీయనకియ్యి" మని నౌకరుకు ఉత్తరువుచేశాడు అయ్యరు.

మాధవరావు బ్రహ్మానందభరితుడైనాడు. లక్ష్మీవిలాసక్లబ్బులోని ఘాటుకాఫీ, కమ్మనిపకోడీ రుచి చూచి సంవత్సరమైంది మాధవరావుకు. కనుక నౌకరీ పిల్లవాడు తెచ్చిన కాఫీపకోడీలు క్షణంలో మటుమాయంచేసి తృప్తిదీరక పదార్థాలవంకా పయ్యస్‌వంకా గుటకలు మ్రింగుతూ చూచాడు. కాని ప్రయోజనమేమున్నదీ? మొదట అయ్యరువారి శాంక్షన్ ఎంతో అంతే.

౬

కడచిన దినం మొగుడు కోపంచేత కాఫీ త్రాగకుండా వెళ్లినందున యీపూట పెందలకడనే కాఫీ పెసరట్టూ చేసిద్దామని కోశాకంటె ముందుగా లేచి సత్యవతి అదే ప్రయత్నం చేస్తున్నది. ఆరోజు నుంచీ అయ్యరు హోటల్లో నౌఖరీకి వస్తానని చెప్పివచ్చాడు గాన త్వరగా నిద్రలేచాడు మాధవరావు. రోజూ తొమ్మిదిగంటలైనా లేపితేనేగాని నిద్రలేవని పెనిమిటి నాడు అంతప్రొద్దున్నే లేవడం, వేగంగా మొఖం కడుక్కోటం చూచి నేడుగూడా కాఫీ పుచ్చుకోకుండా వెళ్లితాడేమోనని భయపడి, "కాఫీ దోసెగూడా తయారైంది; ఒక్కక్షణంలో యిస్తాను, ఎక్కడికీ పోబోకండీ" అన్నది సత్యవతి.

"నీ ముష్టికాఫీ నా కక్కర్లేదు."

"ఏదో ఉన్న కాఫీ యిస్తాను. ఇంతకంటె మంచి కాఫీ యెట్లా వస్తుంది?"

"నేను లక్ష్మీవిలాస్ క్లబులో పుచ్చుకుంటా."

"డబ్బు?"

"డబ్బు అక్కర్లేదు."

"డబ్బు లేకుండానే, ఊరికే యిస్తారా?"

"ఊరికే గాదు."

"కాక?"

"అక్కడ నౌకరీకి కుదిరా."

"ఆఁ ఆఁ, ఏమినౌకరీ?"

"కాఫీ హోటళ్లలో యేమి నౌకరీ లుంటాయో అదే."

"ఏమి, చిప్ప దొప్ప కడిగేనౌకరేనా?"

"ఆ. నీవు శాస్తిచేదామనే యీ నౌకరీకి ఒప్పుకున్నా."

కొట్లకు వోర్చింది. తిట్లకోర్చింది. పస్తులకోర్చింది. దరిద్రానికోర్చింది. యీఅవమానానికి ఓర్చడం దుస్సహమైపోయింది సత్యవతికి. "ఆఁ ఆఁ, పూలమ్మిన ఊళ్లో కట్టె........."మాట పూర్తిగాలేదు. అవమానంతో దుఃఖంతో గుండెలమీద చేయివేసుకొని వెనక్కు విరుచుకొని పడ్డది సత్యవతి. మాధవరావు ఒళ్లు మండిపోయింది. "ఈహిస్టీరియరోగుల కికోపేమం! ఏమాట విన్నా కొయ్యలై బిగుసుకుపోతారు." అని విసుక్కుంటూ కాలితో ఆమె నొకతాపు తన్ని ఆలస్యమైతే అయ్యరేమంటాడో అనుకుంటూ దొడ్లోకి పోయి చెంబుతో నీళ్లు తెచ్చి మొఖాన కొట్టాడు. తెలివి లేదు. పట్టిచూచాడు; దొర్లించాడు; పొర్లించాడు. ఏముందీ? పట్టెకొయ్య!

"అయ్యో! అయ్యో! సత్యవతీ! సత్యవతీ! నాకే శాస్తిచేశావా? నన్ను అభాగ్యుణ్ణి చేసిపోయినావా?" అని గుండెలు బాదుకుంటూ ఆకట్టెమీదపడి భోరుమన్నాడు మాధవరావు;—అతనితో బాటు పిల్లలు ...

"విధికృతమ్మును దప్పింప విధివశంబె"

కొత్తపల్లి సూర్యారావు గారు

(ద్విపదీగీతమాలిక)

క్షాత్రవంశంబునందునఁ గలిగినట్టి యిద్ద
నాతి గల దామె కమ్మ యన్న లోక
ఉండి రెదురింటి బాలుఁ డొకండు వీరి
దండ నెడఁబాయకుండు భేదంబు లేక
చదువుకొందురు నల్వురు జట్టుగాఁగ
వదలుకొందురు పెఱవారి పరిచయంబు
నాడుకొందురు నలుగురు నసఁగి పెనఁగి
వీడుకొందురు దుష్టులతోడి మైత్రి
తల్లి యేమి యొసంగిన దానిఁ గొందు
రల్లరి యొనర్ప రాఁకలి మైనఁ గాని
చిన్నతనమునుండియు శ్రేష్ఠవృత్తి
నెన్నికకు నెక్కి రెల్లర కన్ను దనియ.

వయసు పెరిఁగినకొలఁదిని నయగుణములు
బయలుమెఱసెను వారిలోపల నొకండు
లొచ్చనుచు నొక్కఁ డొక్కింత యెచ్చటనుచు
నుచ్చరింపఁగ నెడమీయకుండినుండి.

తల్లియును గాలవశత నూర్ధ్వగతి గనియెఁ
జెల్లెలే యింటిపనులెల్లఁ జేయఁదొడఁగె
నన్నయును దమ్ముఁడును సహాయంబు సేసి
కొన్నిదినములు గడపిరి కూర్మితోడ
చెలిమికాఁడును వారితోఁ గలసి పనులు
చలుపుచుండును దనయింటఁ జలుపకున్న
వారితో వన్నెవాసుల వంతు కెక్కఁ
గూరిమిని వానిగురువులు కుశలు లగుట,
కడచె నన్యోన్యమైత్రిఁ జక్కఁగ దినంబు
లెడపకుండఁగ—మాతృవిహీను లగుట
ముప్వురును బాటుపడుదురు మొత్తముగను
మవ్వపుంజెలి పాటు సమ్మతిల కంత
విధివశం బిది మాకు మావీఁటఁ బనులు
విధిగ నొసరింప నీ కేల-వినుము మాను
మనుచు నెన్నెన్ని చెప్పిన నాతఁ డుడుగఁ
డనుగలంబును వారితోడను జరించు
నెయ్యురా! నల్వురము నొక్కనియతి నుండి
యిమ్మెడనుమాత్ర మొక్కతె నింటిపనులు
చేయ నియమించి మన మేల చేయకుండ
న్యాయమా యనువారితో నాసుహృదుఁడు.
కాల మది స్త్రీపురుష భేదకారణమ్ముఁ
దేలఁ జేయఁగఁ జొచ్చె నాతి నొకదాని
బురుషులను ముప్వురను విడిపోవునట్లు
తరుణతావసరంబులఁ దరతరంబు.

ఆంతరంగికలజ్జ మై నావహిల్లెఁ
గాంత శాంగికసౌష్ఠవగరిమ నంతఁ
బురుషులకు ముప్వురకు నొక్కపోల్కి యయ్యె
నిరతమిత్రత్వగరిమ నన్నింటియందు.
వారిముప్వురలో భేదభావ మాప్తు
నారయఁగఁ దోఁచెఁ గొంత కన్యానురాగ
రూపమున వేత్తలకు నిట్టిహాఢి మూఁడు
వ్యాపృతులు నల్వురందు రహస్య మొందె.
తరుణి యొకయూహ నన్నయుఁ దమ్ముఁ డొక్క
కరణి యూహయు మిత్రుఁ డొక్కగతి యూహ

నొంది యుండిరి కొన్నినా ళ్లొకరి కొకరు
సంపియంబున కేమియు నందు నీక
హితునితో మైత్రి యొక్కింత యెడము చేయ
మతిఁ దలంచిరి భ్రాతలు-మైత్రి పెంప
నతఁడు దలఁచెను గన్యకు నన్నలందు
హితునియందును గౌరవ మతిశయించె.
ఎవరిమాటయు జవదాఁట దెవరిఁ గన్న
నెవము లేనట్టి భక్తియు నిర్మలాత్మ
గలిగి యుండెను భ్రాతృత్వగౌరవమ్ముఁ
జెలిమివలని విశేషంబుఁ జెంగలించ
దాఁప నెవ్వరితరము కాంతాత్వసదృశ
రూప మెవ్వరితరము పురుషవిలోభ
నీయతారుణ్య మొరుమది నిలుపుచేయఁ
జాయఁగా బైలుదేఱెను జాయ లెల్ల
వల దినఁగలేరు మిత్రుని వల దనంగఁ
గలరె చెల్లెలి ద్రింగఁ గ్రక్కంగరాని
దప్పటి యవస్థ వారి నే మనఁగ నేమి
చెప్పఁ గష్టంబు వారల చిత్తవృత్తి
తల్లిదండ్రులు కొంతకొంతగ నదల్చి
చెల్లఁబో దింక నెదురింటి చెలిమి మాను
మనిరి, యనినంతకంతకు నాఁగకుండఁ
దనయుఁ డొప్పరికించెఁ దద్వాక్యములను
ద్రెంపుకొన నెట్లు వచ్చు సుస్థిరసుహృత్త్వ
మింపుగల మెలఁతను గోరు హృదయబంధ
మప్పుడప్పుడు దలఁచు నాయన్నదమ్ము
లొప్పమి రచింపు రొకొ యంచు నూర్జితమగ.
పొమ్మనఁగలేరు నోటితోఁ బ్రోడ చెల్లె
లెమ్మె పాటించుచుండుట కిష్టపడరు
మనసు నొచ్చునో యని పలుమాఱు నిట్లు
నెనయు చింతాభరమ్ములఁ గనిరి కృశత
కలదు కామిని కంతరంగమునఁ బ్రేమ
కలదు మిత్రుని కంతరంగమున వలపు
పలుక నేరదు పరులతోఁ బలుక నేర
రొలసి వారల మది యొక రొకరితోడ
మిత్రుజనకుని మదిఁ బొడమె నొకకొంత
పుత్రుకతమున నవమానము గలుగునొకొ
యంచు సంశయ మది గాన నల్లనల్ల
మంచిమాటల బోధించి మానకున్న
తరుణి భ్రాతలతోడ మిత్రత్వమునను
సరసగతి భాషణమ్ములఁ జలిపె నిట్లు:
లన్నలార! వివాహయోగ్యమగు వయసు
మిన్నకుండెద రేమి మీ మీ విషయము
నాదుతమ్ముల బిడ్డ లున్నారు కన్య
లేదొ పెఱచోట వెదకిన నెట్టివారు
వత్తురో యనుచున్నాము వరుల మిమ్ము
మెత్తు రెల్లరుఁ; జెప్పఁడీ మీతలంపు
బాగుగాఁ జూచికొందు మావాని కీడు
గాఁగఁ దోఁచును మీచెల్లె లీఁగరాదె
కలసినది మైత్రి బంధుత గలదు మనకు
వెలయఁగను బీఱకాయపీఁచులలి గాఁగ
మీరు మీరును మిత్రులు మీరు మీరు
గౌరవంబున సంబంధగౌరవమున
ననఁగి పెనఁగి సుఖించు టత్యంతశుభద
మనుచు నొకనాఁడు పుత్రుఁడు వినకయుండ
సాగశే మనుచును బెద్ద లేఁగి రేమొ
భోగభాగ్యములకు వెల్తిఁ బొందినార
మనుచు మాతులుతో మాటలాడవలయు
ననుచు గీటునఁ బుచ్చి రంతంత కతని-

ఎచటి వచటనె యుండును నెవరు నొక్క-
రెచటికిని బోవ నక్కఱ యింత లేదు
స్నేహబంధంబును బిగియించినటు లగు వి
వాహ యోగ్యసమయ మిది వత్సలార!
పనులఁ బాటల మెలఁగెడు వయసు, మీకుఁ
జనుచున్నది వంటింట సమయమునకుఁ
దగిన కార్యమ్ములను జేయఁదగును మఱి యె
దిగిన చెల్లెలి మీయిలు దీర్ప నిలిపి
మీరు నామెకు సాయమై మిన్నకున్నఁ
దీరు గా దిది, మీచెల్లి తీర దేమొ!
ఎదుగుచున్నారు మాబిడ్డ లింక నుంపఁ
బదుగురును నవ్వెదరు మీకుఁ బరిణయంబు
చేయ నున్నాము నిశ్చయించితిమి, మీరు
మీ యనుఁగుఁజెల్లెలికిఁ జేయుఁడీ యిఁకేల
తడవుకొన నక్కఱయు లేదు తాళుకొందు
మెడయ లే దిరువీళ్లకు నేన మెల్లఁ
జక్కఁజేసెద మీమామ సరసుఁ డాతఁ
డొక్కటియుఁ జెప్పఁ డే నేఁగి యొప్పుకొనఁగఁ
జేసి వచ్చెద-నన నేమి చెప్పలేక
హీనమంతయు దానికి వేఱు చేయు
కారణము లేక యొప్పుకొక విధి లేక
వారు తమమిత్రు స్నేహభావంబునను గు
మారియెడ నాచరించు సంభావనముఁ గు
మారిహృదయంబు నెఱిఁగి సమ్మతిగొనియును-
భ్రాతృభావంబు నిందాఁకఁ బరిగణించు
నీతఁ డీకన్యపై మోహ మేల నించె
నితనిపైఁ జెల్లె లేల యకృత్రిమంపు
మతిని నెలకొల్పె నను నొక్కమాటమీఁద
విరసభావంబు గల్గిరి-వెఱ్ఱి గాదె
విరళలోకానుభవు లౌట వీర లిట్లు
తలఁచెదరు-చక్కఁదనము చిత్రమగు జలము
పెలయు సౌందర్య మది చిత్రజలము పేరు
భేదమే గాని యర్థము గాదు వేఱు
కాదు భిన్నంబు రెండు నొక్కటియె గానఁ
దారసించిన నైక్యమా దాని వేఱు
గా రచన సేయఁ గష్టము నేర రొరులు
సహజులకు నైన మన్మథశక్తి యట్టి
దహహ సుందరరూపదృశ్యమునఁ గల్గు
వింత యెఱుఁగరు వీరలు పిన్నలగుటఁ
జెంత నిప్పున్నచో నేతిముంత నద్ది
గరఁగఁ జేయక యుండునే కారణములు
విరివిగా నుండ నేటికి వెడఁగుఁదనము
తమరె యట్లుండిరేని సత్యముగ నిట్లె
విమతు లగుదురు మిత్రునివిషయమునను
జిన్నతన మని వీరి యీచేష్ట దెలుపు
చున్నదే గద—యీన్నాళ్లు నన్న చెల్లె
లట్టు లుండిరి యిపు డసహ్యముగ యోగ
పెట్టు తలపెట్టిరో వారి యెఱుఁగ రనియు
నొకరు గాకున్న నొకరైన నొప్పగా ద
నక చరింతురు తెలివి బాలికకు లేదు
పురుషుఁడై యుండి యెఱుఁగఁడో పోల దనుచుఁ
దరుణి కెఱిఁగించి మరలింపఁ దగదొ! మ్రొక్క-
వలదె కచునకు, సాటి చెప్పంగ సిగ్గు
తలఁచుకొనవచ్చునే వానిఁ దలఁచి యిట్టి
యులఁతిమానవు, నాతనియండ నితఁడు
నిలువ నర్హుండె యతఁ డెప్డొ నిలిచినట్టి
తావునను నిల్చుటకు నీఘ్ను దగఁడు—దుష్ట
భావుఁ డీతఁడు, కచుఁడు సద్భావుఁ డఖిల

శాస్త్రవేది——యతం డెట్టిజననికొడుకు
శాస్త్రియే గాని యాతని జనకుఁ డెట్టి
వాఁడు, వంశంబు గాదు సద్భావమునకు
నాడుదురు "వంశమో వాని యాలిత్రొక్కో"
యనుచు నట్టిది యది వాని యాత్మశుద్ధి-
జనునకును జాతి మతమును జన్మగౌర
వమును నిల్పికొనందగు, వావి గాదె
రమణి పెదతండ్రికూఁతురు భ్రాతకు యువ
నులకు నన మతసమ్మతి నుసలరాదు
తలఁపవచ్చునె హిందువు తల్లివావి
చెప్పవచ్చునె హిందువు చెల్లివావి
యెప్పుడైనను హిందువు లొప్పుకొంద్రె
కూఁతువావిని, ఇపు డిప్డు కొంతమంది
కూఁతువావిని బెండిలికూఁతువావి
యనుచుఁ, జెల్లెలివావిని నాలిచెలియ
లనెడి వావిని నూహా చాలనికతమునఁ
గక్కు-జిలిపతుమునను-శాఖ లొకకొన్ని
మిక్కిలిగ జనసంఖ్యను దక్కువగుట
దొరకుటే చాలు, నొకచెంప నరసినట్టి
పురుషుఁడో తరుణియొ లేరు పరులు వెదకఁ
గట్టు దప్పుచున్నారు కలవుకాల
మిట్టు లెన్నాళ్లు పెంతుము కట్టుబట్ట
కూడు పెట్టుచు నొకతెయొ కొంతమంది
తోడఁబుట్టువు లున్నారు తుదకు వారి
కేమిగతి యంచు నెంచఁగా-నింత వలదు
భూమిలో నెందుఁ జూచిన బుట్టపుట్ట
లున్నవారలు మనశాఖ-నున్నవార
మన్నదమ్ముల మిద్దఱి మతివ యొకతె
నమ్మతము గానిచో నీయఁజాల మతఁడు

నమ్మతుఁడు గాకపోఁడును జక్కఁదనము
గలఁడు ధనికుఁడు తల్లిదండ్రులు గలాఁడు
చెలిమికాఁ డేమియును లోటు చెప్పలేదు
వావి యెంచరు వారికి భావ్యమ యగు
నీవిషయ మెంతమాత్రము నేము సమ్మ
తింపఁజాలము-కూర్చిన పెంపు ప్రేమ
దింపవచ్చునె చెల్లెలిది యనరాదు
తప్పుదారిని నడవ దిద్దవలదొక్కొ-
చెప్పఁగా వినకున్న విచేష్ట కొప్పి
సంఘమునఁ దలయెత్తి యేచాయఁ దిరుగ
సంఘటించును మనము నిశ్చయము గాఁగ
సంఘ మంగీకరించునే సత్య మిదియు
సంఘబాహ్యులు ధనత విచ్చలవిడిగను
సంచరింతురు నిర్ధని సాహసింప
సంచలించును ధనము చంచలము సంఘ
మతిదృఢమ్ము స్థిరమ్మును నరయఁబోఁడె
మతిగలయతండు హీనజాతి తనలోన
కులము తప్ప విధింపదే, కూడకున్న
వెలులువేయదె చదువును విత్తమొక్క-
యచట ముఖ్యము, మర్యాద, యట్లు లేని
యచట నిలువదు సిరి నిల్చునైన గౌర
వంబు చూపరు నరు లదే వారి కలిశ
యుంబుగా నెంచి తిరిగెడువారు లేరె
యనుచు నిటు లెంచి యేమి చేయఁగను జాల
కనిరి మిత్రునితండ్రితో నల్ల నిట్లు
పెద్దవాఁ డున్నవాఁడు చెప్పెదము మామ
యొద్ద నిది యెల్ల నెంత లే దిదిగొ వత్తు
మత్తె యున్నది యడిగెద మామెఁ గూడ
విత్త మొసఁగూర్చుకొందుము వేగ వత్తు

మద్దరికి నేఁగి యని యొక్క-వ్యాజమునను
ముద్దుఁ జెల్లెలి మదిఁ ద్రిప్పఁబోవుపొంటఁ
జోటు మార్పంగ వెడలిరి సుదతితోడి
మాట దాఁటంగలేక యమ్మగువ వెంట
నంటియును మిత్రురామికి సటమటించి
యొంటిగా నుండు నిటఁ జెలి యూరు చూచు
వచ్చు మనతోడఁ బిలుపరా పని గలయపు
డిచ్చుఁ జేయూఁత యన భ్రాత లిట్టు లనిరి!
యెంత లే దెల్లి యెల్లుండి యిటకు వత్తు
మింతదాఁకను మనయింటి నెవరు చూతు
రుండని మ్మని, రామెకు గుండెదిగులు
మొందుకొనియెను, బిలువరు మిత్రు లేల
యడుగవలె నని యూరేఁడు నుడిగెఁ గాని
తడవు విడియుండకుండుటఁ దల్లడిల్లె
మేనమామలయూ రొక మెట్టపల్లె
దాని కేగంగ గాతమి దాఁటవలయు
దానికారణమునను నద్దరి యటంద్రు—
పూని నడచిరి బండిపైఁ బోయి కొక్క-
కొంతద వ్వాత నది దాఁటు టింతె తడవు
చెంత యని చెప్పుకొనుచు వచ్చిరి పడవల
రేవులోనికి నెక్కిరి కేవు గట్టి
పోవుచున్నది వేగము రేవుపడవ
చైత్రమాసము సమయము చల్లప్రొద్దు
గాత్రసుఖముగ నలలపై గాలి వీచు
చున్నయది యప్డు నట్టట నున్నవారి
కన్నులకుఁ బర్వమై యుండె—గతివిశేష
మునకుఁ దెరచాఁప యెత్తిరి ముందు చూచు
చును జనం బున్నయంత గొబ్బునను గాలి
రేఁగినది కోటిపలి పాటిరేవుకడను
నూఁగుచున్నది పడవ తట్టారఁగి చాఁప
దింపుచున్నంతలోపల దిమ్మమనుచుఁ
గొంప ముంచెడు చెడుగాలి గొట్టి పుట్టె
ముంచినది యెవ్వ రేమైరొ మునుఁగుచున్న
దంచు "నారాయణా" యని యబలమాత్ర
మింత దలపోసి ప్రియుని రవ్వంతలోన
నంత మొందెను-దైవమాయావిధాన
మిట్టు లున్నది-యప్పుడే యింటియొద్దఁ
బుట్టె నారాయణునకు నబ్బురము గాఁగ
నస్తిమితభావ మొరులకు వ్యక్తపఱుపఁ
డస్తమించెను రవి రాత్రి యయ్యెఁ దిండి
తినఁడు తోఁపదు గుట్టుగాఁ జనియెఁ బడుక
కును-దినంబైనఁ గాలేదు కూర్మిసఖియు
నెట్టు లేఁగెనో యేగతి నెచట నుండు
నెట్టు గడపునో దినముల నెన్నినాళ్లు
గడచునో యనుకొంచుండఁ గన్నుమూఁత
పడిన జయలక్ష్మి వచ్చి-నీపడినశ్రమకు
ఫలము లేదయ్యె నిఁక నన్నుఁ దలఁచుకొనకు
మలఘువిధిచెయ్ది నిట్లైతి వలదు చింత
యనుచుఁ జెప్పెనయ ట్లయ్యె- నవుడ లేచి
జనకుతోఁ జెప్పెఁ-గల గాదు సత్య మగును
నిలువఁజాలదు నామేను-నేఁడొ రేపొ
తెలియవచ్చును నిజవార్త సెలవు నాకు
నాయనా! అమ్మ! యని మ్రొక్కి నడునడుగుచు
పోయె నా జయలక్ష్మి నేఁ బోదు ననుచు
మేను ద్రెళ్లంగ భూస్థలిమీఁదఁ బడియెఁ
గానరాదుగదా యెట్లుగా జరగునొ
విధివిధానమ్ము-పని లేదు విస్తరింప
"విధికృతమ్మును దప్పింప విధివశంబె."

౧

ఏ నెయ్యాను నాకి మ్మూర్ఖ్యానే అలకు ప్రేమ తెలుసును. కంఠంలో మేత దాచి కందుకు మేపే కాకికి ప్రేమ తెలుసును. జంట బాయని గువ్వకు ప్రేమ తెలుసును. సంసారం చేస్తూన్న దంపతులకు ప్రేమ తెలుసును. జగత్తులో గల ప్రతిజీవికిని పరమాణువు మొదలనంతపరిణామమువరకునూ తారతమ్యముల సూచించు ప్రేమావేదన యనుభవమే. ఇట్టి ప్రేమను పూలు నిట్టూర్చినట్టు, పున్నమచంద్రుడు నవ్వినట్టు, చిగురాకు పులకించినట్టు, చిఱుగాలి కౌగిలించినట్టు లోకమంతటా అనుక్షణమూ, ప్రకృతి ప్రదర్శిస్తూనే ఉంటుంది. ఈ ప్రేమప్రవాహమున వంతెనల కట్టి, ఆనకట్టుల నమరించి, పడవల నడిపి, చిన్నికాల్వల చీలికల పారించి, చెలమల నూరించి, చెరువుల నిలవరించి మానవుడు సరిచేయుచున్నానను చున్నాడు; సంతరించుచున్నాననుచున్నాడు. దీనితత్వ మెఱుగనివారు వంతెన గలచోట లంఘింపబోయి, ఆనకట్టున పడవ నాడింపబోయి, చెరువులో విహరింపబోయి, చెలమల నీదబోయి, కాల్వల నిలుపబోయి కళవళపడుచున్నారు. ప్రేమ అనుభవనీయమయిన ఆపద! విడువదగిన విధి! ఏమి చేయవలయును? అదియే జగన్నిర్మాణ సూత్రము.

మధుసూదనరావు ప్రేమసూత్రాలలో పెనుచుకుపోయాడు; గాలిపడగలాగు దానికొన నెగిరేడు; ఆయంతరాళంలో నెన్నో మేడలు కట్టేడు; విహారవనాలు వేయించుకొన్నాడు; పూవుటీరాలల్లుకొన్నాడు; చలువపందిళ్లు కట్టుకున్నాడు; వసంతోదయ మని పలవరించేడు; అజరామరణ మని యానందించేడు; అనంత మని సూచవమఱచేడు; నిదురించేడు; అసహాయుడయి విహరించేడు. ఏమయింది? ఒక్కపెట్టే గాలివాన పెట్టింది. మేడలు కూలినవి. లీలోద్యానాలు నేల గలసినవి. పూవుటీరాలు తుత్తునియలైనవి. చలువపందిళ్లు మాయమయినవి. మోహనవతి పరలోకగతురాలయినది. ఈ ప్రళయంలో, ఈమెడాకిలో, ఈమొంటిదిబ్బ మీద, ఈబీభత్సమునడుమ దిన్నమొగముతో, దీనములయిన చూపులతో నిరుపేదయై నిస్సహాయుడయి నిలబడిపోయినాడు మధుసూదనరావు. రెక్కలు తెగిన పక్కివలె గడగడలాడినాడు. గూడు కానని పిట్టవలె గోలపెట్టినాడు. నేల తడవులాడినాడు. నింగి వెదకులాడినాడు. పలవరించినాడు. ప్రాకులాడినాడు. ఈవేదనానలంలో వేగిపోతూన్నవానికి వరలక్ష్మి మూడునెలలబాలిక ఒకత్తెణం దొరకినది. ఇది పట్టుకొని యీదులాడుటకు ప్రయత్నించవలెను. ప్రయత్నించక తీరుతుందా?

మోహనవతి కడసారి కనురెప్పలమాటలో మాటువడిన ప్రేమను పెకలించుకొనివచ్చేడు. ఆమెతో నుసియై నేల గలసిన ప్రేమను కూడ

బెట్టుకొన్నాడు. అట్లు చితికి చిందరవందరయిన ప్రేమనుండి అతిప్రయత్నంమీద నొకయణువు గ్రహించినాడు. వరలక్ష్మిలో దానిని నాటుకొన్నాడు. జీవనేచ్ఛ దోహద మిడి దానిని పెంచికొన్నాడు. వెన్న పారవైచి వ్రేలు నాకికొన్నాడు. అహో, యేమి ప్రేమ తత్వము! ఏమి సృష్టినిర్మాణవైచిత్ర్యము!

మధుసూదనరావు ధనము గలవాడు. వానియిల్లూ, దానిచుట్టు ప్రాకారమూ, అందలి చినితోటా, నౌఖరులూ, దాదులూ, ఏలోపం లేకుండా ఉన్నాయి. వానినడుమ వరలక్ష్మి దినదినప్రవర్ధమాన యగుచున్నదనుట వింతకాదు. ఆమెముద్దునకు హద్దు లేదు. మధుసూదనరావున కానందించుటకంటె వేరుపనియే లేదు. వరలక్ష్మి పదునొకండేండ్ల బాలిక యయినది. ఆమెతో నాడుకొన నిరుగు పొరుగుల నాడుపిల్లలు లేకుండుటచేత నామె చిన్నప్పటి నుండియు మగపిల్లలతో కోతికొమ్మచ్చి, గోడిబిళ్లా, గోళీకాయలూ మొదలయిన మగయాటలకే యలవాటుపడినది. దుస్తులు మగదుస్తులే. జుట్టు గిరజాకత్తిరింపు. ఎప్పుడు చూచిననూ చేతిలో చిన్నకఱ్ఱ; చిన్నయీలపాట—వీనితో తోటలో షచారుచేస్తూంది. తోడిబాలుర నాటలకు రండని పిలుస్తూంది. పరుగెత్తుతూంది. పందెములు వేస్తూంది. మధుసూదనరావుకండ్ల కామే కూతురూ, ఆమే కొడుకూ.

ఆయుదయమున నామె యట్లాడి యాడి ఇంటిచావిటిలో వాలుడుకుర్చీలో కూర్చొని చిఱునవ్వు నవ్వుతూ తనవైపే చూస్తూన్న తండ్రికడకు పరుగుపరుగున వచ్చినది. చేతిలోని కఱ్ఱ క్రింద పారవైచి ఆమట్టిచేతులతో నే తండ్రికంఠము కౌగలించుకొని వానియొడిలో నిమిడి తన చెమట చిందే బుగ్గలు వానిమొగమున కంటించి, ముంగురులు, ముడుతలు పడిన వానినొసలంట తల నటునిటు త్రిప్పుచు వానిని ముద్దుపెట్టుకొనుచు వానిచేయి తీసి తనమెడ చుట్టికొనినది. వానిమొగము తేరి చూచి వెఱ్ఱివెఱ్ఱినవ్వు నవ్వినది. ఆమె నట్టే చూస్తూ ఆనందపరవశుడయి మధుసూదనరావలా కూర్చున్నాడు.

వరలక్ష్మి—నాన్నా! నాకు పెండ్లి చేస్తావా?

మధుసూదనరావు—ఔనమ్మా!

వరలక్ష్మి—వద్దు నాన్నా! పెండ్లయితే నే నత్తవారింటికి వెళిపోవాలి కాబోలు!

మధుసూదనరావు— ఇప్పుడప్పుడే అక్కరలేదు. నీ విం కా బాగా పెద్దదానవయిన వెనుక.

వర—అప్పుడయినా వెళ్లాలా?......... నీవుకూడా నాతో వస్తావా?

మధు—నే నెలా వస్తా నమ్మా?

వరల—అయితే నే నెలా వెళతాను నాన్నా? నాకు పెళ్లీ వద్దు, పేరంటం వద్దు. నేను నిన్ను విడిచి నిద్రయినా పోలేనే!

మధు—అలా అనకూడదమ్మా? ఆడుదానికి అత్తవారిల్లే శాశ్వతమయినది.

వరల—నీవు నన్ను వదిలేస్తేకదూ? పెద్దరికానికి నీవు నన్ను విడిచిపెట్టినా, నేను నిన్ను విడిచివెళ్ల లేనుసుమా. నేను నీసొమ్మును గదా నీదగ్గర ఉండడానికి నా కధికారం లేదూ? ఈయిల్లూ తోటా పాటియమునా చేయునా? అవి నీజీవితకాలమంతా నిన్ను విడువకుండా ఉంటాయిగదా, నే నెందు కలా ఉండకూడదూ?...ఉండవచ్చును నాన్నా! ఊరికే అలా అంటావు—నే నేమంటానో వినాలని—కాదూ?

మధు—నిన్ను విడిచిపెట్టడమంటే నాకూ కష్టంగానే ఉంటుంది. కాని మనసంఘ సూత్రా లలా ఉన్నాయి. అవి అతిక్రమించ డానికి మనకు సాధ్యం కాదు. తాతలనాటి నుండీ వస్తూన్న ఆచారాలు ఒక్కనాటితో మనకొరకు మారుతాయా? ఆడుపిల్ల యెదు గగానే ఆమె నొకఅయ్యకు ధారపోసేయాలి. నాటినుండీ పిల్ల ఆతని సొత్తే. ఆత డాపిల్లను ప్రేమతో పరిగ్రహించాలి. ఆపిల్ల ప్రేమతో వాని ననుసరించాలి. ఆతడు చెప్పినట్టా నడు చుకోవాలి. ఇందులో ఏది తప్పినా సంఘ సూత్రాలు తెగేయన్న మాటే.

వరల—ఆసూత్రా లేం చేస్తాయి. జారు ముడిపడి బలిమిని మన కంఠాలను బిగిసిపోతా యేమిటి ?అలా బిగిసిపీక లుత్తరించేసూత్రాలు తెగితేనేమీ! గుడ్లగూబకోసం గువ్వ నిద్రపో వడంమానేస్తుందా? అది కాక, నాన్నా! బల వంతంగా నీ ఏతనిని ప్రేమించాలని ఒకక్రొత్త వాణ్ణి తెచ్చి ఆడుపిల్లను వాని కొప్పగించేస్తే అంతేనా? ఆపిల్లఅంగీకారం అక్కరలేదూ? ఉన్న ప్రేమను తుడిచీసుకొని లేని ప్రేమను నటించాలా? ఎందు కీదొంగపనీ, కపట నాటకం! సరే, ఇంతకుముందు ఎవళ్లెవళ్లో అలా చేసేరనుకో, మనమలా యెందుకు చెయ్యాలి? నీజీవితకాల మంతా నిన్ను నేను కనిపెట్టుకొని ఉంటే నీ కెంతసౌఖ్యం! నా కెంత ఆనందం!...ఏపెళ్లీ వద్దూ—ఇలా ఉండనీ నాన్నా!

మధుసూదనరా వామెను హృదయాన పొదివికొన్నాడు. ముందుకు వంగి తల ముద్దు పెట్టుకున్నాడు. వానికన్నులనుండి ఆనంద బాష్పాలు రాలేయి. వరలక్ష్మి కన్నులు గట్టిగా మూసికొని చిఱునవ్వు నవ్వుతూంది.

౨

“నాయనా సుబ్బారావూ, నీవు బుద్ధి మంతుడవు. నీకు విశేష మేమీ చెప్పనక్కర లేదు. తండ్రి నగుటచేత చెప్తాను. నాతల్లి వరలక్ష్మి వట్టిగోల. ఆమె కేమీ తెలియదు. ఆమె నెలా సంరక్షించుకుంటావో నీదే భారముసుమా!” అంటూ అల్లుని దగ్గరగ తీసికొని కౌగిలించుకొని “పోదునా?” యని వెనుకకు చూచినాడు. వరలక్ష్మి అత్తగారి కౌగిటిలో నిలిచి జాలిగ తండ్రివైపు చూస్తూ వలవలా కన్నీ రొలికించేస్తూంది. మధుసూదన రావు గిఱ్ఱున తల త్రిప్పికొని వెళ్లిపోవడానికి ప్రయత్నించేడు. అడుగులు నేలను తాపినట్టు

కదలేయి కావు; ముందుకు పడ్డాయి కావు. నాళము తెగిన ట్లొక్కమాటు వానిగుండె ఝల్లుమన్నది. అతడు గడగడ వడకినాడు. వాడి ముడుతలుపడిన వానికనురెప్పలు కెందామరరేకు లయినాయి. వానికి కుత్తుక బిగిసిపోతూన్న ట్లనిపించింది. కన్నీ రప్రయత్నంగా జారిపోతూంది. జాగు చేసిన కొలది వాని యాశోదన మితి మీరిపోతూంది. ముందడుగు పెట్టి వియ్యాలవారిగుమ్మము దిగినాడు. వానికి పాతాళమున పడిన ట్లనిపించింది. చిమ్మచీకటిలోనికి దూకిన ట్లనిపించింది. శరీరమున గల ప్రతిరక్తనాలము నొక్కటొక్కటి తెగిపోతూన్న ట్లనిపించింది. ఎట్లో జేబురుమాలుతో కన్నీ రొత్తుకుంటూ స్వగృహోన్ముఖు డయినాడు. ఏమియిల్లు! దిన్నవడి విన్నబోయి దిగులుకొలుపుతూంది. చెట్లకొమ్మ లాతనిని చూచి జాలిగ రహస్యాలు చెప్పుకుంటున్నాయి. తీగకొనలు వడకేయి. పూలు వసివాడి వేడినిట్టూర్పులు విడుస్తున్నాయి. ఆతడు నడుస్తూన్న త్రోవ వన్నెచెడ్డ పటంలాగు వెడవెడపోయింది. ఇంటిలో ప్రవేశించినాడు. పంజరమున చిలుక "వరలక్ష్మేకీ?" అంది. కట్ట తెగిన ప్రవాహమై వానికి దుఃఖం పొంగిపొరలి వచ్చింది. వాలుడుకుర్చీలో కూలబడి జేబురుమాలుతో మొగము రెండుచేతులా కప్పుకొని మధుసూదనరావు వెక్కివెక్కి యేడ్చినాడు.

3

ఆగదిలో పూలపాన్పుమీద సుబ్బారావు క్రిందు చూస్తూ కూర్చున్నాడు. కొవ్వొత్తి దీపంకొనకూడా కొంచెం వంగి క్రిందు చూస్తూంది. గోడలపటా లన్నీ క్రిందు చూస్తున్నాయి. క్రిందను వరలక్ష్మి బోరగిల పడుక్కొని చేతుల మడతలో మొగం దాచికొంది. వడివడిగ వచ్చేయూర్పులతో నామె చిలుప్రక్కలు చీనారేకులలాగు ఝిలఝిలలాడుతున్నాయి. సుబ్బారావు మంచమునుండి దిగ్గన దిగి, "ఏమి టిది? లే! బాగుంది!" అని చేయి పట్టుకొని లేవదీసినాడు. వరలక్ష్మి లేచి యెదుటిగోడవైపు చూచింది. సైరంధ్రిని పైటచెరగు పట్టి లాగుతూన్న కీచకునిపటం కనిపించింది. త్రుల్లిపడి వరలక్ష్మి కంపించింది. బెదరున ఆమె కనురెప్ప లదరినాయి

సుబ్బారావు—ఎందుకలా భయపడతావ్రా? నేను దుష్టుడనా? దుర్మార్గుడనా? నామీద నీ కెందుకు నమ్మకం లేదు? నాప్రవర్తనలో లోటు నీ కెక్కడయినా కనుపించిందా? లేక నీ కెవరయిన ప్రేలెత్తి చూపించారా? నీతో సమానుడ నయి కాలం గడుపుటకు నాజీవితసర్వస్వమూ నీకు ధారపోసిన నన్నిలా యెడపెట్టడం నీకు ధర్మమేనా? ఎంతకాల మిలా నన్ను వేధిస్తావు?"

వరలక్ష్మి పెడమొగము త్రిప్పినది. ఆ గోడను తృణము చేత పట్టుకొని రావణుని నిరసిస్తూన్న సీతపటం కనబడినది. వరలక్ష్మికి

కనుబొమలు ముడిపడినవి. ఆమె ఒక్కనిట్టూర్పు పుచ్చి కన్నులు మూసికొన్నది.

సుబ్బారావు—నీ కెందు కింతయలసటా? నీ కెందు కీయాయాసము? నేను త్రికరణ ముగ చెపుతున్నాను—నిన్ను కనురెప్పలలో పెట్టుకొని కాపాడుకుంటాను.

వరలక్ష్మి కన్నులు విప్పినది. జారిన పైట సర్దుకోలేదు. అలవాటు తక్కువ. మొగమున చెదరిన ముంగురులు తలమొగపున సవరించుకొంది. గద్గదిక పోవునట్లు మెల్లగ మగవానివలె సకిలించింది. సుబ్బారావునైపు చూడకుండగనే "నే నేం చేసే" నంది.

సుబ్బారావు—ఇంక నేమి చెయ్యాలి? ఇప్పుడు నీవు నాకు కల్పించే వేదన చాలదూ? లోకంలో భార్య లందరూ ఇలాగే ప్రవర్తిస్తున్నారా? ఎన్ని దినము లయినది నీవును నేనును తొలిసారి కలిసికొనీ? ఎన్ని దినములనుండి నిన్ను మున్నువేళ్లనయిన నంటకుండ నీవే సమాధానపడుదువని యోర్చికొనియున్నాను. ఎన్నిరాత్రు లడవిమల్లెలలా గనుభవమున కందకుండ విరిసివాడి రాలిపోయినవి? ఎన్ని యుగాలీతములయిన విషపుఘడియల గడపినాను? ఇదియేనా పత్నీధర్మము?


వరలక్ష్మి "నాదే అధర్మమా? ప్రేమ..."అనేసరికి ఆమెకు తండ్రి జ్ఞాపకమునకు వచ్చినాడు. డగ్గుత్తికపడి నోట మాట కదలినది కాదు.

సుబ్బారావు—ఎందు కాసంకోచం? నీయూహ ఏదో చెప్ప? దాని ననుసరించే పోతాను. నేను చెప్పినట్టు నీవో, నీవు చెప్పినట్టు నేనో వింటేనే గాని మనజీవితా లెలా సాగుతాయి?

వరలక్ష్మి "అదేమో నాకు తెలియదు" అని వెక్కివెక్కి యేడ్చినది. మూసికొన్న యామెకన్నులలో ఒంటరిమై విన్నదనమున వాలుకుర్చీలో పడి విలపించే తండ్రిలీల కనుపించినది. ఆమెకు వాని కన్నీ రొత్తా లనిపించింది. వడకే తన చిన్ని చేతులతో ముడుతలు పడినవాని చెక్కులు తట్టా లనిపించింది. వాని వేడివిచారపు నిట్టూర్పులలో తనముంగురు లెగిరించా లనుకొంది. మాటలాడి వానిచే దుఃఖమును మరపించా లనుకుంది. నే నిక్కడనే యున్నానని వానిని విషాదపు కలనుండి మేల్కొలపా లనుకొంది. వానిచేత చిఱునవ్వు నవ్వించా లనుకుంది...కన్నులు విప్పింది. భర్తవైపు చూడలేక తిరిగీ కన్నులు మూసికొని నేల కొరిగి వెక్కివెక్కి యేడువడం మొదలుపెట్టింది.

సుబ్బారావు తల యూచి పెదవులు బిగించి "నీకర్మం—నాతప్పు లేదు. లోకంలో నాకంటే మంచిమగ డుంటా డనుకోను. నాది అకల్మషప్రేమ. నిర్మలహృదయం. ఈరెండును నీకు నచ్చకపోతే నేను దురదృష్టవంతుడ ననుకొంటాను. నీకు బుద్ధి మఱి మరలదు? అంతేనా? లేచి నాకు జవాబు చెప్తావా? నన్నావలకు పొమ్మన్నావా? ఈవేదన నీక

జైన దేవాలయములు - కలకత్తా




౧. పార్శ్వనాథ దేవాలయము




౨. పార్శ్వనాథ దేవాలయము మఱొకదృశ్యము



3. పార్శ్వనాథ దేవాలయము అంగణము



౪. శ్వేతాంబర దేవాలయము



సిడ్నీ (ఆస్ట్రేలియా) యందు నవీన నౌకాశ్రయ సేతువు
(ఆకాశయానమునుండి)

P. P. A.

నేను భరించలేనుసుమా?...ఏమిా?...సరే! అయితే అలాగు ఒక్కర్తెవూ నేలను పడుకొని యేడుస్తూఉండు. నే నెక్కడికేనా పోతాను" అని గది విడిచినాడు.

*   *   *   *

వరలక్ష్మి లేచి కూర్చుంది. వత్తిసవరింపు లేక దీపం సన్నగిల్లింది. ఆసన్ననివెలుగులో గోడలపటాలన్నీ చిన్నబోయినాయి. పూలపాన్పు మొగం ముడుచుకొన్నట్లున్నది. వరలక్ష్మి కన్నులు విశాలంగా విప్పి నాలుగు దిక్కులా చూచింది. మనుష్యసంచారమే లేని యేదో లోకంలో తా నొంటరిగా చిక్కుపడిన ట్లనిపించిం దామెకు. ఆమె పుట్టినది మొదలు లోకములోనైన న ట్లొంటరిగా నుండి యెఱుగదు. లేచినది. ఆమెగుండె ఝల్లుమన్నది. శరీరమంతటనూ ఏదో ప్రాకిన ట్లనిపించింది. ఒంటరితనం భరించలేక ఆమె మెల్లగ పూలపా న్పెక్కి అక్కడి కిటికీతలుపు తెరచింది. గాఢమయిన ఆనిశాహృదయ మొంటరిగ సంచరిస్తూంది. ఆకురాలు చప్పుడయిన వినబడలేదు. చీకటి దీదీమని దిగులు కొట్టుతూంది. దానిని చీల్చుకొని వచ్చి చిన్నగాలిరివ్వ కిటికీలోనుండి వరలక్ష్మిబుగ్గలు వాడిచిన ట్లామె మొగమున దూసికొనిపోయింది. ఆమె త్రుళ్లిపడి పాన్పు దిగి గదినడుమ నిలిచి అంతటా కలయచూచింది. ఆగదిలో నొకమూర సామాన్యమనుష్యునంతటి యెత్తున సమర్చిన యొకపటమునకు తెర వేయబడి యున్నది. వరలక్ష్మి దానిని నిదానించి చూచినది. ఇట్లు తెరచాటున దాచుట కిందలి విశేష మేమో అని వణకుతూన్న చిన్నిచేతులతో మెల్లగ ఆతెర తొలగించింది. త్రుళ్లిపడి తెర వదలివేసింది. మరొక్కసారి చూడా లని తిరిగీ ఆతెర తొలగించింది. అందలిపటాన్ని ఎగాదిగా చూచింది. ముఖము నిదానించి చూచింది. ఆయొంటరితనంలో ఆపటము స్నేహితునివలె తోచింది. ఆవిశాలమయిన కన్నులలో, ఆచిఱునవ్వు పెదవులలో, ఆచెక్కిలనునుపులో, ఆసోగ మెడలో, ఆముంగురులయుంగరాలలో. ఏదో లలితంగా కనబడింది. అలాచూచిందిఏదో అందం అందులో. చిందులాడింది. అలాచూచింది. ఏదో ప్రేమింపదగిన కళయొకటితెలచూపింది. ఆమెనిలువలేకపోయింది. "ఏమిా! ఇంతలలితమయిన యీముఖాన్నిచూడడానికి నే నెందుకు బెదరేనూ? నానీడ చూచి నేనే జంకినాను కాబోలు! ఆహా, ఈముఖ మెంత సుకుమారంగా, ఎంత అందంగా, ఎంత లలితంగా, పువ్వులాగు ఎలా కలకలలాడుతూందో! దీని నేయాడువాళ్లు తలనిడికోరు? నే నెంతమూర్ఖురాలను! ఎంతకాల మీాముద్దుమొగా న్నెడబెట్టేను! ఒక్కమాటు దీనిని ముద్దుపెట్టుకుందునా?" అనుకొని వణకుతూన్న పెదవులతో ఆపటము చెక్కిలి వేడిగ ముద్దుపెట్టికొని మో మెఱం చేసి కన్నులు మరింతవిశాలంగా విప్పి ఆపటము ముఖమలా చూచింది. ఆచిఱునవ్వులో ప్రేమ

తరంగాలు దొరలుతున్నాయి. అలా చూచింది. ఆతరంగాలమీదినురుగులాగు జాలిరేకలుజాలు వారుతున్నాయి. అవిచూచి వరలక్ష్మిహృదయం కరగిపోయింది. తన్ను తాను నిందించుకొన్నట్టు క్రిందిపెదవి ఇంచుక వంచి కన్నీ రొలికించేసింది. ఆకన్నీటితెరలో ఆపటంముఖం మరింతజాలి కొల్పుతూన్న ట్టనిపించింది. వరలక్ష్మి ఆజాలి మరి భరించలేక నేలకు మెల్లగ ఒరగి చేతులు జోడించి నొసట కీలించి ఆపటముముంగల సాష్టాంగముగ మ్రొక్కినది. పశ్చాత్తాప సూచకముగ వలవలా యేడ్చింది.

ద్వారమువెలుపల చీకటిలో నిలిచి ఇది అంతయు చూస్తూన్న సుబ్బారావానందపరవశు డయిపోయాడు. నిలువలేకపోయాడు. చప్పుడు చేయకుండ మెల్లగ వెళ్లి తనపటమునంటి ఆచట్టములో నిమిడినట్లు నిలుచున్నాడు.

వరలక్ష్మి దిగ్గన లేచి ఆలస్య మయిపోవు నేమోనని భయపడినట్టు కన్ను లొత్తుకోకుండా, మొగాన్న చెదరిపోయిన అలకలు సవరించుకోకుండా అలాగు ముందుకు వంగి ఆపటము చెక్కిలి మరియొకసారి ముద్దుపెట్టుకుంది. ఆమె వడకుతూన్న పెదవు లామెత్తని చెక్కులంటి మ్రాన్పడ్డాయి. ఏదో ఆమె శరీర మంతటా జల్లుమని చెలరేగింది. ఆమె పరవశయై గాలిలోని లతకూనకొనవలె గడగడలాడి కన్నులుమూసికొంది. సుబ్బారావామెను రెండుచేతుల చెరదీసికొని యామె ముఖము తనహృదయమున కద్దికొని తల వంచి వెచ్చని కమ్మని యామనూర్పుల దూసికొని ఆమెనొసలు ముద్దుపెట్టుకొన్నాడు. వాని యానందబాష్పము లొక్కటిరెం డామె చెక్కుల జారినవి.

వసంతము

పెమ్మరాజు లక్ష్మీపతిగారు

నీ కృపావీక్షణంబుల నిఖిలజగతి-నవ్యచైతన్య లక్ష్మి తా నాట్యమాడె;
మానినీ! యేల భావసమాధిఁ బూన్చి-నను గటాక్షింప వింతయన్యాయ మున్నె?

కష్టసుఖములు పడుగుపేకలుగ, జనన-మరణములె యంచులుగ నేయు, మర్త్యజీవి
తాంబరంబున నను సంవృతాత్మఁ జేసి-నీ వమర్త్యత నిల్పుటేనియతి చెపుమ!

పూవుల్ పూయు వసంత మిట్లు వృథయై పోవన్ మనఃపాత్రికన్
భావోద్రేక మడంగి పేరుకొనఁగా, బాహ్యాంతరంబుల్ రసా
భావంబుల్ భజియింప నిన్ననుసరింపంబోలునే? సీదు లీ
లా వైచిత్ర్యము లిన్ని చూపి తిరక నేలా కాలహింసాక్రియల్?

క్రొంజిగి సోయగంబు తళుకొత్తఁ జిగిర్చిన గున్నమావిపైఁ
గెంజిగురాకు నోటఁ గొరికెన్, చిలికెన్ పిక మిాజగంబు లె
ల్లం జెఱవెట్టు గానకళలన్; సుముహూర్తము లెంచి చూచి, పు
ష్పాంజలి వట్టి నీకొఱకునై యిటు నిల్చితిఁ బేరటామనిన్.

తీయని తేనె లూరెడు కృతిన్ ప్రకృతిన్ గృతి యిచ్చినావు; నా
కీ యలరుంబదంబుల లిఖించి, పికస్వనమార నీవు, దే
వీ, యిది నిన్ను నన్ను ముడివెట్టిన యట్టి ప్రబంధబంధనం;
బీ యెనలేని కల్పనల కేమని యర్థముఁ జెప్పుకొందునో!

జాలరు లల్లుచున్నవి పసందుగ పూవులఁ జిట్టి పొట్టి ము
త్యాలసరాలు నాఁ జిగురుటాకుల సందుల వేఁపచెట్టు; లీ
గాలుల కమ్మతావు లొలుకన్ విడిపోయిన పూలగుత్తులన్
వ్రాలుచుఁ దేనెలాను మధుపంబులు, పచ్చనిమాలతీలతన్.

పూచిన పూలలో పురుడు పోసిన పిందెలు పేలి, తేలి, పై
వీచెడు చల్లగాలి నునువెల్లువ నుయ్యెల లూఁగుచున్న; వ
య్యో! చనుచున్న వీదినము లూరక; నీకొఱ కెంతకాల మిా
వేచుట లీ రసాలతరుబృందముచాయల నేకవాంఛనై.

చక్కని నవ్యజీవన వసంతసుమాసవ మారఁ ద్రాగి, కై
పెక్కినచిత్తవృత్తి భువి నెవ్వరినిన్ గయికోక తందనాల్
ద్రొక్కుచు, నీవినోదములలో నిలువెల్లను మున్గిపోయి; యే
నొక్కపదంబునన్ భువి, మరొక్కట నాకముఁ ద్రొక్కియాడనే.

అద్దమువోలె నైన హృదయంబున నీరమణీయరూప మే
నద్దితి; నీకు నాకు సరిహద్దులు లే వితరప్రపంచపుఁ
సుద్దులు మాని నీప్రణయసూత్రము నేను జపించుచుంటి; నో
ముద్దియ, నేను నీవ యయిపోవుట లేతఱి సంభవించునో!



ఉత్తరేణి మహాత్తు

శర్మ

ఒకఊరు వుంది. ఆవూరుబయట ఉత్తరేణిపొదలు విస్తారంగా వ్యాపించి ఉన్నాయి. అక్కడే ఒకచెరువుకూడా ఉంది. చాకలివాడొకడు — చాలా బీదవాడు — అక్కడ బట్టలు వుతుక్కుంటూ ఉండేవాడు. బట్టలు వుతకెయ్యటానికి పుల్లలు దొరక్కపోతే ఉత్తరేణి కంప తీసికోవచ్చి పొయిలో పెట్టేవాడు. ఆబూడిదతోనే ప్రతిరోజూ పలుదోముకొనేవాడు. కూర దొరక్కపోతే ఉత్తరేణాకు తెచ్చుకొని కూరకింద వినియోగించుకుంటూ ఉండేవాడు. బట్టలుకూడా ఆవుత్తరేణి పొదలమీదనే ఆరేస్తూండేవాడు. ఇట్లా వాడిజీవితం వుత్తరేణిమయం అయిపోయింది.

ఒకరోజున వాడు బట్టలు వుతుక్కుంటున్నాడు. ఒకబ్రాహ్మడు శిష్యులకు వేదపనసలు చెప్పుకుంటూ ఆదార్నే పోతున్నాడు. స్వరం తప్పింది. చాకలాడు గ్రహించాడు. "ఏమండోయి! శాస్త్రులుగారూ! స్వరం తప్పింది" అన్నాడు. బ్రాహ్మడు వెనక్కి తిరిగి చూశాడు. చాకలాడు కనపడ్డాడు. ఆశ్చర్యపడ్డాడు, "వీ డెల్లా గ్రహించాడా వేదం" అని. బ్రాహ్మడు అసాధ్యుడు. "నీజీవితం ఎల్లా గడుపుతున్నా" వని వాణ్ణి అడిగాడు. "ఏముందీ బాబూ! పుల్లలు లేవు పొయిలోకి; బువ్వలోకి కూర లేదు. ఉత్తరేణికంపలు పొయిలో పెడుతున్నాను. ఆబూడిదతో పళ్లుతోముకుంటున్నా. ఆఆకే కూరగా వండి తింటున్నాను. వెధవ ముళ్లచెట్టు. బట్టలు ఎండేసి తీసేటప్పటికి చినుగుతున్నాయి" అని బదులుచెప్పాడు. బ్రాహ్మడు "నీపనికూడా అడ్డొస్తున్నట్టుంది—వెధవకంప. తగలెట్టెయ్యి. ఇంకోచోట చూసుకో నీపని" అన్నాడు. "సరే బాబు" అన్నాడు చాకలి. "కాదు. ఇప్పుడే తగలెయ్యి" అన్నాడు బ్రాహ్మడు. చాకలి తగలపెట్టేసి ఆవూళ్లో ఉన్న పెద్ద చెఱువుదగ్గరకు మార్చుకొన్నాడు తననివాసం. బ్రాహ్మడు సంతోషించాడు, ఉత్తరేణి పొదలు తగలడ్డాయని.

మళ్లా కొన్నిరోజులు గడిచాక ఆవూరు వచ్చాడు బ్రాహ్మడు. చాకలాడిదగ్గరకు వచ్చి వేదం, చదవాలని, తప్పుగా చదివాడు. చాకలాడు మాట్లాడలేదు. "నే చదివింది ఎట్లా వుందిరా?"అని అడిగాడు చాకలిని. "బాబూ, నా కేం తెల్చండీ?" అన్నాడు. బ్రాహ్మడు

వెనక్కి తిరిగాడు. "ఏమిటి సంగతి" అని అడిగారు శిష్యులు. "ఉత్తరేణిని వాట్టం మూలాన్ని వీడికి జ్ఞానం కలిగింది. అందుకనే వెనకాల తప్పు పట్టాడు. ఉత్తరేణిని తగలెట్టించా; వాడి తెలివి నశించింది. నే తప్పు చదివి కూడా 'తప్పేరా' అని అడిగితే 'నా కేం తెల్సిండీ' అన్నాడు. వెనకాల నే దారే పోతూ చదివిన దాంట్లో ఉన్నతప్పు గ్రహించాడు. ఇది ఉత్తరేణిమహాత్మ్యం" అని అన్నాడు బ్రాహ్మడు.

అందుకనే మనవాళ్లు ఆరునెలలు ఉత్తరేణిపుల్లలతోను, ఆర్నెల్లు ఉత్తరేణి కాల్చిన బూడిదతోను పళ్లు తోముకోమంటారు. అందువల్ల తెలివి కలుగుతుందని, చదువు వస్తుందని చెప్తారు.

కైలాసానికి వచ్చేం, కళ్లు తెరవండోయి

చల్లా భాస్కరంగారు

అనగనగా ఒకరాజు. ఆతనియొద్ద ఒక కథలుచెప్పే బ్రాహ్మణుడు ఉండెను. ఆతనిని ఒకరోజున రాజుగారు, ఎక్కడా వినని్ది, ఎక్కడా జరగనిది, వింటే అసహ్యం వేసేది ఒకకథ చెప్పమనెను. అంత ఆబ్రాహ్మణుడు ఒకసంవత్సరము గడువు ఇమ్మని చెప్పి వెళ్లి, పెద్దఎద్దు నొకదానిని కొని, దానిమీద రాత్రు లందు రోజూ ఎక్కుచూ అలవాటుచేసి, ఒక రోజున కొందరిమిత్రులకు వేషములు వేసి తాను సాంబమూర్తివేషం వేసికొని చేత నొకశూలం పట్టుకొని ఎద్దు నెక్కి శంఖము ఊదుకొనుచు ఆవూరిలో నున్న ఒకపూట కూళ్ల ఇంటికి వచ్చి శంఖం ఊదెను. పూట కూళ్ల పెద్దమ్మ బయటికి వచ్చెను. అంత వారు "నీవు ఇక్కడ నున్నావేమిటి? నిన్ను తీసుకు రమ్మని పార్వతి రోజూ చంపేస్తోంది; రా, వెడదాము" అనిరి. "కొంచెం చక్క పెట్టుకోవాలి, మళ్లా వారం రాత్రికి తయారవుతాను" అనెను పెద్దమ్మ. అంత వారు "నీవు నీకున్న ఆస్తి అంతా ధర్మంచేసి ఆనాడు రాత్రికి సర్వాంగక్షవరం చేయించుకొని ఉండు వస్తాము" అని వెళ్లిరి. మరిరోజునుంచీ పెద్దమ్మ ఊరినిండా సంతర్పణములు పెట్టి బీదలకు ధనధాన్యము లిచ్చుచుండెను. అంత ఆవూరిరాజుగారు పెద్దమ్మను పిలిపించి, "ఏమిటి పెద్దమ్మా, నీవు ఈలాగున డబ్బు ఖర్చుపెడుతున్నావు" అని అడిగెను. "అయ్యా! నన్ను పార్వతి తీసుకు రమ్మందిట, సాంబమూర్తిగారు వచ్చేరు. ఇంకెందుకు బాబు, నాకు డబ్బు" అనెను పెద్దమ్మ. అంత రాజు "ఆరోజున రాత్రి నేనూ వస్తాను, చూపించుతావా" అనెను. "సరే" అని పెద్దమ్మ చెప్పెను. సోమవారంరాత్రి తిరిగీ సాంబమూర్తి వేషం వగైరాలు బయలుదేరి వచ్చిరి. పెద్దమ్మను పిలిచిరి. పెద్దమ్మ వచ్చెను. అంత వారు "సిద్ధంగా ఉన్నావా" అనిరి. పెద్దమ్మ

వెళ్లి, "స్వామీ, రాజుగారుకూడా మీదర్శనానికి వస్తా నన్నారండీ" అనెను. అంత సాంబమూర్తి కోపంతో, "నేను వానికి అగుపడతానా" అని, కొంత సేపటికి, "సరే; ఆయననుకూడా ఇట్లే చేయమను, మర్నాడాళ్ళ రాత్రి వస్తాను" అని చెప్పి వెళ్లెను. రాజుగారుకూడా అట్లే చేసి మర్నాటిరాత్రికి సిద్ధంగా ఉండిరి. మరల సాంబమూర్తిగారు వేషంతో బయలుదేరి వచ్చారు. సాంబమూర్తిగారు పిలువగా వారిద్దరూ వచ్చిరి. అంతట రాజుతోనూ, పెద్దమ్మతోనూ ఇట్లు చెప్పెను సాంబమూర్తి: రాజు ఎద్దుతోక పట్టుకోవలెను; రాజుకాళ్లు పెద్దమ్మ పట్టుకోవలెను. కళ్లు మూసికొని రావలెను; దారిలో రాళ్లూ ముళ్లూ ఉంటవి. "మీరుయొక్క నిశ్చయం తెలుసుకోడానికి అనేకమంది వచ్చి వెక్కిరించుదురు, తిట్టెదరు. కానీ మీరు 'కైలాసానికి వచ్చాం, కళ్లు తెరవండోయి' అనేవరకూ కళ్లు తెరవకండి. ఎక్కడ కళ్లు తెరిస్తే అక్కడే అధోలోకంలో పడిపోతారు" అని. అందుకు వారు ఒప్పుకొని వెళ్లిరి. కొంతరాత్రి వారిని అడవులలో త్రిప్పి తుదకు రాజుగారి దేవిడీ వద్దకు వచ్చి దేవిడీయొక్క గుమ్మమునకు ఎద్దును కట్టివేసి కథల బ్రాహ్మణుడు తన యింటికి పారిపోయెను. రాజుగారికీ, పెద్దమ్మకూ బట్టలు చిరిగిపోయినవి. శరీరమంతా దెబ్బలు తగిలి రక్తములు కారుచున్నవి. వచ్చేవారూ పోయేవారూ ఈ చిత్రమును చూచి రాజుగారిని "మహాప్రభో, ఇదేమిటి? యివతలకు రండీ" అని పిలిచిరి. కానీ, ఆయన కదలలేదు. "పెద్దమ్మా, నీ కేమి పోయికాలమే? రాజుగారికాళ్లు వదలు" అనిరి. కాని అదీ వదలలేదు. ఇట్లుండగా, రాజుగారిమంత్రి వచ్చి ఇదంతా కథలుచెప్పే బ్రాహ్మణుడు చేసినా డని కనిపెట్టి ఆయనను తీసుకువచ్చి బతిమాలగా, అంత ఆతడు "కైలాసానికి వచ్చేం, కళ్లు తెరవండోయి" అని పారిపోయెను. రాజుగారు తనయవస్థను చూచి సిగ్గుపడి ఇంటిలోనికి వెళ్లెను. కథ కంచి కెళ్లింది, మనం ఇంటి కొచ్చాము.

గోపికావస్త్రాపహరణము

శ్రీపాద లక్ష్మీనారాయణమూర్తి గారు

తరళబుద్బుదయుతతరణిసుతాప్రవాహంబు సంసారమార్గంబు గాగ
జలకేళిమగ్న హ్రాజ్జలజాతసందీప్త గోపికాతతి జీవకోటి గాగ
తీరస్థితాభీర నారీమణీదుకూలములె యైహికపదార్థములు గాగ
తటనికటావనీతలకదంబమహీరుహం బది పరమపదంబు గాగ
"వినతుల ననుగ్రహించుచో వేడ్కతోడ - వారిసర్వస్వము హరించువాడ" నంచు
చెప్పచందాన తరుణులచేలములను - దాచియుంటివి గద! నతత్రాణశీల!



కమ్మిపని, పూలఉట్టి


కొ॥ నరసింహాచారిగారు

ఇందు వర్ణించబడియుండు ఉట్టికి మూడు విధములగు కమ్ములు కావలసియుండును. ఉట్టియొక్క పైయంచునకును, అడుగుభాగమునకును, వాటిని చేర్చియుంచెడు నిలువుకమ్ములకును, (చిత్రము 1, 2, 3, 4, 5, 6, 7) లావైన కమ్ములును, తొట్టికి చుట్టుటకు (చిత్రము 9 c) కొంచెము సన్ననికమ్మియు, చుట్టుకమ్మిని నిలువుకమ్ములకు చేర్చి కట్టుటకు మిక్కిలి సన్నని తంతికమ్మియు కావలెను.

పైయంచునకు లావైనకమ్మిని సుమారు రెండడుగుల నిడివిగల తునుకను దీసికొని, దానికొనలను వంచి కమ్మిని వలయముగా చేసికొనవలెను. (చిత్రము 1) ఈవలయముయొక్క వ్యాసము సుమారు 8 అంగుళము లుండును. అటులనే అడుగునకుగాను లావగు కమ్మిని సుమారు అరఅడుగు నిడివికల దానిని దీసికొని, దానికొనలను చిత్రము 5 నందువలె వంచి కాని, చిత్రము 4 నందువలె వంచక కాని, చిన్నవలయముగా జేసికొనవలెను. పిమ్మట నదే లావుగల కమ్మినుండి సుమారు 10 అంగుళములు నిడివికల తునుకలను ఆరింటిని దీసికొని వాటికొనలను వంచుకొని, కమ్ముల నన్నిటిని, 2, 3, 6, 7, చిత్రములందువలె ఏదైన నొకరూపముగా వంచుకొనవలెను. నిలువుకమ్ములను ఈనాలుగువిధములలో ఒక్కొక్కవిధముగా వంచినయెడల, ఉట్టియొక్క రూపము ఒక్కొకవిధముగా నుండును (చిత్రము 12). ఇంకను ఇతరరూపములు వచ్చునట్లు మనఇష్టానుసారము నిలువుకమ్ములను వంచుకొనవచ్చును.

తర్వాత, వంచబడిన నిలువుకమ్ములను ఒక్కొక్కదానిని దీసికొని దాని పైకొనను (a) 1 వ చిత్రమునందలి పెద్దవలయమునకును, క్రిందికొనను, 4 వ, లేక 5 వ, చిత్రమునందలి చిన్నవలయమునకును, సమదూరమున బిగించవలెను (చిత్రము 8).


తర్వాత కొంచెము సన్ననికమ్మిని (చుట్టుకమ్మిని) చుట్టగా చుట్టుకొని దానియొక్క ఒకకొనను, కొక్కెవలె వంచి, ఆకొనను ముందు సిద్ధపఱచుకొనిన ౮-వ చిత్రపు రూపమునందలి ఏదైన నొక నిలువుకమ్మికి, అడుగున చిన్నవలయమునకు సమీపమున బిగించవలెను. (చిత్రము. 9. c d.) తర్వాత చుట్టలోని తక్కినభాగమును కొంచెము



కొంచెముగా విప్పుచు దానిని ఒక్కొక్క నిలువుకమ్మికి మీాదుగా నుంచుచు, అట్లుంచినభాగమును చుట్టుకమ్మిని, నిలువుకమ్మిని చేర్చి సన్నని తంతికమ్మితో కుట్టుచు రావలెను. తంతికమ్మిని గూడ ఒకే చుట్టగా చుట్టుకొని ఉపయోగించవచ్చును. నిలువుకమ్మిని చుట్టుకమ్మిని చేర్చి కట్టునటువంటి తంతికమ్మిని మాటిమాటికి త్రెంచక ఒక కట్టుప్రదేశమునుండి వెంబడినుండు కట్టుప్రదేశమునకు పోవుటలో చుట్టుకమ్మికి ఊరకే చుట్టుచు పోవలెను. అట్లు చేయుటవలన తంతికమ్మిని ఒకొక్కచోట త్రెంచవలసినయక్కర యుండదు.

ఈవిధమున నిలువుకమ్మిపై చుట్టుకమ్మితో చుట్టుచు, ఈరెండుకమ్ములు చేరుచోట తంతికమ్మితో కట్టుచు, పైయంచున గల పెద్ద వలయమువరకును రావలెను. తర్వాత చుట్టుకమ్మికొనను కొక్కివలె వంచి దానినిలువు కమ్ములలో నొకదానికి బిగించవలెను.

పిమ్మట ఉట్టిని వ్రేలాడగట్టుటకు మూడు కమ్ములను (చిత్రము ౧౦. m, n, p.) నిలువు కమ్ములనొకటివిడిచియొకదానికి (alternately)పై వలయమునకుసమీాపమున p, r, s లవద్ద చూపినవిధమున బిగించవలెను m, n, p అనుకమ్ముల పై కొనలను,చిత్రము౧౧నం దీవిధముగుకొక్కికె(ముందటివ్యాసములందు వర్ణించబడినది)బిగించవలెను. పూర్తియయిన ఉట్టిచిత్రము౧౦యందలిరీతిగ నుండును.



ఎ ఱ్ఱ గు డి గు ట్ట

చిత్రకారుడు: శ్రీ పి. విశ్వనాథముగారు.

3

ఈ తొలిశుక్లపక్షనిశ లేఁదెడు నస్ఫుటచంద్రకాంతి, అ
జ్ఞాతప్రవాసజీవితవిషాదరహస్సుఖ మేమొ! పూర్వబా
ధాతమసంపునుస్మసకఁ దారెడుకౌతుకరేఖ లారు నా
లేఁతతలంపులై కళవళించెడు నల్లెడ సన్నవెన్నెలల్.

నాలుగుదిక్కులన్ వెలుఁగునారు పొలాలను నాటి, తళ్కుక్రొం
బూలపిసాళితావు లెగఁజోసెడు నీనెలబాల, ఏరుచి
శ్రీలలితమ్ములైన వనసీమల నేలునొ! తారకాలతాం
తాలయపాళి నేల దరహాససుధల్ తెలిసీరుగట్టునో!

నీలవిశాలనందనవనిన్ నెలకొన్ననిశాప్రశాంతి నే
పూలతలంపు లచ్చరలముచ్చటలన్ అరవిచ్చుచున్నవో!
తేలున తత్పరీమళము దివ్యనదీపులినాల? ఏరుకోఁ
జాలనిపేదకోరికలు సాగును వెన్నెలదారులన్ శశీ!

* * * * * *

ఆ తెలిమబ్బుచాలు నడయాడెడు నేచలిగాలిమేడలో!
రాతిరు లప్సరోంగనలు రాగిలి స్వైరవిహారవాంఛ లు
ఉఱ్ఱూఁతల నూఁప, మందపవనోర్ములఁ దూఁగెదరేమొ! మోహదా
హోతురలై, సముజ్జ్వలసుధాలయవీథుల నందుఁ దేలుచున్.

కను తెలకావికో ప్రణయగాయని, యేపనకన్య, కందరాం
గణసుమమందిరాంతమున, గాదిలిలేసెలపాట గాటుగా
విన చవి గాచి, నీట ప్రతిబింబితుఁ డైనమృగాంకుఁ జూచి యే
చినకిమకన్ కటాక్షసితశీతలనారసముల్ నిగుడ్చునో!

మునిముసినవ్వులన్ ప్రణయమోహినినై, సుమనోవికాసలా
లన, నవచైత్రసూమవతి, లజ్జలి, లేవలపుందుమారపున్
ముసుఁగుల నీఁగు నేప్రసవముగ్ధలు, హృన్మధుభారమార్దవా
లనలయి సోలిరో, గుసగుసల్ వలుకన్ బసపచ్చితోఁటలన్.

పూవులతావులే ప్రణయబోధలు, వెన్నెలకోవలైన యీ
త్రోవలు భావనాసురభితోరణవీథులు, తేనెక్రోవు లీ
క్రేవలు ప్రేమముల్ తొలకరించు గళద్రసఘట్టముల్, కళా
శ్రీవిశదమ్ము లామని రచించెడుశేలు, రుచిప్రబంధముల్.

పర్వతదుర్గహర్మ్యముల, భారతపౌరుషపాండితీయశో
గర్వకలాపముల్ చదువఁగా రసపుత్రిక, లస్వతంత్రతా
ఖర్వవిషాదమానరసగర్భముగా; నెలుఁగిచ్చు ప్రాంతప
ర్వోర్వి, వినూత్నజీవ మెగయున్ చకితేందుకళాపథాలలోన్.

ఉన్నతపర్వతాగ్రముల కూఁకొడుచున్ హృదయమ్ము పొంగ నె
న్నెన్నొవిధాల భారతహృదీప్సితసాధుచరిత్రముల్ సమా
సన్నసమీరబాలకుఁడు సానువులన్ బఠియింప, రాగసం
పన్నము లన్నగాంగములు పాడున వేవొ యవేద్యగీతికల్.

అచలాధీశుల హైందవాభ్యుదయగాథాగాధపాండిత్యముల్
రచియించున్ తెలిపూపవెన్నెలలు మర్త్యాంకాల, తద్వన్యవ
ృక్షచయచ్ఛాయల, తద్దరీనిబిడనిశ్వాసమ్ములన్, తజ్ఝరీ
విచలద్బాలతరంగహాసరుచులన్ విన్నాణముల్ పూయఁగన్.

అపుడపు డీమహీధరపదాంతికపావనభూమి మాదుమూఁ
గపరిచయమ్మునన్ జవపుగా పలవింతును నాసొదల్; నగా
ధిపులును సాదరోదయప్రతిధ్వనులన్ నను నూరడింత్రు; నె
య్యపురుచి నొండొరున్ గనుచు, నల్లలయింతుము పూనయామినుల్

ఈనగపంక్తులం దివతళించెడుబాలసుధాకరప్రభా
లీనవిచిత్రజీవకళ, లీల ఘటించెడు భావదృశ్యసం
ధానము లస్తమించు నతిదారుణనాటకవేదనాంకముల్,
మానవమానితాశయసమాధులఁ బోలెడు రాగవల్లరీ!

గోవిందదీక్షితుడు—౨

కురుగంటి సీతారామయ్యగారు, యమ్. ఏ.

ఈయన కర్ణాటబ్రాహ్మణుడని వెనుక విన్నవించితిని. వారిలో హొశని కర్ణాటవంశీయుడు.

"కృతవాసో విమలమతిర్హొశనికర్ణాటకస్సుధీర్ద్విజాగ్ర్య."

"హొసల ఇతి పాఠాంతరం."[1]

మాధవ విద్యారణ్యుడు కూడా యీ హొశని కర్ణాటకవంశమునకు చెందినవాడే. గోవిందునిది వసిష్ఠ గోత్రము.[2] ఈయన దక్షిణ దేశమునకువచ్చుటకుపూర్వము విజయనగర రాజ్యమునకూడ గొప్పపదవియందుండెనో. కాని యీయన వచ్చునాటికి విజయనగర సామ్రాజ్య సూర్య డంబరవీథిని దిగసాగెను. తాలికోటయుద్ధానంతరము (క్రీ. శ. ౧౫౬౫) సామ్రాజ్యము భిన్నమై యెచ్చటివారచ్చట తలదాచుకొను నవసరము వాటిల్లెను. గోవిందదీక్షితు డట్లు వెడలినవారిలో నొకడు. ఈయనయొక్క వైదుష్యశేముషీ విశేషముల కనుగుణముగా నీయనకు తంజావూరున మంత్రిత్వము లభించెను. చెవ్వప్ప విజయనగరమునుండి వచ్చినవాడగుటచేత నచ్చటి కుటుంబముల నెరిగియుండుటచే నీయన నాకర్షించెను. చెవ్వప్ప తాలికోటయుద్ధమునకు సామ్రాజ్యముపక్షమున వెడలినట్లు తెలియుచున్నది.[3] బహుశః ఆయన మరలి వచ్చునప్పుడు గోవిందుడు మనంబునకు వచ్చియుండవచ్చును. తరువాత కొన్ని వత్సరంబులకు మంత్రిత్వ నియామకమై యుండవచ్చును.

ఇది కూడ పెట్టిముహూర్తమున జరిగెనోగాని యీయన మంత్రిత్వకాలము తంజాపురాంధ్ర నాయక రాజ్యమున నభ్యుచ్చకాలము. వేదవేదాంగ పారంగతుడును, నధీత సకల శాస్త్రుడును, నిర్వర్తితాగ్నిష్టోముండును, రాజనీతి కోవిదుండును నగు నీయనను మంత్రిగా నియమించుకొనుటచే మాధవవిద్యారణ్యుని మంత్రిత్వముక్రింద విద్యానగరసామ్రాజ్యము శత్రువులకు గర్వనిర్భేదక మెట్లయ్యెనో యట్లె దక్షిణదేశమున తంజావూరురాజ్యము శత్రువులకు దుర్నిరీక్ష్యమయ్యెను. మధురజింజీలకును తంజావూరునకు యుద్ధము తటస్థించునెడ నెల్లప్పుడును తంజావూరునకే విజయము వాటిల్లుచుండెను.

ఈయన మంత్రిత్వ నియామకమునకు తరువాత చెవ్వప్ప యెక్కువకాలము జీవించియుండలేదు. తరువాతి యిద్దరురాజులును (అచ్యుతరఘునాథులు) నీయనను మంత్రిగాను, గురువుగాను, మార్గదర్శిగాను భావించి యీయనగీటు దాటియుండలేదు. ఎట్టిక్లిష్టసమయమునందును నాయనయొక్క సలహాప్రకారమే చేయుచుండిరి. పెనుగొండనుండి వెంకటపతిరాయ లొకమారు మహమ్మదీయుల దాడికి భయపడి యచ్యుతుని సాయమడిగెను. అప్పుడు గోవిందుని సలహాపంపున నచ్యుతుడు యువకుడగు కుమారరఘునాథుని ససైన్యముగా సాయమంప నాయనయు మహమ్మదీయుల పారదోలి వెంకటపతిరాయలను సుప్రతిష్ఠితుని గావించి మరలివచ్చెను.

"గురో[4]ర్ని దేశాద్గురు రాజ్యకార్య
నిర్వాహకో నీతిపరాధ్వనీనః,
సామంత భూపాలశతానుయాతో
జయప్రయాణాయ సముద్యతోభూత్.
*   *   *   *   *
కర్ణాటసింహాసన కార్యభారం
నిర్వర్త్య సర్వం వినివర్తమానం,

1. భాట్ట చింతామణి ఉపోద్ఘాతము.
2. సాహిత్యరత్నాకరము, ౧ సర్గ; గంగావతరణము, నీలకంఠదీక్షితకృతము. ౧ సర్గ,
3. Kincaid's History of India.
4. గోవిందదీక్షితుడు.

అథాచ్యుత క్ష్మాపతి రాత్మనూనుం
ప్రత్యుజ్జగామ ప్రమదాతిరేకాత్.[1]

అచ్యుతుని తుదిరాజ్యసంవత్సరములలో తంజావూరునకు గొప్ప విపత్తు వాటిల్లునూచనలు కన్పట్టెను. శత్రు మేఘములు చుట్టు నావరించియుండెను. పోర్చుగీసువారికి రాజ్యసంపాదనకాంక్ష నొడమెను. అందుచే వారు తంజావూరువారికి స్నేహితుడగు జాఫ్నా[2] రాజును పదభ్రష్టునిగావించి తద్రాజ్య మాక్రమించుకొనుటయే గాక చోళసుతను నొక దుండగీని ప్రేరించి వానిచేత చోళదేశప్రజలను పీడింపజేయుచు తాము వానికి సాయము చేయసాగిరి. ఇదిగాక తల్లిరాజ్యమగు విజయనగర సామ్రాజ్యమున గొబ్బూరి జగ్గరాజను నొక దుండగీని ప్రేరణమున కుహనీలు గావింపబడెను. ఆజగ్గరాయలు మధురజింజీలకు సాయముకోరి, వారందరుచేరి తంజావూరును ముట్టడివేయుటకు పయనమైరి. తదవసరమున తంజావూరు నామమాత్రావశిష్ట మగునట్లు కన్పట్టెను. అప్పు డచ్యుతరఘునాథులు గోవిందమంత్రిని రావించి కార్యాలోచనసభ యొకటి గావించిరి. అప్పుడు జరిగిన మంత్రాలోచనములు మొదలగు వానినిగూర్చి యజ్ఞనారాయణదీక్షితుడు తన సాహిత్యరత్నాకర కావ్యమున ౧౦-వ సర్గయందు మిక్కిలి రసవంతముగా వర్ణించి యున్నాడు. రెండు శ్లోకములనుమాత్రే మనువదింతును.-

"స సుతో వసుధాసుధాకరో౽సౌ
సహగోవిందమఖీందునా సభాయాం,
సమగా దథ తత్ర గోత్రభేదీ
స జయంతో గురుణా యథామరాణాం.

ప్రభు రేష తదాను భద్రపీఠే
సచివే నాత్మభువం సమం నివేశ్య,
అపరాంగ ముపాశ్రితోపబర్హం
విమతాజ్ఞాత ముపావిశ ద్వితన్వన్.[3]

కుమారునికి మంత్రికిని సమానగౌరవ మిచ్చినట్లు కన్పట్టుచున్నది. తరువాత రఘునాథుడు గోవింద మంత్రికి తనతోపాటు సింహాసనము మీదనే స్థాన మిచ్చినట్లు తెలియును.

"అస్య శ్రీరఘునాథభూబలరిపో
రధ్యాసితార్ధాసనః."[4]

ఈజరిగిన మంత్రాంగమున గోవిందుడు శత్రువులను ప్రత్యేకముగ నొక్కొక్కరిచొప్పున దుమ మాడుమనియు, కలసి యుద్ధముచేయవలదనియు సలహో నిచ్చెను. దానికి తండ్రికుమాళ్లు సంతసించి యట్లె కావించిరి.

"నిహతే యుధి చోళగే నృశంసే
నిహతా ఏవ భవంతి పారసీకాః[5]
నరనాథ నిజాశ్రయస్య బాధే
నయసిద్ధో నకి మాశ్రితస్య బాధః."[6]

గోవిందుని రాజనీతి యప్రతిమానము. తుద కచ్యుతుని రాజ్యము వదలి కుమారుని కియ్యమని గోవింద మంత్రి చెప్పినప్పుడుకూడ ఎట్టి యభ్యంతరము చెప్పకుండ నచ్యుతుడట్లె యొనర్చెను. ఆయన యెట్టి సంతుష్టితో నట్టిపని నొనర్చెనో యీక్రింది శ్లోకములవలన తెలియనగును:—

"నృపధూర్వహతాం నిజే తనూజే
వసుధావాస్తటిసీధరావృతాయాః,
వితనుష్వ రణే వ్యపాయ విశంకో
విమతా నాశు వినాశయ త్వజస్రం."

అని గోవిందుడు చెప్పగా నచ్యుతుడు:—

"విజితా బహవో విశా మధీశాః
బహుధాభోజి వసుంధరా ప్యశేషా,

1. రఘునాథాభ్యుదయకావ్యము, స.7.
2. గ్రంథములలో నీపట్టణము 'నేపాళ'మని వాడబడినది.
3. సాహిత్యరత్నాకరము, సర్గ. 10.
4. రఘునాథవిలాసము, అం. 1.
5. పోర్చుగీసువారి కుపయుక్తము.
6. సాహిత్యరత్నాకరము, 10.

విదుషామపి సంభృతం వ్యతారి
ద్రవిణం కిం పర మస్తి మద్విధేయం.
పరమేత దిహావశిష్యతే
పరమేఽస్మిన్ రఘునాథనామ్ని పుత్రే,
అవనీధర మాకలయ్య శత్రూన్
అవినీతా నమునా విజాపయిష్యే."[1]

రఘునాథుని పట్టాభిషేకమును గోవిందుడే కావించినట్లును, రఘునాథుడు యుద్ధమునకు వెడలునపుడు యావద్రాజ్య భారమును గోవిందునిపై నుంచుటయు మనమిదివరకే తెలిసికొనియున్నాము. రాజునకును ప్రజలకును నెంత రంజకుడు గాకపోయిన నట్లుంచుట తటస్థించునా? మరలివచ్చినవెనుక వారి రాజ్యము వారికిచ్చి తాను తరువాత వృద్ధుడై పోవుటచే విశ్రాంతిగొనెను. మంత్రిత్వమన్న నిట్లుండవలదా? ఈయాంధ్రనాయకరాజులు విజయనగరరాజ కుటుంబమువారివలెనే స్వయముగా నభినివేశమున వైష్ణవులు. విజయనగర రాజ గురువులను తాతాచార్యకుటుంబమువారే వీరికిని గురువులుగా నుండిరి.—

"ఆస్థానే రఘునాథ భూబలరిపో
రాచార్య చూడామణిః
శ్రీమత్తాతయ దేశికస్య భణితి
శ్శృంగార పీఠోజ్జ్వలా."[2]

అయినను విజయనగర చక్రవర్తులవలె నీ గోవిందుని సలహావలన నీతంజావూరునాయకరాజులును తమ యాస్థానమున నన్యమతములకును గౌరవ మొసంగిరి. చెవ్వప్పనాయకుని తుది వత్సరములలో విజయీంద్రుడను నొక మధ్వాచార్యుల కాయన యరివిలిమంగలమను నొక గ్రామమును దానముగా నిచ్చెను.[3] తరువాత రఘునాథునికాలమున సుధీంద్రుడను మరియొక మాధ్వాచార్యునకు కనకాభిషేకము జరిగెను.

"అతుల వివిధవిద్వన్మండలీలాస్యమానః
ప్రథమణి రఘునాథప్రౌఢభూపాలకేన,
నిహితనిఖిలవిద్వన్మౌళిపాదస్సుధీంద్రః
పరజనదురవాపం ప్రాప హేమాభిషేకం."[4]

తుదకు క్రైస్తవులకుకూడా మతవ్యాపనమున కాటంకములులేక గుళ్లుకట్టుకొనుటకు స్థలాదులుకూడా యొసంగబడెను.[5] మత సహిష్ణుత్వము రాజ్యమునకు పునాది. ఇట్టి విషయమున గోవిందదీక్షితుడు రాజులకు మార్గదర్శి. గోవిందుని సలహాపైన శివవిష్ణుభేదము లేకుండ నీరాజులు దేవాలయములకు కైంకర్యములను సల్పినట్లు కన్పట్టును. శ్రీరంగమునందలి రంగనాయకులను, రామేశ్వరమునందలి రామలింగస్వామిని నొకదృష్టితో చూచినట్లు తెలియుచున్నది. అచ్యుతనాయకుడు ప్రతిసంవత్సరమును రామేశ్వరము వెళ్లివచ్చుచుండెడివాడట!

"సందర్శనం కించ స రామసేతోః
అసౌ వకాఙ్క్షీ దనువర్ష మేవ."[6]

గోసాయిలెందరు వచ్చినను వారికి సదావర్తుల నిచ్చుచుండెడివాడట!

"దినేదినే ఽభోజయ దేవ లక్షాన్
గోసాయికా నచ్యుతభూమిపాలః."[7]

"చోళేష్వయం కిం బహునా నరేంద్రః (చెవ్వప్ప)
స్థానేషు సర్వేషు హరేర్ద్వారస్య,

1. సాహిత్యరత్నాకరము, 10.

2. పారిజాతాపహరణ నాటకము. ఈ కుటుంబమువా రిప్పటికిని కుంభకోణమున పట్టరాచారి వీథిలో కాపురము చేయుచున్నారు.

3. Epig. Indica, Vol. XII. 357; Journal of Oriental Research, Vol. III. 154.

4. రాఘవేంద్ర విజయము, నారాయణ కవికృతము, సర్గ 2.

5. Tanjore Dt. Gazetteer-333.

6. సంగీతసుధ.

7- Ibid.

ప్రాకారసౌధప్రముఖా ననేకాన్
నిర్మాయ ధరా మ్ముముదే నరేంద్రః."1

అప్పటి నాయకరాజ్యోన్నతి కీమతసమర్థ్యమే మూలాధారము. రఘునాథుని యాస్థానము దేవేంద్రసభ ననుకరించుచుండెను.

"చిరంతనై ర్నైగమవృద్ధవర్గై
అన్యైశ్చ నవ్యైశ్చ నవయౌవనస్థైః,
షడ్దర్శనీసాగరపారగైశ్చ
మహీసురై రధ్యాషితపార్శ్వభాగః.
కవిప్రవేకైరపి కాళిదాస
మయూరసౌమిల్లిమురారిదేశ్యైః,
కర్ణాటకాంధ్రద్రమిడప్రబంధ
నిర్మాణవిద్యానిపుణైశ్చ కైశ్చిత్.
వాగ్గేయకారప్రముఖై రనేకైః
విచిత్రగీతాదికళాప్రవీణైః,
తథైవ వీణాదిమవాద్యవిద్యా
విచక్షణైః క్వాపి నిషేవ్యమాణః.
నానావిధాశానరపాలవర్గ
సందేశకృద్భి స్సముపాస్యమానః,
ఆస్తే హి భద్రాసన మచ్యుతేంద్ర
తనూభవః శ్రీరఘునాథభూపః."2

గోవిందునికాలముననే తంజాపూరునందలి పెద్ద కోట కట్టబడెను. పుస్తక భాండాగారమునకు కూడా పునాది గోవిందునికాలముననే వేయబడినదని నాయాశయము.

"The manuscripts described here are the results perhaps of 300 years collections, firstly by the Nayaks of Tanjore, secondly after about A. D. 1675 by the Maharatta Princes". 3

"The earliest beginnings of the library must have been about the end of the 16th century when Tanjore was under the rule of Telugu Nayaks who collected Skt. Mss. written in Telugu character". 4

ఈయన మంత్రిగానున్న కాలమున చోళదేశమందలి ప్రజలు కడుపులోనిచల్ల కదలకుండ సుఖజీవనులై రే యీతిబాధలును లేకుండ రెవ్వరివృత్తులయందు వారుండిరి. ఒకవేళ యెప్పుడైన చోరకాదులను దుండగీండ్రు పెచ్చుపెరిగిన చండశాసనులగు రాజులు వారిని వెంటనే శిక్షించుట తటస్థించెను. పదునాల్గవ శతాబ్దమధ్యమున బుక్కరాయల కుమారుడగు కంపరాయలు మహమ్మదీయులను దక్షిణమునుండి తరిమివేసినదాదిగా షూమారు మరల పదునేడవ శతాబ్దమధ్యమున మహమ్మదీయులకు దారివదలినంతవరకు దాదాపు మూడుశతాబ్దములు దక్షిణదేశ మెట్టికాటకములు మొదలగునవి లేకుండ ప్రజలు సుఖముగా నుండిరి. విజయనగరసామ్రాజ్యము దక్షిణదేశమున కిచ్చిన వర మియ్యది. అందు చోళదేశము సుభిక్షమై వరలెను. ఏనాడు రాజరాజచోళుడు (క్రీ. శ. ౧౧-వ శతాబ్దము) కావేరీనదికి యానకట్టకట్టె (Grand Anicut) యుండెనో యప్పటినుండి చోళదేశము శాలి పంట కాలవాలమై యుండెను. కావేరీనీరము కుల్యోపకుల్యలద్వారా దేశమంతయు వ్యాపించి చోళమండలమును 'శాలివనీనిచోళము' గావించెను.5 గోవిందుడును వీనిని అప్పుడప్పుడు బాగుచేయించుచుండుటయే గాక కొన్ని క్రొత్తవానిని త్రవ్వించినట్లు కన్పట్టును. వీనిలో నొకకాల్వకు ఆయన పేరుతో సంబంధము కలదని చెప్పుదురు.6 ఈయనకాలమున ననేకనదులకు మెట్లు

1. సంగీతసుధా.
2. Ibid.
3. Dr Burnell's introduction to the Classified Index of Skt. Mss in the Tanjore Library.
4. Prof. P. P. S. Sastri's essay before the III Oriental Conference, Madras.
5. "అస్తి ప్రభావై రతిమానసీయా చోళావనీ శాలివనీనిచోళా,
సహోత్థజా పూర సరస్వదీర సంపర్కపుణ్యా జనతాశరణ్యా." (రఘునాథాభ్యుదయకావ్యము. ౧.)
6. "అయ్యన్ వైకల్" (కాల్వ)
Annual report of the Madras Archœlogical Survey, 1903-4 .p. 84-85.

కట్టించుటయు, తటాకములు లేనిస్థలముల తటాకములు త్రవ్వించుటయు[1] నదీప్రాంతముల పుష్పమంటపములు నిర్మించుటయు, దేవపూజకొఱకు నందనవనముల నాటుటయు, శిథిలములైన దేవాలయములను జీర్ణోద్ధరణము గావించుటయు మొదలగు ననేకకార్యములు జరిగెను. విద్యావ్యాపనమునకై దేవాలయముల సమపరింపజేసి వేదశాస్త్రపాఠశాలల నెలకొల్పెను. జాగ్రత్తగా చూచి పన్నుల నివ్వలేనిస్థితి తటస్థించినప్పుడు సమయోచితముగా వానిని రాహితిచేయుట తటస్థించెను. పన్నులను వసూలుచేయుటకు ప్రత్యేకముగా ఉద్యోగముల కల్పించక గ్రామసముదాయముపై పెద్దలనియమించి తత్ప్రాంతపు పన్నులు వారు వసూలుపరచునట్లేర్పాటుచేసెను. పన్నులు ద్రవ్యరూపమునను ధాన్యరూపమునను కూడ చెల్లింపబడుచున్నట్లు కన్పట్టును.

గోవిందుని కాలమున నిప్పటివలె ప్రభుత్వము శాఖోపశాఖలై ప్రజలను పన్నులకొఱకెంత పీడింపవలయునో యన్నివిధముల పీడించుట యాచారముకాలేదు. మరియు ప్రజలవద్ద కొన్నకప్పము తిరిగి రాజుద్వారా ప్రజలకే ప్రవహించుచుండెనేగాని పరదేశములకు కొంపోబడుటలేదు. ముఖ్యప్రభుత్వోద్యోగులునల్గురు. —

1. మంత్రి.
2. దళవాయి (సేనాని).
3. రాయసము (కార్యదర్శి).
4. తోశీఖానా అధికారి (కోశాధ్యక్షుడు).

ఒక్కొకప్పుడు మంత్రియు, దళవాయియు నొక్క వ్యక్తిగా నుండెను. గోవిందదీక్షితు డెన్నడును సేనలను నడిపినట్లు తెలియదు. కాని యుద్ధకార్యాలోచనలందును, వ్యూహములు పన్నుటయందును సమర్థుడు. రాజ్యముయొక్క మంచిచెడ్డలు రాజుపైనను, సలహో నిచ్చు మంత్రిపైనను ఆధారపడియుండెను. వారిద్దరును పరాక్రమవంతులై మంచివారైన ప్రజలు సుఖించుచుండిరి; చెడ్డవారైన పీడింపబడుచుండిరి.

విద్య లన్నిజాతులందును నుండెనని చెప్పుటకు శూద్రుడైనను పండితకవియగు రఘునాథుడే సాక్ష్యము. 16, 17-వ శతాబ్దములందు వేదశాస్త్రము లింకను నమ్మబడుచు వర్ణాశ్రమధర్మములు సడలలేదు. అందుచే విద్యలన్నియు పఠింపబడుచుండెను. వానికి రాజాదరణము పట్టుకొమ్మ. విజయనగర సామ్రాజ్యము కవులకును, పండితులకును ఎట్లాకరమయ్యెనో యట్లే దక్షిణమునందు మధుర తంజావూరు జింజీలు మొదలగు స్థానములు పండితులకును, కవులకును నవలంబనము లయ్యెను. వేలూరున నప్పయ్యదీక్షితులు సభనలంకరించుచుండెను. మధురయందు నీలకంఠాదు లలంకరించిరి. జింజియందు రత్నఖేట శ్రీనివాసదీక్షితు డాస్థానవిద్వాంసుడుగా నుండెను. తంజావూరున కవిపండితశిఖామణియగు గోవిందయజ్వ మంత్రిగానే యుండెను. ఇంక విద్యలకేమికొదువ? ఈ శతాబ్దములకాలము సంస్కృతాంధ్రద్రవిడకర్ణాట విద్యావ్యాపనమున కత్యుచ్ఛకాలము.[2] వెనుక నుదహరించిన రఘునాథసభనుగూర్చిన వచనమువలన తత్కాలమున తంజావూరాస్థానమున "కర్ణాటకాంధ్రద్రమిడప్రబంధనిర్మాణకర్తలు"ను, "కాళిదాసహొమిల్లి మురారిదేశ్యులగు సంస్కృతకవులు"ను కలరని తెల్లమగుచున్నది. అప్పుడీ దక్షిణదేశమున విద్య లెట్లు వ్యాప్తములై యుండెనో తెలియచేయు నీ క్రింది శ్లోకము నుదహరించుచున్నాను:—

"త్రేతాగ్నిధూమాకులవీథికాంగణే
గృహే గృహే యత్ర వసంతి సూరయః,
అధీతసర్వశ్రుతయః కథాంతరే
వినిర్జితప్రత్యనుమానవేదినః."[3]

1. కుంభకోణమునందలి మహామఖ సరస్సీయన నిర్మించినదే యందురు.

2 "The 16th and 17th centuries in the history of South India witnessed a large number of Sanskrit poets and philosophers. That period to say the least, was the golden age of Sanskrit revival in recent times. Most of the important writers of South India flourished during this period. The names of Appayya Diksita, Nilakantha Diksita, Govindadiksita, Yegnanarayana Diksita, Venkatesvara Diksita, Srinivasa Diksita, and Rajachudamani Diksita, are a few among the most famous." (Introduction to Rukminiparinaya)

3. తత్త్వచూడామణిప్రకాశవివృతి, ధర్మరాజాధ్వరికృతము.

అభినవాంధ్ర కవితాపితామహుని కవితావినోదములు

మండపాక పార్వతీశ్వర శాస్త్రిగారు

౧

మహారాజుల యాస్థానములలో నున్న మహాకవులు తమ కవితాప్రవాహము లను ప్రబంధనిర్మాణములకు మాత్రమే కాక, చిత్రవిచిత్ర చతుర్విధకవితానిర్మాణములందును వినియోగించియున్నారు. "శతకోపతాపసప్రసాదాసాదితచతుర్విధకవితామతల్లి కాల్లసాని పెద్దనార్య" యని వ్రాసికొన్న పెద్దనార్యుని కవితావినోదములు నేఁడు లభ్యములు కాకుండుట విచారాస్పదమై యున్నది.

అభినవాంధ్రకవితాపితామహులని ప్రఖ్యాతి గాంచి, కీర్తిశేషులైన బ్రహ్మశ్రీ మండపాక పార్వతీశ్వరకవీశ్వరులు శ్రీబొబ్బిలి, వేంకటగిరి ప్రముఖ రాజాస్థానములలోఁ జూపిన కవితావినోదములలోఁ గొన్నికొన్ని మనకు లభ్యములై యున్నవి. వానిని బత్రికాముఖమునఁ బ్రకటించినచోఁ గవిలోకము సంతసించునని క్రమక్రమముగా నొక్కొక్కటియును బ్రకటించుచున్నాను.

అముద్రితగ్రంథచింతామణ్యధిపతులు ప్రకటించిన శ్రీపార్వతీశ్వరుల స్వీయచరిత్రలో నిట్లున్నది :—

'మఱియు నద్ధాతలో వఱపు పెట్టఁగఁ జూచి,
గుఱుతుఁ దప్పక వాన కురియునట్లు,
మంచిపద్యములు గావించి తెండని రంగ
రాయవిభుం డాదరమునఁ బల్క.
సీమీఁద భారంబు నే నుంచి, యమ్మృతబీ
జాక్షరఘటితపద్యంబు లైదు
పంచరత్నము లనఁ బఠరించి, నవరత్న
పద్యయుక్తముగఁ దత్ప్రభున కొసఁగఁ
గా కతాళీయనయమున గాలివాన
కురియఁ జేసితి నది మాన్పఁ గోర మాన్పి
తౌర, యతివృష్టికష్టహరాష్టకమున
హరిహరేశ్వర దేవ, మహానుభావ!'

దీనినిబట్టి, ధాతృసంవత్సరమున వానలేమిచే లోకము బాధపడుచుండఁగా, బొబ్బిలి పురాధీశ్వరులైన శ్రీ వేంకటశ్వేతాచలపతి రంగారావుబహద్దరువారి యాజ్ఞపై శ్రీపార్వతీశ్వరకవులు పంచరత్నములును, నవరత్నములును రచింపఁగా వెంటనే గాలివాన యారంభించినట్లును, ఆసమయమున నతివృష్టికష్టహరణాష్టకమును శ్రీ శాస్త్రిలవారు రచింపఁగా నాగాలివాన వెంటనే యాఁగిపోయి నట్లును గనుపట్టుచున్నది. తమ యాత్మచర్యలో శ్రీశాస్త్రిలవా రసత్యము చెప్పుకొనవలసిన యావశ్యకత లేదు. అంతే కాక, శ్రీశాస్త్రిలవారితో సమకాలికులై, వారి యనంతరము చాలకాలము సజీవులై యుండిన కొందఱితోఁ,

ప్రసంగము చేయఁగా, నది యథార్థమనియే వారును తెలిపిరి.

మహాకవులనుగూర్చిన యిట్టివింతలు పెక్కులు వినియేయున్నాము. కావున శ్రీ శాస్త్రిగారి వాక్యములు సత్యములనియే మేమును నమ్ముచున్నాము. ఆపద్యము లీక్రింద వ్రాసియున్నాము.—

పంచరత్నములు

వందారూద్ధరణంబు నీకు సహజ
వ్యాపార మంచుం గదా
వందిప్రక్రియ వేదశాస్త్రములు నై
వారంబుఁ గావించు మే
ముం దోయార్థులమౌచు వందనశతం
బుల్ చేసి, ప్రార్థించుచు
న్నం దాత్పర్యముఁ దీర్ప వేల చెపుమా
నమ్మించి సర్వేశ్వరా!

వింతై తోఁచు భవచ్చరిత్ర మయయో
విశ్వంభరాతాప మీ
వింతైనం దిలకింపవైతివి; తులా
వృష్టిం బ్రసంగింతు వా
వంతైనన్ మఱి కన్యలోఁ జినుకు లే
దాలస్య మిం కేల, యీ
వంతల్ దీరఁగఁ బండునట్లు ధరలో
వర్షింపు సర్వేశ్వరా!

వంచింపం దొరఁకొంటి వేల చెపుమా
వర్షంబు హర్షంబునం
గొంచెంబైన ఫలానుకూలముగ మా
కుం దోల్తఁ గల్గించి, యీ
కించిన్మాత్రజలావసేకమున కే
కే ల్సాఁచి, యాచించినం
గంచుంగంచు నుపేక్షచేసితివి, యు
క్తం బౌనె, సర్వేశ్వరా!

శ్రీదేవిం గని, దానితండ్రి వసువుల్
చే నంటలే కయ్యయో
భూదేవిం గని, తత్ప్రజల్ తనియఁగా
భూయఃపయోదాన ర
తౌదక్షత్వముఁ జూపవైతి విది లో
కశ్లాఘ్యధర్మంబె, లే
దే దాక్షిణ్యము పక్షపాత మిది గా
దే నీకు సర్వేశ్వరా!

శ్రీసద్మంబగు పద్మ మంబువులలోఁ
జెన్నొందు, సస్యంబువుల్
నీసంకల్పమునం జనించు, గృహిణీ
సంతుష్టికైనన్ జగత్
కాసారాదులు నిండుచందమున సద్
వర్షంబు గల్గింప రా
దా, సస్యంబులు పండి భూజనులు మో
దం బంద సర్వేశ్వరా!

నవరత్నములు

వినయపూర్వకముగా వృష్టిఁ గోరెడువారు
వాన లేదని మది వగచువారు
వర్షంబు రాదని హర్ష మూననివారు
జడి లేమి నలజడిఁ బడెడువారు

సస్యంబు లరసి, నష్టము వచ్చె ననువారు
మనెడు మార్గ మెఱుంగ మనెడువారు
జీవనలోపంబు సిద్ధించె ననువారు
కనికరింపఁడె దేవుఁ డనెడువారు
నగుచు, ధృతి లేక, వెడవెడ నగుచు మిగుల
దిగులుపడుచున్న మనుజులదిక్కుఁ జూడ
కున్నకత మేమి, జగములఁ గన్నసామి
వయ్యు నో దేవదేవ, మహానుభావ!

వీనులు లేకున్న వినువాఁడవే కదా
మనవి సేయుచునున్న విన వదేమి?
కన్నులు లేకున్నఁ గనువాఁడవే కదా
కరుణార్ద్రదృష్టివై కన వదేమి?
యడుగులు లేకున్న నడచువాఁడవు కదా
జీవనంబు లొసంగ రా వదేమి?
తనువు లేకున్నను గనుపింతువే కదా
ప్రార్థించుచున్నఁ గన్పడ వదేమి?
యాగ్రహము డింప వేమి, యనుగ్రహింప
వేమి, యాదరవగ్రహం బెడప వేమి?
విడుచుతఱి గాదు, నిగ్రహావేళ గాదు
వానతఱి, దేవదేవ, మహానుభావ!

స్మరియించినంతనే కరి నేలితి వటందు
రానాఁటి కరుణ యేమయ్యె నేఁడు
తలఁచినయంతనే ధర నేలితి వటందు
రానాఁటి కరుణ యేమయ్యె నేఁడు
శరణన్న ప్రహ్లాదుఁ గరుణించితి వటందు
రానాఁటి కరుణ యేమయ్యె నేఁడు
పాహి యటన్న ద్రౌపది నేలితి వటందు
రానాఁటి కరుణ యేమయ్యె నేఁడు

మానవులు వాన లేక దివానిశంబు
మదిని దహాతహాపడి బతిమాలుచున్న
వినియు విననట్టు లుంటి వేమనఁగవచ్చు
నయ్య యో, దేవదేవ, మహానుభావ!

జగదంతరాత్మవై నెగడుచుంటివి గదా
జగదుపద్రవశాంతి సలుపవలదె?
జగదీశ్వరుండవై నెగడుచుంటివి గదా
జగదనర్గళరక్ష సలుపవలదె?
జగదాదికర్తవై నెగడుచుంటివి గదా
జగదభ్యుదయవృద్ధి సలుపవలదె?
జగదేకమూర్తివై నెగడుచుంటివి గదా
జగదభిమానంబు సలుపవలదె?
యెప్పుడును లేని కాఠిన్య మిప్పు డూని
కఱవు దీఱంగ వర్షంబు గలుగఁజేయ
కున్నకత మేమి, నేరము లున్న సైఁచు
టపయశమె, దేవదేవ, మహానుభావ!

సూర్యోదయంబున సుడిగొనెఁ దాపంబు
చంద్రోదయంబునఁ జలువ లేదు
తగు నభ్రకమున వాతము గ్రమ్ముకొనివచ్చె
ననుపానమునకు నీరైన లేదు
పథ్యంబునకు వరి పండుటయే లేదు
తృణము లే దావు పా లిచ్చు నెట్టు
లంతకంతకు ఘనం బగుచునున్నది తృష్ణ
భయకంపములు మనోభ్రమయుఁ బుట్టె
నిట్టిపట్టున దయ పుట్టి యెట్టులయిన
ఘనత వహియించి, యమృతంబు గరుణ నిచ్చి
జగదవగ్రహరోగశేషం బడంచి
యశము గొను దేవదేవ, మహానుభావ!

ఒకయూర నొకయొూర నొకకొంత వర్షించు
నొకయూర నదియు లే కూరకుండు ;
నొకయూర పరియూకు లుడుచుట లేదు, వే
ఱొకయూర నుడిచిన నుడుకుఁ జెందె;
నొకయూర నతివృష్టి నున్న నీరును బోవె
నొకయూర మెట్టపంటకుఁ గొఱంత ;
యొకయూర గోరంతయును దున్నుటయె లేదు
పాటపాటగఁ గొన్ని పండవచ్చు;
సాముదాయికముఁగ నెల్లగ్రామములకుఁ
బాపుపంటైనఁ బండునో పండకున్నొ
తెలియ దిఁకనైనఁ గలిగింపు దివ్యవృష్టి
నవనిపై, దేవదేవ, మహానుభావ!

సస్యానుకూలవర్షము లేక వారాశి
తీరున ఘోషించు నూరు నూరు ;
నేయూరఁ జూచిన నెదిరివారలఁ గాంచి
వర్షవార్తలు వినవచ్చువారు ;
వచ్చువారిమొగంబు ఆచ్చవోవుచునున్న
ధరవర లడిగి మిన్నరయువారు
నరయువారలదృష్టి కగపడు మేఘంబు
మటుమాయమైన నైమఱచువారు
వెఱచువారును, దీనులై పఱచువారు
నఱచువారును నైన యీనరుల నరసి
దొరసి వర్షింప వింతైనఁ గరుణ లేదె
హరిహరీ, దేవదేవ, మహానుభావ!

వరదలువారంగ వర్షించునదిపోలె
నురుమూర్తివై మేఘ మురుముచుండు
ధ్వజహాని యగునని తలఁచునదియుఁ బోలె
గాలి యూవచ్చు మేఘాలిఁ జిమ్ము
తనదొరమహిమంబుఁ దలఁపించునదిపోలె
జగ మశ్రువర్షంబు జగతి నింపు

* * * *

నింతియే కాని, జనుల కావంతయైన
వంత దీఱంగ వర్షించి వింతయైన
దంతురఖ్యాతి కొడిఁగట్టఁ దలఁపవైతి
వయ్యయొూ, దేవదేవ, మహానుభావ!

చెరువులు నిండ నచ్చెరువుగ వర్షించి
కఱవు దీఱఁగఁ బంటఁ గలుగఁ జేసి
నరుల నందఱ ధర్మనిరతులఁ గావించి
సతులను సంపదున్నతులఁ జేసి
ప్రజలకు రాజానురాగంబు గలిగించి
రాజులకుఁ బ్రజానురాగ మొసఁగి
సూచీమశూచీవిషూచీపిశాచిని
శాచరోపద్రవశాంతిఁ జేసి
నిత్యకళ్యాణపూర్ణులై నిన్నుఁ గొలిచి
యిష్టసిద్ధుల నొందున ట్లెల్లవారి
నరసి రక్షింపు మనుచు జోహారు సేతు
నన్వహమ్ము, దేవదేవ, మహానుభావ!

ధవళ కూర్మనాథశర్మ

సీరిపి ఆంజనేయులుగారు



ధవళ కూర్మనాథశర్మ

౧. ప్రస్తావము

సదభ్యాస దురభ్యాసములలోఁ దేనిఁ గాని మానివలోడనే తాను చాలాసునఁ జేయ సంకల్పించుటయుఁ, జేయుటయు మానవునకు నిసర్గస్వభావమగు విషయము. కాని యుత్తమవ్యాపారములపట్టున నక్కఱ గలవారు లోకమునఁ దక్కువ యగుటయు సహజమె.

ఇది సదభ్యాసమని తెలిసి, దాని సత్ఫలాతిశయమున నాచరణమున నునిచి, యామూలోత్సాహమునే తుదిదాఁక శ్రద్ధతోడ సాగింపఁజూనువారు మిక్కిలియుఁ దక్కువయనుట పొరపాటుకాదు.

పసితనమున నొకయాచార్యునికడ నేదే నొక కళాశాస్త్రము నాచీమునుప్రాయముగ గ్రహించి, యేకలవ్యునివగిదిఁ దదేకనిష్ఠతోడ దానిని సాగనమొనర్చుచు, నడుమనడుమఁ గ్రొంగ్రొత్త పరిశోధనలకుఁ దూఁకి, తన్మూలమునఁ దాను గనుఁగొనిన యుపయోగముల నాచిన్నవయసునందే ప్రపంచమునకుఁ జాట సాహసించువారలు చాల నరుదనఁ దగును. సువిశాలమగు యౌవనాంధ్రమండలమున ధ్రువనక్షత్రముఁ బోలు నిట్టివ్యక్తు లేయొకకొందఱో గదా ?

దేహమున జిగియు, బిగియు మొలకెత్తుటకు మునుపే, హోమున నూహాఁగువికాసము లంకురింపకుండఁగనే, యౌవనప్రాదుర్భావ మింకను దలయెత్తుటకుఁ బూర్వమే, నిసుఁగుపల పరిశ్రమలలో మొదటిది యగు వ్యాయామ యోగాభ్యాస నియమమునకుఁ బూని, తదీయ యోగాభ్యాసవిశేషమున నాత్మపరిశోధనలకు దొరఁకొని, యందువలనఁ జెక్కు ప్రయోజనముల స్వానుభవమున నెఱింగి, సిద్ధముం జేయ్యఁ దనపరిశ్రమమువలని ఫలములను జాలు ప్రాయముననే భారతప్రపంచమునకుఁ జూపి, మహాజనులవలన వినుతులను, బిరుదసత్కారములను బడసిన యపురూపపు టాంధ్రమూర్తులలో నొక్క వ్యక్తి మన ధవళ కూర్మనాథవీరుఁడు. అట్టి యాతని చిత్రమగు జీవితభాగము, ఆతనివంటి యువకలోకమున కొక్కింతయైన సహకరింపఁగలదని తలంచి యందును గూర్చి కొన్ని పఙ్క్తు లిట వ్రాయఁ బూనితిని.

౨. జన్మము

శ్రీకూర్మనాథునితండ్రి లక్ష్మీనరసింహము; తల్లి నరసమాంబ, కులము కోనసీమ ద్రావిడబ్రాహ్మణసంబంధము; వాధూలసగోత్రము; యజుర్వేదసూత్రము; జన్మము ౧౯౦౮-వ సంవత్సరము నవంబరున; జన్మస్థల మేకతాళ్లపురము (ఒంటితాడి యగ్రహారము). అది విజయనగరమునకు సమీపమున రెండుమైళ్లదూరమునఁ గలదు.

3. విద్యాభ్యాసము

బాల్యమున నీకూర్మనాథుఁడు చాల సలుపగఁ బూబికపుడికవలె నుండెను. శరీరదౌర్బల్య మత్యధికమనుట తన్నివారణకయి యాతనియం దెట్టిప్రయత్నము మొలకెత్తినది కాదు. ౧౯౧౯ లో విజయనగరకళాశాలయం దతఁడు నాలవఫారము చదువుచుండుసమయమున

నచ్చట సుప్రసిద్ధవ్యాయామకళావిశారదుఁడగు శ్రీ బులుసు రామజోగిరాయని ప్రదర్శనములఁ జూచుట సంభవమైనది. అట్టితఱి రామజోగిరాయని శరీరపాటవము, కండరబలము, దేహసౌందర్యము కూర్మనాథున కాశ్చర్యముఁ గొల్పియుండును. ఆసమయమున రాయని యంగపుష్టియుఁ జక్కని యారోగ్యబలమును బొందవలయునను కుతూహలము నయితే మావిద్యార్థిలో మొలకెత్తుటగూడ సహజమె. తోడనే యతఁడు రాయనికడ శిష్యత్వముఁ బొంది, తొమ్మిదిమాసములు క్రమపద్ధతి ననుసరించును పట్టుదలతో వ్యాయామపరిశ్రమ మొనర్చుఁ యచిరకాలముననే యుత్కృష్టమగు దేహపటుత్వముఁ బడయఁగల్గెను.

కూర్మనాథశర్మ విద్యార్థిగా నున్నపుడే పదునాఱవయేట, ౧౯౦౦ లోఁ దాఁ జదువుచున్న కళాశాలలోఁ గొన్ని బలప్రదర్శనములు గావించి, సహపాఠుల నాశ్చర్యపరవశులనుగ నొనరించుట, వ్యాయామయోగమున నీయనకుఁ గల యాత్మాంతాభిమానమును, పరిశ్రమమునందలి యాతని యకుంఠితదీక్షను జాటఁగలదు. అయిదవఫారమునఁ జదువుచుండి, బాలభటవర్గమునఁ బ్రవేశించి పాటుపడుటతో, జనహితకైంకర్యవిధానము నించుక చవిఁగొను భాగ్యము చిఱుప్రాయముననే యీ పట్టిసాధ్యుని కొనఁగూడినది.

౪. వివాహము

కుమారుఁ డింకను జదువుచున్నట్టే (పదునాలవయేట), కూర్మనాథునకుఁ దలిదండ్రులు వివాహము గావించిరి; కాబట్టి పదునాఱవయేఁడు దాటకపూర్వమే ౧౯౦౦ లో, నీతనికి గార్హస్థ్యధర్మ మవలంబింపవలసి వచ్చినది. ౧౯౦౧ లోఁ బ్రవేశపరీక్షకుఁ గాఁబోలుఁ జదువుచుండి, సహాయవాదసిద్ధాంతానుసారము కళాశాలను వదలివెళ్లిన యువకులలో నీకూర్మనాథుఁడు నొక్కఁడు. ఈతఁడు తనజననీజనకుల సమ్మతిని గోరక, స్వేచ్ఛతో నల్పిన కార్యములలో, సహపాఠులతోఁ దాను విద్యాశాలనుండి బయటికి వచ్చి, సహాయనిరాకరణసిద్ధాంతసూత్రములపైఁ బాటుపడ సంకల్పించుట మొట్టమొదటిది.

౫. కాశీయాత్ర

కూర్మనాథుఁడు బాల్యమునుండియు నాకు మఱుఁగుపడిందియవలె వర్తించియున్నను, దవలోఁ బొడమిన తాత్కాలికోద్రేక మామఱుఁగును దాఁటఁజేసినది. కాని యిట్టిస్వేచ్ఛానువర్తనము తలిదండ్రులకు నచ్చనేరదు గదా? వారు కోపించి దండింతు రనుభయము నాతని కగ్గలమే. కావున, కార్యాంతరము తోఁచమి నెవరికిని దెలుపకయే యాయువకుఁడు గ్రామాంతరము పరుగిడెను. అప్పటినుఁ బవిత్రదంగసందర్శనాకాంక్ష యాతనిలోఁ గొనలుసాగినది. చివరకు భారతదేశ పుణ్యక్షేత్రములలో నగ్రస్థానము వహించినదగు కాశీనగరముఁ గాంచుటకు నాతఁడు కృతసంకల్పుఁ డయ్యెను. చేత ఱొక్కము లవమేని లేదు. కాని యూతకొంతఁ దీర్చుటకుఁ దాను నేర్చిన వ్యాయామకళే సాధనముగ లేకపోలేదు. మార్గమున నందందుఁ బ్రదర్శనములఁ గావించుచు, నాప్రదర్శనములవలన దొరకెడు ధనమును వ్యయములకు సరిపెట్టుకొనుచుఁ బోయి పోయి, ౧౯౦౩ లో నీతఁడు వారణాసిఁ బ్రవేశించెను. అచ్చట నెనిమిదిమాసము లుండినను, కూర్మనాథశర్మ తనకాలము నిరుపయోగముగఁ గడపినవాఁడు గాఁడు. ఆప్రాంతమునందలి యువకులు రమారమి నలువదిమంది వ్యాయామయోగకళారహస్యవేదు లగుట, నీతని కాలసద్వినియోగమునకయిన యుచితమగు ఫలము. పిమ్మట నీతఁ డాసంవత్సరాంతమున విజయనగరమునకు వచ్చి పదునెనిమిది మాసములు స్వస్థలముననే యుండెను.

౬. ఉత్తరహిందూస్థాన సందర్శనము

౧౯౦౮ వ సంవత్సరము జూనునెల నడుమ, దేశాటనమొనర్చు సంకల్పమున, కూర్మనాథుఁ డుత్తరప్రాంతమువంక బయలుదేఱెను. ఆతఁడు స్వార్జితవిత్తముతోడనే మధ్యపరగణాలలోను, మధ్యహిందూస్థానమునను సంచారముసల్పి, రేవాసంస్థానమునఁ గొంతకాలము వసించెను. చరిత్రప్రపంచమునఁ జిరకాలము క్రిందటినుండి నేటిదనుక, మహావీరక్షేత్రమని విఖ్యాతిఁ గాంచిన రాజపుత్రస్థానమున, ఉదయపురము, జయపురము, జోధపురము, బన్స్వార, ఇందూరు, బూంది,

భరతపురము, రాయపురము, రాయగడము, గంగాపురము, సాహోవత్, శైలాన మున్నగు సంస్థానములీతని సందర్శించినవి.

౭. బిరుద లాభము

హర్మనాథుఁడు చూచిన భాగములలో నాతని ప్రదర్శనములకుఁ జా లీయనిది కాని, యాతని సత్కరింపనిది కాని సంస్థాన మొక్కటియుఁ గలుగలేదు. ఇట్లు జయసిద్ధిగఁ బయనము సాగించుచు, సదయపురములో నీతఁడు బలప్రదర్శనము గావించుచుండ, నాప్రదర్శనమునకు విచ్చేసిన భారతధర్మమహామండలి యుద్ధారకులగు జ్ఞానానంద మహారాజులుంగారు, హర్మనాథుని ప్రదర్శనముల కాశ్చర్య మంది, యిట్టి చిఱుతేదనముననే యభిమన్యునివలె సామర్థ్యాతిశయము వెలయించుటం బట్టి, యాతనికి 'కలియుగాభిమన్యుఁ' డనుపట్టము నొసఁగిరి. మఱియు "Indian Youngest Sandow", "All India Fame", "India Hercules", "ఆంధ్రదేశరత్న" మను బిరుదములు పయితో వీనికొరకు కొసఁగఁబడినవి. ఈసందర్భముననే, శ్రీహర్మనాథుఁడు మాళవకాశ్మీర ఘూర్జర దేశములందుఁ గూడ సంచారము గావించి, ౧౯౨౭-వ సంవత్సరమధ్యమున బొంబయినగరము చేరి, యందు నాల్గయిదు నెల లుండి, కొన్ని ప్రదర్శనము లొసఁగి యనంతరము జన్మభూమికి మరలెను. తరువాత విజయనగరమున హనుమాన్ వ్యాయామశాల యొకటి నెలకొల్పుట సంభవమైనది.

౮. దక్షిణ దేశాటనము

దక్షిణదేశమున సుప్రసిద్ధ స్వతంత్రరాష్ట్రమగు మైసూరికి హర్మనాథశర్మ ౧౯౨౮-వ సంవత్సరమున నచటి మహారాజగారిని సందర్శించెను. ఆసమయమున, రాజధానీనగరమునం దాతఁడు గావించిన ప్రదర్శనములు రెండుమాత్రమే. తరువాత చూచినది చెన్నపట్టణము. అందు ౧౯౨౮—౨౯ సంవత్సరములలో జరిగిన ప్రదర్శనముల కార్యము కొంత యధిక మనఁదగును. ఇది హర్మనాథుని యాచార్యుఁడగు రామజోగిరాయనితోఁ గూడ నైనది. ఈప్రదర్శనములతోపాటు, తిరువళిక్కేణిలో నొకటియు, జార్జిటౌనులో నొకటియు రెండు వ్యాయామశాలలు స్థాపించుట యాగురుశిష్యులకు సాధ్యమైనకార్యము.

౯. ఆంధ్ర దేశము

అన్యప్రాంతములలోవలె హర్మనాథున కాంధ్రభూమిలోఁ జాలినంత ప్రోత్సాహము, గౌరవాదరములు లభించినటు లగపడదు. అందులకు హేతు వాంధ్రదేశమున నాతనిగూర్చి యంతగఁ దెలిసియుండకపోవుటయే యగునేమో! రాయలసీమలోఁగూడ, నీశర్మవ్యాయామయోగరంగములు నెలకొల్పుటకుఁ బ్రయత్నింపక పోలేదు. అనంతపురము కడప మండలములలో నాతని పూనిక కొంతవఱకు సాగివచ్చినది. వ్యాయామశాలలు రెండందు సంస్థాపితము లైనవి. ఇందువలన నాయిమండలములయందలి యువకులలో, ముత్సాహప్రియులలోనే కాక తదితరులలోను, వ్యాయామకళాభిమానము, నభిరుచియు హెచ్చె ననఁదగును.

౧౦. వివిధ ప్రదర్శనములు

దక్షిణదేశమున 'దక్కనుశాండో' యని ప్రసిద్ధిఁగాంచిన వేంకటస్వామినాయఁడును, భారతలోకమునందంతట, నొకప్పుడు ప్రపంచమునం దితరదేశములఁగూడఁ బ్రఖ్యాతి నొంది, 'కలియుగభీముఁ'డని వాసికెక్కిన కోడి రామమూర్తినాయఁడును సల్పుచుండిన ప్రదర్శనములలో రహస్యము లన్నింటిని హర్మనాథుఁడు నేయఁజాలును. కాని భాగ్యరేఖ చాలమి, నీతని యొన్నఁదగిన సామర్థ్యము బయలుపడలేదు. మైసూరినగరమునందలి యీతనిప్రదర్శనముల కార్యక్రమప్రణాళికనుబట్టి, యీవీరుని వివిధబలసాధనవిశేషముల నిందుఁ దెల్పెదము.

౧. వీఁపుపై నిండుబరువు గల మోటారుబస్సును బోనిచ్చుట.

౨. ౯ అంగుళము మందముగల తంతితీఁగను ద్రెంచుట.

౩. ౫ అంగుళము మందముగల యొకయినుపగడారు (iron crow bar)ను మెడమీఁదుగా వంచుట.

౪. రెంటికిఁ జైఁబడి, మూఁడింటికి లోఁబడిన టన్నులబరువుగల రోడ్డురోలర్ (road roller)ల నెదపైఁ బోనిచ్చుట.

౫. ఎనిమిదిమందలపౌనులభారమును మెడతో నెత్తుట.

౬. పాతికయంగుళముల మందముగల ఎస్ మార్కు గొలుసును భుజములమీఁదుగాఁ ద్రెంచుట.

౭. ముక్కాలంగుళము మందముగల యినుప గడారును వీఁపుమీఁదుగా వంచుట.

౮. బొండ్లముతోడి కొబ్బెరకాయను మోఁచేతితో బొండల మూసిపోవునట్లు గ్రుద్దుట.

౯. ఏబదిపౌనుల బరువును చిటికెనవ్రేలితో శిరోభాగమువఱకు నెత్తుట.

౧౦. చీట్లపేకలను రెండింటి నట్టిట్టు కదలనీయక పట్టుకొని, యొక్కసారిగఁ జించివైచుట.

౧౧. తల క్రిందను, పిక్కల దిగువను కుర్చీల కొనలు మాత్ర మాధారముగఁ జేసికొని పరుండి (Bridge feat)యెదపై రాతినుంచికొని, సమ్మెటలతోఁ గొట్టించుకొనుట.

౧౨. నేలపైఁబరుండి, నాల్గువేలపౌనులభారముగల రాతి నెదపై నుంచికొని, సమ్మెటలతోఁ గొట్టనిచ్చుట.

౧౩. ఎదపై నేనుఁగును నిల్పుట.

౧౪. ఇరువది యశ్వశక్తులుఁగల మోటారుబండ్ల, నొకటి మొదలు మూఁడింటివఱకు, నొకటేపర్యాయ మాఁపుట.

౧౫. ఎస్‌మార్కు గొలుసుచే వక్షమును బంధించియుండఁగా, నెదబలముతో దానిని ద్రెంచుట.

౧౬. ఇరువదిమంది మనుష్యులు కూర్చుండియుండిన బండి నెదపైనను, తొడలమీఁదను బోనిచ్చుట.

౧౭. పాతిక యంగుళముగల 'Iron riem' ను వంచుట.

౧౮. ఒక యంగుళము మందముగల యినుప గడారులను రెంటి నొకటేపర్యాయము వంచుట.

౧౯. చేతికండరములపై బలశాలులచే గ్రుద్దించుకొనుట. (ఇట్టి మర్దనకార్యమువలనఁ జేతికండరములను నొప్పించినవారికి మూఁడువందల పౌనులోషికము.)

౨౦. కండర బలప్రదర్శనము.

౧౧. కండరబల ప్రదర్శనము.

శ్రీ కూర్మనాథవీరుని ప్రదర్శనములలో నాశ్చర్యకరమైనది కండరబలప్రదర్శనము. తనయొడలియందలి యన్నివిధములగు కండరములు నీతనిమనశ్శక్తికి సంపూర్ణముగ లొంగియున్న వనఁదగును. ప్రాణాయామయోగ కారణమున, నీతఁడు స్వశరీరమునందలి యేకండరముచే నైన, నెప్పుడైన, నిరాటంకముగఁ బనిగొనును. ఏసందర్భమున నేకండరమున కుబ్బును, గాఠిన్యమును, సంచలనమును గల్గింపఁ దలంచినను, దా నాలాగునఁ జేయఁగలఁడు. అట్టితో నీతని వక్షస్థలమునందలియు, దండచేతియందలియు కండరముల నాట్యవిలాసము కనుంగడు గమనార్హము. ఆతని శరీరమునందలి ప్రతికండరము స్వాభావిక దశలోఁ జాల మృదులముగ నుండుటయు వృద్ధినొందించినపుడు శిలాకర్కశమయి లోహమువలె దృఢతరముగ నొప్పుటయు, నాలాగు కాఠిన్య మొందించిన కండర భాగము తక్క దక్కిన శరీరమునందలి యేకండరము స్పృశించినను, సహజ కోమలస్థితినే యుండుటయుఁ గలదు. ఇదియే యీతనియందును, ప్రాణాయామ యోగ పరిశ్రమమునందును గల విశేషము. ఇట్టి యీవీరుని కండరబలమును బ్రదర్శించుట కనువైన పటములను గొన్నింటిని, వివరములతో నీదిగువఁ గనఁబఱచెదము.—


చిత్రము ౧

ఇం దాశ్చర్యపడఁదగిన విశేష మేమియు లేకున్నను, ఈ స్వాభావిక స్థితిలోఁగూడ, చతురాకారముగ నుండు మెడయు, నెగుభుజములను, బలిష్ఠములైన దండచేతులును, వలయాకృతిని వహించిన ముంజేతులును, మున్నతమగు వక్షమును, మాంసలములై, 'ఉప్పు'వ నాఁదివ నెగిరిపోవు పూచికపుడకవంటి కృశాంగమునకు, వ్యాయామయోగ మెంత టిపాటవమును, శోభను గొల్పఁజాలినదో యావిషయ మీచిత్రముఁనుబట్టి, సులభముగ గ్రహింపవచ్చును.



చిత్రము ౧


౧. సర్వసాధారణముగా నుండు స్వాభావికమైన శరీరమును జూపు దృశ్యము.



చిత్రము ౨

౨. కుడిచేతి రెండుకండరములు, ఎడమప్రక్క భుజమూలకండరములును, నొకపర్యాయము హెచ్చించి చూపిన దృశ్యము.


ఇందు వక్షస్థలకండరములు (Pectoralis)యు, దొంతరలుగ నుండు గర్భస్థకండరములు (Rectus Abdomins) యు నాధిక్యముగాఁ గొంచెమెక్కుఁ దెలియుచున్నది.



చిత్రము 3

3. ఉభయపార్శ్వపుఁ గండరముల నొకపర్యాయము విస్తరింపఁజేసిన దృశ్యము.

ఈయుభయపార్శ్వపుఁగండరములు, భుజము లను మొదలు నడుమువఱకు వ్యాప్తి నొంది, భుజముల




చిత్రము ౪

ముమండి క్రమక్రమముగ సన్నగిలి, నడుమువఱకు వల యము దీర్చినటు లుండుము. చిత్రపటమున నీభుజపుచాల కండరము (Latissimus Dorsi)లు, ప్రక్కలలో నలు చదురముగల భారపుసంచు లదికించిన విధముగఁ గాన్పిం చుట చూడనగును.

౮. కుడిచేతి లోపలికండరము, ఎడమచేతి పైకండ రము, నొక్కి పర్యాయము హెచ్చించి చూపినదృశ్యము.

ఇందు, కుడిచండచేతి లోపలికండరములు (Biceps) ఎత్తిపట్టియున్న చేతిపై నొకదృఢమైన బంతి నుంచియున్నవిధమున నున్నతముగఁ బొడఁగట్టుటయు, ఎడమచేతి వెలికండరములు (Triceps) నిడుపాటి వల యాకృతిని బొంది యగపడుటయుఁ దెలియఁగలదు. ఇందు ఎడమచేతి భుజకండరము (Anterior Deltoid) సయితము వలయము దీర్చినటులు గోచరించెడిని.



చిత్రము ౯.

౯. ప్రక్కలు, కుడిచేతి వెనుకకండరములు, వెండ క్రిందికండరములు, వీపుకండరములు, నొక్కి చేతనవ హెచ్చించుట.

పైనఁ జూపిన ౩, ౮ పటములలోఁ బార్శ్వపుఁ గండరముల (Serratus Magnus) పైభాగపు వృద్ధి మాత్ర మగపడుచున్నది. ఇందుఁ గ్రిందికండరముల యతి శయము చూపఁబడినది.



చిత్రము ౧౦.

౧౦. రెండుచేతుల వెలికండరములను, పార్శ్వికడుపు నకు సరిగా నుండు వీపుకండరములను, హెచ్చించి చూపుదృశ్యము.

రెండువండచేతుల వెలుపలికండరములు (Triceps) దండచేతి పైభాగమున నత్యంత దృఢతముగ నిండుఁ గాన్పించెడిని. దాపలిభాగము వృద్ధినొందుట కంటె వెలుపలికండరము లీవిధముగఁ బెంపువహించుట మిక్కిలి కష్టము. అట్లభివృద్ధి నొందినఁ గాని దండ చేయి చదునుగను, నాచుట కండముగను నుండఁజాలదు.

చిత్రపటమున నీకండరభాగమునందు, రెండు దండచేతులపైనను గొన్ని గాయములగుర్తులు పాఠకునకు గోచరింపఁగలవు. అవి యనంతపురమండల కరగ్రాహి కార్యాలయమున నీకూర్మనాథుఁడు వివిధప్రదర్శనముఁ గావించుచు, భారమైన మోటారుబస్సు వీపుపైఁ బోనిచ్చుసందర్భమున, శకటనియంత (Driver) దాని సహజగమనముఁ గొంత యడ్డగించుటచేత, బండి వెను కటిచక్రపు టడుగుడి మెట్లలెత్తిడివలన నేర్పడిన గాయపుమచ్చలు. ఇవి కుడిచేతి వెలికండరములపై విస్ప ష్టముగను, ఎడమచేతిపై నస్పష్టముగను బొడఁగట్టెను. నాభికి సరిగా వెనుకప్రక్కను, వీపుకండరములు (Erector Spinac) వెన్ను నడిమిభాగమునుండి క్రింది

నై పునకు విస్తరించుచుం బోయియుండుట గాంచ వచ్చును.



చిత్రము ౪

౪. భుజములకును మెడకును నడుమ నుండు నుభయపార్శ్వపుఁ గండరములు, ముఖకండరములు నొకశేషపర్యాయము వృద్ధినొందించినదృశ్యము.

భుజముల కాధారముగ నుండు రెండుకండ రములు, (Trapezins), మెడవెనుక వీఁపుపైన రెండువైపుల రెండుముద్ద లుండినటుల హెచ్చి, తలవఱకు వ్యాపించియున్నవి. చెవివెనుకభాగము నుండి రొమ్ముటెముకవఱకు వ్యాపించిన మెడ కండరము (Sterno-Cleido Mostoid) లును, ముఖకండరములును, మిగుల నుబ్బొంగి ఆయా యంగముల సహజస్థితిని గప్పిపెట్టునంత యతిశయ ముగ నుండుట యీ చిత్రమున స్పష్టము కాఁ గలదు.



శ్రీపాద కామేశ్వర రావు

విజయనగర వాస్తవ్యుఁడు. హర్మనాథుని శిష్య బృందములోనివాఁడు. దృఢముగ పైకు నడుమునకును, బలిష్ఠముగ నినుపకాఁడకును బంధించి, కాలితోఁకుడఁ ద్రెంపఁజూచిన దృశ్యము.



ప్రొద్దుటూరి వ్యాయామమండలికిఁ జెందిన వైశ్యయువకులు

హర్మనాథుని శిష్యకోటిలోనివారు. ప్రాణాయామా భ్యాసమువలనిశక్తిచే, బలకరములగుకొన్ని పనులను జేసిచూపునట్టి దృశ్యము. హర్మనాథుఁడు నిలుచున్నవారిలో నడుమ, నల్లనియుడుపులతో నుండుట యిందుస్పష్టముగను.

హర్మనాథుఁడు విజయనగరమునను, రాయలసీమ యందును, మారుతివ్యాయామశాలలఁ గొన్నింటిని నెల కొల్పినట్లు పైనఁ జెప్పియుంటిమి. వానికి సంబంధించిన చిత్రపటములు, లభించినంతవఱకు నొకమాఁడింటి నిందుఁ జేర్చెదము.



ప్రొద్దుటూర్పుర మారుతివ్యాయామమండలి

పీఠములపైఁ గూరుచున్నవారిలోఁ జివర, స్వచ్ఛంపుసైనికుని యుడుపులలో కూర్మనాథుఁడు పొడఁగట్టెడిని.

౧౨. వ్యాయామక్రీడాసంఘసంస్థాపనోద్దేశము

రెండుమూఁడు సర్కసు కంపెనీలవారు, తమ సంఘమునఁ జేరవలసినదని కోరుచు, కూర్మనాథుని నాహ్వానించినను, తన స్వాతంత్ర్యేచ్ఛను గోల్పోవ నొల్లక, యాతఁ డందుల కామోదింపఁడయ్యెను. ఇంతవఱకుఁ గావించిన సంచారములో, నీతఁడు రాజులను గొందఱిని సందర్శింపఁగల్గినను, యువకుఁ డగుటచేతను స్వతంత్రముగ నొక్క 'సర్కసు' నిర్వహింపవలయునను నభిప్రాయ మప్డు లేనివాఁ డగుటవలనను, నందుల కట్టి ప్రయత్నమును గావింపఁడయ్యెను; కాని యావలఁ గొందఱు మిత్రుల ప్రోత్సాహమునఁ గ్రొత్తగా నొక 'సర్కసుకంపెనీ' ని నెలకొల్పవలయు నవెడు నభిలాష యీయనకుఁ గల్గినటు లున్నది.

వ్యాయామయోగ సాధనముల నొక్కఁడుమాత్రమే చేసి చూపుటకంటె, వివిధవిధములగు వ్యక్తులు పలువురు గల క్రీడావిశేషములఁ గనఁబఱచుట యెక్కుడు జనరంజకమునకును, విస్తారమగు ధనాకర్షణమునకును మార్గము కావచ్చును; కాని యందువలన జనసామాన్యమున కట్టి ప్రయోజనము గలుగఁజాలదనుట నిక్కువము. వ్యాయామవిద్యాప్రవీణుల గొప్పగొప్పసంఘము లెన్నియో, యీవఱకు బయలుదేఱి, యద్భుతావహములగు ప్రదర్శనముల నెన్నింటినో కనఁబఱచియుంట గలదు. అయ్యవి వినోదములక్రిందఁ బరిగణించుట తక్క, నందువలనఁ బ్రజాసముదాయమున కావంత మేలైన నొదవిన దనరాదు. ఇట్టిచో నవీనసంఘము నింకను లేవఁదీయుట వ్యర్థప్రయాసహేతువుగదా? ఇట్లు సంఘములుగఁ జేరి తమాషాలవంటి ప్రదర్శనముల నొసంగుచు, ధనము గడింపఁ బూనుట, తమకళా వైదుష్యము కాసునకు విక్రయించు

వ్యాపారపద్ధతి యనుచే కాని, జనహితకరకైంకర్య మదెంతమాత్రమును గాఁజాలదు. కాఁబట్టి యట్టిమార్గమునకంటె, వ్యాయామపరిశ్రమమువలని ప్రయోజనముఁ గూర్చి యూరూరఁ బ్రజాసముదాయమునకు చక్కని ప్రబోధము గావించుచు, నాంధ్రదేశమునందలి ముఖ్యపట్టణములయం దంతటను నాధిక్యప్రాయములగు వ్యాయామరంగములను నెలకొల్పి, తత్ప్రయత్నమూలమున నొక్కొక్కగ్రామమున మాసిపోయిన సాముగరిడీలఁ గ్రమ్మఱ రూపొందించి, వాని సంజీవింపఁజేయుట యత్యుత్తమమగు సేవఁగా భావించెదము.

౧౩. వ్యాయామయోగపద్ధతి

శ్రీకూర్మనాథుని వ్యాయామయోగబోధన విధానమెల్లరకు సులభగ్రాహ్యమైనదని వినికి. వెనుకటివారు తెల్పినవానికంటెను, నీవలివ్యాయామకళాబోధకు లెఱింగించిన వానికంటెను, నీతని పద్ధతు లత్యధికఫలప్రదములని తెలిసెడిని. ఈతని సాధనము లన్నియుఁ గొంతవుఁ గొంత ప్రాణాయామయోగసమ్మిళితము లయియుండునఁట. ఇట్టియోగాభ్యాసపద్ధతి నవలంబించుటవలన, శరీరము కండరాతిశయమున భారము వహింపక తేలికవ జెంది, యద్భుత భారవహప్రదర్శనమున కనువిచ్చుచున్నది.

ఈతని వ్యాయామపద్ధతి యొకసంవత్సరపు పాఠముమాత్రమే. అయ్యదియు మూఁడుభాగములు గలది: ౧. దండేములు మున్నగువాని శరీరసాధనము, ౨. ప్రాణాయామనియమము, ౩. కేవలము కుంభకప్రాణాయామము.

సర్వసాధారణముగా కూర్మనాథుఁడు తనశిష్యబృందమున కొసఁగుట, మొదటి రెండువిధములగు పద్ధతులు మాత్రమే. తగినపాత్రత్వ మలవడినఁ గాని మూఁడవ భాగము బోధింప సాహసించుట లేదు. అన్నిట నాహారవిధి మిక్కిలి సామాన్యము. ఒక్కయోగాభ్యాసపద్ధతికిఁ దక్కఁ దక్కినవానికిఁ గాలనియతికూడ నంత గమనార్హమయి యుండదు. మానసోల్లాసమునుబట్టి యిచ్చవచ్చినపుడు చేయ వీలగునని యాతనిశిష్యు లనుచుందురు.

స్వానుభవము వాయుర్వేదశాస్త్రానుభవముఁ బట్టి, శీతలోదకస్నానమే శ్రేష్ఠతమమైనదని కూర్మనాథుని యభిప్రాయము. బలము, మీఁదుమిక్కిలి తిండివలననే వచ్చునను భ్రాంతి యీతనికి లేదు. సర్వసాధారణమగు భోజనమే యీ[illegible] కైకొనును. ప్రత్యేకాహారమెద్దియుఁ, జివరకు శా[illegible] పప్పు నయిన వి[illegible]యన పుచ్చుకొనఁడు. బలము గడించుటకు కేవలము నిశ్చలమానసమే ప్రధానము గాని ప్రత్యేకభోజన మంత ముఖ్యము కాదనుట యీతని దృఢాశయము.

౧౪. బోధనపద్ధతి

ప్రకటనాడంబరము గాని, ధనార్జనమే ప్రధానమను భావము గాని, యీయువకునియందుఁ గన్పట్టదు. తన్నాశ్రయించిన యెట్టివ్యక్తికైనను, దగ్గఱ నుండి స్వయముగా సాధనములఁ జేసి చూపి, తత్సాధనోపయోగమును గూర్చి చక్కఁగ బోధించు నుత్సాహమే యీతనియందు హెచ్చయి కన్పట్టెడిని. కళావిశేషముల నితరులకు బోధించుటలో దాఁపఱిక ముండదు. ఫలాపేక్ష లేక హృదయమే యొసఁగును. వ్యాయామపరిశ్రమ మొనర్పవలయునను కుతూహల మొక్కటె యెదుటివానిలో నుండవలయును గాని, యెప్పు డెవ్వఁ డడిగినను బోధింప సంసిద్ధమే. దేహపటుత్వ మునఁగ, బక్కచిక్కి, వివిధములగు రోగములకు గుఱియగుచుండు దేశజుల నుద్ధరించుటయే యాతని ముఖ్యోద్దేశము.

'పైల్వాను'లు చేయు మొదటిసాధనముల నీతఁడు ప్రశంసింపఁబోఁడు. లిఖితపాఠబోధనవిధాన మాచరణయోగ్యము కాదని యీతని తలంపు. అది కేవలము గ్రుడ్డిమార్గ మనియు, పలుసంశయముల కాలవాల మనియు, నపాయకర మనియు నీబోధకుని యభిప్రాయము. రోగార్తులకు వారివారి రుగ్మతను బట్టి ప్రకృతి నియమానుసారముగ, నాయారోగికిఁ దగిన పరిశ్రమమే యీతఁ డొసఁగఁజూచును. కేవలబ్రహ్మచర్యము స్వభావవిరుద్ధమనియు, నది యాచరణయోగ్యము కాదనియు నీయువకుని నిశ్చయము.

౧౫. వ్యక్తిత్వము

శ్రీకూర్మనాథుని ముఖ మంత యాకర్షకమైనది కాదు. గంభీరమైన వ్యక్తిత్వము నాతనికిఁ గూర్పఁజాలి





రంగవల్లి

పి. విశ్వనాథన్‌గారు

నం. ౧.—ఇందొక జటాయువు చిత్రింపబడినది. మొదటి చిత్రమున చుక్కలుంచు తీరును, వానిని చేర్చు విధానమును చూపబడినవి. ఇట్లు చిత్రింపబడిన జటాయువును రెండవ చిత్రమున కానగును.

నం. ౨.—చతురస్రమున కొకటిగ నిందు నాలుగు గండభేరుండపక్షులు గలవు. తొలి చిత్రమున పదుమూడు చుక్కలు పదుమూడు వరుసలలో కలవు. చుక్కలు సమాంతరములుగ నుండవలయును. చిత్రము నడుమగల పుష్పములను మొదటను, పక్షిశరీరమును నాలుగుమూలల తరువాతను గీయదగును. ఈరచనకు రెండవ చిత్రమును చక్కగ గమ నింపవలసియున్నది.




నం. ౧
3
౨
౧

ప్రాచీన వైష్ణవ చిత్రములు



చిత్రము ౧.



చిత్రము ౨.



చిత్రములు 3, ౪.

రాజరాజు

భావరాజు వేంకటకృష్ణరావు గారు, బి. ఏ., బి. యల్,

(వెనుకటి సంచిక తరువాయి)

వేంగీదేశమునకు వాయవ్యదిశనున్న చేదిరాజ్యము (దక్షిణకోసలము) కలచురివంశజుడైన గాంగేయదేవుడు పరిపాలించుచుండెను. ఇతడు మహాపరాక్రమశాలి. బలవంతుడు. ఇతడు పశ్చిమచాళుక్య రాజ్య పునరుద్ధారకుడైన ఇమ్మడితైలప దేవునికి సహాయముగా వరిగి రాష్ట్రకూట రాజులలో కడపటివానిని ఇమ్మడికక్కరాజును ఓడించి మాన్యఖేటమున పశ్చిమ చాళుక్యరాజ్యము మరల స్థాపించుటకు తోడ్పడెను. అతడు పలుసార్లు పశ్చిమచాళుక్యభూపతులకు సహాయార్థము సైన్యములను దీసుకొని యరుగుచుండెను. అతడు తనశాసనములందు కుంతలరాజ్యమును తద్రాజ్యాధిపతులకు మరల స్వాధీనముచేసితినని గర్వముగా బిరుదు చెప్పుకొనియున్నాడు. కావున గాంగేయదేవుని కాలమునాటినుండి పశ్చిమచాళుక్యులకును, కలచురి వంశీయులకును * మైత్రి నిర్విఘ్నముగా వర్ధిల్లుచుండినట్లు స్పష్టము. పశ్చిమచాళుక్యులకును పూర్వచాళుక్యులకును చోళులసంబంధకారణమున వైరము పొసగుచుండినందున కలచురిరాజులు వేంగీశ్వరునకు మిత్రులుకాజాలరు. అదియునుగాక, వేంగీ, చేదిరాజ్యములకు నడుమ త్రికళింగ భూమిగలదు. ఈ త్రికళింగప్రాంతము వేంగీరాజ్యమున చేరియుండెను. దాని నెట్లయిన నపహరింపవలయునని, కళింగాధిపతులతోపాటు కలచురిరాజు లనవరతము అభిలషించుచుండిరి. కావున, వేంగీశులతోడి ప్రబలవైరము పొసగుచుండెను. అందువలన పశ్చిమచాళుక్య నృపాలుడగు మల్లసోమేశ్వరునకును చేదిదేశాధీశుడగు గాంగేయ దేవునికిని విశేషమైత్రివర్ధిల్లియుండెను. కావున విజయాదిత్యుని తిరుగుబాటునం దితడుకూడ కొంతవఱకు తోడ్పడి యుండవచ్చును.

విజయాదిత్యుడు అన్నతో పోరాడుచుండిన నాలుగు సంవత్సరములకాలములో గాంగేయదేవుని తనయుడును యువరాజునగు కర్ణదేవుడు త్రికళింగరాష్ట్రముపై దండెత్తి కబళించియుండెను. అప్పటినుండియు నాతనికి త్రికళింగాధిపతియని బిరుదమువచ్చెను. కావున రాజరాజు వేంగీరాజ్యముతోపాటు త్రికళింగమును గోల్పోయినది క్రీ. శ. ౧౦౩౦-౧౦౩౧ సంవత్సరముల నడుమనని నిర్ణయింపవచ్చును. ఒకవంక తమ్మునితోడి పోరాటము మరియొకవైపు ఉత్తరమునుండి ముమ్మడి వజ్రహస్తదేవ, గాంగేయదేవ, కర్ణదేవాదులతోడి వైరము రాజరాజునకు మిక్కిలి కష్టసమయములై యుండును. ఈకష్టకాలమున వేంగీరాజ్యమును గోల్పోయెను. త్రికళింగరాజ్యమును కళింగ, చేదిరాజులు స్వాధీనపఱచుకొని విభజించుకొనిరి. ఈయుద్ధములందు జగదేకమల్ల ఇమ్మడిజయసింహుడు క్రీ. శ. (౧౦౧౫-౧౦౪౨) పశ్చిమచాళుక్య సైన్యములనంపి విజయాదిత్య భూపతికి తోడ్పడియుండిన నుండవచ్చును.

కాని, విజయాదిత్యుడు ఇట్లు స్వామిద్రోహము చేసి కష్టపడి సంపాదించుకొనిన వేంగీ సింహాసనమును చాలాకాలము నిలుపుకొన జాలియుండలేదు. అనతి కాలమున రాజరాజు మరల విజయాదిత్యుని జయించి అపహృతరాజ్యమును జయించుకొనినట్లు తరువాతి రాజులశాసనములలోని వాక్యములబట్టి స్పష్టమగుచున్నది. ఎపుడెట్టి యంతరాయములు, అపజయములు కల్గినను రాజరాజు అవిచ్ఛిన్నముగ నలుబదియొక్క సంవత్సరములు భూప్రజను పాలించెనని తరువాతికాలపు శాసనములన్నియు ఘోషించుచున్నవి. ఈ యపహృత వేంగీ రాజ్యమును ఆతడు మరల నెప్పటికి సంపాదించుకొనినాడో వివరముగ తెలియబడదు. విజయాదిత్యుడు తన

* ఎపిగ్రాఫియా ఇండికా, సం. ౨, పుట ౧; మరియు సం. ౧౨, పుట ౨౦౫.

యన్న రాజ్యమును సంపాదించుటకు పట్టినంతకాలమయి నను నిలుపుకొనియుండినట్లు తోచుచున్నది. ఆతని యధికారము రెండుమూడేండ్లకన్న నెక్కువకాలము చెల్లినట్లగపడదు. ఆతని పాములవాక శాసనము విజయరాజ్య సంవత్సరము ౨-వ ఏట ఆజ్ఞాపింపబడినది. అదావశాసనము చామరాజునకు యుద్ధానంతరము, రాజరాజు పూర్తిగ నోడింపబడినాడనుకొనిన తరువాత నొసగబడినది. మరియు పూర్తిగ రాజరాజెపుడును వేంగీదేశమున అధికారమును గోల్పోయినట్లుకూడ కానుపించదు. నిజభుజపరాక్రమమునతోడుగా తన బావయైన రాజాధిరాజు (క్రీ. శ. ౧౦౧౮-౧౦౫౨) పంపిన సేనల సహాయముచేతనో, విశ్వాసముగల మంత్రి, సేనాపతి, మాండలికప్రభువుల సాహాయ్యమువలననో, రాజరాజు వేంగీమహారాజ్యమును త్వరలో మరల సంపాదించుకొనినాడు. రాజరాజు తమ్మునితో పోరాడుచుండిన నాలు గేండ్లను పిదపను కూడ, విజయాదిత్యుడు వేంగీరాజ్యమును బలాత్కారముగా లాగుకొనియున్నను దేశము నుండి వెడలనడిచితినని బల్కినను, వేంగీ సామ్రాజ్యము అన్నదమ్ముల చిరుపుతినదనుమను చీలిపోయిన ట్లూహింపవచ్చును. పూర్తిగా రాజరాజుపరిపాలనమునకు అంతరాయముకలిగినకాలము కడు స్వల్పమేగావచ్చును. ఏలయన: నందమపూండి, కోరుమిల్లిశాసనములు ఇతర శిలాశాసనములును రాజరాజు యొక్క ప్రవర్ధమాన విజయరాజ్యవర్షముల సంఖ్యలను, ఆతనిరాజ్యపాలనమునకు అంతరాయము కలుగనట్లే తెలుపుచున్నవి. మరియు విజయాదిత్యుని కుమారుడైన యిమ్మడికీర్తివర్మకూడ యాతని ఆంధ్రసాహిత్య పరిషచ్ఛాసనము*నందు ఈ విషయమును స్పష్టముగా చెప్పినాడు. రాజరాజు నలువదియొక్క సంవత్సరములు రాజ్యముచేసినతరువాత నాతని పరోక్షమందు తన తండ్రిరాజ్యము జయించినాడని చెప్పుకొన్నాడు. కావున విజయాదిత్యుని స్వామిద్రోహమువలన రాజరాజునకు విశేషశ్రమయును, త్రికళింగరాజ్యాపహరణమును తటస్థించెను. క్రీ. శ. ౧౦౩౪ తరువాత కొంతకాలమునకు రాజరాజు, నన్నియభట్టారకు డంకుచేసినకీర్తి "ఘోరాజిముఖోపలబ్ధవిజయ ప్రమదాత్రితుడై, నిస్తేజితవైరివీరుడై," "నిజభుజవిక్రమ విజితారాతి రాజనివహుండై" వేంగీరాజ్యమును మరల సంపాదించుకొని తమ్ముని దేశమునుండి తరిమివైచియుండెను. విజయాదిత్యుడట్లు నిర్వాసితుడై పరభూపతుల నాశ్రయింపుచు పోయినట్లు కానవచ్చుచున్నది. శత్రునిర్మూలన మగుటవలన రాజరాజు అనతికాలమున అపహృత త్రికళింగముకూడ కళింగ, చేదిభూధవుల నుక్కణగించి మరల జయించుకొనినట్లు ఊహింప నవకాశము గలుగుచున్నది. నన్నియభట్టారకు డంకుచేసినే కాబోలు నందమపూండి శాసనమున రాజరాజు నిట్లభివర్ణించియున్నాడు. ఈ నందమపూండి తామ్రశాసనము రాజరాజుయొక్క ౩౨-వ ప్రవర్ధమాన విజయరాజ్య సంవత్సరమునాటిది. అందు:-

"యస్య స్ఫార భుజాకృపాణదళితా
రాతి కుంభస్థల
ప్రోన్ముక్తామల వృత్తముక్తికచయ
స్సంగ్రామ రంగాంతరే
ధత్తే వీరరసక్రియాభినయన
ప్రస్తావనాలక్షితాం
వీరశ్రీ రచితాంజలిప్రవిసరత్
పుష్పోపహారశ్రియమ్."

అని రాజరాజును మనోహరముగా ప్రశంసించినారు.

మరల, రాజరాజు త్రికళింగరాజ్యము నెపుడు సాధించెనో నిర్ణయించుటకు శాసనాధారములు చాలవు. అయిన నది క్రీ.శ.౧౦౪౦-౪౫ సంవత్సరముల నడుమనని యూహింపవచ్చును. అప్పటికి చేదిదేశాధీశుడు గాంగేయదేవుడుకూడ మరణించిన ట్లగపడుచున్నది.

రాజరాజునకు విజయాదిత్యునితోడి యుద్ధములందు పరాజయముకలిగినవాటికి అనగా నాతని పండ్రెండవ లేక పదమూడవ విజయరాజ్యవర్షమగు క్రీ. శ. ౧౦౩౪-౫ నాటికి కుమారుడు రాజేంద్రచోడుడు కలిగియుండలేదు. కాని అప్పటికి ఆతడు పుత్రసంతానార్థియైయుండినట్లును, రాణియమ్మంగదేవి గర్భవతియైయుండి

* ఆంధ్రదేశేతిహాసపరిశోధకమండలి వారి త్రైమాసపత్రిక, సం. ౫.

నట్లును, పుత్రజననమగునని యభిలాషతో నుండినట్లును విజయాదిత్యుని పాములవాక శాసనవాక్యములందు ధ్వనిం చుచున్నది. చూడుడు. ఆతడు తన యన్నరాజరాజు నుద్దేశించికాబోలు, "పుత్రీయన్నపి శరణార్థినం జఘ్నుం సుజ్ఞాతితూర్ణ స్ఫుటవిభుదాంశ్చ సత్క్రియాభిః" (పంక్తులు ౬౬-౬౪) అని చెప్పబడినాడు. కావున రాజరాజునకు నేకకుమారుడైన రాజేంద్రచోడ దేవుడు క్రీ. శ. ౧౦౩౬-౪ వ సంవత్సర ప్రాంతమున జనించి యుండునని నిర్ణయింపవచ్చును.

రాజరాజు పుత్రోదయమయిన నాటినుండి, సుఖ ముగను నిరాటంకముగను రాజ్యపాలనము చేయుచుండినట్లు గన్పడుచున్నది. తమ్ముని విజయాదిత్యుని దేశమునుండి వెడలనడిచి, రాజ్యమును శత్రుజననిశ్శేషముచేసి వైచి మహేంద్రమహిమతో బరమానందంబున ననవరత మహామహీరాజ్యసుఖంబు లనుభవించుచు, విమలమతిం బురాణముల వినుచు, అనేక ధర్మశాస్త్రముల తెఱగు లెఱుగుచు, నుదాత్తరసాన్వితకావ్య నాటక క్రమముల పెక్కు సూచుచు, దక్షమఖారిదయాలబ్ధ సుస్థిరైశ్వర్య పదుడై రాజ్యముచేసెను. కావుననే, నన్నయ, తన ప్రభువునుగూర్చి యాకాలమున "దండితాహితవీర", (ఆది. ఆ. ౩, ప. ౨౨౪) యనియు, "విక్రమోద్వేజితాహిత" (ఆది. ఆ. ౮, ప. ౩౨౨) యనియు, "విరోధి ప్రలయాంతక"(అర. ఆ.౨,ప.౩౫౪) యనియు, "భూరి ప్రతాపపరిభూత విరోధివర్గా" (అర ఆ-౩, ప ౩౯౯) యనియు వర్ణించి రాజరాజుయొక్క సుస్థిరైశ్వర్యమును సూచించినాడు.

రాజరాజు తిరిగివేంగీసామ్రాజ్యమును సంపాదిం చిన నాటనుండి పశ్చిమచాళుక్యులకును, చోళులకును బద్ధవైరముసాగెను. కర్ణాటసీమలను చోళసామ్రాజ్యము లో జేర్చుకొని విజృంభించవలెనని చోళులును, చోళ రాజ్యమును కాంచీపురమువఱకు కబళించవలెనని పశ్చిమ చాళుక్యులును అహోరాత్రములు ఎడతెఱపిలేక పోరా డుచుండిరి. రాజరాజునకు బావయు, రాజేంద్రచోడుని యగ్రజుడుండునగు రాజాధిరాజు క్రీ. శ. ౧౦౧౮ మొదలుకొని ౧౦౫౨ వఱకు పరిపాలించి సమరాంగణ మునందు ప్రాణములు విడిచెను. ఆతనికి పుత్రసంతతిలేని కతన ఆతని తమ్ముడు రాజేంద్రదేవుడు చోళమహీ రాజ్యమునకు పట్టముగట్టుకొనెను. ఈతడు క్రీ. శ. ౧౦౬౨ వఱకు పరిపాలించి అన్నవలె యుద్ధరంగమున ప్రాణము లను విడిచెను. వీరికి పశ్చిమచాళుక్యభూపతులలో జగ దేకమల్ల ఇమ్మడిజయసింహుడును (క్రీ. శ. ౧౦౧౫—౧౦౪౨,) ఆతనికుమారుడు ఆహవమల్ల ప్రథమసోమేశ్వ రుడును (క్రీ. శ.౧౦౪౨—౧౦౬౮)సమకాలికులు. రాజా ధిరాజ, రాజేంద్రదేవు లిరువురును పశ్చిమచాళుక్యరా జ్యము అనేకపర్యాయములు దండెత్తిపోయి, నోలంబ వాడిరాష్ట్రమునకు రాజధానియైన కంపిలీనగరమును ముట్టడించి దగ్ధము గావించినట్లు చెప్పుకొన్నారు. రాజేంద్రదేవుడు తుంగభద్రదాటి కొల్లిపాకపురమును దహనముగావించి, పశ్చిమచాళుక్యులకు ప్రక్కలో బల్లెమువలె మెలగినాడు. పశ్చిమచాళుక్యు లిట్లు చోళులతోడి యుద్ధములందు మునిగియుండినకారణమున చోళులసహాయార్థ మరుగుచుండి వేంగీశ్వరునిపై కన్నెత్తిచూడజాలకుండిరి. ఈచోళ-చాళుక్యసంగ్రామ ములందు రాజరాజు చోళులపక్ష మరుగుచు తఱచుగా నాహవభూమియందు జీవయాత్ర గడుపుచుండినా డనుటకు సందియములేదు.

ఇట్లు రాజరాజు పగతురకు అజేయుడై సమస్త రాజ్యసుఖము లనుభవించుచు తన యవసానకాలము వఱకు సుఖముగ రాజ్యపాలనముచేసెను. కాని కడపటి దినములలో మరల రాజరాజునకు శత్రువులవలన రొమ్ముత్తిడి కలిగి విదేశమున మరణము సంభవించెను. ఆవృత్తాంత మిట్లు జరిగియుండవచ్చును. త్రికళింగరాజ్యమును సంపా దించుటకు చేదిదేశాధీశుడు మరల విశ్వప్రయత్నము చేయసాగెను. క్రీ. శ. ౧౦౬౨-వ సంవత్సరప్రాంతమున పశ్చిమచాళుక్యులు చోళులను వెన్నంటి తఱుముచుచోళ రాజ్యములోనికి జొచ్చిరి. ఆయుద్ధములందు చోళరాజేం ద్రదేవుడు మరణించియుండెను. ప్రాయశః యువరాజు రాజేంద్రచోడుడు మేనమామలకు సహాయార్థము ఆంధ్ర సేనల నడిపించుకొనిపోయియుండును. అప్పటి కాతని వయసు ఇరువదియైదుసంవత్సరము లుండును. వేంగీశ్వ

రుడిన్పష్టి చోళ-చాళుక్యులయుద్ధములపై నన్నుచేశ కని
పెట్టి రాజరాజుయొక్క అవసానకాలమున చేదిరాజగు యశఃకర్ణదేవుడు ఆంధ్రదేశముపై దండెత్తివచ్చెను. ఈ యశఃకర్ణదేవుడు ప్రాగ్వాహ్యుడయిన గాంగేయదేవుని పౌత్రుడు. ఈదండయాత్రలో రాజరాజుపై పగబూనియున్న విజయాదిత్య దేవుడు సాహాయ్యము చేయవచ్చినాడేమో తెలియదు. అప్పుడాంధ్రదేశమున జరిగిన మహాయుద్ధములందు రాజరాజు తెంతధైర్యసాహసములతో బోరాడినను, యశఃకర్ణదేవునిచే నోడింపబడి, చివరకు రణరంగమున ప్రాణముల గోల్పోయెను. రాజమహేంద్రవర మేగాక రాజ్యమంతయు శత్రువులచే జిక్కెను. దేశమంతయు మహాసంక్షోభమున మునిగిపోయెను. యశఃకర్ణదేవుడు తాను ఆంధ్రాధీశుని బరిమార్చితిననియు, వానిభాండాగారమును కొల్లగొట్టి చేజిక్కిన మాణిక్యాభరణాదిభూషణములను అతని కులదైవతమగు దక్షవాటి భీమేశునికి కానుకగా సర్పించితిననియు, తనవిజయములను, కీర్తిని సప్తగోదావర ప్రవంతి తరంగములతో నృత్యముచేయుచు సప్తప్రవంతుల మధురస్వరములచే మదహంసవలె మనోహరముగ గానము చేయుచున్నదనియు దర్పముగ తనకైరా తామ్రశాసనమున * వ్రాయించుకొన్నాడు. యశఃకర్ణదేవుని వాక్యములందు అసత్యమేమియును గానరాదు. అందీవిషయవర్ణన యిట్లున్నది—

"ఆంధ్రాధీశమరంత్రకో ర్వ్యలసితం
స్వచ్ఛందముచ్ఛిందతా
యేనాభ్యర్చిత భూరిభిః సభగవా
న్భీమేశ్వరో భూషణైః,
యస్యా వర్ణయ దాత్తనృత్యలహరీ
భ్రూవల్లి గోదావరీ
కీర్త్యాణ్యున్మద హంసనాద మధురైః
శ్రోతస్వరైః సప్తభిః."

ఈశాసనము క్రీ. శ. ౧౦౭౩ నాటిది. ఇందలి విషయములు రాజరాజునకుగాని తరువాతివారైన సప్తమ విజయాదిత్య, యిమ్మడిశక్తివర్మలకు చెందవట్లు నిర్ణయింపవచ్చును. శక్తివర్మ రాజరాజతనయుడగు రాజేంద్రచోడునిచే యుద్ధమున జంపబడినట్లు సప్తమ విజయాదిత్య నిర్యాలిశాసనమునందలి వాక్యములు ధ్వనింపజేయుచున్నవి. విజయాదిత్యుడు నిర్విచారముగ పరిపాలనము చేయుచు మరణించెననుటకు కులోత్తుంగచోడదేవునియండ గలిగియుండుట తార్కాణము. మరియు వాతడు దివంగతుడగుటయు, కులోత్తుంగుడు వేంగీరాజ్యమునకు తన రెండవకుమారుడు ముమ్మడిచోడు నభిషేకించుటయు క్రీ. శ. ౧౦౭౦ సంవత్సరమున వ్యవధి లేకుండ జరిగెను.

కావున యశఃకర్ణదేవుడుదండెత్తుకొనివచ్చి యోడించి పరిమార్చిన ఆంధ్రాధీశుడు రాజరాజుకావలయుననుట నిశ్చయము. యశఃకర్ణదేవుడు దక్షవాటిభీమేశ్వరుని యాలయమున శిలాశాసన ముంచినాడేమో తెలియదు. ఒకవేళనుంచినచో స్వాభిమానియగు రాజరాజతనయుడు కుమారరాజేంద్రచోడుడు చక్రవర్తియైన పిదప దద్దానిని తొలగించియుండనోపు. కులోత్తుంగ చోడదేవుని కాలమున భీమేశ్వరుని ప్రాసాదము పునర్నిర్మాణము గావింపబడియుండినట్లు ఇచ్చటి శాసనములు సూచించుచున్నవి. కావున్న వేంగీశ్వరుల కులదైవతమగు భీమదేవుని ప్రాసాదాంతరమున రాజరాజుకాలమునాటివిగాని తత్పూర్వమేలిన రాజన్యులకాలమునాటివిగాని శాసనమొక్కటియైనను గానరాకుండుటకు మరి యేమికారణ ముండవలయును?

యశఃకర్ణదేవుని దండయాత్రవలనను రాజరాజు మరణమువలనను ఆంధ్రభూమి సంక్షోభించిపోయెను. అంతకుబూర్వమారంభింపబడిన యాంధ్రమహాభారతము అంతట మూడు పర్వములతో నాగిపోయెను. నన్నపార్యుడును దేశమునకును తన ప్రభువునకును వాటిల్లిన కష్టమునకు తాళజాలక భగ్నహృదయుడై తనువు చాలించియుండును. రాజరాజుయొక్క అవసానకాలమున పరరాజు లెవ్వరో యాంధ్రదేశముపై దండెత్తివచ్చి

* ఎపిగ్రాఫియా ఇండికా, సం. ౧౨, పు. ౧౦౫.

రవీంద్రునికి—

కొంపెల్ల జనార్దనరావుగారు

నీ వేదప్రభ లాకృతించు కను లున్నిద్రార్థ సంధాన దీ
క్షావైదగ్ధ్యము క్రోవి పట్ట, నొకచో చైతన్యముల్ విచ్చి, వి
శ్వావేశమ్ము గుణించుకోఁ దివ్యరుచిరాంకమ్ము నాకండ్ల నీ
భావాలోకము, నీకు నాకు ముడిగా, పండించుకోఁ జొచ్చెడిన్.

ఒకలయకట్టు విశ్వమున కూపిరిపట్టు, అది వెన్న తీయనే
సకలకళాతపస్సు లవి జన్మములై చను తత్త్వబోధమూఁ
కకు మది కందళించుక వికాసమువిచ్చు తలంపుతీపు ల
ల్లికవడు నీదుసృష్టి కదలించెను, రాతను గుండె లేపుచున్.

నీ చెయి సాఁగు ఒక్కొక్క వినిద్రము రేకకు, కల్పసూత్రముల్
పూఁచియు ఒక్కపొందిక తవుల్పఁగలేక తపించుతత్త్వపున్
వీచులు పాయవిచ్చి, తమ వేఁదుఁఉపాంగుల కాత్మవాటికన్
వీచిన ఆమనుల్ పడి, దవిష్ఠము దారులు కట్టిపోయెడిన్.

ఎన్నియు పూలు విచ్చి తల కిడ్డ కదుల్వడఁబోదు నీదు భా
వోన్నతశక్తి: నాకు మది ఊర్చ్వడి వేఁడితలంపుసోఁగలన్
క్రొన్నిడుచల్వ రేక కొసకోసకు నిల్వక వచ్చు, తానవో
లెన్; నెఱమబ్బువింటను వెలింగెడి చిక్కనిప్రొద్దుమాడ్కినై.

నీలయకట్టు నాయెడఁద నిండిన, నీ పయనించు త్రోవలన్
నే లిప పట్టి నీయడుగునీడల నానడ లేలికొందు నన్
లాలన తాఁకి, సక్తి విడు నాతొలుపూనిక యూనతుల్ స్మృతిన్
వ్రాలిన, ఐక్యముల్ విరియఁబడ్డవి నా జనురర్థమై చనన్.

దురదృష్టవతులైన స్త్రీలు

దరిశి చెంచయ్యగారు

౧

పూర్వాచారముల ననుసరించి యీనవీనయుగమందుగూడ స్త్రీలను, భర్తలు గతించగనే వైధవ్యముతో సౌందర్యమును రూపుమాపి బుద్ధిహీనలవలె నొకమూలగూర్చుండజేసి హీనగతులపాలుచేయుచున్నారు. ఈ హీనస్థితు లన్నింటిని తప్పించుకొన్న నాస్నేహితురా లొకరు తనజీవితమును ముఖ్యముగా విద్యావిహీనలైన వితంతువులకు విద్యగరపుటయందు వినియోగించ నిశ్చయించుకొనెను. ఆమె న న్నొకదినమున నొకప్రశ్న నడిగెను. వివాహమాడుట స్త్రీలకు ముఖ్యావశ్యకము గాదనియు, స్త్రీలకు వితంతువులైనను, కాకపోయినను, సంఘసేవ చేయుట నేర్పవలయుననియు నామెతాత్పర్యము. నే నామెయుద్దేశ్యమున కెంతయు సంతసమందితిని. తదుపరి నే నామెతో "వివాహమాడవలయునని యున్న వితంతువులకు మనఃపూర్తిగా సహాయము చేయవలసియుండు" నని చెప్పితిని. పూర్వాచారముల ననుసరించి వితంతువివాహము విరుద్ధమని యసమ్మతి దెల్పుట అన్యాయము. కొందరు వివాహమాడ కోరికగల వితంతువు లున్నారని విని, ఆమె యాశ్చర్యమందెను. నేను నాపూర్వానుభవముల నామె కెరింగింప, ఆమె మిగుల సంతోషమంది యీవిషయమునుగురించిన వ్యాసము నొకదానిని వ్రాసి పత్రికలందు ప్రకటింపగోరెను.

నాకున్న పదివత్సరముల సంఘసేవానుభవములో పదునైదుగురువితంతువులకు వివాహము చేయించితిని; పండ్రెండుగురు పాఠశాలలకు బంపబడిరి; నలుగురు వ్యభిచారమునుండి తప్పింపబడిరి. ఇంకను ఎందరో బాలికలకు పూర్వాచారముల ననుసరించి దుస్థితులకు లోనుగాకముందే వివాహము చేయించితిని. తగినంతసహాయము నేను చేయగలిగినంతవఱకు, ఎందరో వితంతువులు, వ్యభిచారమునుండి తప్పింపబడిన స్త్రీలు మాయింటనే, మాకుటుంబములోని వారుగా నివసించుచుండిరి. నేను వారినందరిని "విద్య నభివృద్ధిచేసికొని సంఘసేవ చేయు" డని తరచు ప్రోత్సహించుచుంటిని; కాని వారిలో కొందరు తాము వివాహమాడ నిశ్చయించుకొన్నామనియు, ఆవిషయమందు మాత్రము నిరుత్సాహపరచవలదనియు నిర్భయముగా, తేటతెల్లముగా నాతో జెప్పిరి.

అట్టివిషయములలో గొన్ని యాశ్చర్యకరములైన విషయముల నీక్రింద పొందుపరచుచున్నాను.

మొట్టమొదట పునర్వివాహమునకై నావద్దకు పండ్రెండేండ్లవయస్సుగలిగిన బాలికను వెంట నిడుకొని, బాలికతలిదండ్రులు వచ్చిరి. ఆబాలిక తలిదండ్రు లప్పటికే వివాహము నిశ్చయముచేసికొని, వివాహము జయప్రదముగా జరిగింపజేయుటకు నాసహాయము గోరిరి. రేపటిదినమున వివాహ మనగా, ఆకోరియందు మూడువేలకుపైగా జనులు గూడి కొన్ని తీర్మానముల గావించిరి. వాటిలో ముఖ్యమైనది "పైవివాహమహోత్సవమందు పాల్గొనినవారు బహిష్కరింపబడుదు"రని చాటుచుండెను. ఈతీర్మానమును జను లేకగ్రీవముగా నామోదించిరి. ఇటులు తీర్మానించుట పాడిగాదని యసమ్మతిని వెలిపుచ్చినవారిలో నేను తప్ప మరెవ్వరును లేరు. ఇంతియ గాక యాకోరియందలి పూర్వాచారపరాయణులు కొందరు పండ్రెండేండ్ల బాలను మువ్వురుబిడ్డలతల్లియని యొకవదంతి నూరంతయు వ్యాపించునట్లు చేసిరి. ఎన్ని ఆటంకములు సంభవించినప్పటికిని, ఆబాలికవివాహము, నిశ్చయించిన ముహూర్తమున సంఘసేవాతత్పరుల యెదుట సక్రమముగా జరిగెను.

ఆబాల పండ్రెండేండ్లవయస్సు గలదని జనుల యెదుట నిరూపించుటకును, పూర్వాచారపరాయణులైన కొందరు ప్రజ్వలింపజేసిన వదంతి అసత్యమని తెలియుటకును, ఈసంఘసంస్కారోద్యమమునకు అధికగౌరవము గలుగుటకును, ఈనూతనదంపతు లూరేగింపబడిరి. ఒకానొకచోట ఈనూతనదంపతులను గాంచుటకై దాదాపు

పదునైదువేలమంది జనులు గుమిగూడి యుండిరి. నే నా బాలికను జనులకు జూపి, ఆమెవయస్సును వారే నిర్ణయించగోరితిని.

వెంటనే జను లానూతనదంపతుల మీదను, తది తరులమీదను రాళ్లవర్షమును గురిపించిరి. ఈవివాహ మింతయలజడిగా ౧౮౮౨లో గుంటూరునందు జరిగెను. అప్పటినుండియు నిట్టివివాహములు ప్రజానురంజకము లగుటకును పట్టుదలతో పనిచేయుటకు నిశ్చయము చేసికొంటిని.

నేను జరిపించిన వివాహములన్నిటిలో, ౧౮౯౧ లో బందరులో జరిగినవివాహ మెక్కువజయప్రదముగా జరిగెను. ఆవివాహసందర్భమున దాదాపు పదునైదు వందలమంది నిరాటంకముగా విందారగించిరి. ఇట్టివివాహము జరుగరాదని యెక్కురుగూడ యసమ్మతిని దెలుపక, విందునందు పాల్గొని, యానూతనదంపతుల నమందానం దకోలాహల హృదయారవిందుల చేసిరి.

రు...అనువితంతువు తనయమ్మమ్మతో గలిసి నా దగ్గరకు వచ్చెను. ఆబాలిక తాను తిరిగి వివాహమాడవల యునని యున్నదని నా కెరింగించెను. నే నామెను పాఠశాలకు బోయి విద్య నభ్యసించుమనియు, ప్రతివారు వివాహమాడి సౌఖ్యమను దులతూగుట లేదనియు చెప్పితిని. ఆమెకు వివాహమాడి సౌఖ్య మనుభవించుటయం దిచ్ఛ లేదు. ఆమె బిడ్డలను పెంచుటయందు కడుఆసక్తి చెందియున్నది. తనబిడ్డను తనచేతులతో పెంచుకొని ఆనందించవలయునని కోరిక గలదు. ఈకోరిక తనకు వివాహము వలననే నెరవేరగలదని యామెయుద్దేశ్యములలో స్ఫురించినది. ఇట్టికోరికలే చాలమంది స్త్రీలు కోరుచుందురని తరువాత నెరింగితిని. అంతియ గాక అట్టికోరిక ప్రతిస్త్రీయందు స్వభావసిద్ధమని నాకు నమ్మకము.

జా...అనువితంతువు తనబావగారితో నావద్దకు వచ్చి, తాను పునర్వివాహ మాడగోరుచున్నానని చెప్పెను. నే నామెనుగూడ పాఠశాలకు బోయి చదువుకొని సంఘసేవ చేయుమని సలహా నిచ్చితిని. కాని యామె దానికి సమ్మతింపలేదు. ఆమెకు పెండ్లిచేసికొనవలెనని ఒకది గులు పట్టలేదు. వైధవ్యమువలన సంప్రాప్తమైన కష్టములు భరింప శక్యము గాకపోయినందున ఆమె పునర్వివాహ మాడ కోరుచున్నది. తనను తనసోదరీమణులవలె గాక, పెండ్లిండ్లయందును, తదితరశుభకార్యములందును అసహ్యముగా, అగౌరవముగా చూచుట భరింపరాని పరాభవమని యామె యుద్దేశ్యము. "నేనుగూడ నాసోదరీమణులవలె పూవులు పెట్టుకొనుటకు, శుభకార్యముల నాదరింపబడుటకు కోరుచున్నా"నని ఆమె నాతో చెప్పెను. ఆమెకు నేను పూవులు తెప్పించి యిచ్చితిని. వాటిని జడనిండ అలంకరించుకొని, తనమనస్సుకు తృప్తి కలిగేటంత వరకు ప్రతిదినము పూలతో శృంగారించుకొని ఆనందపడెను. మాయింట నున్నప్పుడు ఆమె తనయలంకారముకొ రకు గంటలకొలది కాలమును వెళ్లబుచ్చేది. ఆమె వివాహమైన రెండువత్సరములతరువాత, ఆమెను వెనుకటి వలె అలంకరించుకొనుమని చెప్పగా తనతృష్ణ తీరినదని యామె జవాబిచ్చెను.

కా...అనువితంతువు, వితంతువులు పునర్వివాహములు చేసికొనుటకై సహాయము చేయుమహానుభావులు గొందరున్నారని తెలిసి, నావద్దకు వచ్చెను. పాపమామెకు సహాయము చేసెదమని చెప్పి యెవరో ఒక వత్సరమువరకు చేయక అశ్రద్ధ చేయుటవలన, ఆమె విసుగెత్తి జీవితము దుఃఖభాజనము కాగా ఆత్మహత్య చేసికొని ప్రాణముల విడువ నిశ్చయించుకొనెను. కాని యామె బాగు కోరువారు కొందరు ఆమెను మాయింటి వద్ద దింపిరి. ఆమె మాయింటియం దుండుట కిష్టపడే ముందు తా నొకకోరిక గోరెను. తనయిష్టమువచ్చిన, చక్కగా చదువుకున్న వానిని పెండ్లాడుటకు తనకు తగినంత స్వాతంత్ర్య మివ్వవలెనని కోరెను.

న...అనువితంతువు నావద్దకు పునర్వివాహమునకై వచ్చెను. ఆమె బీదతనమున ప్రతిదినము అరిండ్లలో వంట వండి జీవించవలసియున్నది. ఆయిండ్లయందలి పురుషు లామె నాకర్షించుకొని, యామెను వ్యభిచారమునకు లోనగా జేయ మొదలిడిరి. వారిస్త్రీలు మగవారిని చీవాట్లు పెట్టుటకు బదు లామెను బాధింప మొదలిడిరి. ఈపైబాధల ననుభవింపలేక తాను పునర్వివాహమాడ

నిశ్చయించుకొంటి నని చెప్పెను. "దురదృష్టవశమున నాభర్త నన్ననాదరణ చేసినను సహింతును కాని యిట్టి దుఃఖజీవితమును భరింపలేను. నాభర్త దుర్మార్గముగా నన్ను హింసింప ప్రయత్నించినను, ఆయన నాబిడ్డలకు తండ్రి యన్నగౌరవముతో సహింతును" అని చెప్పెను.

మరిఇద్దరు బాలికలు భర్తలచే విడువబడి పునర్వివాహమునకై నావద్దకు వచ్చిరి. ఆయిద్దరిలో ఒకబాలికకు పదుమూడువత్సరముల వయస్సు. పాప మామెను భర్త తొమ్మిదవవత్సరమున విడిచిపెట్టెను. ఆమె యిప్పుడు కాలేజీలో చదువుకొనుచున్నది. ఆమె తనజీవితమును సంఘసేవ చేయుటకై వినియోగింప నిశ్చయించుకొనెను. రెండవబాలిక తప్పక పునర్వివాహ మాడ నిశ్చయించుకొనెను కాని యామె తిరిగి వివాహమాడుటకు చాల నాటంకములు గలవు. ఆమెభర్త జీవించియే యున్నందున, ఆమె హిందూలా ప్రకారము తిరిగి వివాహ మాడరాదు. ఆమె వివాహమాడవలయునన్న, తనమతమును విడిచి యింకొకమతములో గలియవలయును.

మరియు, ఇంకను నలుగురు స్త్రీలు వ్యభిచారము నుండి తొలగింపబడిరి. నేను వారినందరిని సంఘసేవచేయ ప్రోత్సాహింపవలయు ననుకొంటిని గాని, వారిలో ముగ్గురివలన నన్ను సంతృప్తిపరిచినది కాదు. వారిలో ఒకామె నాస్నేహితు నొకనిని వివాహమాడెను. దురదృష్టవశమున ఆమె వివాహమైన కొలదికాలమునకే స్వర్గస్థురా లాయెను. నాస్నేహితుడు ఆమె పరలోకమున కేగిన యేడువత్సరములవరకు, ఆమె జ్ఞప్తికి వచ్చినప్పుడెల్ల కన్నీరు మున్నీరుగా నేడ్చెను.

కావ ప్రతిస్త్రీయున్నూ విధంతువైనను వివాహ మాడుట ముఖ్యావశ్యకము అయియున్నది. అతివలకు విధంతువులైనను, సంసారసౌఖ్య మనుభవించి, బిడ్డలను గనుట భగవంతుడు ప్రసాదించినవరము; అది వారిజన్మహక్కు.

ప్రతిమతమందును "దయ", "ప్రేమ" అనురెండు సద్గుణము లుండును; అవి లేకున్న అది మతమని పిలువబడదు. అట్టిగుణములు లేనట్టి మతము మానవప్రపంచమందు నిరుపయోగమని సర్వజనవిదితము.

నాజీవితమందు నే నింతసాహసముతో ఇట్టికార్యముల నెరవేర్చగలిగినది నాభార్య అన్నపూర్ణాదేవి సహాయమువలననే. దురదృష్టవశమున కొన్నిదినములక్రిందట ఆమె స్వర్గస్థురా లయ్యెను.

విచిత్రకాలము

అవ్వారి సుబ్రహ్మణ్యశాస్త్రి గారు

వేదంబులో! స్మృతులో! దర్శనంబులో యనుచు ఘోషించు బ్రాహ్మణులతోడ
వైషమ్యమో పరద్వేషమో బ్రాహ్మణద్వేషమో యనెడి శూద్రునుడితోడ
వర్ణాశ్రమంబులో వైదికధర్మమో యనిజపించెడి వృద్ధజనులతోడ
అస్పృశ్యతాదోష మడగుట యెప్పుడో అని వేడ్కపడు యువజనులతోడ
నిమ్నజాత్యుద్ధరణవ్రతనిరతితోడ - వర్ణసంకర ద్వేషభావంబుతోడ
వఱలుఁ జిత్రవిచిత్రరూపంబు దాల్చి - ప్రాతక్రొత్తలసందున భరతభూమి.

రనియు, నప్పుడు జరిగిన ఘోర సంగ్రామములందు రాజరాజు మరణించెననియు, నంతట నన్నియభారత మును సాంతము చేయజాలకపోయెననియు ప్రజలు నేటి వఱకు చెప్పుకొను గాథయందు కొంతసత్యమున్నదని యొప్పుకొనక తప్పదు.

పైన తెలిపినట్లు రాజరాజుయొక్క అవసాన కాలమున శత్రువులు రాజ్యముపై దండెత్తివచ్చినవేళ యువరాజ రాజేంద్రచోడుడు రాజమహేంద్రవరమున నుండనట్లు ఇంతకుముందే సూచించితిమి. అతడు మేన మామలతో గలిసి ఆహవమల్లుని సైన్యముల నెదుర్కొ నుచు నొలంబవాడి గాంగవాడిరాష్ట్రములందు పోరాడు చుండిన ట్లూహింపవచ్చును. స్వదేశముపైకి శత్రువులు దండెత్తివచ్చినారని వినినతోడనే యాతడు రాజమ హేంద్రవరమునకు నొక్కపరుగున వచ్చియుండును. కాని యాతడు స్వదేశోన్ముఖుడై వచ్చుచున్నాడనిన వార్త వినినంతనే యశఃకర్ణదేవుడు ఆంధ్ర దేశము విడిచి పలాయితు డయ్యెను. రాజేంద్ర చోడుడు తండ్రిమరణమునకు బిట్టువగచి శత్రువును శిక్షించుటకై వెన్నాడి త్రికళింగదేశము దాటి చేది దేశమువఱకు యశఃకర్ణదేవునితఱుముచుబోయెను. ఈకాల మునందే, యశఃకర్ణదేవునోడించి, యాతని ప్రసిద్ధ రాజధానిని వైరిఘడమును, త్రికళింగరాజధానియగు చక్రకూటమును సాధించి, బలిష్ఠములైన యేనుగుమందలను పట్టుకొని స్వదేశమునకు మరలివచ్చినట్లు గన్పట్టుచున్నది. రాజేంద్రచోడుడు సింహాసనము నెక్కినతరువాత మొదటి నాలుగయిదు సంవత్సరములలో వ్రాయించిన శాసనములన్నిటియందును చక్రకూట, వైరిఘడముల వృత్తాంతములు ప్రసిద్ధములుగా వర్ణింపబడినవి. 'కళింగట్టుపరణి'నూడ చేదిదేశమున విజయములు, యేనుగుల మందలను పట్టుకొనుటయు బాల్యముననే జరిగినట్లు, అనగా యువరాజుగానుండిన వేళనే నిర్వహింపబడినట్లు చాటుచున్నది.

యువరాజరాజేంద్ర చోడుడు వైరిఘడ చక్ర కూటములనుండి స్వదేశోన్ముఖుడై రాకమునుపు రాజమహేంద్రవరమున మరల నొక సంక్షోభము కలి గెను. విజయాదిత్యుడు అన్నచేతను ఒకసారి వెడలు వడి దేశాంతరగతుడై పరరాజుల నాశ్రయించుచు జీవ నము గడుపుచుండెనని ముందు తెలిపితిమి. అతడు పర రాజుల నాశ్రయింపబోయి, పశ్చిమ చాళుక్యరాజధాని జేరుకొని యప్పుడేలుచున్న జగదేకమల్ల యిమ్మడి జయ సింహదేవునితో మైత్రిసల్పి, యాతనికడ కొలువుసంపా దించియుండెను. అతనికడనుండి నొలంబవాడి రాష్ట్ర మును మాండలికముగా పరిగ్రహించి కంపిలినగరమును రాజధానిగా జేసుకొని పరిపాలింపసాగెను. ఈ విజయా దిత్యుని పేరు* లేఖనముగా నిమ్మడి జయసింహుని కుమా రుడైన ఆహవమల్ల ప్రథమ సోమేశ్వరుని శాసనములందు అతనితనయులతోపాటు గాన్పించుచుండినందున చరిత్ర కారు లితనిని సోమేశ్వరుని కుమారునిగా భ్రమపడి యుండిరి. ఇమ్మడి జయసింహుడు, వేంగీశ్వరునిపైగల క్రోధము పెంపున నాతని సవతితమ్ముడొక డసూయా పరుడై అసంతృప్తుడై అన్నపై ద్వేషముబూని తన్నా శ్రయింపవచ్చుటనాది తనకది అనుకూలస్థితిగా నెంచి యా వేంగీశ్వరుడే తనకు సామంత మండలేశ్వ రుడని గర్వముగా జెప్పుకొనుటకుగాబోలు అడిగినతక్ష ణము విజయాదిత్యునికి ఆశ్రయమిచ్చి, కొలువిచ్చియుం డును. నాటనుండి యాతడు పశ్చిమచాళుక్యులతో కలిసిమెలిసియుండుచు వారితోపాటు చోళులతోడి యుద్ధములందు పాల్గొనుచుండెను. యశఃకర్ణదేవుడు ఆంధ్రదేశముపై దండెత్తివచ్చి రాజరాజునకు ఒత్తిడి కలిగించుచుండుటచూచి, యది మంచిసమయముగా నెంచియో, లేక యశఃకర్ణదేవుని ప్రేరేపణచేతనో విజ యాదిత్యుడుకూడ రాజమహేంద్రవరముమీదికి వచ్చెను. వేంగీరాజ్యమును మరల స్వాధీనపఱచుకొనుటకు ప్రయ త్నముచేసెను. కాని యువరాజు రాజేంద్రచోడుడు కోపించి తన తండ్రిపై నెత్తివచ్చిన యశఃకర్ణదేవుని తరు ముకొనిపోయియుండెను. విజయాదిత్యు డంతవఱకు సమయముకొఱకు వేచియున్నవాడు గావున వేంగీ రాజ్యమును సులభముగ కైవసము చేసికొనియుండును.

* Fleet: Dynasties of the Canarese Districts, p. 140.

ఈవృత్తాంతములన్నియు నిట్లేజరిగియుండెననుట కాధారములు స్పష్టముగ గానరావు గాని, సమకాలీనచారిత్రమును పరిశీలించినపుడును, విజయాదిత్యుని కుమారుడైన ఇమ్మడిశక్తివర్మ ఆంధ్రపరిపచ్ఛాసనమునందలి శ్లోకవాక్యమును పరిశీలించినపుడును పైయంశము లట్లు జరిగియుండెనని తోచకమానదు. చూడుడు, ఇమ్మడిశక్తి వర్మ జనకుని గూర్చి యిట్లు పలుకుచున్నాడు:—

"విమలాదిత్యస్య చోచ్చేదా
 న్వయైకలక్ష్మ్యాశ్చ మేడవ మహాదేవ్యాః,
అజని జయశ్రీ నిత్యో
 విజయాదిత్యో నరేశ్వరస్తుత్యః.

పరోక్షేరాజరాజస్య భ్రాతుర్దైవ్యమానరస్య యః,
ప్రత్యగ్రహీన్మహీ రాజ్యం వీరశ్రియాయుతః."

ఉభయపార్శ్వములందు నొత్తిడి కలుగుటవలన రాజరా జెంత ధైర్యసాహసములతో బోరాడినను విధివశమున ఓడింపబడుటయు చివరకు మరణించుటయు సంభవించెను. విజయాదిత్యుడు రాజరాజు యొక్క రాజ్యమును ఆతని పరోక్షమున లాగుకొనెనని శక్తివర్మ వచించుచున్నాడు. ఆంధ్రేశుని చంపితినని యశఃకర్ణ దేవుడు చెప్పుకొనుచున్నాడు. ఉత్తమకులీనుడును, ఉదారుడును గావున యశఃకర్ణ దేవుడు ప్రత్యర్థియైన రాజరాజు యొక్క క్షాత్రతేజమును, వీర్యమును, శౌర్యమును ప్రశంసించినాడు. రాజరాజు మరణము, యశఃకర్ణ దేవుని దండయాత్ర, విజయాదిత్యుడు రాజ్యమును బలాత్కారముగా ఎవరులేనిసమయమున స్వాధీనము చేసికొనుట—నివియన్నియు నాంధ్రభూమిని సంక్షోభములో ముంచివైచెను.

విజయాదిత్యుని కప్పటికి వయసు గడచిపోవుచుండెను. బాల్యమునుండియు రణరంగమున జీవయాత్ర గడిపినవాడగుటచే నాతనికి రాజ్యమును తా నేలుట కంటె కుమారునిచే నేలింపజేయుట మేలని తోచెను. అంతట తాను జయించిన పైతృకరాజ్యమును, ఇమ్మడి శక్తివర్మకు పట్టముగట్టెను. తాను ఎప్పటియట్ల నోలంబవాడి సామంతరాష్ట్రమును పరిపాలించుటకై పశ్చిమ చాళుక్యరాజ్యమున కరిగెను.

వేంగీరాజ్యమును జయించుటకు సామంతప్రభువులు, దండాధీశులు అనేకులు విజయాదిత్యునికి సహాయముచేసిరి. అట్టివారిలో అడపఅప్పనార్యు డొకడు. ఈ అడపఅప్పన శూద్రుడేమో యని సంశయము కలుగుచున్నది. కాని యితడు కాశ్యపగోత్రసంజాతు డనియు, ఆపస్తంబసూత్రు డనియు, పండితజనపారిజాత మనియు, కృతజ్ఞః యనియు వర్ణింపబడెను. ఇమ్మడి శక్తివర్మ తన పట్టాభిషేకసమయమున ఈ అడపఅప్పనార్యునికి ప్రోలునాటివిషయములోని నుమియవాడగ్రామమును అగ్రహారముగా నొసగించి సర్వకరపరిహారముగా ధారాదత్తముచేసెను. ఈవిషయము లన్నియు నిమ్మడి శక్తివర్మ ఆంధ్రపరిపచ్ఛాసనమునందు వర్ణింపబడెను. ఇమ్మడి శక్తివర్మ పట్టాభిషేకసమయము, విజయాదిత్యుడు వేంగిని రెండవసారి జయించినకాలమును సూచించుచున్నది. చూడుడు—

" గుణవసునిధి సంఖ్యాం యాతిశాకాబ్దవర్గే
దివసకృతితులాస్థే యోధరాద్రాజ్యలక్ష్మీం,
స్థిరతరమనురాధా శుక్లపక్ష ద్వితీయా
యుజిసురగురువారే కుంభలగ్నేభిషిక్తః."

గుణ=౩, వసు=౮, నిధి=౯—అనగా శకవర్షములు ౯౮౩ కాగా, తులయందు రవియుండగా అనగా (సౌరమానకార్తిక లేక) తులామాసమున, శుక్లపక్షవిదియా గురువారము, అనూరాధానక్షత్రమున కుంభలగ్నమున శక్తివర్మపట్టాభిషిక్తు డయ్యెను. ఈశకవర్షములును, తిథియు, మాసమును సరిగా క్రీ. శ. ౧౦౬౧ వ సంవత్సరమున అక్టోబరు ౨౦ తేది గురువారమునకు సరిపోవుచున్నది. ఈశాసనమునుబట్టి గూడ రాజరాజు నలువది యొక్క సంవత్సరములు అవిచ్ఛిన్నముగ పరిపాలనము చేసినాడని స్పష్టమగుచున్నది. మరియు, ఇమ్మడి శక్తివర్మ బాలుడైనట్లును, విజయాదిత్యుడు జయించిన రాజ్యమును కుమారునికి ఒప్పగించినట్లును ఈశాసనవాక్యముల వలన తెలియుచున్నది.

"యోరుహ్యాస్వకమాదరావతితరాం ముత్తుంగసింహాసనం
పిత్రానిర్జిత శాత్రవేణ విజయాదిత్యేన నిత్యోజసా
పుత్రస్నేహ ప్రపూర్ణ మనసా సామ్రాజ్యపట్టం భువో
యస్మిన్న స్థితిమాయుగం సమవత వ్యాయేవసర్వాః ప్రజాః."

పై శ్లోకమునుబట్టి విజయాదిత్యుడు పుత్రస్నేహముచేతనే వేంగీరాజ్యమును మరల జయించి దానిని పట్టముగట్టినాడని విదితమగుచున్నది.

విజయాదిత్యుని కీర్తివర్మ హైహయరాజకన్యయగు మాళవమహాదేవియందు జన్మించినాడు. ఈ మాళవదేవి జనకుడే ప్రాంతము నేలుచుండిన హైహయవంశజుడో తెలియరాదు. ఆంధ్రదేశమునందుకూడ కొందరు హైహయులు పరిపాలించుచుండిరి. కోన సీమనేలినవారును, పల్నాటి సీమనేలినవారును హైహయవంశీయులమని చెప్పుకొన్న కలచురిరాజులే. ఈకలచురిరాజవంశమువారిది తొలుత చేదిదేశము. మాళవమహాదేవి, యిందువలన కలచురివంశజుడైన చేదిభూపాలుడు యశఃకర్ణదేవునికేమయిన చుట్టమేమో తెలియదు. ఒకవేళ యీమె చేదిదేశాధీశుల యింటి యాడుబిడ్డయగునో, యశఃకర్ణదేవుడు వేంగీపై దండెత్తివచ్చుటలో నాశ్చర్యమేమియు గన్పట్టదు. ఇమ్మడిశక్తివర్మకు సత్యాశ్రయుడనియు, సమరైకభైరవుడనియు బిరుదములు గలవు. సింహాసన మెక్కునాటి కితడు బాలుడైయుండెనని పై నుదాహరించిన శ్లోకములందే సూచితమగుచున్నది.

ఇమ్మడిశక్తివర్మ చిరకాలము రాజ్యసుఖము లనుభవించినట్లగపడదు. ఇతనిని సింహాసన మెక్కించి దేశమును పదిలపఱచి రాజద్రోహులవలన నెట్టిబాధయు లేకుండ విశ్వాసపాత్రులయిన దండాధీశుల నియమించి విజయాదిత్యుడు మరల నోలంబవాడిరాజ్యమునకు మరలి పోయెను. ఇట్లు ఇతడు వేంగిని విడిచిపోవుటకు ముఖ్యకారణమొకటి గన్పట్టుచున్నది. పశ్చిమచాళుక్యభూపతి ఆహవమల్ల త్రైగమసోమేశ్వరునికి చోళవీరరాజేంద్రుని వలన ఒత్తిడికలుగ నారంభించియుండును. వీరరాజేంద్రుడు రాజరాజుతో వియ్యమందిన రాజేంద్రదేవుని తమ్ముడు. రాజేంద్రదేవుడును రాజరాజువలె క్రీ. శ. ౧౦౬౨-౩ వ సంవత్సరమున రణరంగమున శత్రుజనమధ్యమున ప్రాణముల విడిచెను. సమీపమునవున్న వీరరాజేంద్రుడు సర్వసైన్యాధిపత్యమును వహించి, అన్న చేయుచుండిన మహాయుద్ధమును కొనసాగింప బూనుకొనెను. రాజేంద్రదేవుని కుమారుడు రాజమహేంద్రుడు బాలుడగుటచేత రాజ్యమును వీరరాజేంద్రు డపహరించెను. రాజేంద్రదేవుడు మరణించునాటికి కుమార రాజేంద్రచోడుడు యశఃకర్ణదేవుని రాజ్యమునందు పోరాడుచుండెను. మొదట తండ్రిమరణమును, తరువాత సూడు నిచ్చిన మేనమామ మరణమును వరుసగా, కలవని తలంపుగా సంభవించెను. ఇంతలో నాతడు విజయియై చక్రకూటమునుండి వేంగికి మరలివచ్చెను. అచ్చట రాజ్యమును తన పితృవ్యుడు వశముచేసికొని కుమారుని సింహాసన మెక్కించుట గాంచెను. కాని ఎట్లయిన పైతృకరాజ్యమును సంపాదింపవలదని తమ్మునిపైకి వెడలెను. ఈ యుద్ధమున శక్తివర్మ యొంటరిగ రాజేంద్రచోడునితో బోరి హతుడయ్యెను. రాజమహేంద్రవరము రాజరాజతనూజునికి సులభముగ కైవసమయ్యెను. కుమారునికి కలిగిన యిక్కట్టుమువిని రాజేంద్రచోడు నెదుర్కొనుటకై విజయాదిత్యుడు వేంగీదేశమునకు మరలివచ్చెను. కాని ఇమ్మడి శక్తివర్మ దుర్మరణము విజయాదిత్యుని కెంత దుఃఖము కలిగించెనో, కుమారరాజేంద్రచోడునకుగూడ నంత మనఃక్లేశము కలిగించెను. మరియు నాతనిహృదయమున చోళరాజ్యాభిలాష మహావృక్షమువలె నాటుకొనియుండెను. పైతృక రాజ్యముతోపాటు మాతామహరాజ్యమునుకూడ చక్రవర్తి బిరుదముతో నేలుకొనవలయునని సంకల్పముకలిగెను. అతడు మహామేధావియు, పరాక్రమశాలియు, రాజనీతిజ్ఞుడును గావున వైరముతలపెట్టివచ్చిన వృద్ధుడైన పితృవ్యునితో యుద్ధము చేయుటకుమారు సంధి నెఱపెను. తమలో తమకు భేదములుండి వైరము లుండవచ్చునుగాని పరులతోడి వివాదములు కలుగుచున్నపుడు పగపెంపుచేయరాదను భావముతో రాజేంద్రచోడుడు పినతండ్రికి దుఃఖోపశమనము చేసి, తమ్ముని బలిమార్చిజయించినరాజ్యమును విజయా

దిత్యునివశముచేసి, దక్షిణమునకు పయనమయ్యెను. రాజరాజకాలమునుండి వర్ధిల్లిన వైరానలము, కుమారరాజేంద్రచోడుని రాజనీతిచే చల్లారిపోయెను. విజయాదిత్యుడును పశ్చాత్తప్తుడయ్యెను. ఈవృత్తాంతములు జరిగిన పంద్రెండుసంవత్సరములకు ఒకసారి విజయాదిత్యుడు ర్యాలిదానశాసనమును ఆజ్ఞాపించుచు, తనకుమారుడు అభిమన్యునివలె చిఱుతప్రాయమున దాయాదులను శత్రుమధ్యమున అన్యాయముగ దుర్మరణము నొందెననియు, తాను విజయునివలె దుఃఖమును దిగమ్రింగి ధర్మముకొరకు, ప్రజారక్షణకును రాజ్యపాలనమును భరించుచున్నానని మిక్కిలి దుఃఖముతో కుమారుని స్మరించుకొనెను. ఇమ్మడిశక్తివర్మను అభిమన్యుకుమారునితోడను, తన్ను విజయునితోడను పోల్చుకొనుచు వాడినవాక్యములు, శక్తివర్మమరణమునకు రాజేంద్రచోడుడు కారణమని తోపింపచేయుచున్నవి. విజయాదిత్యుని కీవేంగీరాజ్యము రాజేంద్రచోడుడు ప్రసన్నుడై వశముచేసినట్లు వీరచోడుని చెల్లూరిశాసనములోని రాజేంద్రచోడుని యీ క్రిందివాక్యములు చాటించుచున్నవి. రాజేంద్రచోడుడు కులోత్తుంగ చోళదేవచక్రవర్తి యను పేరుతో చోళరాజ్యమును పరిపాలించుచు, విజయాదిత్యునిమరణానంతరము పైతృకరాజ్యమును పరిపాలించుటకు కుమారవీరచోడుని పంపించువేళ నిట్లు పల్కినాడు:

"మయా వేంగీమహీరాజ్యం చోళరాజ్యాభిలాషిణా,
మత్పితృవ్యే పురాన్యస్తం విజయాదిత్యభూభుజి.
సచ పంచదశాబ్దాని పంచానన పరాక్రమః,
మహీరక్షన్మహీనాథో దివం దేవోపగతః."

విజయాదిత్యుడు, కుమారుని మరణానంతరము, సత్యాశ్రయబిరుదముతో, పదునైదు సంవత్సరములు వేంగీమహీరాజ్యమును పరిపాలించి క్రీ. శ. ౧౦౮౦ సంవత్సరమున స్వర్గస్థుడయ్యెను. ఇతనికి కరవాలభైరవుడనియు, కలియుధిష్ఠిరుడనియు బిరుదములున్నవి. ఇతనితో పూర్వచాళుక్యాన్వయము వేంగీసింహపీఠిపై నంతరించెను. రాజమహేంద్రవరమునకు ఇతనితరువాత ప్రసిద్ధియు, ప్రాముఖ్యమును గలించెను.

(వెనుకటి పేజీలో ముగిసిన వ్యాసము తరువాయి)

తా. క.

ప్రాయశః యువరాజ రాజేంద్రచోడుడు, తన మేనమామ సహాయార్థము చోళదేశమునకు క్రీ. శ. ౧౦౧౯-౨౦-వ ప్రాంతమున సేనలను నడిపించుకొని పోయియుండుననియు, రాజరాజు అవసానకాలమున యశఃకర్ణదేవు డాంధ్రదేశముపై దండెత్తివచ్చి యాతని బరిమార్చెననియు వ్రాసి తమాహాకు కొన్ని కారణములు చూపితిని. పునర్విమర్శనవలన నాకవి సందర్భములుగా కన్పడుటలేదు. అప్పుడాకాలమున నేది ఎట్లుజరిగియుండెనో ఎవ్వరును నిశ్చయముగా చెప్పజాలరు. కాని యిట్లు జరిగియుండునని యూహింపవచ్చును అందు శాసనాదు లాధారములు. కావున;

౧. క్రీ. శ. ౧౦౧౦—౧౨ సంవత్సరముల ప్రాంతమున చోళరాజేంద్రునకు సహాయముగా రాజరాజే అరిగియుండిన ట్లూహింపవలయును.

౨. అంతకుమున్నే క్రీ. శ. ౧౦౦౮—౧౦౧౦ సంవత్సరముల నడుమ చక్రకూటరాజ్యము (ఇప్పటి బస్తరురాజ్యము. పూర్వపు త్రికలింగరాజ్యభాగము)న ధారావర్షదేవుడు పూర్వమునుండి వేంగీశ్వరునకు సామంతుడుగానుండి తిరుగ బాటొనరించినందున నాతని శిక్షించుటకై రాజరాజు తనకుమారుని యువరాజ రాజేంద్రచోడుని బంపియుండెను. ఇతడు ధారావర్ష దేవుని ఓడించి, చంపి, యాతనిరాజ్యమునుండి విశేషముగ ధనమును, మదించిన ఏనుగులమందలను తర్లించుకొనివచ్చెను. చక్రకూటరాజ్యాపహరణము, ధారావర్ష దేవుని బరిమార్చుటయు, వజ్రగిరిని (వాయిరాగరము—లేక వైరిఘడ్) సాధించుటాది సాహసకృత్యములను రాజేంద్రచోడుడు తాను యువరాజుగానున్న దినములలో గావించియుంటినని పలుసారులు చెప్పుకొని యున్నాడు. కావున ఆతడు దూరదేశమున చక్రకూట, త్రిలింగరాజ్యసీమలందు యుద్ధముసేయుచుండెను. రాజరాజు చోళరాజ్యమున బావకు సాహాయ్యముచేయబోయి యుండెను. అట్టితఱి విజయాదిత్యుడు తన నవతి యన్న దేశమున లేనిసమయముజూచి వేంగిపై దండెత్తివచ్చి యుండి రాజ్య మాక్రమించుకొనియుండును. ఇమ్మడి శక్తివర్మ ఆంధ్రసాహిత్య పరిషచ్ఛాసనములోని పూర్వోదాహృత "విమలాదిత్య" అను శ్లోకము ఈయూహను బలపఱచుచున్నది. విజయాదిత్యుడు, కుమారునికి బట్టము గట్టి మరల పశ్చిమచాళుక్యరాజ్యమున కరిగిన వేళ యశఃకర్ణదేవు డాంధ్రదేశముపై దండెత్తివచ్చియుండును. శక్తివర్మ బాలుడును అవివాహితుడును కావుననే యశఃకర్ణదేవు డాంధ్రాధీశుని నిర్మూలముచేసితినని చెప్పుకొనుచు వంశములేకుండ జేసినాడని ధ్వనింపజేసినాడు. శక్తివర్మనాపుతో నాతనివంశము గతించినదిగదా! యశఃకర్ణదేవుని దుండగము విని విజయాదిత్యుడును రాజేంద్రచోడుడును వేంగీదేశమున కొక్కపరుగున వచ్చియుండవలయును. వీరిరాకకు వెఱచి ప్రాయశః యశఃకర్ణుడు ప్రాణములు దక్కించుటకు పారిపోయియుండును.

పుత్రవియోగదుఃఖమున ఘూర్ణిల్లి పోవుచున్న విజయాదిత్యునితో కుమారరాజేంద్రుడు సంధి సెలిపెను. నిజముగా నాతడు తొలుత వేంగిపైదండెత్తివచ్చి తన తండ్రిలేని సమయమున రాజ్యమపహరించినందులకు క్రోధముబూనక క్షమించెను. తనరాజ్యమును మరల విజయాదిత్యునికిచ్చి, చోళరాజ్యాభిలాషియై దక్షిణదేశమునకు వెంటనే బోయెను.

కావున ఇమ్మడిశక్తివర్మ రాజేంద్రచోడునిచేత గాక యశఃకర్ణదేవునిచేత చంపబడియుండిన ట్లూహింపవలయును. ర్యాలిశాసన శ్లోకములందిందులకు వ్యతిరేక భావము స్ఫురింపజేయుటలేదు. తనవా రెవ్వరునులేక,

తండ్రియు, సోదరులును దూరస్థులయియుండినవేళ శక్తివర్మ అభిమన్యునివలె మహాతేజశ్శాలియై పోరాడుచు దుర్మరణమువాత బడెననియె స్ఫురించుచున్నది.

సవరణ:—

వెనుకటి సంచికలో ౪౮౪-వ పుటయందు ౨-వ పుటునోటువ "విజయాదిత్యునితల్లి మేడవదేవి" యను టకునూరుగా "భార్యమాలవదేవి" యని పొరబాటుపడినది. పాఠకులు సవరించుకొందురుగాక.

—భా. వేం. కృ

విధివిధానము

గున్నేపల్లి రుక్మిణీదేవిగారు

సిరులఁ బొలుపొందు జనకభూవరునియింటఁ
బెరిఁగి సద్గుణరాశి నాఁబరఁగి పతిత
పావనుని నిన్ను భర్తగాఁ బడసి సీత
వగలపాలయ్యెనే! రఘువంశతిలక!

శివధనుర్భంగమునఁ గూఁతుఁ జేకొనంగ
జనకుఁ డెంత యానందనిస్తంద్రుఁ డయ్యెఁ
బౌరులును నెంత సంతోషభరితు లైరి
సఫలములు గావు గాక యాశయము లవుర!

దర్పమునఁ బుత్రమిత్ర బాంధవులతోడ
దున్మితివి రావణుని వానిదోస మెంచి
యేదొసఁగు నెంచి యిట్టి నీయింతి సకట!
దుర్గమారణ్యభూములఁ ద్రోసినావు?

పామరులమాట పాటించి ప్రాణములకుఁ
బ్రాణ మనఁదగు ప్రియురాలిఁ బాయుటనఁగ
జగతి మనుజమాత్రుల కెల్ల సాధ్యమగునె
కనికరము లేని నీకు నొక్కనికిఁ దక్క?

ప్రాజ్ఞతముఁడవు 'నాతిచరామి'యనిన
పలుకునకు భిన్నముగ నీవు మెలఁగనగునె?
నీవె యిమ్మాయి వర్తింప నెలఁతలయెడఁ
బ్రియము సల్పెడి ప్రజ్ఞాధురీణు లెవరు?

నీప్రతిజ్ఞ ప్రతిజ్ఞగా నిలుపుకొనఁగ
వనులపాల్చేసితో ధర్మపత్ని సకట!
భవ్యగుణపూత మాసీత పరమసాధ్వి
పలుపలుకు లేమిటికి స్వార్థపరుఁడవైతి.

బుద్బుదప్రాయములు దేహములు తలంప
ఖ్యాతియే నిత్య మనుచు లోకమున నీదు
జీవితవిశేషమును బ్రదర్శించినావా?
కాక యెఱుఁగవొ ధర్మార్థకలన మీవు

సర్వజనమాన్యుఁడవు నీకు సాటి కలరె?
యెంతవిజ్ఞానఖని వైన సుంతయేని
సతివియోగాగ్నిఁ జల్లార్పఁ జాలినావె?
విధివిధానము నెవరు తప్పింపఁగలరు?

ప్రపంచశాంతి

బాదినప్ప మార్కండేయులుగారు

మొన్న జరిగిన ప్రపంచమహాయుద్ధములో జనులు పడిన మహాదారుణబాధలు, గల్గిన అపారమైన ధననష్టము స్మరణకు తెచ్చుకొనినచో అమృత్యుదేవత కట్లు వీరవిహారము సల్పుటకు స్వాతంత్ర్య మిచ్చిన పాశ్చాత్యులపై నెవరికి వెగటు పుట్టదు? మరియు, నీతి, జ్ఞానము మొదలుగాగల లక్ష్యకీర్తిమల నట్టేట గలపి ఈపవిత్ర ప్రపంచమును మహాదారుణ సంగ్రామరంగముగా మార్చిన, నాగరికు లనబడు పాశ్చాత్యుల మత జ్ఞానశూన్యతలకు తక్కిన దేశస్థులు వారిపై జాలి చూపుట బరపుటకొంటె చేయున దేమియు లేదు. ఆదినుండివారు స్వపరదేశస్థుల దారుణసంగ్రామమునకు గురిచేసిన సంఖ్య అపారము. "నాలుగు సెకండ్లకొక్కొక్క పదిమంది చొప్పున నొకసత్తును దాటి మొదలిడినచో, యుద్ధము చేయునవారైతే నేమి, యుద్ధకారణములవల్లనైతే నేమి, మారులైనవా రందరు అస్త్రమును దాటుటకు ౯౦ దినములు పట్టును!" ఇంక వ్యయమైన ధనము దురూహ్యము.

* "The nations spent in about four years of war an amount equal to £ 194 for every minute which has been ticked off since Jesus Christ was born on this earth 19 centuries ago."

[ప్రపంచములో క్రీస్తు పుట్టినతర్వాత అనగా ౧౯ శతాబ్దములనుండి నిమిషమునకు ౧౯౪ పౌండ్లు ఖర్చు అయినది.] ఈధననష్టము, ఈనాగరికు లనబడు వారి అవలక్షణములు వారిలో కొందరు గ్రహించి ప్రపంచములో యుద్ధములు లేకుండా శాశ్వతశాంతి కూర్చవలయునని ప్రయత్నములు చేయ మొదలిడిరి.

సహజమే గదా, కుక్కను కాలు విరుగునట్లు కొట్టినచో కాలు నయమైనతర్వాత మరల ఇంటిలో జొరబడుట? మానవునిప్రకృతియు నంతే. ఎట్లయినను ప్రపంచశాంతి చేకూర్చవలయునని ౨౦ వ శతాబ్దపు రాజకీయవేత్తలు గాఢముగా నభిప్రాయపడిరి. ఇంగ్లాండులో గొప్పరాజకీయవేత్త డేవిడ్‌లాయడ్‌జార్జి (David Lloyd George) గారు ౧౯౨౮ జులై ౨౮-వ తారీఖున, "Each generation has its task. The supreme task of the generation that is arising now, and which is commencing its work in life, is to achieve the substitution of organised justice for organised violence." [ప్రస్తుత ప్రపంచజనుల కర్తవ్యము ప్రపంచములో శాశ్వతశాంతి చేకూర్చుటయే] అని పల్కిరి. రాజకీయధురంధరు లిప్పటికైనను గాఢ నిద్రలో నప్పుడప్పుడు మేలుకొన గల్గు చిహ్నములుగా కనుపెట్టు లేనరచేయుట శుభసూచకము. తా నమెరికా ప్రెసిడెంటుగా నుండగనే కాల్విన్ కూలిజ్ (Calvin Coolidge) గారిట్లభిప్రాయ మిడిరి: "If this generation fails to devise measures for the prevention of war, it will deserve the disaster which surely will be visited upon it." [ఈ ప్రపంచ జాతులు శాంతిస్థాపన చేయలేకపోయినచో ఈమాటు గల్గు ప్రళయము ననుభవించుటకు వీ రర్హు లగుదురు.] గ్రేప్రభువు (Viscount Grey) అను ఇంగ్లాండుదేశపు రాజకీయవేత్త "If civilisation cannot destroy armaments, armaments will distroy civilisation." [నాగరకత యుద్ధపరికరముల నాశనము చేసి శాంతి కూర్చలేకపోయినచో, యుద్ధపరికరములు నాగరికతను నాశనముచేయును] అని నుడివిరి.

అట్టి శాంతి కూర్చుటకై పలుపలువిధముల నభిప్రాయముల సూచించిరి. కొందరు అమెరికాసంయుక్తరాష్ట్రములవలె ప్రపంచసంయుక్తరాష్ట్రముల నేర్పరచి యుద్ధములు సంభవించినప్పుడు ప్రెసిడెంటుగారిచేతనో

* John L- Shuller's "Peace or war", page 27.

లేక కమిటీచేతనో రూలింగు నిప్పించినచో శాంతి చేకూరదాయని ప్రశ్నించిరి.—మరికొందరు స్వతంత్ర-అంతర్జాతీయ న్యాయస్థానము (Independent International Judicial Tribunal) ను స్థాపించి దేశదేశములకు మధ్య వచ్చు తగాదాలపై తీర్పులు చేయించినచో శాంతి చేకూరకేమి చేయు ననిరి. —ఇంక కొంతమంది అన్ని దేశముల పరిపాలనవిధానములలోను మార్పులు చేసి, యుద్ధములు సంభవింప నున్నప్పుడు ప్రజానాయకులు యుద్ధముచేయుటకు ప్రజాంగీకారము తీసికొనవలయు నని రూలు పెట్టినచో యుద్ధస్థితిచే ప్రజలు అంగీకరించరు గదా, ఇంక యుద్ధము సంభవించుటకు దోవ ఎక్కడి దనిరి.—ఈ విధముగా చిత్రవిచిత్రగతుల భ్రమలుపడిరి.

వర్సైలిస్ సంధిప్రకారము జర్మనీ మొదట ఆయుధములను తగ్గించుకొనవలయును, తరువాత తక్కినదేశస్థులు తగ్గించుకొందురని సంతకములు పెట్టిరి. అట్టిసంతకము పెట్టినవారము పెట్టనే పెట్టితిమి గదా, జర్మనీ ఆయుధములను తగ్గించుకొనినది; తక్కినదేశస్థుల మందరముగూడ మనమన ఆయుధములను సముద్రములలో పారవేసి యుద్ధముల మానివేసి ఇండ్లలో శాంతిగీతముల పాడుచు కూర్చుండ మనిరి. మొన్న ఫిబ్రవరి ౨-వ తారీఖున జనీవాలో ఆర్థర్ హెండర్సన్ (Arthur Henderson) గారి అధ్యక్షత క్రింద పెద్దసభ చేసిరి. వీరు క్రిందటి లేబరుగవర్నమెంటులో విదేశాంగమంత్రి. ఇప్పుడు వీరికి కామన్సులో సభ్యత్వముగూడ లేదు. ఆ జనీవా ఆయుధవిసర్జనసమావేశములో పలువురు పలువిధముల సూచనల సూచించిరి. అన్ని సూచనలభావము సైన్యము, యుద్ధ విమానములు, విషవాయు ప్రయోగములు తగ్గింపవలయునని గలదు. కాని దేనివంక ప్రపంచవాసుల దృష్టులు ఆశాపూరితములుగా ప్రసరింపబడినవో, అట్టి మొన్నటి జనీవాసభ చాల విచిత్రముగా జరిగిపోయినది. విప్రవినోదుల మాయవలె గన్పట్టినది. ఇట్టి మహాసభా ఫలితముగా నిర్మింపబోవు శాంతిసౌధము నిత్యకల్యాణము పచ్చ తోరణముగా, దేదీప్యమానముగా నుండుటకవకాశ మున్నదా? అసలు అట్టిసౌధము నిర్మించి శాంతిసౌఖ్య మనుభవింపవలయు నని ఈపాశ్చాత్యులకు నిజముగ ఉత్సాహము ప్రేమ గల్గినదా? మొన్న మబ్బులు, ఉరుములు, మెరుపులు లేకుండనే పిడుగు పడినట్లు సంభవించిన చీనా-జపానుయుద్ధమునకు మండుచున్న మంట లెగసన త్రోయునట్లుగా వారికి యుద్ధసామగ్రిని పంపుటలో పోటీలుపడి గింజుకొనుచున్నారు. అసలు వ్యాపారపు పోటీలవల్లనే గదా మొన్న ప్రపంచ మహాయుద్ధము జరిగినది. Daily Herald పత్రిక ఇట్లు వ్రాయుచున్నది: *'Even while the nations are seeking the path to dis rmament at Genava, millions of pounds worth of war material is pouring from Europe into China and Japan Armament makers in Great Britain, Franch, Germany, Norway, Poland are now engaged in a desperate commercial race to capture the "War" markets. The private manufacture of war material denounced by Dr. Addison in the 'Daily Herald' of the 9th February as one of the greatest obstacles to dis rmament has indeed become a world-scandal. Guns of all calibres, ammunition, both small arm and shell, bombs, light rockets and aeroplanes are arriving at Japanese and Chinese ports at the rate of hundreds of pounds worth a month. During the last six months of last year there passed through the port of Shanghai alone £ 353,679 worth of arms and ammunition. Aeroplanes to the value of £ 289,790 were also admitted bringing the total above £600,000. The total amount imported for all China last year was £ 1,557,854 or only about twice what one port has entered during the past six months.'

[ఆయుధవిసర్జనోపాయముల పలువురు పలువిధముల వెదకుచుండగనే యూరపుదేశములు చీనా జపానుదేశముల కెగుమతి చేయుచున్న ఆయుధముల విలువ అపరిమితము. గ్రేటుబ్రిటను, ఫ్రాంసు, జర్మనీ, నార్వే, పోలాండుదేశములు పోటీలుపడి పెద్దవ్యాపారయుద్ధములో మునిగియున్నారు. పెద్దపెద్ద యుద్ధ-రుపా

* Quoted in the "Hindu" of the 8th March, '32.

కులు, బాంబులు, యుద్ధవిమానములు మొదలగు యుద్ధ-ఆయుధములు వెలకు కొన్ని వందలపౌండ్లవిలువకు చీనా జపానుదేశములలో దిగుమతియగుచున్నవి. క్రిందటి సంవత్సరపు చివరఆరునెలలలోనే ఒక్కషాంఘైలో దిగుమతియైన ఆయుధములవిలువ ౩,౫౩,౬౮౯ పౌనులు. దీనికి ఇంకను యుద్ధవిమానములవిలువ ౨,౪౯,౮౯౦ పౌనులు కలిపినచో ౬,౦౦,౦౦౦ పౌండ్లపైచిల్లర అగుచున్నది. చీనాదేశమంతకు కలిపి ఎగుమతియైన ఆయుధములవిలువ ౧౫,౫౪,౭౫౪ పౌండ్లు.] పిల్లి కండ్లు మూసుకొని పాలు త్రాగిన చూడలేకుండ పోవుటకు మన కెక్కడికి పోయినవి కండ్లు! కాన ఈశాంతిసౌధమునకు నిర్మాతలు పవిత్రమై, నిష్కల్మషమైన హృదయములతో పునాదుల వేసి నిర్మింపబూని రనుమాటలో పలుసందేహములకు తావున్నది. అసూయ, క్రోధము, వ్యాపారపుపోటీలు మొన్న జరిగిన మహాయుద్ధమునకు పూర్వ మున్నటులే యున్నవి. ఒక ప్రఖ్యాతిచెందిన పత్రిక ఇట్లు వ్రాయుచున్నది:

'The whole frame work of civilisation is still creaking under the oppressive weight of armaments and the world is again just like a "Powder magazine" where a chance spark might promote a universal conflagration. The suspicion between nations and the hatred between races are still there. The same old intrigues, the same old international greed and hatred are working their will.'

[ఈ ఆయుధములబరువుక్రింద ప్రపంచనాగరికత యంతయు మరల గజగజ వణకుచున్నది. ఒక్కనిప్పురవ్వతో తుపాకిమందునుండ యంతయు బ్రద్దలై పోవునట్లే ప్రపంచమంతయు నే డున్నది. వివిధదేశముల మధ్య అనుమానములు, అసూయలు ఇంకను నట్లే యున్నవి. పూర్వ మున్న కుట్రలే, పూర్వ మున్న మాయోపాయములే, పూర్వ మున్న ఆశ, అసూయలే నేమను అడ్డంకులు లేకుండా పనులు చేయుచున్నవి.] ఇంకొకపత్రిక ఇట్లనుచున్నది:

'People have a habit of talking of disarmament, as if all a nation had to do was just to disarm. That is nonsense. No nation is going to disarm as long as it feels itself in danger. Until we reach an era of confidence and security, the world can make up its mind to go on supporting armies and navies.'

[ఆయుధవిసర్జనమోయని ప్రజలు మొత్తుకొనుచుండుట కలవాటుపడిరి. దేశము లన్నియు ఆయుధవిసర్జనము చేయుటకు సిద్ధమైనట్లే! అది చాల పొరపాటు. తన కపాయ మున్న దని తోచినంతవరకు ఏదేశమును ఆయుధవిసర్జనమును చేయబోదు. మనలో మనకు మన్ననలు కుదిరి, భయము లేదు గదా యని తోచినంత వరకు ప్రతిదేశము తన ఇష్టము వచ్చినట్లుగా సైన్యములను, యుద్ధనావలను పెంచుచుండవచ్చును.] తలలు బోడులైన తలపులు బోడులా యన్నట్లు వీరిలో గుణము లెక్కడకు బోయినవి? మానవునిబుద్ధి కుక్కబుద్ధికంటె నీచమైనది. లాయిడుజార్జిగారు "Where are we going" అను పుస్తకములో ఇట్లు నుడివిరి:

* 'I warn you that it is madness to trust to the hope that mankind after such an experience, will not be so rash as to court another disaster of the same kind. The memory of the terrors, the losses, the sufferings of the war, will not restrain men from precipitating the world into something which is infinitely worse; and those who think so and therefore urge that it is not necessary to engage in a new crusade for peace, have not studied the perverse, the stubborn and the reckless nature of man'.

[అంతెంత దారుణబాధ పడినప్పటికి నరబుద్ధిని నమ్మరాదని చెప్పుచున్నాము. ఆబాధలు, ఆధననష్టము మనమునం దుంచుకొనియు మరల అటువంటి యుద్ధము సంభవింపచేయుటకై మానవులు వెనుదీయరు. ఈశాంతికై ప్రయత్నములు వల దనువారు జ్ఞానహీనమైన మానవుని కుక్కబుద్ధిని బోధచేసుకొనలేదని తెల్పుచు

* Pages, 30, 31.

న్నామ.] సామ్రాజ్య గ్రాహులు, సున్నితులగు రాజకీయ ధురంధరులకు నిజము గ్రహించుట నిమిషముపాటి.

వేటకాడు పావురముయొక్క కాలికి గురిపెట్టి బాణము విడిచినచో పావురము వానికి చిక్కునా? గుండెలకు గురిగా తీసుకొనవలయును, పిట్ట మెలికలు తిరిగి క్రింద కూలవలయును. తల్లివేరు జబ్బుచూపినప్పుడు వృక్షము పెరుగజాలునా? అట్లే ఆయువుపట్టుకు భంగము కల్గినప్పుడు చేయ తలపెట్టిన కార్యము నెరవేరసాగదు. పట్టవలసినచోటు గుర్తుమాని పట్టినచో ఏపనియైనను పాడు కూలమగును. అట్టి ఆయువుపట్టే గుర్తుమాని ప్రపంచ శాంతిపద్ధతికిగూడ పట్టవలయును. ఆ ఆయువుపట్టు ఈ వాషింగ్టన్—ఆయుధనియమనమహాసభలు గావు; ఈ లండను-నౌకామహాసభలు గావు; ఈ బూటకపు జనీవా ఆయుధవిసర్జనసమావేశములు గావు. అది మానవ ప్రకృతి. వివిధదేశస్థులకు పాపభీతి జనించి మరియు నెయ్య ప్రేమ కుదురవలయును. అది ప్రపంచశాంతికి ఆయువుపట్టు గాని ఈ బూటకపు సమావేశములు గాజాలవు. వీటిద్వారా ప్రపంచశాంతి గురుగు సమట ఎండమావుల మంచి నీరు తెప్పింపగలమని ప్రగల్భము లాడుటవంటిది. Hague Tribunal for World Peace ౧౮౯౯ లో స్థాపింపబడినది పదునైదు సంవత్సరములలోనే పెళపెళ విరిగి కూలి పడినది. అది స్థాపింపబడిన తర్వాత నాలుగు మహాయుద్ధములు జరిగినవి. బోయరుయుద్ధము, బాల్కనుయుద్ధము, రష్యా-జపానుయుద్ధము, ప్రపంచ యుద్ధము. కాన మానవుని ప్రకృతిమార్పే ముఖ్యమని గొప్ప గొప్పవారుకూడ గ్రహించి చెప్పిరి. కాల్విన్ కూలిడ్జిగారు ఇట్లు తెలిపిరి:

* 'In nations, individuals have their counrer part. As we can expect some help from domestic laws, so we can expect some help from international covenants while each represents the best that humanity can do at this time, neither in itself is sufficient. As it is necessary to change the heart of the individual so it is necessary to change the heart of nations. This has often been referred to as moral disarmament.'

[దేశములలో ఆయా ప్రజలు చేయవలసినపనులు గలవు. ఈ ప్రపంచమహాసభలవల్ల లాభము లేదనగూడదు. కాని వీటివల్ల ఎంచదగిన లాభము లేదు. మానవప్రకృతులు మారవలయును; దానిద్వారా దేశప్రకృతులు గూడ మారును. ఈ మానవప్రకృతిమార్పే ఆయుధవిసర్జనమని చెప్పవచ్చును.] కాబట్టి ఇదివరకు జరిగిన, ముందు జరుగబోవు, సభలు ఫలవంతములు గాజాలవు.

* 'No association of natious, no peace couferences, no world court, no referendum vote, no limitation or prohibition of war munitions, no outlawing of war, no arbitration treaties, no security pacts, no abolition of armaments, will ever avail to bring peace to this world. Pin not your hopes on any of these for the establishment of world peace.'

[దేశసంఘములు గాని, శాంతిసభలు గాని, ప్రపంచ-కోర్టులు గాని, యుద్ధపరికరములు చేయగూడదను రూలింగులు గాని, ఆయుధవిసర్జనపద్ధతులు గాని, ఇవేవియు శాశ్వతశాంతిని గూర్చజాలవు.]

* 'The only way to do away with war is to do away with causes of war, and they are so deeply imbedded in human nature. As long as human nature remains warlike you cannot dream of world peace.'

[యుద్ధము మాన్పించవలయునంటే, అది జరుగబోవు కారణముల మాన్పించవలయును. కాని అవి మానవప్రకృతిలో ఐక్యమైపోయినవి. ఈ మానవప్రకృతి యుద్ధప్రకృతిగా నెంతకాల ముండునో అంతకాలము ప్రపంచశాంతి చేకూరజాలదు.] మానవప్రకృతి శాంతియుతమై యుండవలయునని చెప్పితిమి. అదియు గాక జనులలో అట్టిమార్పు గలుగవలయు నంటే గొప్పగొప్ప

* Quoted in the Literary Digest for Jan. 15, 1927.
* John L. Shuller's "Peace or War", page 43.
* John L. Shuller's "Peace or War" page 33.

రాజకీయవేత్త లందరు దేశదేశములు తిరిగి ఉపన్యాసముల నిచ్చుచు, శాంతియే సాధనముగా గొని వారివారి కార్యము నెరవేర్చదలచువారి ప్రయత్నముల కింకను దేశమునందువలె వణగద్రొక్కబడక, అట్టివాటికి చేయూత నిచ్చి సానుభూతి జూపవలయును. అంతియే గాని మెయిన్ స్విచ్ ని నెగటివ్ లో పెట్టుకొని, ఇతర స్విచ్‌ల నెంత క్రిందికి మీదికి లాగినను దీపములు వెల్గి కాంతి నిచ్చునా? ఆయుధముల విసర్జించవలయునని మొత్తుకొనుచునే యున్నారు. ఆయుధములపై యుద్ధమునకు పూర్వము తరువాత పెట్టిన పెట్టుబడి చూడుడు.

సైన్యవ్యయము (పెన్షనులుమినహా)

మిల్లియనుల పౌనులు (బంగారు) [మిల్లియను=పదిలక్షలు]

	౧౯౦౯/౧౩	'౨౯	'౩౦
గ్రేటుబ్రిటను	౬౮.౦	౯౯.౦	౯౫.౫
ఫ్రాంసు	౬౦.౦	౯౭.౪	౯౮.౦
జర్మనీ	౪౦.౦	౩౩.౭	౩౫.౧
ఇటలీ	౨౫.౦	౫౦.౮	౫౩.౬
అమెరికా	౬౧.౪	౧౮౬.౨	౧౮౫.౮
జపాన్	౧౯.౪	౮౭.౭	౮౭.౦

నిజముగా యుద్ధము వద్దో దేవుడా యని ఇంత ఆక్రోశములను ఇదివర కెప్పుడును లేవు. ఆఆక్రోశములు పడవలసినకారణములను ఇప్పటికంటె ఇదివర కెప్పుడును లేవు. ఆయుధములు పెంచవద్దని ఇప్పుడున్నంత ప్రబోధమును ఇదివర కెప్పుడు లేదు. ఇప్పుడు ఆయుధములపై పెంచుచున్న పెట్టుబడులు గాని ఇదివర కెప్పుడును లేవు. పూర్వ మెప్పుడును యుద్ధమునిన ఇప్పుడున్నంత భయమును లేదు. ఇప్పుడు కన్పడుచున్నట్లుగా యుద్ధచిహ్నములు పూర్వ మెప్పుడును లేవు.

ఈసమస్య జర్మనీ బ్రూయినింగ్ గవర్నమెంటువారు "మేము యుద్ధములో నోడి లోటుకు పడిపోయినాము. జనులకు తినుటకు తిండి, కట్టుటకు గుడ్డ లేక అల్లాడుచున్నారు. మేము యుద్ధఋణముల నేమాత్రము నివ్వలే"మని ప్రకటించుసరికి ప్రపంచవాసు లందరు ఈశాంతిసౌధమున కిన్ని అడ్డంకులు తగులుచున్న విదేమిరా దేవుడా యని తహతహలాడిరి. ఈఋణముల సమస్య న్యాయదృష్టితో పరిష్కరించనంతవరకు ప్రపంచములో శాంతి యనుమాట అదృశ్యమైపోవును. శాంతికి ముఖ్యమైన పెద్దఅడ్డంకి ఈఋణములసమస్యయే. జర్మనీవారు యుద్ధములో నోడిపోయిరి. ఆదెబ్బతోనే వారు పాతాళలోకమున కంటిరి. ఇంక గంపెడుయుద్ధఋణముల వారినెత్తిన వేసినచో వా రెక్కడనుంచి త్రవ్వుకొని రాగల్గుదురు? ఈయుద్ధఋణముల నసలు తీసివేసిననే గాని శాంతిని గూర్చి కలకనుటకైనను మన మర్హులము గామని గొప్పరాజనీతిపరులు చెప్పుచున్నారు.

అంతర్జాతీయ వాణిజ్యాగారపు తాత్కాలి కాధ్యక్షుడు ఫ్రౌసిన్‌గారు (Mr. Frowcin, Acting President of the International Chamber of Commerce) ఇట్లు తెల్పుచున్నారు:—

* 'There can be no restoration of confidence while the problems of war debts and reparations were unsolved. I believe that complete cancellation of the above is essential.'

[యుద్ధఋణముల సమస్య పరిష్కరింపబడనంతవరకు శాంతి యుండజాలదు. అసలీయుద్ధఋణములు లేకుండ చేయుట ముఖ్యము, తప్పనిసరిగూడను.]

ఇప్పుడు కనిపెట్టబడుచున్న విమానయుములు కొన్నివేలమంది మనుష్యుల ప్రాణముల నిమిషములలో తీయగలవు. వీటిగుణములు, రకములు అనేకములు చెప్పవచ్చును గాని వ్యాసవిస్తరభీతిచే మానుచున్నాడను. చివరకు ముగింపులో, ఈజనీవాసభలలో గాని మరేసభలలో గాని ఎంచదగిన లాభము గల్గదు. మానవప్రకృతి మారుటకై అందరును మనఃపూర్తిగా పనిచేయవలయును. రాజకీయవేత్తలు దేశదేశములు తిరిగి ఉపన్యాసముల నిచ్చి, శాంతియే సాధనముగా గొని తమకార్యముల

* Message of the "Hindu" of the 12th March, 32.

నెరవేర్చువారి ప్రయత్నములకు సాయపడి, ఇతరులచే ధైర్యములు చెప్పించి, సానుభూతులు చూపునట్లు చేయ నిచో ఈశాంతిసౌధము పెళపెళ శబ్దములతో కూలు ననుటకు సంశయము లేదు. పరమేశ్వరు డీపాశ్చాత్యుల కిట్టి యభిప్రాయముల పుట్టించి శాశ్వతప్రపంచశాంతి చేకూరున ట్లనుగ్రహించుగాక!

ఒక అంశము

కొడాలి వెంకటసుబ్బారావుగారు, బి. ఏ.

ఒక మహాదుష్టమైన ముహూర్తమందు
 భుజాపథంబును వీడగోరిన మనస్సు
కష్టగోచరమైన సాహసమందు
పావనత్వమ్ము లోతుల పాతుకొందు.

ఒకట మేధాపరిశ్రమ నుడికిపోయి
దైహిక మ్మవశత్వమ్ము తవిలి దేని
నాచుకోలేని మనసులో తోచు నీదు
హాస మక్షయబలము నా కలవరించు.

ఒకట ప్రణయాత్మ నాకె నే నూహచేసి
భావముల వేలు వాగ్రూపములు సృజింతు
జీవముల తాల్చి యవ్వి నీచిరునగవుల
పరువులెత్తు యథార్థసంభవములట్లు.

నాయెద నీయురోజములు,
 నాతల నీయెద తారుమారుగా
నాయువు పోవుదా కమరి
 నట్టిది బంధము ఆత్మలోనె—పో
దూ; యతి నవ్యోదర్క వయసుతో
 కృశియించెడి దేహ మిట్టులే
ఈయనుభూతితో నమయ నిమ్ము
 పరార్థము చూత మావలన్.

పరు లుండ చెప్పకొప్పని పనేదో కాని
 ఒకచిరునవ్వులో నొదిగి తెలియు
పరిహాసమునకునై బావలాడిన తథ్య
 మొకచిరునవ్వులో నొదిగి కుట్టు
పరహితార్థము చేయవలయున దేదియో
 ఒకచిరునవ్వులో నుత్సహించు
పచ్చడిమెతుకు లేర్పడిన అంధస్సని
 ఒకచిరునవ్వులో నొద్దు రుచుల
నాతపస్సు ఫలించిన నాదుకోర్కె
తనువు దాల్చిన నాయాత్మ దాగుకొన్న
ఒకమహస్సు నీచిరునవ్వు నొదిగి పొదిగి
ప్రణయనిగమతత్వము స్పష్టపరచు నాకు.

నీచిరునవ్వు పండును మ
 ణి ప్రభలు; అందు సుఖార్థబోధను
శ్రీ చరియించు—అందు నివ
 సించు పరాత్పరతైజసంబు వా
చాచలనంబు నాయెద ర
 సస్థితి పొందిన నవ్యభావవీ
చీచయముల్ వెలార్చు నొక
 సింధువె పొంగును వాని చూచుదన్.



చిత్రము ౫



చిత్రము ౬



చిత్రము ౭



చిత్రము ౮

ఖాదీపరిశ్రమ: పరిశోధనావశ్యకత–3

మిస్ మెల్లీ సోలింగర్ (స్విట్జర్లాండు)

(వెనుకటిసంచిక తరువాయి)

నూలుపరీక్ష

వెనుకటివ్యాసమందు ప్రత్తిని విడుదువిధానమందును, దూదిని ఏకువిధానమందును మనము జరుపవలసియున్న పరిశోధనలనుగూర్చి చెప్పబడియున్నది. చరఖావిషయమై చేయవలసినపనినిగూర్చి చర్చించుటకు పూర్వము, ఖద్దరునూలుయొక్క గుణములను



మిస్ మెల్లీ సోలింగర్ (స్విట్జర్లాండు)

గురించియు, ఆగుణములను తెలుసుకొనుటకు ఎట్టిపరిశోధనావిధానములను మనము అవలంబించవలసినదియు— చెప్పవలసియున్నది. వడుకునూలునకును మిల్లునూలునకును అనేకగుణములయందు వ్యత్యాసము గలదు. మిల్లునూలు సన్నమునందును, బలమునందును, పురియందును, సాఫునందును హెచ్చుతగ్గులు లేక, ఒక్కరేకము (uniform) గా నుండుటచే, మిల్లునూలుయొక్క గుణములును, ఉత్పత్తివిధానములందు ప్రవర్తనయు, కొన్ని ధర్మముల (laws)చే కట్టుబడియుండును. వడుకునూలునుగురించి మనకు అసలు తెలియకపోవుటచేతను, యంత్రసాహాయ్యముచేత గాక, చేతితో రాట్నముపై వడుకబడుటచేత, హెచ్చుతగ్గులు విస్తారముగా నుండుటవల్లను, వడుకునూలుకూడా గుణవిశేషములందు కొన్ని ధర్మములను అనుసరించునా యని మనకు సందేహము కలుగవచ్చును. ఈసందేహమును నివృత్తిచేసుకొనుట చాలా అవసరము. ఏలయన, వడుకునూలుయొక్క గుణవిశేషములను ఎంతసూక్ష్మముగా మనము తెలుసుకొంటిమేని, అంతలాభకరముగా మనము నూలును బట్ట ఉత్పత్తియందు వినియోగించుకొనగల్గుదుము. నూలుపరీక్షయందును, నూలుపరిశోధనయందును కీర్తిశేషులైన శ్రీమగనలాల్ జీగారు మనకు మార్గదర్శకులైయుండిరి. వారిమరణానంతరము [illegible] పూర్తిగా వెనుక పడినట్లు కాన్పించుచున్నది. ఉత్పత్తిసంస్థలయందు నూలుపరీక్షసూచనలు బొత్తిగా కనబడుట లేదు. ఈస్థితిని ఎంతత్వరలో మార్చిన ఖాదీపరిశ్రమకు అంత శ్రేయోదాయకము. ఈసందర్భమున అఖిల భారతచరఖాసంఘమువారు తమబాధ్యతను గుర్తెరుగుదురుగాక!

నూలుయొక్క బలము (Tensility)

మనము ఏదైనను నూలును పరీక్షించునపుడు, పోగులు సులభముగా తెగిపోయినయెడల నీరసముగా నున్నట్టును, సులభముగా తెగనియెడల గట్టిగా నున్నట్టును వాడుకభాషలో అనెదము. శాస్త్రప్రకారము 'బలము' అని యీగుణమునకు పేరు. ఒకపోగును త్రెంచుటకు ఎంతసత్తువను, లేక, ఎంతబరువును ఉప

యోగించవలెనో ఆబరువునకు 'బలము' అని పేరు. ముదుకు నూలు సన్ననూలుకంటె హెచ్చుబరువును మోయగలదు. అందుచే ముదుకునూలుకు సన్ననూలు కంటె హెచ్చుబలము గలదు. కాని, నూలుపరీక్ష చేయునపుడు, ఫలానా నెంబరుగల నూలుయొక్క పోగులు ఎంతబరువును మోయగలవో—అనగా, ఆ పోగులయొక్క 'అసలుబలము' (actual tensility) తో మనకు అంతగా ప్రసక్తి లేదు. ఒకఉదాహరణము తీసుకొందము: మనము వడికిన ౨౦ నెంబరు నూలుయొక్క పోగులు ౩౮ తులములబరువును మోయగలవనుకొందము. ఒక పట్టుశాలీస్త్రీ వడికిన ౫౦ నెం. నూలుయొక్క పోగులు ౩౦ తులములబరువును మోయు ననుకొందము. ఈ ఉదాహరణమందు పేర్కొనబడిన సన్ననూలుయొక్క 'అసలుబలము' ముదుకునూలుయొక్క 'అసలుబలము' కంటె తక్కువగా నున్నందున, ఈ సన్ననూలు ఈముదుకునూలుకంటె తక్కువ'బలము' కలిగియున్నదని చెప్పుటకు వీలులేదు. పై చెప్పబడిన ౨౦ నెం. నూలుయొక్క బలాబలములను లెక్కకట్టి చెప్పవలెనన్న, అదేనెంబరు గలిగిన ప్రశస్తమైన నూలుయొక్క 'అసలుబలము'ను నిర్ధారణచేసి, దీనిని ఒక 'పరిమాణము' (standard) గా ఏర్పరచి, యీపరిమాణముతో మన ౨౦ నెం. నూలుయొక్క 'అసలుబలము'ను తైపారవేసి చెప్పవలెను. నెం. ౨౦ రు పరిమాణపునూలు (standard yarn) ౧౯౦ తులములబరువును మోయును. మన ౨౦ నెంబరునూలు ౩౮ తులములను మోయుచున్నది. అందుచే, మన ౨౦ నెంబరు నూలుయొక్క బలము ప్రశస్తమైన ౨౦ నెంబరునూలుయొక్క బలములో ౫-వ వంతే యున్నది (౧౯౦ లో ౩౮ వంతులు = ౧/౫). అనగా ౨౦% బలము (percentage tensility) కలిగియున్నది. ఈవిధముగానే పైన చెప్పిన ౫౦ నెంబరునూలును, ఆనెంబరు కలిగిన పరిమాణపునూలుయొక్క అసలుబలముతో పోల్చినయెడల, (౩౦ ÷ ౭౬ = ౨/౫) సుమారు ౪౦% నికరము బలము కలిగియున్నదని తేలుచున్నది. దీనినిబట్టి పైన ఉదాహరింపబడిన నూళ్లలో, నెం. ౨౦ రు నూలుకంటె, నెం. ౫౦ రు నూలే హెచ్చు నికరముబలము కలిగియున్నదని తేలుచున్నది. వడుకుసూలుయొక్క బలమును నిర్ణయించుటకు శ్రీ మగన్‌లాల్జీగారు మిల్లుపరిమాణములనే (mill standards) ఆధారముగా గైకొనియుండిరి. వారు సెలవిచ్చినట్లే, ప్రస్తుతము మనము ఖద్దరునూలుబలమును నిర్ణయించుటకు మిల్లునూలుప్రమాణములను ఆధారముగా చేసికొనుచున్నప్పటికి, మనము కృషిసలిపి, ఖద్దరునూలుపై పరిశోధనలను చేసి, ఖద్దరు నూలుకు సరిపడెడు ప్రమాణములను త్వరలో నిర్ణయించుట మిక్కిలి అవసరము.

నూలును బలముప్రకారము విభజించుట

ఖద్దరుఉత్పత్తిదారులు నూలును సంతలలో కొనునపుడు, సన్నము, సాఫు ఈరెండుగుణములకే ప్రాముఖ్యము నిచ్చుచున్నారు. ఒకనూలుయొక్క సన్నమును, సాఫును సులభముగా కంటితో అంచనాకట్టగలము. కాని నూలు కొనునప్పుడు నూలుయొక్క బలమును గూర్చి, బలముయొక్క సాఫును (అనగా నూలు పొడుగునా, ఒకచోట హెచ్చుగాను, మరి ఒకచోట తక్కువగా నుండక, అంతటను ఒకటే మాదిరిగ నుండుట: evenness in tensility) గూర్చి గాని యేమాత్రము గమనించుటలేదు. నూలు వడుకువారి దృష్టిలో నైతేనేమి, నేతగాండ్రదృష్టిలోనైతేనేమి, ఉత్పత్తిదారుల దృష్టిలోనైతేనేమి, రాటముమీద వడికిననూలు ఎంతబలముగా నున్నను, ఎంతనీరసముగా నున్నను, నేతకు పనికివచ్చుననియే. వారిమతమున మంచినూలు అయిన పడుగు ఉపయోగించెదరు. నూలు బొత్తిగా బాగులేని యెడల పేకకు వాడెదరు. నూలు మగ్గముపై నెక్కినా, లేదా అనువిషయమే వారు చూచుచున్నారు గాని, బట్టను అమ్మినతరువాత ఎంతకాలము మన్ననో, ఎంతకాలములో జీర్ణించునో అనువిషయము వారిదృష్టిపథములోనికి వచ్చుటలేదు. నీరసపునూలుతో కూడ చక్కని బట్టను నేయగలుగుటయందు ఆంధ్రదేశపునేతగాండ్రు తమ అద్భుతకౌశలమును ప్రదర్శించుచున్నారు. ఇది అటుండగా, మంచి బలము కలిగినటువంటిన్ని, బలము విషయమున హెచ్చుగా సాఫు కలిగినటువంటిన్ని

నూలును నేయుటకు తక్కువకాలమున్ను, తక్కువ ప్రయాసమును పట్టి బట్ట ఎక్కుడుఅందముగా నుండు ననియు, ఫుటుకుఫుటుకుమని తెగిపోయెడు నూలును నేయుటకు హెచ్చుకాలమును, హెచ్చుప్రయాసమును పట్టుననియు, ఆబట్ట చివరకు అంతఅందముగా నుండ దనియు నేతగాండ్రకు, ఉత్పత్తిదారులకు తెలిసినవిష యమే. దీనినిబట్టియే బలముగల నూలుతో తయారు చేసిన బట్ట చౌకగాను, ఆఉత్పత్తిసంస్థలోనే నీరసము గల నూలుతో నేసి తయారుచేసిన బట్ట ప్రియముగాను ఉండుటయు ఉత్పత్తిదారులకు అనుభవవేద్యము. ఖద్దరు బట్టను—ముదుకుబట్ట అయినను సరే, సన్నబట్ట అయి నను సరే—చౌకచేయవలె నన్న, ఎట్టినూలైనను మగ్గ ముపై నెక్కించగలము అన్నమంత్రమును మరచిపోయి, బలమైన నూలునే వాడుటయు, బలములేని నూలును విసర్జించుటయు ముఖ్యమని ఉత్పత్తిదారులును, నేత గాండ్రును తెలిసికొనుట ముఖ్యము.

ఒకేసంబరు గలిగినటువంటి అనేక-నూలునమూ నాలను, వాటివాటి బలము, బలముయొక్క సాపు ప్రకారము తరగతులుగా విభజించుటకు ఉత్పత్తిదారులు ప్రయత్నించవలెను. అట్టివిభాగము (grading) ఏ ప్రమాణముల ప్రకారము జరుగవలసినదియు, ఆప్రమాణ ములనిర్ణయమును పరిశోధనలవలననే తేలును. నూలు యొక్క బలమును కనిపెట్టుటకు యంత్రసాధనములు (tensile testers) ఉండవలెను. ప్రస్తుతము బలము ననుసరించి నూలును ఎంచకుండుటచే, ఎట్టిఅసందర్భ ములు ఏర్పడుచున్నవో, నాయనుభవమునకు వచ్చిన యీ ప్రక్కపుట (౬౬౭) యందలి నూలునమూనాల పరీ క్షపట్టికలవలన తెలియవచ్చును.

పై మూడునమూనాలనూళ్లను, ఆయాకేంద్రము లకు సంబంధించిన అంచనాదార్లచే మంచిరకములనియే ఎంచబడియుండెను. బలము బొత్తుగా లేనటువంటివిన్ని, సాపు అసలే సున్న అయినటువంటివిన్ని నూళ్లను, మగ్గము లపై నిలువబడగల వన్నంతమాత్రముచే ఉపయోగించు టవలన ఖద్దరుఉత్పత్తి ఎంతమాత్రమును అభివృద్ధి చెంద నేరదు. నూలును ఎంచుటలో బలమువిషయమై బొత్తిగా అశ్రద్ధచేయుటకంటె, ఎంతతక్కువ ప్రమాణముల నైనను (low standards) స్థిరపరిచి, ఆ ప్రమాణములకు అందని నూలును ఉపయోగించకుండుటయు, ప్రమాణము లకు విస్తారము మించనినూళ్లను వేరకును, బాగుగా మించినవాటిని పడుగుకును ఉపయోగించుట శ్రేయో దాయకము. ఇట్టి కట్టుబాట్లను స్థిరపరుచుటయందును, వాటిని కఠినముగా ఆచరించుటయందును అఖిలభారత చరఖాసంఘమువారు ముందంజవైచి, మిగిలిన ఉత్పత్తి దారులకు మార్గదర్శకు లగుట భావ్యము.

బలము—ఇతర విషయములు

నూలుయొక్కబలము అనేక విషయములపై నాధారపడియున్నది. అందులో ముఖ్యమైనవి—

౧. పురి (twist), ౨. వడుకువిధానము (spinning technique), ౩. ఏకులు చేయువిధము (preparatory process), ౪. పత్తిజాతి (kind of cotton).

మేలురకముపత్తిని వాడినయెడల మంచినూలును వడుకగల మనువిషయము అందరకును తెలిసినదే. పత్తిని జాగ్రత్తగా శుభ్రముచేసి, నలుసులను ఏరి, పింజెపెట్టి, బాగుగా ఏకి, ఏకులుచుట్టుకొనినయెడల, ఈ ఏకులనుండి వడికిన నూలు గట్టిగా నుండునని ప్రతివారికిని తెలియును. వడుకునపుడు కదురు మాటిమాటికి "గంతులువేయుచు" వడిదారము వసులు, బిగువు అవుచు, చక్రముపైనుండి జారి పోవుచుండినయెడల వడికిననూలుకూడా గట్టిగా నుండ దను సంగతి అందరకు అనుభవము. ప్రత్తియొక్కగుణ ములన్నింటిలోను—రేచులపొడవు, రేచులదళసరి, బిరుసు తనము మొదలగునవి—రేచులయొక్క దళసరికిని నూలు యొక్క బలమునకును చాలా సన్నిహితసంబంధము కలదు. ఏల యనగా, నూలుయొక్కబలము, ప్రతిరేచు యొక్క బలముపై నాధారపడక, పోగుయొక్క (crcss-section) అడ్డుకొలతలో ఇమిడియున్న రేచుల సంఖ్యపై నాధారపడియుండును. అందువలన రేచులు ఎంత సన్నముగా నుండిన యెడల అంత హెచ్చుసంఖ్య రేచులను పోగులో వడుకువప్పుడు ఇముడ్చవచ్చును. అట్లు గాక, రేచులు ఎంతముదుకుగానుండినఅన్ని తక్కువరేచులు

పట్టిక ౧.

పడికినవారి పేరు.........
గ్రామము : బుడితి. రకము : పెలమ. పరీక్ష వరుస నెం. ౧౬౪. తేది : ౩-౩-౧౯౩౨.

సన్నము కౌంటు నెం.	అసలుబలము	నికరము బలము %	ఫలితములు
	పౌనులు-ఔన్సులు		
౫౦	౦ – ౫	౧౯.౮౫	సగటున సన్నము నెంబరు : ౫౫
౫౫	౦ – ౭.౫	౧౫.౭౭	సన్నముయొక్క సాఫు : ౮౧.౮౨%
౫౫	౦ – ౦.౫	౧.౮౨	నికరము బలము : ౪.౩౫% (!)
౬౦	౦ – ౦.౫	౧.౯౮	
౫౫	౦ – ౧	౩.౬౭	బలముయొక్క సాఫు : ౦% (!)
౫౦	౦ – ౦.౫	౧.౪౫	

పట్టిక ౨.

పడికినవారి పేరు.........
గ్రామము : బొంతలకోడూరు. రకము : పట్టుశాలి. పరీక్ష వరుస నెం. ౧౦౪ తేది : ౧౪-౧౦-౧౯౩౧.

సన్నము కౌంటు నెం.	అసలుబలము	నికరము బలము %	ఫలితములు
	పౌ. ఔ.		
౫౦	౦ – ౫	౧౬.౫౭	సగటున సన్నము నెం. ౬౩
౬౦	౦ – ౭.౫	౧౪.౮౫	సన్నముయొక్క సాఫు : ౬౬.౬౪%
౫౫	౦ – ౭.౫	౧౬.౩౪	నికరము బలము : ౧౫.౨౫ (!)
౪౦	౦ – ౭	౧౮.౫౨	
౪౦	౦ – ౨	౯.౨౬	బలముయొక్క సాఫు : ౫౯.౭౮ (!)
౪౦	౦ – ౨	౯.౨౬	

పట్టిక ౩.

పడికినవారి పేరు.........
గ్రామము : శ్రీకాకుళం. రకము : మురుకు, ఎర్రపత్తి. పరీక్ష వరుస నెం. ౬౨. తేది : ౧౫-౯-౧౯౩౧.

సన్నము కౌంటు నెం.	అసలుబలము	నికరము బలము %	ఫలితములు
	పౌ. ఔ.		
౧౪	౦ – ౧౩	౧౭.౬	సగటున సన్నము నెంబరు : ౧౮
౧౨	౧ – ౦	౧౨.౪	సన్నముయొక్క సాఫు : ౩౯%
౧౩	౧ – ౦	౧౩.౮	నికరముబలము : ౧౦.౨౫ (!)
౨౨	౩ – ౦.౫	౫.౧	
౨౦	౦ – ౧౦	౧౩.౨	బలముయొక్క సాఫు : ౦% (!)
౨౫	౦ – ౭	౬.౬	

ఇముడును. అందుచే, ఒకే కౌంటుగల రెండు నూలున మోనాలలో సన్న రేచులపత్తినుండి వడికిన నూలు హెచ్చు బలముగాను, ముదుకురేచులు గలిగిన పత్తినుండి (సమానమైన రేచులపొడవు గలిగినప్పటికిన్ని) వడికిననూలు తక్కువబలముగాను ఉండును. అందుచే విస్తారము సన్నముకమైన నూలును వడుకుటకు కుతూహలము గల వారు, వారిచే వడకబడిన నూలునకు సన్నముకు తగినంత బలము ఉండవలెనన్న పొడుగురేచులతోపాటు, సన్న రేచులుగల పత్తినే ఉపయోగించవలసియుండును. లేని యెడల వారు ఎంతప్రయాసపడి సన్నముగా నూలును వడికినను, నూలునకు బలము లేక, నేతకు ఉపయోగ పడదు. (ఈ సందర్భములో Maganlal Gandhi: Charkha Sastra, p. 38 చూడవలెను.)

గంజాం, విశాఖపట్నంజిల్లాలయందు ఉత్పత్తి యగుచున్న కొన్ని ఖద్దరునూళ్లయొక్క కౌంటువారిగా బలమును (నేను చేసిన నూలుపరీక్షల నాధారముగా చేసికొని) ప్రక్కపుట(౬౭౦)లోని పట్టికయందు పొందు పరచుచున్నాను.

పురి

నూలుయొక్క బలమునకును పురికిని చాలా సంబంధమున్నదని చెప్పియున్నాము. ప్రస్తుతము ఖద్దరుకు గిరాకి (demand) అధికముగా నుండుటచేతను, అందును అనుసరించి ఉత్పత్తి అతిత్వరగా జరుగుచుండుట చేతనున్నూ, నూలుయొక్క పురినిగురించి ఉత్పత్తిదారులున్నూ, వడుకువారున్నూ తగినంత శ్రద్ధ తీసుకొనుట లేదు. సాలివారు మాత్రము అసంతృప్తిని కనబరచుట స్వాభావికమైపోవుటచేత ఖద్దరునూలుకు పురితక్కువ అనియు, అందుచే నేత బహు కష్టమనియు గొణుగుకొనుచునే యుండును. ఈపురివిషయములో మాత్రము ఆతని అసంతృప్తికి తగినకారణము లేకపోలేదు. ముఖ్యముగా ముదుకుఖద్దరు ఉత్పత్తిలో పురివిషయమై అసలే గమనించుటలేదు. ఇందుకు కారణము, వడుకువారియొక్క అశ్రద్ధయో, లేక సంస్థల యజమానులయొక్క అజ్ఞానమో చెప్పుటకు నేను సాహసింపజాలను.

పట్టుశాలి, వెలమ నూళ్లయొక్క ఉత్పత్తికేంద్రములలో మాత్రము పురిప్రకారము నూలును వేరుపరచుటకు అంతో ప్రయత్నములు జరుగుచున్నట్లు కనబడకపోయినను, ఈ విషయమై వారు బొత్తిగా మరచినట్లు కానబడదు. అనుభవశాలులగు నేతగాండ్రు ఇప్పటికిని నూలును వేరుచేయునపుడు, ఇది 'రండి' నూలు—అనగా, హెచ్చుపురిగల నూలు—అనియు, ఇది బుడత 'అరితెంపుడు నూలు'—అనగా, ఒకచోట అతిహెచ్చుపురియు, మరియొకచోట అతి తక్కువ పురియు గలది—అనియు, ఇది 'పురికత్తు' నూలనియు—అనగా, సరియైన పురిని కలిగి మంచి బలముగల నూలు—అనియు, నూలుకు పేర్లుపెట్టుచుందురు. ఇట్లు పోల్చుకొనుట అనుభవముపైననే పూర్తిగా ఆధారపడియుండుటచేతను, ఆయావ్యక్తులయొక్క నేర్పరితనముపైననే ఏర్పడియుండుట వలనను, ఒకరియొంపుకులో మరియొకరియొంపును సరిపడకపోవుటయు, చివరకు ఆవ్యక్తులతోనే అజ్ఞానము అంతరించుటయు తటస్థించుచున్నది. ఇట్టియాపద రాకమునుపే ఖాదీఅభిమానులు మేల్కొని, అనుభవముచే సంపాదింపబడిన జ్ఞానమును ప్రత్యక్షములగు పరిశోధనలచేత అన్వయించి, అజ్ఞానమువలన లాభమును పొందుటకు ప్రయత్నించవలసియున్నది.

నూలుపురి-నూలుబలము

ఈనూలుకు హెచ్చుపురి, ఈనూలుకు తక్కువ పురి అని మనము ఎప్పుడైతే వ్యవహరించుచున్నామో, అప్పుడు, నూలుకు ఎంతపురి ఉండినయెడల అది మంచి నూలు అనిపించుకొనునో, నిర్ధారణచేయవలసియుండును. ఒకఅంగుళము పొడుగుగల నూలుపోగులో నున్నటువంటి తిరుగుడులసంఖ్య (number of turns) ఆనూలుయొక్క పురిని తెలుపుడుచేయును—అని పారిశ్రామికశాస్త్రజ్ఞులు చెప్పియున్నారు. ఖద్దరునూలుపై పురిసందర్భమున వట్టిపరిశోధనలైనను ఇంతవరకు జరిగియుండకపోవుటచేతను, ఇకమీద జరుగుట మిక్కిలి అవసరమగుటచేతను, మిల్లునూలువిషయమై, పారిశ్రామికశాస్త్రజ్ఞులు ఎట్టిపరిశోధనలను చేసియున్నారో, ఆవిధానములనే మనము అవలంబించవలసియున్నారము

పట్టిక ౪.

నాలు రకము	కౌంటువారీబలము%, బలముసాఫు%, కౌంటుసాఫు%										
	౧౦-౧౫	౧౫-౨౦	౨౦-౨౫	౨౫-౩౦	౩౦-౩౫	౩౫-౪౦	౪౦-౪౫	౪౫-౫౦	౫౧-౫౫	౫౫-౬౦	౬౦-౬౫
ముదురు	౪౬ (౬౭) (66)	౩౧ (౩౨) (72)	౪౭ (౭౩) (77)	౧౪ (౦) (67)	౧౯ (౩౭) (48)						
వెలమ		౪౫ (౪౫) (70)	౪౪ (౩౯) (83)	౪౪ (౩౩) (78)	౩౯ (౧౯) (79)	౩౫ (౩౨) (౭౧)	౩౪ (౧౪) (75)	౩౩ (౦) (81)	౧౭ (౧౯) (79)	౭ (౦) (81)	
పట్టుశాలి			౪౯ (౩౯) (71)	౪౬ (౧౧) (72)	౪౩ (౩౯) (78)	౫౦ (౩౩) (82)	౪౫ (౨౧) (81)	౪౫ (౪౭) (81)		౩౪ (౪౭) (66)	౨౪ (౨౨) (64)

గమనిక:—పైనున్న తెనుగుఅంకెలు బలము % తెలుపుచున్నవి.
మధ్య బ్రాకెట్టులో నున్న తెనుగుఅంకెలు బలముయొక్క సాఫు % తెలుపుచున్నవి.
చివర బ్రాకెట్టులో నున్న ఇంగ్లీషుఅంకెలు కౌంటుయొక్క సాఫు % తెలుపుచున్నవి.

గనుకను, మిల్లునూలు పురివిషయమున వారు కనిపెట్టిన విషయములను క్లుప్తముగా దిగువ పొందుపరచుచున్నాను:—

౧. ప్రశస్తమైన నూలురకములలో, నూలుయొక్క కౌంటుకును (సన్నదనము), నూలుయొక్క పురికిని సంబంధము గలదు. ఈసంబంధము గణితశాస్త్రప్రకారము ఇట్లుండును:

$$\frac{\text{అంగుళమునకు తిరుగుడులసంఖ్య}}{\sqrt{\text{కౌంటు}}} = K \text{ (twist constant).}$$

౨. నూలును ఏపనికి వినియోగించెదరో దానిని పట్టిని, పత్తిరకమునుపట్టిని, ఈ **K** యొక్క విలువ 3.౧౮ నుండి ౫ వరకు మారుచుండును.

3. మిల్లులలో నూలును ఉత్పత్తిచేయునపుడు, నూలుయొక్క వినియోగమును, పత్తిరకమును దృష్టియందుంచుకొని, ఈ **K** యొక్కవిలువను ప్రమాణములనుగా గైకొని, ఎంతపురి ఈయవలసినది ఈక్రిందివిధముగా లెక్కించెదరు:

$\sqrt{\text{కౌంటు}} \times 3.౧౮$ = ఇంగ్లీషు పేకలో అంగుళమునకు తిరుగుడులసంఖ్య

$\sqrt{\text{కౌంటు}} \times 3.౬౦౬$ = ఇంగ్లీషు పడుగు అంగుళమునకు తిరుగుడులసంఖ్య

$\sqrt{\text{కౌంటు}} \times 3.౨౫$ = అమెరికను పేక అంగుళమునకు తిరుగుడులసంఖ్య

$\sqrt{\text{కౌంటు}} \times 3.౭౫$ = అమెరికను పడుగు అంగుళమునకు తిరుగుడులసంఖ్య

$\sqrt{\text{కౌంటు}} \times 3.౨౫$ = హిందూదేశపు పేక అంగుళమునకు తిరుగుడులసంఖ్య

$\sqrt{\text{కౌంటు}} \times 3.౭౫$ = హిందూదేశపు పడుగు అంగుళమునకు తిరుగుడులసంఖ్య

ఇట్లు పురివిషయమై మిల్లులలో ప్రమాణముల నేర్పరచుటచే, మిల్లునూలు ఏస్థలములో తయారుకాబడినను ఒక ప్రత్యేకపు కౌంటుకు ప్రత్యేకపు పురి కలిగియుండి, నూలురకములో తేడాలు లేకుండా, ఎల్లపుడు ఒకేవిధముగ నుండును. ఖద్దరునూలుకు ఇట్లు పురి విషయమై ప్రమాణములు స్థిరపడకపోవుటచే, ఒక గ్రామములో తయారయిన నూలునకును, మరియొక గ్రామమందు తయారయిన నూలునకును తేడాయుండుటయె గాక, ఒకగ్రామములోనే పలువురు ఒకేకౌంటు వడికిన ఒకరినూలుతో ఒకరిది సరిపడక యుండును.

వడుకునూలు చాలా మెత్తనిపురి గలదని ఖద్దరు విముఖులు చెప్పుట వాడుక. ఖద్దరునూలుపై ఎట్టి పరిశోధనలును జరుగకపోవుటచేత ఈనింద సరియైనదని కాని సరికాదని కాని చెప్పుటకు వీలు లేదు. అయినను, అంగుళమునకు తిరుగుడులసంఖ్యను లెక్కించితిమేని, సగటున (3౦ నెంబరుకు తక్కువ) ముతుకునూలునందు ౧౨ నెం. నందు అంగుళమునకు ౧౪ తిరుగుడులను (మిల్లులో అదే నెం.కు ౧౪), నెం. ౨౦ ఖద్దరునూలునందు ౧౯ (మిల్లు నూలు ౧౯), నెం. 3౦ ఖద్దరు నూలునందు ౨౧ (మిల్లు నూలు ౨౨). అనగా మిల్లునూలుతో సరిసమానముగానే యున్నది. సన్నమునూలురకములలో, నెం. ౪౦ ఖద్దరు నూలులో అంగుళముకు 3౨ను (మిల్లులో ౨౫ మాత్రమే), నెం. ౬౦ ఖద్దరునూలులో అంగుళముకు 3౮ న్ని (మిల్లునూలులో ౨౯ మాత్రమే)—అనగా మిల్లునూలు పురికంటె పట్టుశాలీ, వెలమనూలులో పురి హెచ్చుగా నున్నట్లు తేలుచున్నది. (ఈ సంఖ్యలు మాత్రమే శ్రీయుత అమల్ సాదుగారి "Hand-Loom Weaving", p. 50, Govt Press, Madras, ౧౯3౦-నుండి తీయబడినవి.) అమల్ సాదుగారి ఫలితములనుండి, పురిప్రమాణములను లెక్కకట్టినయెడల, నెం. 3౦ ముతుకు ఖద్దరునూలుకు మిల్లునూలుతో సమానముగా twist constant (K)=3.౭౫ ("soft twist") న్ను, సన్ననూలుకు K=౪.౭౬ నుండి ౪.౮ ("extra hard twist") న్ను ఉన్నటుల కానవచ్చుచున్నది. అయినప్పటికి, ఖద్దరునూలుకు ఇంకా twist constants హెచ్చుచేసినయెడల నూలు ఇంకా బాగుపడగలదని చెప్పుటకు సాహసించవచ్చును. ఇట్లు పరిశోధనలనుచేసి, క్రమక్రమముగా అంతరించిపోవుచున్న పురి-ప్రమాణము

లను పునరుద్ధరించి, వెలమనూలుకు K-విలువ ఎంత ఉండవలెనో, పట్టుశాలినూలుకు K-విలువ ఎంత ఉండవలెనో, ముదుకునూలుకు -విలువ ఎంత ఉండవలెనో, ఫలానా విలువకంటె తగ్గినయెడల పురి తగ్గిపోయి నూలుయొక్క నాణ్యము తగ్గుననియు, ఫలానా విలువకంటె మీరినయెడల పురి జాస్తీఅయి నాణ్యము తగ్గుననియు, 'పురికత్తు' ప్రమాణమునకు ఫలాన తిరుగుడుల-సంఖ్య అంగుళమునకు ఉండవలయుననియు, ఖాదీ అభిమానులును, ఖాదీశాస్త్రజ్ఞులును నిర్ణయించవలసియున్నది.

నూలుయొక్క సన్నము-కౌంటు

నూలుయొక్క సన్నదనమునకును, బలమునకున్ను పురికిన్ని ఉన్నటువంటి సంబంధమునుగూర్చి వివరించియే యున్నాము. ఈప్రాంతములయందు (గంజాం, విశాఖపట్నంజిల్లాలు) ముదుకునూలు కొనునప్పుడును, నేతకు ఇచ్చునపుడును, ఎంత కౌంటు భేదముతో ఏర్చుచున్నారో నాకు అనుభవము లేదు. పట్టుశాలి, వెలమ నూలు విషయములో అఖిల భారత చరఖా సంఘమువారు ౫ కౌంట్లవారాతో ఏర్చుచున్నారు. ఒకనమోనా నూలుయొక్క కౌంటును ౫ కౌంట్లు ఇటో అటో పోల్చుకొనవచ్చును. అయినను ఇందులో భేదాభిప్రాయమునకు విస్తారము అవకాశము కలుగుచునే యుండును. పట్టుశాలీనూలును ఏర్చునపుడు నెంబరు ౪౦ నూలును ౬౦ అనియు, ౫౦ నూలును ౭౦ అనియు, ౬౦ నెం. నూలును ౭౦, ౧౦౦, ౧౨౦ అనియు కూడా అంచనావేయబడుచున్నది. నూలును ౫ కౌంట్ల వారాతో తరగతులను చేయుటయందు, నెం. ౫౦ నూలును ౪౫ నెంబరుగనో, లేక ౫౫ నెంబరుగనో ఏర్చుటకు వీలుండును. అనగా ౨౦% వరకు పొరపాటు జరుగుటకు అవకాశ మేర్పడుచున్నది. నూలు నెం.౫౦ కు పైబడుచున్నప్పుడు ఈపొరపాటు తగ్గుచున్నను, ౧౦% కంటె తగ్గుటలేదు. ఈవిధముగా ఎంచుట ప్రస్తుతమున్న నేతసంప్రదాయమునకు సరిపోవుచున్నను, నేతను సులభము చేయవలె నన్నను, సామాన్యపురకముల యొక్క నేత-సాలి తగ్గించవలె నన్నను, ఇప్పటికంటె ఎక్కుడు జాగ్రత్తగా—అనగా ౩ కౌంట్లవారా మించకుండా, తరగతులను ఏర్పరుపవలసియుండునేమో యని తోచుచున్నది.

నూలుయొక్క సాఫు (uniformity of count)ను గురించియు ఈవిధముగానే యున్నది. ముదుకునూలు పరిశ్రమలోను, సన్ననూలుపరిశ్రమలోను సాఫును గురించి ఎట్టిప్రమాణములును లేకున్నవి. స్పర్శవల్లను, దృష్టివల్లను పోల్చుకొనుటకు ఎంతవరకు వీలుగా నుండునో అంతవరకైనను ప్రస్తుతము ఎంచుట జరుగుచున్నదో లేదో తెలియుట లేదు. నూలును కొనునప్పుడు, నేతగాండ్రు ధరను తగ్గించుటకు ఏదో యొకసాకు చెప్పుచు, ఈనూలు 'పిల సన్నము'గా నున్నదనియు, ఆనూలు 'తీరొక్కసము' నూలు కాదనియు పేర్లు పెట్టుట సంభవించుచున్నది. పరిశ్రమయందు దక్షిమాన మున్నవారు, ఈపదములకు సూత్రములరూపమునను, పరిశోధనలమూలమునను ప్రమాణముల నేర్పరచవలసి యున్నది.

గంజాం, విశాఖపట్నం జిల్లాలలో సామాన్యముగ ఉత్పత్తియగుచున్న నూలుయొక్క కౌంటువారీ సాఫుతనమును ౪-వ పట్టికయందు పొందుపరచియున్నాను (బ్రాకెట్లలో నున్న ఇంగ్లీషుఅంకెలు).

రేకుల పొడవు—నూలు సన్నదనము

కురుచపత్తినుండి ముదుకునూలే వడుకవలెననియు, సన్ననూలు వడుకవలెనన్న పొడుగురేకులు గల పత్తినే వాడవలెననియు అందరకు తెలిసినవిషయమే. అయినను ఆంధ్రదేశమందు నూలు వడికెడువారిలో(భుక్తికైనను సరే, భక్తికైనను సరే) బహు-కొద్దిమంది తాము కొనెడి ఏకులలో నుండెడి రేకులయొక్క పొడవును గూర్చి గాని, పత్తిజాతినిగూర్చి గాని, తాను వడికెడు నూలుయొక్క సన్నము రేకులయొక్క పొడవునకు మించిపోవుచున్నదా యను విషయములను గూర్చి శ్రద్ధ తీసుకొనుచున్నారు. ఈ సన్నము తీయుట ఒకమాదిరి వెఱ్ఱిక్రింద దిగిపోవుచున్నది. గోదావరిజిల్లాలో ఒకానొక

ఉత్పత్తికేంద్రములో మామూలు శురుచరేచులపత్తిని దూదేకులవానిచే ఏకించి, ఆ ఏకులనుండి నెం॥ ౪౦ నూలును వడికించుట నే నెరుగుదును. కైలాసపట్నం ప్రాంతములందు ఇంకా సన్నము వడుకుటకు పత్తిరకము బట్టి వీ లున్నదని చెప్పవచ్చును.

ఈ విషయములో మిల్లులవారు మిక్కిలి శ్రద్ధను తీసికొనెదరు. రేచులయొక్క పొడవునకును, ఆపత్తి నుండి తయారుచేయవలసిన నూలుసన్నమునకును పారిశ్రామికశాస్త్రజ్ఞులు ఈ క్రింది సంబంధమును కనిపెట్టియున్నారు.—


8√కౌంటు × 0.3౨౫=రేచులపొడవు (అంగుళములు).

ఈ లెక్క ప్రకారము, ఏరకము పత్తినుండి ఎంత నంబరు నూలు వడుకవలసినదియు నిర్ణయించెదరు. Winterbottom's Cotton Spinning Calculations, p. 236 చూడుడు.

ఈ రేఖవలన ఈ క్రింది సంబంధ మేర్పడుచున్నది. ౦.౨౬ × 8√కౌంటు=రేచులపొడవు (అంగుళములు).

పై సమీకరణము (equation) లో తప్పులు లేవని చెప్పుటకు సాహసింపను. అనుభవము హెచ్చు అయినకొలదిని పరిశోధనల ఫలితములవలనను, సున్నితములగు పరికరముల నుపయోగించుటవలనను ఇంతకంటె యథార్థమైన సమీకరణము తేల్చుటకు వీలుండునని వేరుగా చెప్ప నవసరము లేదు.

ఈ రేఖనుండి ఫలానా పత్తిజాతినుండి ఎంతనంబరునూలును వడుకవలసినదియు సులభముగా తెలియగలదు. ఈ విషయములనే ౫-వ పట్టికయందు వివరించియున్నాను. ఈ పట్టికల చూపబడిన నెంబరులకంటె హెచ్చునంబరు సన్నమును వడికినయెడల నూలుకు బలము తగ్గిపోయి నాణ్యముగా నుండదు. అందుచే చివరకు కిట్టుబడి కాదు. అంతకంటె తక్కువ నంబరు సన్నమును వడికినయెడల, నూలు బలముగా నుండును గాని, ఆపత్తినుండి ఎంతవరకు మనకు లాభము పొందుటకు అవకాశము గలదో అంతలాభమును మనము పొందుటలేదని తేలును. అందుచే, మంచిరకము పత్తినుండి ముదుకనూలును వడుకుటవలన మననూలు ప్రియమగు ధరలో నున్నదని తెలియుచున్నది.



నూలు యొక్క కౌంటులు

ఈ పటములో పైనున్న రేఖ మిల్లుసంప్రదాయమును, క్రింద నున్న రేఖ Winterbottom, p. 235 నుండి గ్రహించబడినది.

ఖద్దరు నూలుకు కూడా ఇట్టి లెక్కను నిర్ణయించుట మిక్కిలి అవసరము. ఇందుకుగాను, ఖద్దరు పరిశ్రమలో సామాన్యముగా వాడెడు పత్తిరకములయొక్క రేచులపొడుగును జాగ్రత్తగా కొలవవలెను. ఒక్కొక్క పత్తిరకమునుండి మంచినేర్పుతో వడికెడు వారిచేత వేరువేరు సన్నములను కలిగిన నూలును తీయించవలెను. ఈ నమూనాలను బలమునకును, బలముయొక్క సాపేక్షకను పరీక్షించినయెడల, ఏనంబరుగల సన్నమునకు హెచ్చుబలము గలదో ఆనంబరునూలునే ఆ ప్రత్తినుండి వడుకవలయుననిస్థిరపరచగలము. నాయనుభవముబట్టియు, నేను చేసిన నూలుపరీక్షల ఫలితములవలనను, ఖద్దరు పరిశ్రమకు ఉపయోగపడుచున్న పత్తిజాతులయొక్క రేచులపొడవులకును, వాటినుండి వడుకవలసిన నూలుయొక్క సన్నదనమునకును ఉండెడు సంబంధము ఈ దిగువ ప్రదర్శింపబడిన 'రేఖ' (curve) తెలియజేయుచున్నది.—

ఖద్దరుపరిశ్రమసంప్రదాయమును తెలియపరచుచున్నవి. రాట్నము వాడుటవలన ఒకే పత్తిజాతినుండి మిల్లులలో కంటె హెచ్చుసన్నమునూలును వడుకగలమని వెంటనే తెలియవచ్చుచున్నది. రేచులపొడవు హెచ్చు అగుచున్నకొలది, మరింత హెచ్చుసన్నము నూలును ఉత్పత్తిచేయుటకు అవకాశ ముండుటచేత, రాట్నమే లాభకరమని విశదము కాగలదు.

పట్టిక ౫

ప్రత్తి పేరు	రేచులపొడవు: అంగుళములు	మామూలుగా వడుకు కౌంటు	౩√కౌంటు × ౦.౨౬ ప్రకారము వడుకవలసిన కౌంటు
మాడుగుల కొండపత్తి	౦.౯౯	౫౦-౭౦	౬౦
కైలాసపట్నం గరువుపత్తి	౦.౭౬	౩౦-౪౫	౩౫
అంపోలు వెలమపత్తి	౦.౮౭	౪౦-౫౫	౨౮
మాడుగుల పత్తి	౦.౫౪	౭-౨౦	౧౦
బొంతలకోడూరు పత్తి	౦.౭౭	౨౦-౫౦	౪౦
కైలాసపట్నం మిశ్రమంపత్తి	౦.౮	౨౦-౩౦	౨౦
శ్రీకాకుళం వెలమపత్తి	౦.౮౫	౩౦-౩౫	౨౪
గుణుపురం తెల్లపత్తి	౦.౫౯	౬-౧౫	౧౨
గొల్లప్రోలు పత్తి	౦.౭౩	౨౫-౫౦	౩౩
కైలాసపట్నం III తెలుపుపత్తి	౦.౬౯	౨౦-౨౫	౨౦
దేవకప్పాన్ పత్తి	౧.౨		౧౦౫
సారువాకోట కొండపత్తి	౦.౯౬	౪౦-౭౦	౫౨



ప్రాచీన వైష్ణవచిత్రములు

"ఆచార్య"

ఇటీవల బోస్టను ఫైన్ ఆర్టుమ్యూజియమువారికి పదు నేనవశతాబ్దమునాటి యొక అముద్రితగ్రంథము కాగితములది లభించినది. అం దక్కడక్కడ కొన్ని పత్రములయందు పలువది ప్రాచీనవైష్ణవచిత్రము లున్నవి. నాడు కాగితములపై గ్రంథచిత్రణ మెట్లు సాగుచుండి నదియు నీసూక్ష్మచిత్రములవలన విశదము కాగలదు; ఏతాదృశచిత్రరచనావిధాన మే తరువాత మధ్యయుగపు భారతీయశిల్పమందును, ౧౬ మొదలు ౧౯-వ శతాబ్దమువరకు గల రాజపుత్రసూక్ష్మచిత్రముల యందును నాయాచిత్రకారులచే గైకొనబడినది. కావున నీచిత్రసంచయము భారతీయచిత్రరచనాచరిత్రకు మిక్కిలి తోడ్పడ గలదనుట నిర్వివాదము.

చిత్రితగ్రంథ మసంపూర్ణము. గ్రంథాంతగద్య మెచ్చటను కానరాదు. మ్యూజియమువారికి దొరకిన పుస్తకములో ౫౯-వ పత్రము కానవచ్చుచుండుటవలన పుస్తక మంతకంటె ఎక్కువపత్రములు గలిగిన దనుట స్పష్టము. లభించినంతవరకు ౩౧౨ శ్లోకములు కలవని ౫౯-వ పత్రములోని శ్లోకసంఖ్యవలన తెలియుచున్నది. ఈపత్రములలో కూడ చాలవాటియందు రంధ్రములు పడియున్నవి. కొన్నిటియం దారంధ్రములు మిక్కిలి పెద్దవగుటవలన శ్లోకములే చాలవరకు మరుగుపడిపోయినవి. బాగున్న పదునారుచిత్రము లీసంచికయందు ప్రకటితములైనవి.

ఈగ్రంథమందలి యొకభాగము కర్తృత్వమును గురించి మన కిందు కొంతయాధారము కానవచ్చుచున్నది. ఆరవచిత్రమునగల ౧౦౭-వ శ్లోకమునకు తరువాత,

'ఇతి శ్రీపరమహంసప్రవ్రాజక శ్రీపాదబిల్వమంగళవిరచితా శ్రీబాలగోపాలస్తుతిః, ఇతి మాఘపురాణే భగవద్వాక్యం'

అనికలదు. ఈగద్య మొదటిభాగమువలన దీనికి పూర్వము గల శ్లోకములు బాలగోపాలస్తుతి యనియు, వాటిని రచించినవాడు బిల్వమంగళుడనియుమాత్రము తెలియుచున్నదే కాని యింతవరకు గల ౧౦౭ శ్లోకములును బాలగోపాలస్తుతియో, లేక అందు కొన్నియే అదియో తెలియుట లేదు. కాని గద్యరెండవభాగమును గమనించినచో నింతవరకు గల ౧౦౭ శ్లోకములలో కొన్నిమాత్రమే బాలగోపాలస్తుతి యనియు, ఈకృతితోపాటు మరికొన్ని కలిసి మాఘపురాణములోని భగవద్వాక్య మగుచున్నదనియు తెల్లమగుచున్నది.

మీదు మిక్కిలి యీ యపూర్వగ్రంథము పేరే యీ మాఘపురాణ మని యూహించుటకును ఈగద్య యవకాశ మిచ్చుచున్నది. కాని భగవల్లీలాస్తుతిరూపమగు నీకృతి కీపేరు పెట్టుటలో కవిహృదయ మేమో యెరుగరాదు. ఏది యెట్లున్నను కృష్ణలీలామృతకర్తయే దీనికి కర్తయనుట కేమాత్రమును సందియము లేదు. ఈ నిర్ణయమునకు కర్తృనామసామ్యముతోబాటు కృష్ణలీలామృతములోని శ్లోకములే చాలవరకిం దుద్ధృతము

లై యుండుటయు ప్రబల నిదర్శన మగుచున్నది. కొన్ని యథారూపముగను, మరికొన్ని ఛాయారూపముగను, ఇంకకొన్ని కొన్నిపాఠాంతరములతోను కృష్ణకర్ణామృతములోనివే కొన్ని శ్లోకము లిందు కనవచ్చుచున్నవి.

ఈబిల్వమంగళుడు సారస్వతలోకమునకు క్రొత్తవాడు కాడు. ఇతనికి కృష్ణలీలాశుకుడని దక్షిణభారతమునను, బిల్వమంగళఠాకూరని ఉత్తరభారతమునను ప్రసిద్ధి. ఇతడు పదునొకొండవ శతాబ్దమువాడని వింటర్నిజ్ పండితుడనెను; మానవల్లి రామకృష్ణకవిగారు పదుమూడవశతాబ్దమువాడనిరి. కవిగారి యభిప్రాయమున నితడు ౧౨౫౦-౧౩౫౦ సంవత్సరముల మధ్యకాలమువాడై యుండును. బిల్వమంగళునికి కృష్ణునియందు భక్తి మెండు. ఇతడు పలువిషయముల గ్రంథముల రచించెను.—సంస్కృతప్రాకృతవ్యాకరణముల గూర్చెను; ఉపనిషత్తులకు వ్యాఖ్యలను వ్రాసెను; తాంత్రికగ్రంథముల రచించెను; కావ్యముల నల్లెను; స్తోత్రముల గ్రథించెను. ఇతని రచనలలో పేరుగన్నది కృష్ణకర్ణామృతము. ఆబాలవృద్ధము నేడు దీనిని కీర్తించుచున్నారు. పురుషకార మని దైవవ్యాకరణమున కొక వ్యాఖ్యానమును, భోజదేవుని సరస్వతీకంఠాభరణమునకు కృష్ణలీలావినోదమని యొక వ్యాఖ్యానమును ఇతడు రచించెను. సుబంతసామ్రాజ్య తిఙంతసామ్రాజ్యము లను రెండు వ్యాకరణగ్రంథములు రచనబట్టి యితనివే యనవలసియున్నది. గోవిందాభిషేకమను ప్రాకృతవ్యాకరణ మితనిదే. దీనికే శ్రీచిహ్నకావ్య మనియు పేరు. ఇది భట్టికావ్యము నించుమించు పోలియుండును. అందు మొదటి యెనిమిదధ్యాయములు మాత్రమే యితనివి. తుదినాలుగును ఇతని శిష్యుడు దుర్గాప్రసాదు రచించినవి. బిల్వమంగళుడు కేనోపనిషత్తునకు శంకరాచార్యులు వ్రాసిన భాష్యమునకు శంకరహృదయంగమమను నొక వ్యాఖ్యను వ్రాసెను. క్రమదీపికయనున దితని తాంత్రికరచన. ఇతని కావ్యములలో కాలవధ యనునదిమాత్రమే ప్రకృత ముపలబ్ధమైయున్నది. ఇతని స్తోత్రములలో గణపతి, కర్కోటక, రామచంద్ర, అభిన, బాలకృష్ణ, బృందావన, కృష్ణదక్షిణమూర్తిస్తోత్రము లిపు డుపలభ్యములై యున్నవి. ఇవికాక గోవిందదామోదరస్తోత్రము, గోవిందైకవింశతికయను మరిరెండు స్తోత్రము లితనివి కలవు. ఈరెంటిని కవిగారుగాని, వింటర్నిజ్ పండితుడుగాని పేర్కొనలేదు.

ఈబిల్వమంగళు డేదేశమువాడో తెలియుటలేదు. కాని యితని ఖ్యాతినిగని ప్రతివారును 'మావాడు, మావా' డనజొచ్చిరి. రామకృష్ణకవిగా రితడు మలబారుప్రాంతములవాడని నిరూపించిరి.

లీలాశుకుడు సన్న్యాసి. పూర్వాశ్రమమున నితడు చాపమంగల (కోదండమంగల) వంశమువాడు. బిల్వమంగళు డనునది యితని కావంశమునుబట్టి గలిగిన పేరు. విల్వ (బిల్వ) మనగా మలయాళమున ధనుస్సు. ఈవిల్వమే మన విల్లు. విల్వమే ఉత్తరదేశోచ్చారణమున బిల్వమయినది. లీలాశుకుని తండ్రి పేరు దామోదరుడు; తల్లి పేరు నీలి.

లీలాశుకున కీభక్తియు, పాండిత్యమును చింతామణియను నొకని యుంపుడుకత్తెవలన గలిగినవని యొక యైతిహ్యము కలదు. ఈచింతామణినే యితడు తన కృష్ణకర్ణామృతమందలి మొదటి శ్లోకమునను, ఈబాలగోపాలస్తుతియందలి ౭౭-వ శ్లోకమునను స్మరించియున్నాడు. ఈచింతామణి జగన్నాథ ప్రాంతమందలి సోమగిరిచెంత నుండినది.

ఈ బాలగోపాలస్తుతి చివరగద్యయందు నిర్దిష్టమైన మాఘపురాణ మనుదాని యర్థమేమో తెలియరాదు. సంస్కృతవాఙ్మయమున మాఘపురాణ మనునది యెచ్చటను కానరాదు. కాని బర్నెలుపండితుడు అట్టిగ్రంథ మొకటి కలదని దానిని మాహాత్మ్యగ్రంథ శీర్షికయందు చేర్చినాడు. మన యీమాఘపురాణ మదికానేరదు. మాహాత్మ్యమునొక్క పోకడలే ఇందు గానరావు. మాఘుడు రచించినందువలన దీనికీపేరు గలిగిన దనుటయు యుక్తి యుక్తముగ తోచదు. మాఘుడు బిల్వమంగలునికి చాల పూర్వమువాడు.

గ్రంథమంతయు సంస్కృతశ్లోకాత్మకము. అనేక వృత్తము లిందు వాడబడియున్నవి. ఎక్కువగ ఉపజాతి వసంతతిలకలు. గ్రంథముయొక్క స్థితి యేమాత్రము బాగుగ లేదు. లేఖకుని విషయాపరిజ్ఞానమువలన గలిగిన ప్రమాదములు చాల గలవు. వానిని నార్మన్ బ్రౌనుగారుకూడ పేర్కొనలేదు. వానికితోడు బ్రౌనుగారుకూడ శ్లోకముల నుద్ధరించుటయందును, తప్పులని తోచినవానిని సవరించుటయందును, ఇంగ్లీషున కనువదించుటయందును గొన్ని తప్పులను జేర్చిరి. పత్రములందచ్చటచ్చట రంధ్రములు పడియున్నవి. కొన్ని పత్రము లసలే కానరావు. వేరుప్రతి మంచిది మరియొకటి దొరకినగాని దీని పరిష్కరణము దుస్సాధ్యము.

అక్కడక్కడ ఇతరావతారముల వర్ణనలున్నను దీనియందు చాలవరకు కృష్ణలీలలే వర్ణింపబడియున్నవి. శ్రీకృష్ణుడు లీలామానుషవిగ్రహుండనియు, విశ్వాత్మకుడనియు, నటనియా లీలలన్నియు సామాన్యులకు విపరీతముగ తోచినను వాస్తవమున జ్ఞానోపదేశకములే. యనియు నిందలి పరమార్థము.

ఇందలి లిపి దేవనాగరీలిపి. ఈలిపి మధ్యయుగమునను, మొగలుల కాలమునను శాసనముల వ్రాతకును, గ్రంథముల వ్రాతకును వాడబడుచుండెను. చిత్రముల శైలియు పశ్చిమభారతశైలియే. కావున నీగ్రంథము, ఈచిత్రములు కూడ పశ్చిమహిందూదేశమున నెక్కడనో తయారుచేయబడినవని చెప్పవలసియున్నది. గ్రంథలేఖనము బహుశః పదునేడవ శతాబ్దమున జరిగియుండు ననుటకు కొన్ని నిదర్శనములను జూతుము:—

ప్రాచీనపశ్చిమభారత సూక్ష్మచిత్రరచన ముఖ్యముగ రెండుయుగముల కన్వయించును: ఒకటి తాళపత్రయుగము; రెండు కాగితముల యుగము. తాళపత్రయుగము ౧౧౩౪-వ సంవత్సరము మొదలు ౧౪-వ శతాబ్దము కడపటివరకు. నాటి సూక్ష్మచిత్రము లన్నియు శ్వేతాంబరజైనాముద్రితగ్రంథములయందు కానవచ్చుచున్నవి. పత్రములలో సమకోణముగ కొంతస్థలమును చిత్రములకై వదలి తక్కినభాగమును గ్రంథలేఖనమున కుపయోగించుట యానాటి యలవాటు. చిత్రములకై వదలిన యా భాగములందు తీర్థంకరులయు, సన్న్యాసులయు, రాజులయు, రాణులయు, గ్రంథలేఖనమునకు ద్రవ్యసహాయము చేసినపోషకులయు చిత్రములను, దేవతా చిత్రములను రచించుచుండిరి. నాడు కథలను చిత్రించు నలవాటు లేదు. తరువాతి యుగమునకంటె కొంచెము పెద్దవిగ చిత్రములు రచింపబడుచుండెను. చిత్రములకై వాడబడుచుండిన రంగులును కొన్నిమాత్రమే-ఎరుపు, పసుపు, నీలము, తెలుపు, ఆకుపచ్చ. రచనయందుగూడ విజాతీయవిశేషములు కొన్ని కనపడుచుండెడివి:-చిత్రరేఖలు కోణములు గలిగియుండుట, అవయవసంస్థానములు మూడే యుండుట. (ఒకటి: ముఖమును నేరుగ నుంచి పద్మాసనమున కూర్చుండుట. ఈసంస్థానము తీర్థంకరుల విషయమున వాడబడుచుండెడిది. రెండవది: ముఖమును కొంచెమోరకు త్రిప్పి తుంటి యొక్కయు, చీలమండలయొక్కయు సంధులను వంచి యుండుట. మూడవది: సుఖోపవేశ సంస్థానము (మామూలుగ కూర్చొనుట)-దీని ముఖమును కొంచెమోరకు త్రిప్పవలయును. ఈ రెండు సంస్థానములు తీర్థంకరులకుదక్క తక్కిన యందరికిని వినియోగింపబడుచుండెను. ముఖమును ఓరగ త్రిప్పిన చోట్లనెల్ల అవలికన్ను గండరేఖను దాటి ముందు కుబికియుండును.)

౧౪౦౦-వ సంవత్సరమునకు పూర్వము పశ్చిమ హిందూదేశమున కాగితములు వాడుకకు వచ్చెను. తాళపత్రములు అడుగంటెను. ౧౫-వ శతాబ్దము ఆరంభము నుండియే శ్వేతాంబర జైనగ్రంథముల యొక్కయు, చిత్రముల యొక్కయు లేఖనము కాకితములలో నారంభమైనది. కాగితములు వాడుకకు వచ్చిన వెంటనే సూక్ష్మచిత్రములయందు అభివృద్ధి పొడసూపినది; పత్రముల పరిమాణాకారములు మారినవి; చిత్రవిభాగములు మార్పు జెందినవి; పసుపురంగుకు బదులు స్వర్ణము వాడబడుచు వచ్చినది; (ఈ గ్రంథమందు మాత్రము గులాబిరంగు వాడబడినది. కాని యారంగును ఈసంచిక యందలి యేక వర్ణచిత్రములలో గుర్తించుట కష్టము.) చిత్రవిషయములు క్రొత్తవి స్వీకరింపబడినవి.

నూతన సంస్థానములు గ్రహింపబడినవి; తీర్థంకరులకు పూర్ణ ముఖావస్థాన సంస్థానమువలె శ్వేతాంబరకాలకాచార్యకథయందలి పర్షియాసాహీలకు సంపూర్ణ ముఖార్ధజాన్వవస్థానములు చిత్రింపబడినవి; చిత్ర రచనయందు మిశ్రణము బయలుదేరినది. ఇట్టిమార్పులచే కళ కందము వచ్చినది. శ్వేతాంబర జైమల కల్పసూత్ర (పర్యుషణకల్ప మనియు పేరు కలదు.) ములందును, కాలకాచార్యకథయందును ఈచిత్రరచన పెంపొందినది. కాగితముపయి వర్ణముపూసి దానిపై బంగారుసిరాతో గ్రంథమును వ్రాయ మొదలిడిరి. అంచులు చిత్రములతో అలంకరింపబడు చుండినవి.

ఈగ్రంథముకూడ కాగితపుయుగము ఆరంభము నాటిదనియే చెప్పదగును. వెడలుపు కొంచె మెక్కువయైనను ఇందలి కాగితములు పొడవున ఇంచుమించు తాళపత్రములతో సమానములే (౯ ౨/౮″ × ౪ ౨/౮″).

శైలిలో నీగ్రంథమందలి చిత్రములు సమకాలికములయిన శ్వేతాంబరచిత్రముల చాలవిధముల ననుకరించుచున్నవి. అదే రేఖారచన. కాని ముఖసంస్థానము లంతకంటె తక్కువ. ఇందుగల ముఖసంస్థానమొకటే—ముఖము కొంచె మోరగ త్రిప్పబడి యావలి కన్ను ముందున కుబికినట్లుండును. ఆసనమును నొకటే—సింహాసనముపయినిగాని, పీఠముపయినిగాని కూర్చుండినపుడు ఒకకాలు ముందుపైపున వ్రేలుచుండును. పద్మాసన మెచ్చటను కానరాదు. అర్ధజాన్వవస్థానముకూడ ఈచిత్రములందు కానవచ్చుచున్నది. శయనస్థితికూడ ఈ చిత్రములలో గానపించును. కాని యట్టిచిత్రములు అడ్డముగ త్రిప్పబడిన నిలువుచిత్రములే కాని మార్పేమియు లేదు.

ఇందలి కొన్ని విధానములు శ్వేతాంబరరచనలను మిక్కిలి పోలియుండును. గొప్పగొప్ప వ్యక్తుల చిత్రములు దుస్తులందును, లక్షణములందును శ్వేతాంబర చిత్రములలోని హైందవరాజుల చిత్రములనే పోలియుండును. ఇంద్రుని చిత్రము అందలి యింద్రుని చిత్రము వంటిదే. కృష్ణుని చిత్రము ఆయింద్రునిచిత్రమువంటిదే కాని నెమలిపింఛ మెక్కువగా నుండును. రాముడు, మన్మథుడు మొదలగు దేవతలకు దాఢీ గలదు. స్త్రీవ్యక్తులును శ్వేతాంబరరచనయందలి స్త్రీవ్యక్తులే. శ్వేతాంబరచిత్రములందువలెనే ఇందును దేవతలు మొదలయినవారికి పరివేషము తరుచు కానవగును.

ఋషులపట్లను, దేవతలపట్లను ఈచిత్రము లాదరించిన కేశరచన శ్వేతాంబరచిత్రరచనయం దెచ్చటను కానరాదు. కృష్ణుడు, విష్ణువు, ఇంద్రుడు తప్ప తక్కిన దేవత లందరికి సామాన్యముగ కేశపాశము నిడుదయై వ్రేలాడుచుండును. ఈవిషయము నిందలి బ్రహ్మ, కామ, రామ, లక్ష్మణ, శివచిత్రములు విశదముచేయుచున్నవి. ఋషుల కేశపాశముకూడ నిడుదయేకాని యది వ్రేలాడక ఎత్తికట్టబడియుండును. గోపాలురు తమ కేశములను చుట్టబెట్టుకొనియుందురు.

దుస్తులన్నియు హిందువులవే. మగవారికి ఉత్తరీయమును, అంతరీయమును నుండును. తలపాగ ఎచ్చటను కానరాదు. యుద్ధవీరులు పైజామాలు ధరించియుందురు. హారములు, అంటుజోడులు, కంకణములు, అందెలు మగవారి యాభరణములు; మగవారు నొసట తిలకమును ధరింతురు. కృష్ణుని నొసట రెండు నిలువు గీత లుండును. ఈగీతలు వైష్ణవజాతి చిహ్నము.

శ్వేతాంబర చిత్రములందలి యింద్రాదులవలె ఈచిత్రములయందు విష్ణువు ఒక చవికెయందో, లేక విమానము, రథము వంటి మంటపమునందో కూర్చొని యుండును.

ప్రకృతిచిత్రణమున కొన్ని సంకేతములు కలవు. నదులను చిత్రించుటకు అడ్డగీత లుపయోగింపబడినవి. కొన్నియెడల నదులలో చేపలుగూడ చిత్రింపబడియున్నవి. మేఘములు చిత్రముపైభాగమున అలలవంటి రేఖల యాకారముతో నుండును. అడవులు రెండో, మూడో చెట్లతో నిర్దేశింపబడెను. రచనను పూర్తిచేయుటకై పుష్పములు, తులసీ మొక్కలు వాడబడెను. వీని కంతప్రయోజనము కానరాదు. కుసుమములు బెక్కెముల యాకారమున గొప్ప గొప్ప వ్యక్తులతలలపై చిత్రింపబడెను.

విష్ణువు, శివుడు, బ్రహ్మ, ఇంద్రుడు- వీరికి వారి కుండవలసిన యాయాలక్షణములు చిత్రింపబడెను. కృష్ణునికి వేణువు. అతడావేణువు నూదుచున్నను వేణువు మాత్రము అతనిమెడ వెనుకనే యుండును. ఇది యీ చిత్రములందుగల విశేషము. శ్రీ కృష్ణుని సుందరవదనమును మరుగుపరచకూడదని చిత్రకారుని యభిప్రాయము కాబోవును. గోపాలురకు కొసలువంగిన కర్రలు, గోపికలకు పాలకుండలు, వెన్నముద్దలు చిత్రింపబడెను.

ఒక విశేషము—గ్రంథకర్తయు అందందు భగవంతుని నారాధించుచున్నటు లీచిత్రములలో చిత్రింపబడెను. రాజపుత్ర చిత్రరచనయందును ఇట్లు గ్రంథకర్తగూడ చిత్రింపబడియుండుట కానవచ్చుచున్నది: గీతగోవింద సూక్ష్మచిత్రములందు జయదేవుడు చిత్రింపబడెను.

రాజపుత్రచిత్రములందును, పశ్చిమభారతచిత్రములందునువలెనే యిందును రంగముల దృశ్యములు ఆకాశమునుండి చిత్రించినరీతి దూరదృశ్యములుగ నున్నవి. ఒకేకథనుండి ఒకేరచనయందు రెండు మూడు రంగములు చిత్రింపబడుట దాని ఫలితము.

ఈనలువది చిత్రములలోను ముప్పదియేడు చిత్రములు కృష్ణుని యవతారమునకు సంబంధించినవే. కృష్ణుని జీవితములోని వివిధప్రకరణములు వీనియందు చిత్రింపబడెను. తక్కిన మూడు చిత్రములలోను రెండు శ్రీ రామచంద్రుని జీవితమును వివరించునట్టివి. మిగిలిన యొకటి ఈశ్వరుని యుద్ధతనృత్యమును చిత్రించునది. ఆపత్రములోని మూలగ్రంథమునకును చిత్రమునకును సంబంధము కానుపించదు. చిత్రకారుడు మూలము నర్థము చేసుకొనమివలన నయిన లోప మిది.

శ్వేతాంబరగ్రంథలేఖనమందు చిత్రములకు కొంతచోటు వదలి మిగిలినచోట మూలమును వ్రాయుట యాచారమని యంటిని. ఈవిషయమునగూడ ఈగ్రంథము శ్వేతాంబరులనే యనుసరించినది. పత్రములలో కొంతభాగము చిత్రములకై వదలబడెను. అదిపోను తక్కినభాగమున గ్రంథము వ్రాయబడి తరువాత నా వదలిన భాగమందు చిత్రములు వ్రాయబడినవి. కాని యీనిర్మాణమునకు, శ్వేతాంబరనిర్మాణమునకు కొంత భేదము కలదు. శ్వేతాంబరగ్రంథనిర్మాణమున మూలగ్రంథమునకు ప్రాధాన్య మివ్వబడెను; ఇందు చిత్రములకు. పత్రములయందలి మూలగ్రంథవిభాగమువలన నీవిషయము తెలియగలదు. శ్వేతాంబరగ్రంథములయందు చివరపేజీ తప్ప తక్కిన పేజీలన్నియు మూలగ్రంథముతో నిండియుండును. చిత్రములు, వానికై మూలగ్రంథములో వదలినచోట్ల చేర్పబడినవి. ఈగ్రంథమట్లుకాదు. ఇందొక్కొక్క పేజీయందును ఒక్కొక్క చిత్రము. ఆచిత్రములోని విషయముగల శ్లోకముతో పుట ఆరంభము. తరువాతిశ్లోకములు దానివెంట వ్రాయబడెను. తరువాతి చిత్రమునకు సంబంధించిన శ్లోకముతో మరియొకపుట ఆరంభము. చాలామట్టుకు పత్రముల కావలిప్రక్క మూలగ్రంథము సగమువరకే కలదు. పత్రము లన్నిటియందును ఒక్కొక్కదానియం దొక్కొక్క చిత్రమే కలదు. కాని రెండుపత్రములయందుమాత్ర మిరువైపుల చిత్రములు కలవు. శ్వేతాంబర చిత్రములకన్న నీ చిత్రములు పెద్దవి. కాగితపు యుగమునొక్క ఆరంభమునాటి శ్వేతాంబర చిత్రముల పరిమాణము ౩″ × ౩⅓″. ఈ గ్రంథ మందలి చిత్రముల పరిమాణము ౫″ × ౮″. శ్వేతాంబరగ్రంథములలోని సూత్రరంధ్రము లిందు లేవు. పత్రములకు ప్రక్కలందు ఎర్రమచ్చలు చేయబడి ఆమచ్చలపై నంబర్లు వేయబడినవి.

చిత్రములన్నియు మనోహరములుగ నున్నవి. వర్ణరచన యద్భుతముగ నున్నది. కాని యావర్ణకవిధానమిందలి యేకవర్ణచిత్రములందు తెలియదు.

ఒక్కొకచో నీచిత్రముల యర్థము మూలము లేనిది గుర్తించుట కష్టము. మూలముగూడ చాలాతప్పులతో నిండియున్నదిగాన కొన్ని కొన్ని శ్లోకముల కర్థము చెప్పుటయే కష్టమగుచున్నది. మూలమును చాలవరకు పరిష్కరించవలసియున్నది.

చిత్రవివరణము *

చిత్రము ౧

౧. విన్యస్య వేణుమధరే వివరాం స్తదీయా
నన్యగ్ర మంగుళిభి రంతరయన్ వివృణ్వన్,
గాయన్ కలం శిఖిశిఖండకృతావతంసో
మధ్యే గవాం విజయతే విచర న్ముకుందః.

౨. విన్యస్త (వ్యత్యస్త) పాదమవతంశ(సి)త బర్హి బర్హం
సాచీకృతాననివేశిత వేణునాళం,
తేజః పరం పరమకార(రు)ణికం పురస్తాత్
ప్రాణప్రయాణసమయే మమ సన్నిధత్తామ్.

౧. నెమలిపింఛము నవతంసముగా గలిగిన ముకుందుడు తనపిల్లనగ్రోవిని అధరమున నునిచి దాని రంధ్రములను వ్రేళ్లతో మూయుచు తెరచుచు మధుర మధురముగ పాటలుపాడుచు ఆలమందను వెలయుచున్నాడు.

౨. కాళ్లనువ్యత్యాసముగా నిడికొన్నట్టియు, నెమలి పింఛము నవతంసించినట్టియు, ఓరగ త్రిప్పిన ముఖమున వేణుదండము నునిచినట్టియు, పరమదయారూపుమైన దివ్య తేజము ప్రాణములు పోవునపుడు నాకు తోచుగాక!

చిత్రమున నెడమవైపున వేణుగానలోలుడు కృష్ణుడు. ధోవతియు, ఉత్తరీయమును అతని ఉడుపులు. అతని తలయందు నెమలిపింఛము, చేత నొక కర్రదోటి కలదు. అతని వేణుదండము మెడకు వెనుక గలదు. అతనికెదుట మరియిద్దరు గోపాలురు అతని గాన రసామృతమును గ్రోలుచు నిలుచుకొనియున్నారు. వారి ప్రక్కను చిత్రముపైనుండి క్రిందికి యమునానది ప్రవహించుచున్నది. ఆనది కావలిగట్టున ఆవులు కృష్ణుని వేణుగానమును వీనులారవినుచున్నవి. గోపాలకృష్ణుడొక చెట్టు నీడనున్నాడు. అతని తలపై ఎడమవైపున నొక మేఘము కలదు. ఇట్టివేషముతో అవసాన సమయమున దనకు పొడమాపవలయునని కవి ప్రార్థించుచున్నాడు.

పైరెండు శ్లోకములో మొదటిది వేరొకవిధముగ కృష్ణకర్ణామృతమున నిట్లుగలదు.—

అధరే వినివేశ్య వంశనాళం
వివరా ణ్యస్య చలీల మంగుళీభిః,
ముహు రంతరయన్ వివృణ్వన్
మధురం గాయతి మాధవో వనాంతే.

రెండవశ్లోక మిందున్నటులే కలదు.

చిత్రము ౨

౧. బ్రహ్మాసి చారు శిఖిపింఛకృతావతంసం
తం సంపదాం సదన మర్దితకంసవంశమ్,
గుంజాఫలాభరణభూషితకంఠనాలం
నాలం కి లాకలయితుం (లయితుం) వసుదేవబాలమ్.

౨. చరంత మేకం మనసాపి దుర్గ్రహం
కలిందజాతీరతమాలకాననే,
బబంధ దృక్శృంఖలయా ఽబలా బలా
న్నిరంకుశం కృష్ణ మహామతంగజమ్.

౧. శిఖిశిఖండుడు, శ్రీనిలయుడు, నాశితకంసవంశుడు, గురువెందల సరముల నలంకరింపబడిన కంఠము గలవాడు నగు వసుదేవబాలుని బ్రహ్మయు గ్రహింప నేరడయ్యెను.

౨. మనస్సునకుగూడ గ్రహింపరాని కృష్ణమహామతంగజము యమునానదీతీరము తమాలవనముననొంటిపై చరించుచుండ అబల యొకర్తు అంకుశము లేకనే దృక్శృంఖలచేతనే దానిని బంధించెను.

చిత్రమున నెడమవైపున చతుర్ముఖుడు. అతని నాలుగు ముఖములలోను మూడే తెలియుచున్నవి. దీర్ఘమైన కేశపాశము. అతడొక యాసనమున కూర్చొనియున్నాడు. కృష్ణు నారాధించుటకై చేతనొక పువ్వును నాతడు పట్టుకొనియున్నాడు. అతనికిపైన కుడిప్రక్క కుసుమములు కలవు. చిత్రమునడుమ శ్రీకృష్ణుడు చతుర్భుజుడైయున్నాడు. అతనికి రెండుచేతుల శంఖ చక్రములు కలవు. అతనికి వెనుక నొక చామరగ్రాహిణి; ఎదుట ఇరువురు భక్తులు—ఒకడు చేతులు జోడించియు, మరియొకడు సాగిలపడియు నున్నారు. చిత్రమున కొన్ని మేఘములు లున్నవి.

* కుండలీకరణములలోనివి నా సంస్కరణములు.



చిత్రములు ౯, ౧౦



చిత్రములు ౧౧, ౧౨

చిత్రము 3

౧. జీయా దసౌ శిఖిశిఖండకృతావతంసం (సః)
సాంసిద్ధికీ సరసకాంతి సుధాసమృద్ధిం(ః),
యద్బిందులేశకణికా పరిణామభాగ్యాత్
సౌభాగ్యసీమపద మంచతి పంచబాణః.

౨ గురు మృదు (దు) పదే గూఢం గుల్ఫే ఘనం జఘనస్థలే
చలితముదరే పీనం బాహౌ విశాల మురస్తటే,
మధురమధురం (ధరే) రమ్యం వక్త్రే విలాసి విలోచనే
బహుళకచభరే వన్యం వేషమనోజ్ఞ్య (షే మనోజ్ఞ)
మహో మహః.

౧. ఏసుధాసమృద్ధి యొక్క యొకకణిక మాత్రము చేతనే మన్మథుడు సౌభాగ్యసీమను పొందగలిగెనో, బర్హిబర్హావతంసమును, సిద్ధిప్రదమును, లలితకాంతిగలదియును నగు అట్టి సుధాసమృద్ధికి జయము చేకూరుగాత!

౨. ఆహా! ఏమి యీ తేజము! మృదులపదముల గురువును, చీలమండలయందు గూఢమును, బాహువుల యందు పీనమును, వక్షస్థలమున విశాలమును, అధరబింబమున మధురమును, ముఖమున మనోజ్ఞమును, నేత్రములందు విలాసముగలదియు, కేశపాశమున బహుళమును, వేషమున వన్యమును నగు నా తేజము ఆహా! ఎంతరమణీయముగ నున్నది!

ఎడమవైపున ఓరకువంగిన యొక చవికెయందు శ్రీవిష్ణు వొక యాసనమున నుపవిష్టుడైయున్నాడు. అతని కొకచేత చక్రము, మరియొకచేత శంఖము, ఇంకొకదాన గద కలవు. తలకుపైన నొకగొడుగు కలదు. అతని కెదుట నొకపీఠముపై మన్మథుడు. మన్మథుని యెడమ భుజమున వరని విల్లు వ్రేలాడుచున్నది. అతనికిని పైన నొకగొడుగు కలదు. కుడివైపున లక్ష్మి. ఆమె కెగువ నొక వితానము. అందొక హంస చిత్రింపబడియున్నది. ఈరెండు శ్లోకములును కృష్ణకర్ణామృతమున గలవు.

చిత్రము ౪

౧. మయి ప్రయాణాభిముఖేఽపి వల్లవీ
కుచద్వయీదుర్లలితః స బాలకః,
శనైః శనైః శ్రావతి (వితి) వేణునిస్వనః
కిశోరవేషేణ పురః ప్రతిష్ఠతాం.

౨. ఆ కూలపల్లవితలీల మపాంగవర్షై
రాసించతీ భువన మాదృతగోపవేషా,
బాలాకృతి ర్మనక ముగ్ధముఖేందుబింబా
మాధుర్య సిద్ధి రవతా న్మధువిద్విషో వః.

3. శరణ మశరణానాం శారదాంభోరుహాక్షం
నిరవధి మధురిమ్నా (మ్నా) లీలవేషేణ రమ్యమ్,
స్మరశరపరతం

౧. నేను ప్రాణములు వీడిపోవునప్పుడు గోపీకుచ ద్వయదుర్లలితుడైన బాలగోపాలుడు మెలమెల్లన వేణువు నూదుచు ముందు నడచుగాక!

౨. లోకములను దనుప తనకటాక్షములను చిలుకరించుచున్నట్టియు, గోపవేషమున నున్నట్టియు మాధవుని మాధుర్యసిద్ధి మీకు శ్రేయస్సులను గూర్చుగాక!

3. ఇది యసంపూర్ణముగ నున్నది.

యమునానది యొడ్డున నొకభాగము. కృష్ణు డాడుచు పాడుచు నున్నాడు. నాలుగుచేతులలో రెంట వేణువు నూదుచు మరిరెంట చెంతనున్న గోపికల కుచముల నంటుచున్నాడు. అతని కెదురుగ నున్న యామె రాధ. ఆమెతలకు పైగా నొక పూలమాల కలదు. ఆమెప్రక్క కవి. అతని కంటి యధోరేఖ చిత్రింపబడనందున కండ్లు మూసినట్లున్నవి. ఇది మరణసంభావనకాబోలు! కుడిప్రక్క నొక చెట్టు, పైన మేఘములు కలవు.

ఈ మూడుశ్లోకములును కొన్ని పాఠభేదములతో కృష్ణకర్ణామృతమున నున్నవి.

చిత్రము ౫

౧. క్వణత్కనకకంకణం కరనిరుద్ధపీతాంబరం
క్రమప్రసృతకుంతలం గళిత బర్హ భూషం విభోః,
పునః ప్రకృ(సృ)తిచాపలం ప్రణయినీభుజాయంత్రితం
మహః స్ఫు (స్ఫు)రతు మానసే మదనకేళిశయ్యోత్థితమ్.

౨. అంగశాలిసకల స్వరోల్లస
ద్వంశవిస్ఫురిత కోమలాధరమ్,
పేశలం క్వణిత కింకిణీపదం
శైశవాభరణ మాశ్రయే మహః.

౧. పైడికంకణము లల్లన నాడుచుండ జారు చున్న పీతాంబరమును చేల నడ్డగించుచున్నట్టియు, ముఖమున శ్రేలాడు వలకల నెగద్రోసుకొనుచున్నట్టియు, జారిన నెమలిపింఛము గలట్టియు, మరలమరల బోవ నుద్యోగించి కాంతాబాహువులచే బంధింప బడినట్టియు, మదనకేళిశయ్యోత్థితమునైన తేజము నామానసమున వెలుగు గాక!

౨. వేణువుపై సకలస్వరములను సాంగముగ బాడుటచే వాడిన యధరములు గలిగియు మధురమై, అందెలు రవళించుచుండ నాడుచుండు దివ్యతేజమును నమస్కరింతును.

ఉయ్యాలపై ఇరువురుగోపికలతో శ్రీ కృష్ణుడు: ఒకతె చామరగ్రాహిణి; మరియొకతె రాధ. కృష్ణుని యొకచేత నొకపాత్ర కలదు. మరియొకచేత నతడు చామరగ్రాహిణి కుచముల నంటుచున్నాడు. ఈచిత్రమునకును శ్లోకములకును సమన్వయ మంతగ కుదురుటలేదు.

మొదటిశ్లోకము కృష్ణకర్ణామృతమున నున్నది.

చిత్రము ౬

౧. నారాయణాయ నమ ఇత్యయమేవ సత్యం
సంసారఘోరవిషసంహరణాయ మంత్రః, [గాత్
శృ (శ్రు) ణ్వంతు సర్వమునయో ముదితా (ః) సురా
ఉచ్చైస్తరా ముపదిశా మ్యహ మూర్ధ్వబాహుః.

౨. ఇతి శ్రీపరమహంస ప్రవ్రాజక శ్రీపాద బిల్వమంగళ విరచితా శ్రీబాలగోపాలస్తుతిః ఇతి మాఘపురాణే భగవద్వాక్యం.

౧. ఓ మునులారా! ప్రీతితో వినుడు, చేయెత్తి చెప్పుచున్నాను. ఈ సంసారమనెడి ఘోరవిషమును నిర్మూలింప 'నారాయణాయ నమః' (నారాయణునకు నమస్కారము) అను మంత్రమే చాలినది. ఇదిసత్యము.

౨. ఇది శ్రీపరమహంస పరివ్రాజక శ్రీపాద బిల్వమంగళ రచితము శ్రీబాలగోపాలస్తుతి. ఇది మాఘపురాణమున భగవద్వాక్యము.

మీాద ఎడమవైపున శ్రీకృష్ణుడు వేణువు నూదుచు నాట్యము సల్పుచున్నాడు. అతని యొకచేత పిల్లనగ్రోవియు, వేరొకచేత నొక కమలమును, మరియొకచేత కర్రదోటియు గలవు. అతనికి దిగువ నిరువురు గొల్లెత లతనితో గూడ నాట్యమాడుచున్నారు. చిత్రముమీాది కుడివైపున మరియిద్దరు గోపిక లున్నారు. అందొకతెతలపై పాల కుండ కలదు. మరియొకతె పెరుగు చిలుకుచున్నది. వారికి క్రిందుగ మరియొక గోపిక యెదుట నొక కుండ నుంచుకొనియున్నది. ఆమె రెండుచేతులలోను రెండు వెన్నముద్దలు కలవు.

చిత్రము ౭

౧. సకృదపి కిల జంతుర్యై రభిధ్యాతమాత్రైః
పరిమృదితకషాయః కల్పతే మోక్షణాయ,
రఘుకులకుముదేందో ర్హంత తై రేవపుణ్యైః
పదకమలరజోభిర్గౌతమోఽభూత్కుటు(టుం)బీ.

౨. చరణనలినసంగానుగ్రహం తే భజంతీ
భవతు చిర మియం నః శ్రీమతీ ప్రీతపాత్రీ,
ఉపలతనురహీ (హా) ల్యా గోతమస్యేవ శాపా
దియమపి మునిపత్నీ శాపితా కాపి వా స్యాత్.

౧. దేనిని తలంచినంతమాత్రముననే సామాన్య జంతువుకూడ దాని పాపములన్నియు నశించి మోక్షము పొందగలుగునో, రామచంద్రుని యట్టి పవిత్ర పాదరజమువలన గౌతమముని మరల కుటుంబియైనాడు.

ఇందు రామచంద్రుని యొక యద్భుతచర్య చిత్రింపబడినది. ఇందలిరంగ మొక యడవి. పైన అలలవలె కానవచ్చు నారేఖలు కొండలవరుసయో లేక మేఘమాలయో యయియుండును. శాపవిముక్తయయిన యహల్య రాముని యెదుట నిలబడి యతనిని పూలమాల నర్చించుచున్నది. మేఘమాలకు దిగువ, రాముని కెగువ మరిరెండు మాలలు కలవు. అవి రాము నభినందించుటకై దేవతలు

రాల్చినవిగాబోలు! రాముని చెంతనున్న వాడు లక్ష్మణుడు. అతని భుజమునగూడ నొక కోదండము గలదు. చిత్రమున కెడమవైపున గౌతమముని యొక్క పీఠముపై నిలుచుకొని యున్నాడు. అతని యభినయ మతని సంతోషమును చూపుచున్నది. అతనికేశపాశ మెత్తికట్టబడినది.

చిత్రము ౮

౧. మందం మందాముదతి (దంమధుర)
పవనం (నైః) వేణు మాపూరయంతం
బృందం బృందావనభువి గవాం
చారయంతం చరంతమ్,
ఛందో భాగే శతమఖముఖ
ధ్వంసినాం దానవానాం
హంతారం తం కథయ రసనే
గోపకన్యాకిశోరమ్ (భుజంగమ్).

౨. విరణన్మణినూప(పు)రం వ్రజే
చరణాంభోజ ముపాస్య (స్వ)కార్ష్ణినః,
సరసే సరసి శ్రియా శ్రితం
కమలంవా కలహంసనాదితమ్.

౧. తియ్యని పవనముల వేణువును నింపుచున్న వాడును, బృందావనమున నాలమందను కాచుచున్న వాడును, వేదాంతసంచారియు, అమరేంద్రుని యాగముల నాశమొనర్చునట్టి రాక్షసుల నణగ్రడంచువాడును నగు గోపికావల్లభుని ఓనాలుకా! ఉచ్చరింపుము.

౨. గోకులమున శబ్దించుచున్న మణినూపురములు గలిగి, సరసమయిన కొలనియందు కలహంసనాదములతో గూడిన కమలమువలె నుండు ముకుందుని చరణములను గొలువుము.

ఇవియును కృష్ణకర్ణామృతములోనివే.

ఎడమవైపున కృష్ణుడు వేణుగానమును చేయుచున్నాడు. అతని యెడమచేత కర్రదోటి కలదు. అతని కెదురుగ నిద్దరు గోపాలు రున్నారు. వారికిని చేతులలో కర్రదోటిలు కలవు. వా రానందోన్మత్తులైయున్నారు. దిగువ ఆలమంద కలదు. అవియును కృష్ణుని యావేణు గానమును వీనులార వినుచున్నవి.

చిత్రము ౯

౧. కంఠావసక్త తులసీదల పుణ్యమాలం
వక్షస్థలోల్లసిత కౌ(కౌ)స్తుభకాంతిజాలమ్,
పక్షాంతరాల రజనీకరు (ర) చారుఫాలం
వ(ం)దామహే సువదనం వసుదేవబాలమ్.

౨. అలసవిలసముగ్ధ స్నిగ్ధ
స్మితం వ్రజసుందరీ
మదనకదన స్విన్న (ం) ధన్యం
మహత్ వదనాంబుజమ్,
తరుణయామాస్నా కృత్స్న
ప్రతిస్న పీతాధరం
(తరుణమరుణజ్యోత్స్నాకృత్స్న ప్రతిస్న పీతాధరం)
జయతివిజయతి (జయ) శ్రేణీ రేణీ
దృశా మదయన్ మహః.

౧. కంఠమున తులసిమాలలు, ఉరస్థలమున కౌస్తుభమణి, అర్ధచంద్రుని బోలిన ఫాలము గలిగిన బాలగోపాలునికి నమస్కారములు.

రెండవశ్లోకము కృష్ణకర్ణామృతములోనున్నది.

సింహాసనమున శ్రీవిష్ణువు. అతని యెదుట గరుత్మంతుడు మోకరిలియున్నాడు. ఇరువురికిని తలపైన గొడుగులు కలవు. ఎడమప్రక్క నొక చామరగ్రాహిణి వింజామరములను వీచుచున్నది. కుడిప్రక్క నొక వితానముక్రింద బిల్వమంగళుడే కానోపు, చేత నొక పూల దండను పట్టుకొనియున్నాడు.

చిత్రము ౧౦

౧. కస్తూరీ తిలకం లలాటఫలకే
వక్షస్థలే కౌస్తుభం
నాశా(సా)గ్రేనవమౌక్తికం కరతలే
వేణుంకరే కంకణమ్,
సర్వాంగే హరిచందనంస (చ)
కలయన్ కంఠేచ ముక్తావలిం

గోపస్త్రీ పరివేష్టితో విజయతే
గోపాల చూడామణిః.

౨. ఆయామేవదృశోర్ద్వి కాలతరయో రత్యన్య
మాద్రిస్థితః (ర్ధ్రస్మిత)

ఛాయావర్ష తి(యర్షి తి) కారదేందు లలితై (తం)
చాపల్యాపాత్రం దృశాం (మాత్రంశకోః), ఆయాసా

౧. లలాటమున కస్తురిబొట్టు, వక్షస్థ్సలమున కౌస్తు భము, నాసాగ్రమున నవ మౌక్తికము, చేత పిల్లనగ్రోవి మణిబంధముల కంకణములు, శరీరమంతట శ్రీచందనము, కంఠమున ముత్తెముల పేరు గలిగి గోపీజన పరివృతుడైన బాలగోపాలుడు సర్వోత్కర్షతో వెలయుచున్నాడు.

౨. శ్లోక మసంపూర్ణము.

ఈరెండును కృష్ణకర్ణామృతమునందలివి.

మొదటి శ్లోకమున వర్ణింపబడిన అలంకారము లన్నియు చిత్రమున గానరావు. కృష్ణుని చుట్టును న్న గోపికలలొ నొకతె చామరమునువీచుచున్న ది.మరిముగ్గురు పాలనో, లేక పెరుగునో పాత్రల నతనికి సమర్పించు చున్నారు.

చిత్రము ౧౧

౧. సపాంచజన్యః కరపల్లవాభ్యాం
నివేశితః కృష్ణముఖారవ(వి)ందే,
రరాజ గోక్షీరమృణాలగౌర
స్త్రీపద్మమధ్యస్థ ఇవైవ హంసః.

౨. గోధూళిధూమ్రాలకశోభివక్త్రం
గోపాంగనాపాంగవిచిత్రితాంగమ్,
గోపాయతా ద్గోకులగోచరం తత్
గోవర్ధనోద్ధారి పరంపదం నః.

౩. గుణాధికో(కా)భూః కిల భూతవర్గతో
గుణాధికోస్యాథవితా(స్మి) సేవయా,
ఇతీవమత్వా మృదుభక్షణే రతం(?)
బా (బ) లామజం బాల ముపాస్మహే మహః.

౧. కరారవిందములచే ముఖార విందమున నుంచ బడిన కృష్ణుని యాపాంచజన్యము మూడుపద్మములనడుమ నుండు తెల్లనిహంసవలె ప్రకాశించెను.

౨. గోధూళిచేత ధూమ్రములయిన యలకలు గలట్టి ముఖమును, వల్లవీజనాపాంగములచే చిత్రితమయిన యంగములను గలవాడును, గోకులసంచారియు, గోవర్ధ నము నెత్తినవాడును నగు పరమపురుషుడు మమ్ములను రక్షించుగాక!

౩. భూతవర్గమున భూమి గుణాధికముకదా! అట్టి యాభూమి సేవచే నేను గుణాధికుడ నయ్యెదనని మృద్భ క్షణమునకు బూనిన శ్రీకృష్ణుని ఉపాసింతుము.

రెండవ శ్లోకము కొంతమార్పుతో కృష్ణకర్ణామృత మున నీరీతినున్నది:—

గోధూళిధూసరిత కోమలకుంతలాగ్రం
గోవర్ధనోద్ధరణ కేళికృతప్రయాసమ్,
గోపీజనస్య కుచకుంకుమ ముద్రితాంగం
గోవింద మిందువదనం శరణం భజామః.

అడవి. పైన మేఘములు కానవచ్చుచున్నవి. ఆవు లానందమున నతనిని తిలకించుచున్నవి.

చిత్రము ౧౨

౧. గోపీభి రాస్వాద్య ముఖం విముక్త(ః)
శేతేస్మ రాత్రౌ సుఖమేవ కేశవః,
స్తనాంతరేష్వేవ బభూవ తాసాం
కామీవ కాంతాధరపల్లవం పిబన్.

౨. ముకుర మధరబింబం ప్రాప్త (ప్త) వత్యాం భవత్యాం
కథయ రహసి కర్ణే మద్దశాం నందసూనోః,
అయి మరళి(మురళి) ముకుందస్మేర వక్త్రారవిందాత్
శ్రవణనిచయ ధూమ్రే సాంప్రతం ప్రాణనాథే. (?)

౧. గోపీజనము ముఖము నాస్వాదించి విడువ కేశ వుడు కాముకునివలె రాత్రియందు వారి బింబాధరమును గ్రోలుచు వారి స్తనాంతరములనే నిద్రించుచుండెను.

౨. ఓయీ మురళీ! నీవు నందనందనుని అధర బింబముకడ నుందువుగదా! నా యీదశను ఆతని చెవులలో రహస్యముగ చెప్పుము.

ఈరెండవ శ్లోకము కృష్ణ కర్ణామృతములో— 'అయిమురళి ముకుందస్మేరవక్త్రారవిందశ్వసనమధురసజ్ఞే త్వాం ప్రణమ్యాద్య యాచే, అధరమణిసమీపం ప్రాప్తవత్యాం భవత్యాం కథయ రహసికర్ణే మద్దశాం నందసూనోః' అనియున్నది.

కృష్ణు డొకగోపికతో నొక ఉయ్యాలయందు పండుకొనియున్నాడు. మరి యిరువురు గోపిక లాయుయ్యాలను ఊచుచున్నారు. ఉయ్యాలయందు ఒకరిప్రక్క నొకరిని చిత్రించుటలో చిత్రకారుడు మిక్కిలి చిక్కుపడినట్లు తోచుచున్నది. కాగితమును నిలువుగ త్రిప్పి యీ యిరువురు వ్యక్తులను నిలువుగ చిత్రించి వదలినాడు.

చిత్రము ౧౩

౧. భక్తిః సదా భవతు నః శిశుగోపవేషే
కృష్ణే ఘనద్యుతినిభే సరసీరుహాక్షే,
గోపాదరేణుకృతధూసరసర్వగాత్రే
గోపాంగనావదనపంకజరాజహంసే.

౨. ఆతామ్రపాణికమలప్రణయప్రతోద
మాలోలహారమణికుండలహేమసూత్రమ్,
ఆవిశ్రమాంబుకణ మంబుజనాభ(భ)మాద్య
మవ్యాత్ ధనంజయరథాభరణం మహో వః.

౧. నీలమేఘశ్యాముడు, సరోజ లోచనుడు, గోధూళిచే ధూసరితములైన గాత్రములు గలవాడు, గోపాంగనల వదనకమలములకు రాజహంసవంటివాడు నగు బాలకృష్ణునియందు భక్తి మాకెల్లపుడు నుండుగాక!

౨. కరకమలముల కళ్ళెముబట్టి, మెడలోని హారములు, చెవులలోని కుండలములు, పైడిమొలనూలు ఆడుచుండ, స్వేదబిందువులంతో లకాడుచుండనర్జునునికిసారథ్యము నెరపుచున్న పరమపురుషుడు మిమ్ము రక్షించుగాక!

రెండవశ్లోకము కృష్ణకర్ణామృతములోనిది.

కృష్ణు డొకానొక గోపస్త్రీతో నొక యాసనమున గూర్చొనియున్నాడు.

చిత్రము ౧౪

౧. స్వైరం చరంత్యో వనశాద్వలాని
చ్ఛాయాసు బృందావన పాదపానామ్,
పంథాన మాపుర్ని గమాంతగంధీ
న్యాఘ్రాయ గోవిందపదాని గావః.

౨. బాలం హితం లలితలోచనలాలసాంగం
నీలోత్పలాలిజలదాలితమాలవర్ణమ్,
కాలం కిలాసురకులస్య సుకేలికారం
లక్ష్మ్యాలయం కలిమలఘ్న మహం ప్రపద్యే.

౧. బృందావనమందలి చెట్లనీడల పచ్చికబయళ్లలో నటునిటు తిరుగాడుచు పచ్చిక మేయుచుండిన యావులు వేదాంతప్రతిపాద్యములయిన కృష్ణపాదచిహ్నములను గని యాదారిబట్టినవి.

౨. బాలుడు, ప్రియుడు, చక్కని నేత్రముల వాడు, నల్లకలువలు, కారుమబ్బులు, చీకటిచెట్లు - వీనిని బోలిన దేహకాంతి గలవాడు, అసురకుల సంహర్త, శ్రీవాసుడు కలిదోషములను పోగొట్టువాడు నగు బాలగోపాలుని ఆశ్రయించెదను.

అడవి. పచ్చికబయళ్ల మేయుచుండినయావులు కృష్ణుని వెంటనంటినవి. ఇందలియర్థ మతిగంభీరము.

చిత్రము ౧౫

౧. అయి పంకజనేత్రమాలిమాలే (మాలిమాలే)
తులసీమంజరి కించి దర్పయామి,
అవబోధయ పార్థసారథే త్వం
చరణాబ్జా శరణాభిలాషిణం మామ్. (?)

౨. పరిపాలయ నః కృపాలయే
త్యసకృత్క్రందిత మార్తబాంధవః.
మరులీ (మురలీ) మృదులస్వనాంతరే
క్వచి దాకర్ణయితా బలానుజః.

౩. కటాక్షమాలా కమలాలయా (యాః)
కరోతునః కామదుఘా విభూతిః(మ్),
విభూతిభావాపనతా పతంతీ
విశ్రమ్య విశ్రమ్య ముఖే............

౧. తులసీమంజరీ! నీవు ముకుందుని మాలిమాలవు గదా! నావిన్నపమును కొంచెమాలకింపుము. సేవతని శరణుగోరుచుంటినని యాతని కెరుకపరపుము.

౨. 'దయామయా! మమ్ము గాపాడుము' అను నార్త నాదమును ఆర్తబాంధవుడగు బలానుజుడు మధుర మధురమగు మురళీనినాదమువడుమ నెప్పుడు వినునో!

౩. శ్లోక మసంపూర్ణము.

రెండవశ్లోకము కృష్ణకర్ణామృతములో గానవగును.

విష్ణు వొక చవికెలో నొక యాసనమున శంఖ చక్ర గదాపాణియైయున్నాడు. చవికయొకకొంత వెను కకు వాలియున్నది. ఆతనికి ఎదురుగ గరుత్మంతుడు మోకరిలియున్నాడు. ఇద్దరికిని తలపైన గొడుగులు కలవు. విష్ణువునకెదురుగ నొకడు చేతులుజోడించి నిలుచుకొని యున్నాడు. అతడు కవి కానోపును. చిత్రమునకుపైన కుడిప్రక్క నొకతొట్టిలో నొక తులసిమొక్క కలదు. చవికెమీద నొకచిలుక కూర్చొనియున్నది.

చిత్రము ౧౬

౧. శైశవం మనసి శార్ఙ్గిణః స్థిరం
లంభితా న్నిరుపమం పరాత్పరమ్,
నారదాదిమునిభిశ్చ సేవితం
నందగోపతనయంభజే(జా)మహే (హేః).

౨. భక్తాపాయభుజంగగారుడమణి
స్త్రైలోక్యచింతామణి
ర్గోపీలోచన చాతకాంబుదమణిః
సౌభాగ్యముక్తామణిః,
యఃకాంతామణి రుక్మిణీ కుచమణి
ద్వంద్వైకభూషామణిః
శ్రేయోదేవశిఖామణి ర్దిశతునో
గోపాలచూడామణి(ః).

రెండవ శ్లోకము కృష్ణకర్ణామృతములో నున్నది.

యమునానదిగట్టు. చిత్రము అడుగున యమునా నది కలదు. అందు చేపలు స్పష్టముగా తెలియుచున్నవి. యమునానదికిపైన చిత్రమున కెడమప్రక్కన నిలిచి యున్న కృష్ణునకు నాలుగుచేతు లున్నవి. శంఖచక్రము లతని రెండుచేతుల గలవు. అతని నర్తించుచు నతని యెదుట ముగ్గురు కలరు. ఎక్కుడి దగ్గరగ నున్నవాడు గ్రంథకర్త. మరి యిద్దరు ఋషులు. వారి కేశపాశము లెత్తికట్టబడియున్నవి. అందులో నొకరు నారదముని. చిత్రమున పైభాగమున కుడివైపున నొకతొట్టిలో తులసి మొక్క కలదు. యమునకు క్రిందుగ రెండు హంస లున్నవి.

మూలశ్లోకములకు ఇక్కడ ఇచ్చినది ప్రతిపదార్థము గాదు. భావమును దీసికొని వ్రాసినది. కొన్ని శ్లోకములు చాలా తప్పులు గలిగియుండుటవలనను, మరికొన్ని యసంపూర్ణములుగ నుండుటవలనను అర్థము వ్రాయలేదు. చిత్రముల వివరణము సరిగానున్నట్లు కానరాదు.

[ఈవ్యాసమునకు ఈస్టరన్-ఆర్టు, వాల్యూము II, ౧౯౩౦ లో డబ్ల్యు. నార్మన్ బ్రౌనుగారు వ్రాసిన 'పశ్చిమ హిందూదేశమందలి ప్రాచీనవైష్ణవసూక్ష్మ చిత్రములు' అనువ్యాస మాధారము. ఈచిత్రములును అందుండియే తీసికొనబడినవి.]



సంతాననిరోధము

వినుటకే కళోరమగ నున్న యీ సిద్ధాంతము నేడు మనదేశమున ఆచరణయందే పెట్టబడుచున్నది. పాశ్చాత్యనాగరికతావ్యామోహమువలన మనవారు తెచ్చిపెట్టుకొన్న కొరవులలో నిది చాల పెద్దది. ఇంత కంటె పెద్దది మరియొకటి యుండదు.

ఈ సంతాననిరోధోద్యమము మనదేశమున మొదటి నుండియు గలదనీ, నేడు పాశ్చాత్యులు సప్లయిచేయు చున్న అమానుషసాధనములవలన గాక యిది బ్రహ్మ చర్యవ్రతముచే సాధింపబడుచుండెడి దనీ కొందరు చెప్పుచున్నారు; గాని యిది చాల ప్రమాదకరమైన వాదము. ఏమన, బ్రహ్మచర్యవ్రతము శరీరదార్ఢ్యము, చిత్తస్థైర్యము, దీర్ఘాయువు, తన్మూలమున బలిష్ఠమైన సంతానము కలిగించుటకుగాని సంతాననిరోధమునకు గాదు.

ఇంతకీ, నేడు మనవారు కొందరు దీనియెడల నింత యుబలాటపడుచుండుటకు కారణ మేమి? ఈ సందర్భమున గమనింపవలసిన విషయ మిదీ: బహు సంతానమువలన స్త్రీలు జీవచ్ఛవములయి పోవుటయు, ఆసంతానమును యుక్తమార్గమున పోషింపలేక పురుషులు సకలయమయాతనలు పడుచుండుటయు. ఇదియె నిజమైనయెడల అట్టివారు సంభోగమునే యేల మాన గూడదు?

సంతాననిరోధమును బోధించు పాశ్చాత్యనాగ రికత యిట్టిజిజ్ఞాసను రేకెత్తింపజాలదు. ఐహికమే దానికి ప్రాప్యము; పశుకృత్యమే దానికి ప్రవృత్తి; విషయసుఖాభిలాష హెచ్చుపెరుగుటయే దానికి అవధి.

అయితే, యౌవనవిచ్ఛేదకమగు సంతానము దానికి గర్భశత్రువు; కావుననే యీసంతాననిరోధము నెడల పాశ్చాత్యులు నేడింత ముగ్ధులగుచుండుట.

బహుసంతానమువలెనే సంతాననిరోధముగూడ స్త్రీల యారోగ్యమును పూర్తిగా చెరచునని వారు గ్రహింపలేకపోవుచున్నారు. ఎన్నిరసాయనము లుండి నను నిత్యయౌవనము మానవులకు సాధ్యముగాదు. యౌవనము కడచినపిదప సంతానవతి కాని స్త్రీముఖ మున జీవకళ, వర్చస్సు నుండవు. ఆమెశరీరమున లావణ్యము విలుప్తమైపోవును.

కేవల కాయిక సౌఖ్యమునే ప్రధానముగ నెంచుకొ నుటవలన నపాయరంగమును సమీపించుచున్న పాశ్చాత్య నాగరికత ప్రస్తావము మన కిప్పుడువలదు. మనసంఘ మున కిది అనావశ్యకమే కాదు, అప్రస్తుతమును. మన దేశము ముప్పదిమూడుకోట్ల జనసంఖ్యగూడ తక్కు వయే యనిపించునంతటి విశాలముగా నున్నది. ఇందు గర్భితమైయుండని భాగ్య మెచ్చటను లేదు.

కాని మనప్రవర్తన మందుకుతగినట్లు లేదు. అలస భావము మనలను పూర్తిగా నావహించియున్నది. అమరి యున్నదానిని కొనుటకే మనము సిద్ధపడుదుము; గాని పరిశ్రమచేసి వస్తూత్పాదనముచేయలేము. మన దారిద్ర్య మునకు, మన అగతికతకు కారణమిది.

మనదేశమున సాగుచేయవలసిన భూమి లక్షల కొలది యకరములున్నది; ప్రారంభింపవలసిన పరిశ్రమ లెన్నోయున్నవి; చూపవలసిన పురుషకార మెంతో యున్నది. పైగా మన జీవనపరిమాణము, బిడ్డలెందరుం డినా సంసారమును సముద్రమువలె తోపనీయక ఉద్యాన వనమువలె కన్పట్టజేయునంత తేలికగా నున్నది.పాశ్చాత్య

నాగరికతలో వేషములలో గల విడంబనములను తగ్గించుకొనగలిగినచో మనకు సంతానబాహుళ్యము ఉత్తరోత్తరా సుఖప్రదమేగాని ప్రకృతిను గుదిబండగా పర్యవసించునదికాదు.

అయినా సంతాననిరోధము నిమిత్తము మనలో కొందరు అసభ్యసాధనములను పరిచయపరుచుచున్నారు. కొందరు వానిని వాడుచు సంఘమును పెద్దత్రోవకు త్రిప్పుచున్నారు.

ఇది మనము శ్రద్ధగా గమనింపదగినదిగా నున్నది. ఇప్పుడే మనము తగిన ప్రబోధము కలిగించినచో మన దేశమున నీ దురాచారము వృద్ధికాకుండ జేసికొన వచ్చును. —శాస్త్రి.

నాదోపాసన

"శిశుర్వేత్తి పశుర్వేత్తి వేత్తిగానరసం ఫణీ" యని నానుడి; గాని మన (ఆంధ్రుల)లో దీనికి తగినంత వినియోగము కనబడదు. మన దేశమున సంగీతసభలు జరుగుటయే అరుదు. జరిగిన వానిలోనైన సగమునకు పైగా అరవగాయకులకే ప్రాధాన్యము. ఇట్లనుట అరవలయెడల ద్వేషమువలనగాదు; ఆంధ్రగాయకులకు స్వదేశమునందైన సంపూర్ణాదర సత్కారములు గలుగకున్నవనుటకు.

మనము తెరచి చూడని ద్రావిడదేశము సంగతియేల? మద్రాసున నెన్ని సంగీతసభ లున్నవో చూడుడు. అవి యెంతవడిగా కచేరీల నేర్పాటుచేయునో గమనింపుడు. అన్నిటను అరవలే యెట్లు ప్రాధాన్యము వహింతురో పరిశీలింపుడు. "సాంబారువాలా" లని అరవలను గేలిసేయుట యొకటే మనవారికి చేత నగును. కాని వారి కార్యవాద మింకను మనకు పట్టుబడలేదు. వాస్తవముగా సకల విషయములయందును అరవలు మనకంటె అగ్రేసరులే అయియున్నారు. అట్లే సంగీతవిషయమున గూడ వారి కగ్రేసరత్వ ముండుటలో నాశ్చర్యమేమి?

ఆంధ్రమే జీవముగాగలిగి, ఆంధ్రునిచేతనే పరిపక్వదశకు గొని రాబడిన కర్ణాటకగానమువిషయమున మనకిపుడు అరవలు ఒరవడిగా నున్నారు. అరవగాయకుల మెప్పువడసినగాని మన గాయకులను గాయకులుగా పరిగణించుటకు మనకు యోగ్యత చాలకున్నది. వ్రేళ్లమీద లెక్కింపదగియున్న మనగాయకు లైనను సమకూడిన అవకాశములనైన నుపయోగించుకొనుటలో ధైర్యసాహసములు చూపలేక వెనుకబడిపోవుచున్నారు. ఎంత చిన్నియవకాశము లభించినను అరవగాయకుడు చొరుచుకొని పోయి, దృఢదీక్షవలన నెల్లర యామోదమును జూరగొని ప్రాముఖ్యము బడయును. మనవారి కట్లుగాక తమ ప్రావీణ్యమును జూపి తాము ప్రజల నాకర్షించుటకంటె ముందు ప్రజలే వెదకికొనుచువచ్చి తమ్ము నాదరింపవలయును. ప్రజలకు తమ యెడల నౌత్కంఠ్యమును పురికొల్పుకొను ననుసంధానచాతుర్యము మనవారిలో నెంతమాత్రమును కనపడదు.

ఇదియే మనల నన్నిటను వెనుకకు ఈడ్చివేయుచున్న దోషము. ఈ దోషమువలననే ఎంతెంత వైదుష్యము, నెంతెంత సామర్థ్యము నుండినను మన మితరులకంటె వెనుకబడిపోవుచున్నాము. ఇతరులతో సాహచర్య సంపర్కములు గల మదరాసువంటి ప్రదేశములలో నీదోషమువలని ఫలములు స్ఫుటముగా కాన్పించుచున్నవి.

కర్ణాటకగానము మనకు, అరవలకు, కర్నాటకులకు, మళయాళీలకు సమానమైన హక్కు. ఇట్టి స్థితిలో నితరులకంటె మనము వెనుకబడియున్నామనిన మన హక్కు నితరు లనుభవించుచున్నారనుట కాదా? ఇది మన గాయకులును, మనమును జాగ్రత్తగా గమనింపవలసిన విషయము. ఇతరుల యెడల మనకు ద్వేషము వలదు; గాని మన హక్కు మనము చెలాయించుకొనవలయును. ఈ కారణమువలననైన మనగాయకులును, మనమును గూడ శ్రద్ధాభక్తులతో నాదోపాసనము గావించి ఇహపరములను సాధించుకొనవలసియున్నది. —శాస్త్రి.



చిత్రములు ౧౫, ౧౬



చిత్రము ౧౩



చిత్రము ౧౪



శ్రీ గాయనాచార్య, దిలీపచంద్ర వేదిగారు



వీరు గురు నానక్ దేవునికుటుంబమువారు. పంజాబు ప్రాంతమున ఆనందపురము వీరిస్వగ్రామము. వీరితండ్రిగారు లక్షాధికారి. వీరు అమృతసరమున విద్యాభ్యాసముతోపాటు చిఱుతప్రాయముననుండియు సంగీతకళాభ్యాసముకూడ సాగించుచువచ్చిరి. సంగీతము కులీనులకు తగని నికృష్టకళ యని వీరిబంధువులు వారించినను వినక, వీరు హిందూస్థానమునకెల్ల ఉత్తమగాయకుడని పేర్వడ్డ మహారాష్ట్రీయుడు, (కీ. శే.) శ్రీ భాస్కరరావుగారి యొద్ద బొంబాయినగరమున నుండి, గాంధర్వకళను బాగుగ నభ్యసించిరి. అమృతసరమున పాఠశాలావిద్యార్థిగ నున్నప్పుడే వీరు పంజాబునందలి హిందూగాయకులలో నుత్తములై యుండిరి. శ్రీ భాస్కరరావుగారికడ శిక్షయను పొందినది మొదలు వీరు పెక్కుప్రాంతములందు పొగడ్త గనసాగిరి.

తాము లేనపుడు తగవులలో పడిన తమగొప్ప ఆస్తిని తమ్ములకువదలి వీరు కళాదేవతనే సర్వస్వముగ నెంచుకొనిరి. తమ పదియవయేడు మొదలు నేటివఱకిరువదివత్సరములుగా కావించిన కృషి వీరికేకాక సంగీతకళకే అద్భుతమగు నభ్యున్నతిని తెచ్చినది. సంగీతము కేవలము 'శాస్త్ర'ముగ కాక 'కళ'గా పరిపుష్టి నొందిన వైదుష్యము వీరిది. వీరికి సంగీతకళావిశారద, గాయనాచార్య, సంగీతసుధాకర, సంగీతరత్న- ఇత్యాది బిరుదము లనేకములు కలవు. శ్రీ పాటియాలా మహారాజా వారు వీరిని ౧౯౨౮ సం. న (అనగా వీరి ఇరువదిరెండవ వత్సరముల ప్రాయముననే) తమఆస్థానమున 'Special Musician' (విశిష్టగాయకులు) గా నియమించుకొనిరి.

ఈనడుమ కొన్నిమాసములుగా వీరు దక్షిణదేశమున పర్యటించుచు పెక్కుతావుల తమప్రావీణ్యమును ప్రదర్శించి బిరుద,పదకాదిసత్కారములనందుచున్నారు. కడచిన దసరామహోత్సవములందు శ్రీమైసూరు మహారాజావారు వీరిని ఉత్తమగాయకుల ప్రథమశ్రేణియందు గౌరవించిరి. కన్నడులును, తమిళులునుగూడ వీరిని సంగీతమున ఒక 'ఆదర్శ'మని మెచ్చుకొన్నారు. కళ సృష్ట్యాత్మిక యని వీరిఆశయము. ఇట్టి ఉన్నతాశయములతో కళాతత్త్వపరిశీలనము గావించువారు కనుకనే వీరు కొన్ని క్రొత్తరాగములను సృష్టించి విద్వాంసుల ప్రశంసకు పాత్రులైనారు. అనేకభాషలయందు శాస్త్రగ్రంథముల పఠించుటయే కాక, పెక్కుప్రాంతములరీతులభ్యసించి, అచ్చటిపామరగేయములు మొదలు శాస్త్రీయరచనలవఱకు యథోచితముగ పాడగలసామర్థ్యమునలవరచుకొనిరి. పాశ్చాత్యరీతులనుండియు కొన్నిరంజనములు గ్రహించి వీరు తమ కుమకీ పద్ధతియందు చొప్పించి మనోహరముగ చూపుచున్నారు. రాబోవు వత్సరము వీరు పాశ్చాత్యదేశముల కేగి, అచట భారతీయ సంగీతము గొప్పతనము సర్వత్రః ప్రతిష్ఠిత మొనర్చి, వారిరీతులింకను పరిశీలించి, వివిధపద్ధతులందు సామరస్యము నిరూపింప సంకల్పించుచున్నారు. 'నూతనరాగపద్ధతి' యని వీ రొక గ్రంథమును రచించుచున్నారు. విద్వత్తయందును, కృతియందునుగూడ వీరిది అపూర్వమగు సామర్థ్యమని తజ్జ్ఞులయభిప్రాయము. కళాభిజ్ఞులు కొందఱు 'హిందూ', 'ఆంధ్రపత్రిక' మున్నగు పత్రికల ముఖమున వీరిని సవిమర్శముగ ప్రశంసించినది లోక మెఱిగియేయున్నది.

నివేదన

(గేయము)

శ్రీమతి చావలి బంగారమ్మగారు

ఆదిమధ్యాంతముల అమరిన దేవ!
అతనిహృదయమును నన్ నమ్ముకోనీవ!
అండపిండములలో నుండెడి దేవ!
అతనిగుండెలలో న న్నుండగానీవ?

సమవర్తి వనియేటి స్వామి వీవేగా!
సమముగా నను జూడ స్వామి, సెల వీవ?
ఇంట నన్ విడిచి తా నొంటిగా బోయి,
జంటకోసము వెతగ ధర్మమంటోయి?

ఆకలిబాధచే అవనిలో నేను
అత్తచే జిక్కుటలు అతనికై గాచా?
అన్న పానీయముల కాసించ లేదు,
అతనిదయకోసమే ఆసించినాను.

మనసులో భావాలు మణగిపోకుండ,
అరచేత దీయమని అతనితో జెప్పు;
చూపులో భావాలు స్రుక్కిపోకుండ,
చూడ రమ్మని చెప్పు సూర్యుడా, పోయి!

గ్రంథమును, వైరాగ్యబోధిని యను నొక గ్రంథమును వీరు రచించిరి.

విద్యాప్రదానము

చిత్తూరుమండలము మొదలు గంజాము మండలమువఱకును విద్యాసముద్రుఁడగు శ్రీ శాస్త్రులవారి శిష్యగణము గలదు. ప్రకృత మనంతపురమందలి కళాశాలాంధ్రపండితులగు బ్ర. శ్రీ. ప్రయాగ వేంకటరామశాస్త్రుల వంటి విద్వద్బృంద మెల్లను వీరిశిష్యపరంపరలోఁ జేరినవారే. వీరు శిష్యులకు బోధింప వలసివచ్చినపుడు శ్రమమనునది యెఱుంగరనుట కొకనిదర్శన మిత్తును. ఒకసారి విషజ్వరపీడితు లయి మిగుల బాధపడుచుఁ దత్ప్రకోపంబున నోడ లెఱుంగకుండియు శిష్యు నొకని బిలిచి తర్క వ్యాకరణములఁ బాఠము జెప్పసాగెననియు, వైద్యు లిది చూచి వారింప నెంత యత్నించినను బ్రయోజనము గాన్పింప లేదనియు, వారికుమారులు శ్రీవీరభద్రరావు పంతులవారును, శ్రీకొత్తపల్లి సుందరరామయ్యగారును జెప్పినారు.

"శ్రీమన్మహోపాధ్యాయ" బిరుదము

వీరి వైదుష్యమును, విద్యాప్రదానమును గాంచి మెచ్చికొని నరసరాయని పేటయందు శ్రీ ఉయ్యూరు రాజావారి యధ్యక్షతనుజరిగిన యాంధ్రసారస్వతపరిషద్ద్వార్షికసభయందుఁ బారిషదులు వీరికి "శ్రీమన్మహోపాధ్యాయ" బిరుద మొసంగి సత్కరించిరి. వృద్ధులయ్యును నోపిక మెయిఁ బెక్కుర విద్యాపూర్ణులఁ గావించుచున్న శ్రీఉమామహేశ్వరశాస్త్రులవారికిఁ బరమేశ్వరుఁ డితోధికాయురారోగ్యైశ్వర్యంబుల నొసంగి సర్వకాలము మనుచుఁగాక!

—కోన వేంకటరాయశర్మ.



పి. వీరయ్యగారు

రాజమండ్రి కళాశాలలోని 18 ఏండ్ల యువకులు. ఈశతపంచములంను ప్రథమబహుమతిని బడసెను.



ప్రాచీనచిత్రములు

అమెరికా సంయుక్త రాష్ట్రములలోని ఫిలడెల్ఫియాయందు ప్రకటితమయిన "ప్రాచ్యకళ" (Eastern Art) సాంవత్సరికసంచిక (౧౯౩౦) రెండవసంపుటమున "జర్మనువస్తు ప్రదర్శనశాలలయందును, కొందఱు ప్రముఖులవద్దను కల భారతీయ సూక్ష్మచిత్రములు" అను పేర నున్న వ్యాసమున ప్రాచీనచిత్రములు పెక్కు ప్రకటితము లయినవి. ఆచిత్రములలో నాలు గీసంచికయందు ప్రకటితములయినవి. వాని వివర మిది.—

౧. దుఃఖరంగము: ప్రసిద్ధమైన అక్బరీవిధానము ననుసరించి పదునాఱవ శతాబ్దపు టుత్తరార్ధమున రచియింపబడిన చిత్రము. ఈచిత్రము తారిఖ్-ఇ-రాషిదీ అను గ్రంథమున పేర్కొనబడిన 'సూబాన్-ఇ-నయాన్' అను వాతని మరణమునకు దుఃఖించుచున్నట్లు చిత్రింపబడినది. ఈచిత్రము బెర్లినునగరమున కైజరు వస్తుప్రదర్శనశాలయందు గలదు.

౨. శ్వానదంశ దండము:—ఈచిత్రము కైజరు వస్తు ప్రదర్శనశాలయందు గలదు. పదునాఱవ శతాబ్దారంభమునాటిది. ఇం దపరాధిని కుక్కలచేత తినిపించుచున్నారు. (ఇట్టి పద్ధతి ఆకాలమున నుండెడిది.)

౩. హైందవగాయకుడు:—ఇది 'పరశురామ్-లీకాన్-ఇ-జహంగిర్ షాహి' అను సుప్రసిద్ధగాయకుని రూపచిత్రము. మొగలుచిత్రకళాపైఖరి ననుసరించి పదునేడవశతాబ్ద ప్రారంభమున రచియింప బడినది. బెర్లిను నివాసియగు గోల్డుస్మిత్ గారి చిత్రసంచయము నందలిది.

౪. నీగ్రో గాయకుడు:—ఇది యొక్క అద్భుతసుందరచిత్రము. దుస్తులు మొరాకో పద్ధతివి. చేత నున్న జంత్రవాద్యము ఆఫ్రికాపద్ధతిది. ఇతడు అహమ్మదునగరు మంత్రియగు మాలికాంబరు మతానుచరుడు. ఇది పదునేడవ శతాబ్దమునాటిది; గోల్డుస్మిత్ చిత్రసంచయము నందలిది.

౫. శివాజీచక్రవర్తి: మహారాష్ట్రచక్రవర్తి.— దక్షిణాదిచిత్రపైఖరిని పదునేడవ శతాబ్దము ప్రాంతమున రచియింపబడినది. బెర్లినునగరమున 'ప్రొషిష్ స్టాట్స్ బిబ్లియోటెక్' సంచయమునందు గలదు.

౬. నిద్రిత:—నిద్రించుచున్న హైందవ యువతి గోలకొండ, హైదరాబాదుల చిత్రములపైఖరి నున్నది. పదునెనిమిదవ శతాబ్దాదియందలిది. ఇది బెర్లిను నగరమున, కైజరువస్తు ప్రదర్శనశాలయందు గలదు.



[ఈశీర్షిక క్రింద ప్రకటితములయిన విమర్శనలకు ప్రతి విమర్శనలు ప్రకటింపబడవు.—భా. సం.]

కళింగ దేశచరిత్ర

ప్రకాశకులు—ఆంధ్రేతిహాస పరిశోధకమండలి, రాజమహేంద్రవరము, డబిల్ క్రౌను సైజు ౩౭౦ పుటలు. వెల రూ ౭-౮-౦ లు మాత్రమే (తపాలఖర్చుగాక).

ఆంధ్రేతిహాసపరిశోధకమండలి పదునొకండు సంవత్సరముల క్రిందటఁ దొలుత నల్వుర సభ్యులతోఁ బ్రారంభమై ౧౯౨౨-వ సంవత్సరమున శ్రీమదాంధ్ర మహాభారతకృతిభర్తయుఁ జాళుక్యకులాభరణము నగు రాజరాజనరేంద్రుని పట్టాభిషేక నవమశతాబ్ద్యుత్సవమును శ్రీయుత కట్టమంచి రామలింగారెడ్డిగారి యధ్యక్షత క్రిందను మిగుల వైభవముతో జయప్రదముగునట్లుగా జరపుటయేగాక ౧౯౨౩-వ సంవత్సరమున 'శ్రీరాజరాజనరేంద్రపట్టాభిషేకసంచిక' యను శీర్షికతో తద్వంశచారిత్రపరిశోధనలతోఁ గూడిన యొక గ్రంథసంపుటమునుగూడఁ బ్రకటించి విఖ్యాతిఁగాంచినది. అటు పిమ్మట సక్రమముగా నాలుగుసంవత్సరములలోఁ జెక్కుమార్పులను దనలోఁ గావించుకొని స్వయంకృషి మూలమున విద్యాధికులయొక్కయు, ధనికులయొక్కయు, మహారాజులయొక్కయుఁ బ్రాపును బడసి డెబ్బదిమంది సభ్యులను జేర్చుకొనఁగలుగుటయేకాక ౧౯౨౬-వ సంవత్సరము జూలై నెలనుండి యాంగ్లమున నొక త్రైమాసికపత్రికనుగూడఁ బ్రకటించుటకుఁ బ్రారంభించి క్రమక్రమాభివృద్ధిఁ గాంచి నందలకొలఁది సభ్యులతోఁ గూడి నేఁడు దేశమునఁ గాలు స్థిరముగా నిలుపుకొన శక్తిగలదై 'కళింగదేశచరిత్ర' అను నామముతో నొప్పెడి యీ పెద్దసంపుటము నాంధ్రదేశమునకై సంపాదింపఁగలిగినది. ఇందుల కాంధ్రదేశము మండలివారికిఁ గృతజ్ఞతఁ జూపఁదగును. ఈమండలి యభివృద్ధి కంతకు ముఖ్యకారకులయినవారు నేఁడు మండలికి గౌరవకార్యదర్శిగ నున్న శ్రీయుత రాళ్లబండి సుబ్బారావుగారని చెప్పవచ్చును. వీరు పట్టభద్రులు, ప్రభుత్వకళాశాలయందు చరిత్రోపన్యాసకులుగ నున్నవారు. వీరి సంపాదకత్వముననే యీయుద్గ్రంథము ప్రకటింపఁబడినది.

ఆంధ్రేతిహాస పరిశోధకమండలిలో నే నొక గౌరవసభ్యుఁడనుగా నుండియుండుటచేతను, చరిత్రపరిశోధనమునందు నాకుఁ గొంత ప్రవేశ ముండుటచేతను కాఁబోలు భారతీపత్రికాసంపాదకులు లీయుద్గ్రంథమును నాచేతఁ బెట్టి దీనిపై విమర్శ వ్రాయవలసినదని కోరినందున నే నీవిమర్శ చేయుటకు సాహసింపవలసివచ్చినది.

ఆంధ్రదేశమున నితిహాసపరిశోధనలకై యేర్పడిన సంస్థలలో నీమండలియె విద్యాధికబృందముతో నొప్పుచు దేశమున కంతకు గౌరవప్రతిష్ఠలను దెచ్చునట్టిదిగా నున్నది. దీని నిర్వహించు భారము గల కార్యనిర్వాహకసంఘము దేశమున కెప్పుడు నుత్తరవాదిగ నుండక తప్పదు. చరిత్రపరిశోధనవిషయమున నాంధ్రదేశము మిక్కిలి వెనుకఁబడియున్న దనుమాట యెల్లవారికిఁ దెలిసియున్న విషయమే. అందువలన నుత్సాహవంతులును, పట్టభద్రులును నగు యువకులు సత్యమార్గములఁ గష్టించి స్వయంకృషి సల్పి దేశమునకు గౌరవప్రతిష్ఠలను గల్గించుటమూలముననే తాము గౌరవకీర్తులను సంపాదించుకొనుటకుఁ బ్రయత్నించుట వారి విధియై యుండును. అట్లుగాక సులభముగాఁ బేరును సంపాదించుకొనుటకై, కీర్తిని సంపాదించుకొనక పూర్వమే కేవలము వేషధారణము వహించి కృత్రిమమార్గములను

గ్రోక్కి పేరుగల సంస్థల నాధారముగఁ జేసికొని యత్యాశతో నకార్యకరణము లొనర్చి తమలోఁ దాము స్పర్థలను బెంచుకొని యొకరినొకరు మించి ప్రవర్తించుటమూలమునఁ దమకుమాత్రమె గాక దేశమున కంతకు నపకీర్తి గలిగించి యుత్తమసంస్థల వినాశమునకుఁ గారకులగు వారు దేశమునకు శత్రువు లనిపించుకొందురు గాని మిత్రు లనిపించుకొనఁజాలరు. వేషధారణ మెప్పటికిని క్షేమకరమైనది గాదు; ప్రతిష్ఠనిచ్చునది కాదు. ఈ చరిత్ర పరిశోధనోద్యమము సులభముగాఁ బేరుదెచ్చుకొనుటకు సాధ్యమగు నితరోద్యమములవంటిది కాదు. ఎంత త్వరగఁ బైకివచ్చిన నంత త్వరగ నేలఁగూల్పఁగలదనుట సత్యము. కొమ్ములందిరిగిన మదపుటేనుఁగులవంటి పరిశోధకులను సహితము క్రుంగఁదీయునంతటి శక్తిగలది. దీని స్వభావ మిట్టిది. ఎవ్వరును గరువముతోఁ బ్రవర్తింపరాదు. ఈవిషయములను ముఖ్యముగా పట్టభద్రులయిన యువకులు జ్ఞప్తియందుంచుకొని సంస్థల కభివృద్ధి గలుగునట్లు ప్రవర్తింప నేర్చుకొన వలయును.

ఈమండలి కార్యనిర్వాహక సంఘమువారు, అందు ముఖ్యముగా సంపాదకీయ వర్గము వారు కళింగ చరిత్ర సంపాదన భారమును సమస్తమును నీముఖ్యసంపాదకునకు విడిచి పెట్టుట కానిపనియైనది. సంపాదకీయవర్గములోఁ జేరిన ఇవటూరి కనకాచలము పంతులు (ఎమ్. ఏ., ఎల్. టి.) గారు వెంటనే కీర్తిశేషు లగుటవలన వారి కిందేమియు సంబంధము లేదనక తప్పదు. శ్రీయుత డాక్టరు చిలుకూరి నారాయణరావు పంతులు (ఎమ్.ఏ.,ఎల్.టి.) గారు అనంతపురములో దూరమున నుంటచేత నిందుఁ బాల్గొనుట సాధ్యపడకపోయినను 'కాళింగులు, బౌద్ధయుగము నాఁటి కళింగదేశభాష, మతవిషయములు' అను విమర్శలతోఁ గూడిన రెండు చక్కని వ్యాసములను పంపి తమ విద్యుక్త ధర్మ మెట్లో నెఱవేర్చుకొన్నారు. ఇంక మూఁడవ సంపాదకులు శ్రీయుత భావరాజు వేంకట కృష్ణారావు పంతులు (బి.ఏ.,బి.ఎల్.) గారు తామదివఱకు భారతీపత్రికలోఁ బ్రకటింపించిన 'ముఖలింగము' అను రెండు పుటలుగల వ్యాసమును 'కళింగసంచిక' లోఁ బ్రకటించియు భారతి పేరెత్తియుండలేదు. భారతిపేరెత్తుట 'కళింగసంచిక కగౌరవ' మని తలంచి యుండఁబోలు. మఱియు వీరు 'రాజకళింగగంగు, సజ్జనగర' మను వొకపుటలో నిమిడ్చిన వ్యాసమును మాత్రము ప్రకటింపఁ గలిగిరి. ఎందుకొఱకీవ్యాసమును వ్రాసియుందురని చూడఁగా "రాజకళింగగంగు తిరిగి లబ్ధరాజ్యుఁడగుట ఎన్నఁడో కూడ తెలియదు. కళింగగంగుని రాజ్యచ్యుతిని జేసిన శత్రు వెవ్వరు? తిరిగి యాతఁడు జయించి అపహృత రాజ్యమును గైకొనినది యెవరికడనుండి? ఇతఁడు పట్టముగట్టుకొన్న సజ్జనగర మెక్కడ నున్నది? ఈప్రశ్నలకు సమాధాన మింతవఱకు లభింపలేదు" అని వ్రాయుటకొఱకే యని తేలినది.

ఇంక నాలుగవ సంపాదకులు శ్రీయుత వడ్డాది అప్పారావుపంతులు (బి. ఏ., బి. ఎల్.) గారు. ఆఖరున వీరు అనుబంధమున కకారాదిసూచికను వ్రాసిపెట్టిరి. హాథీగుంఫాశాసనము తెలిఁగించుటయే గాక శాసనమును తెలుఁగులిపిలో లిఖించిరి. ఇంతకు మించి వీ రేమియు వ్రాసియుండలేదు. వీరికి తీరిక తక్కువ. అందువలనఁ దటస్థముగా నుండిరి. సుబ్బారావుగారు బ్రతిమాలుటవలనఁ గాఁబోలు అనుబంధమున కకారాదిసూచికను మాత్రము వ్రాసి పెట్టియుందురు.

ప్రధానసంపాదకుని యందే యావద్భారము మోపఁబడినందువలన 'ఈ మహాగ్రంథము' చెత్త చెదారము, దుమ్ము, సులకరాళ్లు మొదలగువానితో మిళితమయిన బరువుతో తయారైనది. ఇందలి రత్నములను కనిపట్టుటకు వేఱుగ రత్నపరీక్షకుఁడు గావలయును. నిర్వాహకులకు ఉబలాట మెక్కువ, సామర్థ్యము తక్కువ. ఇఁక సంచిక ఒడ్డు, పొడుగు, లావు, పటములు చూచుకొని సంతోషింపవచ్చును.

ఈచిత్రము చూడుఁడు. ఏడుగురి చిత్రపటములతోఁ గూడిన యొక బొమ్మ ముద్రింపఁబడి దాని క్రిందను 'ఆంధ్రేతిహాస పరిశోధక మండలి కార్యనిర్వాహక సంఘము, ౧౯౨౮-౧౯౨౯' అని వ్రాయఁబడియున్నది. ఇందలి పేరుల వివరము: ౧. జయంతి రామయ్యపంతులు

గారు (అధ్యక్షులు) ౨. రాళ్లబండి సుబ్బారావుగారు (గౌరవకార్యదర్శి) ౩. భావరాజు వేంకటకృష్ణారావుగారు (గౌరవసహాయకార్యదర్శి) ౪. న్యాపతి కామేశ్వరరావుగారు (కోశాధిపతి). ౫. గొల్లకోట గంగాధరసోమయాజులుగారు ౬. చిర్రావూరి ఆత్మారామగారు ౭. జయంతి గంగన్నగారు (వీరు మూవురు సభ్యులు). కార్యనిర్వాహకసంఘ మెప్పుడును తొమ్మండుగురుసభ్యులతోఁ గూడియుండునదిగాని యేడుగురుతోఁ గూడియుండునది కాదు. ఇదటుండనిండు. ఈ ౧౯౨౬-౧౯౨౭ వ సంవత్సరమున కార్యనిర్వాహకసంఘ సభ్యులుగా నెన్నుకొనఁబడినవా రెవ్వరో ౧౬-౩-౨౬-వ తేదిని జరిగిన మండలి వారి సాధారణసంఘసభ నిర్ధారణచేసియున్న తీర్మానము నీక్రింద వివరించుచున్నాము.

౧. జయంతి రామయ్యపంతులుగారు (అధ్యక్షులు)

౨. వి. రంగాచారియర్ అవర్గళ్ (ఉపాధ్యక్షులు)

౩. రాళ్లబండి సుబ్బారావుగారు (కార్యదర్శి)

౪. భావరాజు వేంకటకృష్ణరావుగారు (సహాయకార్యదర్శి)

౫. న్యాపతి కామేశ్వరరావుగారు (కోశాధిపతి)

సభ్యులు

౬. చిలుకూరి నారాయణరావుగారు

౭. చిలుకూరి వీరభద్రరావుగారు

౮. మానవల్లి రామకృష్ణకవిగారు

౯. వడ్డాది అప్పారావుగారు.

ఈపైవారు ౧౯౨౬-౧౯౨౭-వ సంవత్సరమునకు కార్యనిర్వాహక సంఘసభ్యులుగా నుండవలసినదిగా చిలుకూరి నారాయణరావుగారిచే తీర్మాన ముపపాదింపఁబడి యెల్లరిచే నంగీకరింపఁబడినది. (మండలివారి త్రైమాసికపత్రిక సంపుటము ౧, భాగము ౧-చూడుఁడు).

ఈపైవారిలో నల్వురుమాత్రమే పై నుదాహరించిన దిమ్మతోఁ గన్పట్టెదరు. తక్కిన యైదుగురు గన్పట్టరు. రంగాచారిగారికి బదిలీయగుటచేత వారి స్థానమునకు డి. సదాశివరెడ్డిగా రెన్నుకొనఁబడినను వారి పట మైనను గానరాదు. ౨౭-౧-౨౭-వ తేదీని చిలుకూరి నారాయణరావుగారికి బదిలీయైనందున వారి స్థానమునకు ఆత్మారామగారి నెన్నుకొనిరి. మఱుసంవత్సరమునఁగా ౧౯౨౭-౧౯౨౮-వ సంవత్సరమునకుఁగూడ సభ్యులుగా నెన్నుకొనఁబడిన సదాశివరెడ్డి, రామకృష్ణకవి, అప్పారావు, వీరభద్రరావుగార్లు ౧౯౨౬-౨౭-వ సంవత్సరములో కార్యనిర్వాహకసంఘములో సభ్యులుగా నున్నారనుట మండలిరికార్డువల్ల స్పష్టముగాఁ గన్పట్టుచుండ వారిని లోపింపఁజేసి వారి స్థానమున గంగన్న, గంగాధర సోమయాజులగార్ల నిద్దరను క్రొత్తవారి నందుఁ జేర్చి ౧౯౨౬-౨౭-వ సంవత్సరములోని కార్యనిర్వాహకసంఘమని ఏల పటము ప్రదర్శింపవలసివచ్చినదో 'కళింగదేశచరిత్ర' సంపాదకులు నచ్చఁజెప్పుదురు గాక!

ఇంక సంపాదకీయ విజ్ఞాపన గనుఁడు: "విషయసూచిక చూచినచో ఏయే వ్యాసవిషయములు ఏయే వ్యాసకర్తలచేత వ్రాయఁబడినవో తెలియఁగలదు". అని వ్రాసిరి. దీనిని సంపాదకులు తెలుపనక్కఱలేదు. పాఠకులే తెలిసికొనఁగలరు. "అట్టివా రందఱును పరిశోధనాశక్తిని చక్కఁగఁజూపిరి. తమ వ్యాసములందు నూతనాంశములను పొందుపఱచిరి" అని వ్రాసిన సంపాదకుఁడే కడపట "గ్రంథమున అనేకరకముల తప్పులు గలవు; పాఠక మహాశయులు దయతో తప్పుల నొప్పులుగ మార్చి చదువుకొనఁ బ్రార్థితు" లనుచున్నారు. ఏవ్యాసకర్తలు పరిశోధనాశక్తిని చక్కఁగాఁ జూపఁగలిగిరో, ఏవ్యాసకర్తలు నూతనాంశములను బొందు పఱచఁగలిగిరో ముందుగాఁ దెలిసికొని తా మొకవ్యాసమును వ్రాసియున్నయెడల నెంత చక్కఁగా నుండును! ఎన్నెన్నిరకముల తప్పు లున్నవో వానినైన తమ ప్రత్యేక వ్యాసమునఁ దెలిపియుండినఁ బాఠకమహాశయుల కెంత ప్రయోజనకరముగా నుండును! ఎనిమిదేండ్లు ప్రాఁకులాడి ప్రాఁకులాడి, యెందఱెందఱు విద్యార్థికులనో యాకర్షించి, యెందఱెందఱు ధనికుల కాళ్లు కడుపులో పట్టుకొని యాశ్రయించి, యింతెంత

సామ్రాజ్యమార్జించి తుదకు రాళ్లను ప్రోగుచేసికొని రత్నాలక్రింద మార్చుకొ మ్మన్నట్లు 'పాఠకమహాశయులారా! ఈ యుద్గ్రంథములో నెన్నెన్ని రకములతప్పులో గలవు వాని నెల్ల నొప్పులుగ మార్చుకొండి' యని చెప్పు సంపాదక ధర్మమును నిర్వర్తించుట యగునా!

ఈసంపాదకునికి 'కళింగదేశచరిత్ర' మన నేమి, 'ఉత్కళదేశచరిత్ర' మన నేమి భేదము తెలిసియున్నట్లు గన్పట్టదు. కళింగదేశ చరిత్రము ౧౦౬ పుటలలోను, ఉత్కళదేశచరిత్రము ౧౨౦ పుటలలోను ముగించినారు. ఆంధ్రేతిహాస పరిశోధకమండలి వారు 'కళింగసంచిక'ను ప్రకటించుమని వారుగాని తమ్ము 'కళింగదేశచరిత్రము'ను ప్రకటించుమని యుత్తర వొసంగియుండలేదు. వీరు 'కళింగదేశచరిత్ర' మని నామమిడినారు. తాము వ్రాసిన 'కళింగదేశచరిత్రము' కంటె, ఉత్కలదేశ చరిత్రము పెద్దదిగనుక 'ఉత్కలదేశచరిత్ర'మని పేరు పెట్టియుండిన నెంతో యందముగా నుండియుండును.

ఇయ్యది నిజముగా కళింగదేశచరిత్ర మే యైయున్న యెడల విజయనగరము, బొబ్బిలి, పీఠాపురము, పెద్దాపురము మొదలగు చరిత్రప్రఖ్యాతములగు సంస్థానముల యొక్క చరిత్రము లుండియేయుండును. పర్లాకిమిడి, జయపురసంస్థానములయొక్క చరిత్రములను జేర్చి యీ సంపాదకులకు నైవిజయనగరము, బొబ్బిలి, పిఠాపురము, పెద్దాపురసంస్థానముల యొక్క చరిత్రములుగూడ జేర్పవలయు నని స్ఫురింపకపోవుట దేనలకో, దురూహముగా నున్నది. తాము వ్రాసిన యుత్కల దేశచరిత్రమునందు నుత్తరసర్కారులలోని జమీందారులను నామమాత్ర ప్రశంసలు గావించుచు విడిచిపెట్టినారు. ఈ చరిత్ర మంతయు సరిగా లేదు. ఇది మిక్కిలి సంతాపకరమైన విషయము.

"ఇత్యాది కష్టతరములగు సమస్యలు తీర్పవలసిన పని ముఖ్యమగుటచే ప్రాచీనగ్రీకురోమక చరిత్రకారుల వ్రాతలవల్లను, తామ్రశిలాశాసనములవల్లను తెలియదగ్గ విషయములను క్రోడీకరించి పై సమస్యలను సమాధాన పర్చగలిగితిని. ఇట్టి యాధారములు మొదటలేమి, నా వ్యాసరచనము కడుకష్టమై గ్రంథప్రకటనము గూడ ఆలస్యము చేసెను. అయినను కావలసినకార్యము పూర్తి యైనగాని విడువని సంపాదకుని మండలివా రెన్నికొనుటచే ఆలస్యము పూర్తిగా నావల్ల కాలేదని యూహించెదను" అని సంపాదకీయ విజ్ఞాపనమునం గలదు. కాని యిందు వీరు పరిష్కరించిన సమస్యలుకాని, కనుగొన్న నూతన విషయములుకాని కానరావు. ఉన్న చిక్కులట్లే యున్నవి. అంతియకాక 'కళింగదేశచరిత్ర' యని మొదలుపెట్టి ౧౧౩౭ వ సంవత్సరములో అనంతవర్మ చోడగంగదేవుడు ఉత్తరకళింగము, లేక ఓఢ్రదేశమును జయించెను గనుక ఆతనియొక్కయు, ఆతని తరువాతిరాజుల యొక్కయు చరిత్ర "ఉత్తరకళింగ లేక ఓఢ్రదేశచరిత్ర" యను వేఱొక వ్యాసమునం దెలిపెదనని యంతటితో కళింగదేశచరిత్రము ముగించి, ఉత్కళదేశచరిత్ర ౩౨ పుటలవఱకు కేసరివంశము, కోసల గుప్తవంశము, కరవంశము, శైలోద్భవవంశము, భంజవంశము మొదలగువానిగుఱించి యేమేమో వ్రాసి పిమ్మట మరల అనంతవర్మ చోడగంగదేవు నెత్తుకొన్నారు. ఎట్లు చరిత్రము ప్రారంభింపవలయునో ఎట్లు ముగింపవలెనో వీరికిం దెలిసినట్లు లేదు.

సంపాదకులకు గావలసినది బరువుకాని, గుణముకానట్టు తోఁచును. ఈయూహను సమర్థించుటకుఁగా నొండురెం డుదాహరణములు: కోడులనుగూర్చి శ్రీయుత అవసరాల జగన్నాథరావు పంతులుగారును, సవరలనుగూర్చి శ్రీయుత గిడుగు సీతాపతిరావు పంతులుగారును వివరములతోఁ జక్కని వ్యాసములు వ్రాసియుండఁగా నందునుగూర్చియే మరల ఫాదిరికేయిన్ దొరగారియొక్కయు సీతాపతిరావుగారి యొక్కయు పలుకులనే వ్రాసి తా మొకవ్యాసమును ప్రకటించిరి. తమ వ్యాసమధ్యమున ముద్రింపఁబడిన సవరల బొమ్మలు సీతాపతిరావుగారియొద్దనుండి సంగ్రహించిన ఛాయాపటములనుండి దిమ్మెలను తయారుచేయించినవై యుండును. అటులయిన వీనిని సీతాపతిరావుగారి వ్యాసమునందుమేః ప్రకటింపవలసియుండును. అట్లు చేయక యావ్యాసమును తమ వాక్యములతో సంగ్రహ

పఱచి ప్రకటించుట చూడ తాము వ్యాసమును బొమ్మలకొఱకు వ్రాసినట్లుగా నాకుఁ గన్పట్టుచున్నది. వీరి సవరల వ్యాసము, నారాయణరావుగారి కాళింగులవ్యాసమాంధ్రపత్రికసంవత్సరాదిసంచికనుండి సంగ్రహించినార మని తెలిపినవారు శ్రీయుత అడిదము రామారావుగారు వ్రాసిన సరసమైన కళింగాంధ్రకవులనుగూర్చిన వ్యాసమాంధ్రసాహిత్యపరిషత్పత్రికనుండి గ్రహించినార మని తెలుపవలదా? మొదటిది కర్తవ్యముగాఁ దోఁచినది; రెండవది కర్తవ్యముగాఁ దోఁపకపోయినదా! అదివఱకే యీమండలివారి త్రైమాసికపత్త్రికయందుఁ బ్రకటింపఁబడిన డాక్టరు కృష్ణస్వామిఅయ్యంగారియొక్కయు, పండిత నీలకంఠదాసుగారియొక్కయు వ్యాసములలోని సమస్యల వైరుధ్యభావములను సమన్వయించి సమాధానపఱచుటగాని, పరిష్కరించుటగాని జరిగింపనపుడు తెలిఁగించి యిం దెక్కించినారు. ఇది బరువు చేటునకుమాత్రమేకాక చరిత్ర పరిశోధనము చేయువారికిఁ గ్రొత్తచిక్కులను గూడఁ గలిగింపఁ గలదు. వారు సంచికకొఱకు వ్రాసినవానిని ముందుగా మండలి వారి త్రైమాసికపత్రికలో నేల ప్రకటింపవలసివచ్చినది? శ్రీయుత జయంతి కృష్ణారావుగారి 'కళింగ సామ్రాజ్యము' అను ౪ పుటలుగల వ్యాస మదివఱకే యాంధ్రపత్రికా సంవత్సరాదిసంచికయందుఁ బ్రకటింపఁబడినది. దానిని సంగ్రహించి యిం దెక్కించిరి.

ఈగ్రంథసంపుటమునందు విద్యాధికులు కొంత వఱకు పరిశ్రమచేసి తమ పరిశోధనలను గనుపఱచుచు నింకను బరిశోధకులకు మార్గములను జూపు చక్కని వ్యాసములు కొన్ని కల వనుటకు సంశయము లేదు. వీనిలోఁ జిరకాలమునుండి పరిశ్రమ చేయుచు నిదివఱకే యిండియాలోని యనేకాంగ్లమాసపత్రికలలోఁ దమ చరిత్ర పరిశోధనల ఫలితముల ననేకవ్యాసముల రూపమునఁ బ్రకటించుచున్న శ్రీయుత గొడవర్తి రామదాసు పంతులుగా రీసంచికయందు ప్రకటించిన 'కళిఙ్గ' 'కళిఙ్గశిల్పము', 'కళిఙ్గగాఙ్గేయ ప్రవర్ధమాన విజయరాజ్యశకము' అను వ్యాసములు చరిత్రజ్ఞులకుమాత్రమె కాక చరిత్ర విద్యాభ్యాసకులగు విద్యార్థులకుఁగూడ మిక్కిలి యుపయోగకరములుగా నుండును. ఇయ్యవిగాక వీరు 'జయపురవంశచరిత్ర' మను మఱియొక చక్కని వ్యాసమునుగూడ వ్రాసిరి. గాఙ్గేయవిజయరాజ్యశక నిర్ణయమునుగూర్చి పరిశోధకులలో నొక గొప్ప తగవు గలదు. అది తీర్చుటకై వీ రెంతో శ్రమపడి పైవ్యాసమును వ్రాసినారు. ఈగ్రంథసంపాదకులు వట్టి సొఱకాయ కోఁతలు గోయక కొంతకాలము చరిత్రపరిశోధనయందు తగినకృషి సల్పిననే కాని పరిశోధనమున కావశ్యకమైన జ్ఞానములవడదు. సవ్యమైన చరిత్ర పరిశోధనమార్గములం బట్టి (అభిప్రాయభేదము లుండిన నుండుఁగాక) మఱి కొన్ని యుపయోగకరములయిన వ్యాసము లింకను గలవు. గ్రంథవిస్తరభీతిచేత వానిపట్టికనుమాత్ర మిం దుదాహరించుచున్నాను.

౧. బౌద్ధయుగమునాటి కళింగదేశభాష - మతవిషయములు. కర్త, చిలుకూరి నారాయణరావుగారు.

౨. కళింగదేశ శాసనమునందలి తెలుఁగుభాష. కర్త, గిడుగు సీతాపతిరావుగారు.

౩. కళింగనగరము. కర్త, గాదె నరసింగరావుగారు.

౪. విజయనగర సామ్రాజ్యాధీశులు- కళింగదేశముతో యుద్ధములు. కర్త, కుందూరి ఈశ్వరదత్తుగారు.

౫. వశివంశపు రాజులు. కర్త, డాక్టరు యన్. వేంకటరమణయ్యగారు.

౬. కాకతీయులు. కళింగము. కర్త, మల్లంపల్లి సోమశేఖరశర్మగారు.

౭. అనంతవర్మ చోడగంగదేవ. కర్త, శ్రీపాద గోపాలకృష్ణమూర్తిగారు.

౮. ప్రాచీనపు ఓఢ్రులు. కర్త, సత్యనారాయణరాజగురుగారు.

౯. కిమిడి గంగవంశము. కర్త, సింహాద్రిపోరిచా గారు.

౧౦. కళింగము-ఎలమంచిలి. కర్త, గొబ్బూరి వేంకటానందరాఘవరావుగారు.

౧౧. ప్రాచీన కళింగదేశచరిత్ర. కర్త, కిళాంబి వేంకటరాఘవాచార్యులు గారు.

ఇయ్యవిగాక భాషాసంబంధమున శ్రీయుత నిడదవోలు వేంకటరమణగారిచే వ్రాయఁబడిన "కళింగదేశపు శతకవాఙ్మయ" మను నొక చక్కని వ్యాసము ప్రకటింపఁబడినది.

శ్రీముఖలింగేశ్వర క్షేత్రమాహాత్మ్యమని శ్రీయుత ముక్కామల వేంకటరెడ్డి శాస్త్రిగారిచేతను, శ్రీ ముఖలింగ క్షేత్రమాహాత్మ్య మని శ్రీమాన్ మేడేపల్లి వేంకటరమణాచార్యులుగారిచేతను తెలుఁగులో వ్రాయఁబడిన రెండు మంచివ్యాసములు గలవు.

ఇతర క్షేత్రమాహాత్మ్యములు లేని కొఱఁతను శ్రీయుత నిడదవోలు సుందరముపంతులుగారిచేఁ జక్కని తెలుఁగుభాషలో వ్రాయఁబడిన 'కళింగరాజ్యక్షేత్ర ప్రశంస' యను వ్యాసములోని ప్రథమ ద్వితీయభాగములు వివరములతో సంగ్రహముగా వర్ణింపఁబడుట వలనఁ దీఱిపోవుచున్నది.

మఱియు పెక్కులి కాదంబరాజకం శేతిహాసమను నొకవ్యాసము శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీనారాయణహరిచందన జగద్దేవు రాజాబహద్దరుగారిచేతను, గంగవంశానుచరిత మని శ్రీ యాంధ్రభారతీతీర్థప్రధాని బుర్రా శేషగిరిరావు గారిచేతను వ్రాయఁబడియున్నవి. ఇంకను చిల్లరవ్యాసములు గలవు.

ఈ సంపుటమునఁ బెక్కువ్యాసములలో నొకచోటఁ జెప్పఁబడిన విషయములే మఱియొకచోట మరల మరలఁ జెప్పఁబడుచు విసుగు గొలుపుచుండును. ఇందుఁగల గొప్ప విశేషమే అది. ఇంక కళింగవర్ధంత్యుత్సవమునుగూర్చి రెండుమాటలు చెప్పవలసియున్నది.

ఆంధ్రభాషాభిమానులును, పండితకవులును, పండితపక్షపాతులును నేఁడు జయపుర సంస్థానాధీశ్వరులై మహారాజపట్టభద్రులు నైయున్న శ్రీ శ్రీ శ్రీ విక్రమదేవవర్మమహారాజులుం గారు రానాఁ డాహ్వానసంఘాధ్యక్షులుగ నుండి కళింగదివసోత్సవ సభాసభ్యసాగ్రతో పన్యాసము విన్పించిరి. వీరి సౌమ్యస్వభావమున కనుగుణ్యముగానే వీరి యుపన్యాసము సౌమ్యముగాను సరసముగాను నుండినదని చెప్పవచ్చును.

కళింగవర్ధంత్యుత్సవ సభాధ్యక్షులయిన సర్. అన్నెము పరశురామపాత్రోగారు తాము కాళింగిజాతివా రగుటవలన స్వజాత్యభిమానమును సంపూర్ణముగాఁ దెలుపుచు నుపన్యసించిరి. ఎట్లయిననేమి, పాత్రోగారి కోరిక ననుసరించి 'కళింగదేశచరిత్ర' బయల్వెడలినది. ఇయ్యది యనేకములయిన చిత్రపటములతోఁ గూడియున్నది. సర్. పాత్రోగా రాంధ్రులచే తెలుఁగు వారుగను, ఉత్కలులచే నోఢ్రులుగను పరిగణింపఁబడుచున్నట్లుగనే యీగ్రంథ మాంధ్రులచే 'కళింగసంచిక' గను, ఓఢ్రులచే 'ఉత్కలసంచిక'గను బరిగణింపఁ బడుచుండునుగాక!

చిలుకూరి వీరభద్రరావు.

దేవీ జోన్

'జోన్ ఆఫ్ ఆర్క్' జీవితచరిత్రము.

గ్రంథకర్త:—గద్దె లింగయ్యచౌదరిగారు, ఆదర్శగ్రంథమండలి సంస్థాపకులు, ఎలమఱ్ఱు, కృష్ణాజిల్లా.

క్రౌను సైజు ౧౧౨ పుటలు, వెల ౧౪ అ.

ఇట్టి వీరజీవితకథలు ఏవాఙ్మయమునకేనియు మిగుల నావశ్యకములు. వస్తుప్రాముఖ్యమునకు తోడు, గ్రంథకర్త వీరారాధనతత్పరమగు మనస్సుతో రచించియుండుటచే, ఈగ్రంథమున జీవకళయున్నది. ఇది ఒక హిందీగ్రంథము నాధారముగ జేసికొన్నదయ్యు, పెక్కు ఆంగ్లగ్రంథములనుండి ప్రమాణము లుద్ధృతములై యిందు సంకలితముచేయబడియున్నవి. మంచి కాగితముపై చక్కగ ముద్రితమై ఇది అందముగకూడ నున్నది.

రుక్మిణి

(ద్వితీయముద్రణము.) ఔరంగజేబుకాలమునాటి ఒకక్షత్రియవనితకథ. గ్రంథకర్త: ఆకుండి వేంకట

శాస్త్రిగారు, తెలుగుపండితులు, మద్రాసు సేవాసదనము, చెట్‌పట్, మద్రాసు.

క్రౌను సైజు : ౫౨ పుటలు. వెల ౪ అణాలు.

ఇందలి శైలి మిక్కిలి సరళమై, చదువుట కింపుగనున్నది. బాలుర పఠనమునకు ఈ శైలియు, విషయమును గూడ చాలతగియున్నవి.

మక్కళపుస్తక—క్రిస్‌మస్‌సంచిక

ప్రకాశకులు: కృష్ణాకంపెనీ, బళేపేట, బెంగుళూరు.

'మక్కళపుస్తక' చిన్నపిల్లలకై యేరుపడిన కర్నాట మాసపత్రిక. చిన్నపిల్ల లుపయోగించు నిట్టి మాససంచిక లిదివర కాంగ్లముననే కాని దేశీయభాష లందులేవు. దేశీయభాషలం దిదియే మొదటిది.

'మక్కళపుస్తక' సర్వవిధముల బాలుర రంజిల్ల చేయగలది. బాలుర విజ్ఞానమును పెంపొందించు వివిధ విషయక వ్యాసములు, కథలు, రంగులబొమ్మలు, అందమైన కాగితములు, ముచ్చటలుగూర్చుఅచ్చు వీనితో గూడిన 'మక్కళపుస్తక' పసిపిల్లల హృదయముల దోచకొనుటలో విశేషములేదు. మాస సంచికలే యిట్టివన్న నిట్టి విశేషసంచికలమాట చెప్పబనిలేదు.

ఇదివరలో 'మక్కళపుస్తక' వారు యుగాది సంచికను ప్రకటించిరి. ఇది యుగాంత్యసంచిక. యుగాంత్యసంచిక యనుటకన్న క్రిస్‌మస్‌సంచిక యన్న సులభముగ నర్థమగునని దీని కాపేరే పెట్టిరి. దీనియందు వివిధ విషయముల వ్యాసములు, చిత్రములు-పాటాది, రంగులవి చాలగగలవు. సంచిక యన్నివిధముల నందముగనున్నది. దీని నిట్టి యందచందములతో వెలయించిన సంపాదకులు అభినందనమునకు తగినవారు.   'ఆచార్య'

రోగనిధానవిధానము (మొదటిభాగము)

ఆంధ్రావళిగ్రంథమాలికా తృతీయకుసుమము. గ్రంథకర్త : డాక్టర్. A. సుబ్బారావు, L. M. P. గారు, ఎలమంచిలి. క్రౌనుసైజు ౫౪ పుటలు. వెల ౬ అ॥

ఇది, Clinical Methods by Robert Hutchinson and Harry Rainy గార్ల గ్రంథము సాయమున వ్రాయబడి, ౫ ప్రకరణములుగ విభజింపబడిన యొకపాశ్చాత్య వైద్యసంప్రదాయ నిదాన గ్రంథము. మొదటిప్రకరణమున 'ఆంగ్లేయ వైద్యశాస్త్రమందు రోగనిదానమునకై రోగిని పరీక్షించవలసిన విధానములు', ౨-వ ప్రకరణమున 'ప్రశ్న పరీక్షావిధానము', ౩-వ ప్రకరణమున 'రోగమునకు సంబంధించిన ప్రశ్నలు', ౪-వ ప్రకరణమున 'రోగియొక్క స్థితి, వానిలక్షణములు, వాటి పరిశీలనము', ౫-వ ప్రకరణమున 'జ్వరము ఉష్ణము' అను విషయములున్నవి. గ్రంథకర్త లీగ్రంథ మాయుర్వేదపునరుద్ధరణకు దోడ్పడునని సదుద్దేశముచే వ్రాయబడినట్లు సూచించుచు, తుద కాయుర్వేదమున, రోగనిదానము, చక్కగ వివరింపబడియుండలేదనియు, 'ప్రస్తుతము మనకు తెలసియున్న ఆయుర్వేదగ్రంథములన్నియు కలసినైనను ఆయుర్వేదము పూర్తికాలేదనియు ఈగ్రంథములలోని యంశములన్నియు గురువులు శిష్యులకు పాఠములు బోధించునప్పుడు శిష్యులు తమ జ్ఞాపకార్థమో లోకహితార్థమో వ్రాసియుంచిన 'నోట్సు' అనగా ముఖ్యాంశములనియు నాయభిప్రాయము' అనియు, 'కేవలము నాడీజ్ఞానమువల్లనే రోగనిదానము చేయవలెనని యేగ్రంథమందును చెప్పియుండలేదు. అట్లుచేయుట తప్పిదమేయగును' అనియు, 'ప్రస్తుతకాలమున ఆయుర్వేదవైద్యులు క్రమమైన శిక్షనుపొందక సర్వమును గ్రంథములందే ఉన్నదను తప్పు అభిప్రాయముతో గ్రంథపఠనముగావించి వైద్యవృత్తి నవలంబించుచున్నారు. ఇందువలన గ్రంథములందున్న ముఖ్యాంశములనుమాత్రమే గ్రహించి ఇతరాంశములు అత్యంత ముఖ్యములైనను గ్రహింప వీలులేక నిదానమందు చాలచిక్కులను పొందుచున్నారు.' అనియు వ్రాయుటచే 'ప్రస్తుతము మనకు తెలిసియున్న ఆయుర్వేదగ్రంథముల' వీరు సాంతముగ జదివిగాని చదివించికొనిగాని యుండలేదనియు, ఆయుర్వేద సంప్రదాయముగ వైద్యముజేయు వైద్యుల రుగ్వినిశ్చయ చికిత్సాదుల జాడలేదనియు నూహింప వీలగుచున్నది.

శాస్త్రిగారు, తెలుగుపండితులు, మద్రాసు సేవాసదనము, చెట్‌పట్, మద్రాసు.

క్రౌను సైజు : ౫౨ పుటలు. వెల ౪ అణాలు.

ఇందలి శైలి మిక్కిలి సరళమై, చదువుటకింపుగనున్నది. బాలుర పఠనమునకు ఈ శైలియు, విషయము గూడ చాలతగియున్నవి.

మక్కళపుస్తక—క్రిస్‌మస్‌సంచిక

ప్రకాశకులు: కృష్ణాకంపెనీ, బళేపేట, బెంగుళూరు.

'మక్కళపుస్తక' చిన్నపిల్లలకై యేరుపడిన కర్నాట మాసపత్రిక. చిన్నపిల్లల కుపయోగించు నిట్టి మాససంచిక లిదివరకాంగ్లముననే కాని దేశీయభాషలందు లేవు. దేశీయభాషలందిదియే మొదటిది.

'మక్కళపుస్తక' సర్వవిధముల బాలుర రంజిల్లచేయగలది. బాలుర విజ్ఞానమును పెంపొందించు వివిధ విషయక వ్యాసములు, కథలు, రంగులబొమ్మలు, అందమైన కాగితములు, ముచ్చటలుగూర్చు అచ్చు వీనితో గూడిన 'మక్కళపుస్తక' పసిపిల్లల హృదయముల నాకర్షించుటలో విశేషములేదు. మాస సంచికలే యిట్టివున్న నిట్టి విశేషసంచికలమాట చెప్పబనిలేదు.

ఇదివరలో 'మక్కళపుస్తక' వారు యుగాది సంచికను ప్రకటించిరి. ఇది యుగాంత్యసంచిక. యుగాంత్యసంచిక యనుటకన్న క్రిస్‌మస్‌సంచిక యన్న సులభముగ నర్థమగునని దీని కాపేరే పెట్టిరి. దీనియందు వివిధ విషయముల వ్యాసములు, చిత్రములు-సాదావి, రంగులవి చాలగగలవు. సంచిక యన్నివిధముల నందముగనున్నది. దీని నిట్టి యందచందములతో వెలయించిన సంపాదకులు అభినందనమునకు తగినవారు. 'ఆచార్య'

రోగనిధానవిధానము (మొదటిభాగము)

ఆంధ్రావళిగ్రంథమాలికా తృతీయకుసుమము. గ్రంథకర్త : డాక్టర్. A. సుబ్బరావు, L. M. P. గారు, ఎలమంచిలి. క్రౌనుసైజు ౫౪ పుటలు. వెల ౯ అ.

ఇది, Clinical Methods by Robert Hutchinson and Harry Rainy గార్ల గ్రంథము సాయమున వ్రాయబడి, ౫ ప్రకరణములుగ విభజింపబడిన యొకపాశ్చాత్య వైద్యసంప్రదాయ నిదాన గ్రంథము. మొదటిప్రకరణమున 'ఆంగ్లేయ వైద్యశాస్త్రమందు రోగనిదానమునకై రోగిని పరీక్షించవలసిన విధానములు', ౨-వ ప్రకరణమున 'ప్రశ్నపరీక్షావిధానము', 3-వ ప్రకరణమున 'రోగమునకు సంబంధించిన ప్రశ్నలు', ౪-వ ప్రకరణమున 'రోగియొక్క స్థితి, వానిలక్షణములు, వాటి పరిశీలనము', ౫-వ ప్రకరణమున 'జ్వరము ఉష్ణము' అను విషయములున్నవి. గ్రంథకర్త లీగ్రంథ మాయుర్వేదపునరుద్ధరణకు దోడ్పడునని సదుద్దేశముచే వ్రాయబడినట్లు సూచించుచు, తుద కాయుర్వేదమున, రోగనిదానము, చక్కగ వివరింపబడియుండలేదనియు, 'ప్రస్తుతము మనకు తెలసియున్న ఆయుర్వేదగ్రంథములన్నియు కలసినను ఆయుర్వేదము పూర్తికాలేదనియు ఈగ్రంథములలోని యంశములన్నియు గురువులు శిష్యులకు పాఠములు బోధించునపుడు శిష్యులు తమ జ్ఞాపకార్థమో లోకహితార్థమో వ్రాసియుంచిన 'నోట్సు' అనగా ముఖ్యాంశములనియు నాయభిప్రాయము' అనియు, 'కేవలము నాడీజ్ఞానమువల్లనే రోగనిదానము చేయవలెనని యేగ్రంథమందును చెప్పియుండలేదు. అట్లుచేయుట తప్పిదమేయగును' అనియు, 'ప్రస్తుతకాలమున ఆయుర్వేదవైద్యులు క్రమమైన శిక్షణపొందక సర్వమును గ్రంథములందే ఉన్నదను తప్పు అభిప్రాయముతో గ్రంథపఠనముగావించి వైద్యవృత్తి నవలంబించుచున్నారు. ఇందువలన గ్రంథములందున్న ముఖ్యాంశములనుమాత్రమే గ్రహించి ఇతరాంశములు అత్యంత ముఖ్యములైనను గ్రహింప వీలులేక నిదానమందు చాలచిక్కులను పొందుచున్నారు.' అనియు వ్రాయుటచే 'ప్రస్తుతము మనకు తెలిసియున్న ఆయుర్వేదగ్రంథముల' వీరు సొంతముగజదివిగాని చదివించికొనిగాని యుండలేదనియు, ఆయుర్వేద సంప్రదాయముగ వైద్యముకేయు వైద్యుల రుగ్వినిశ్చయ చికిత్సాదుల జాడలేదనియు మాహింప వీలగుచున్నది.

గురువులు శిష్యులకు పాఠములబోధించునపుడు శిష్యులు తమజ్ఞాపకార్థమో లోకహితార్థమో వ్రాసియుంచిన 'జోట్నను' చూచుటకే అల్పాయువులును అల్పమేధావులునగు మనకు వీలులేక 'ఆయుర్వేదము పూర్తికాలేదు' అని చెప్పుకొనుచున్నాము. వారు వివరముగ గురుసహాయ మక్కరలేకుండనే స్వయముగ జదువుకొనుట కనువగునట్లు వ్రాసియుండిన అసలు ఆయుర్వేదమే లేదనెడిమాటల వినవలసిన దుస్థితి ప్రాప్తించియుండవలసినది. త్రిదోషతత్వముపై నాధారపడి ఏరోగమునైనను ఆత్రిదోషములందే యంతర్భావముజేసి తదనుసారముగ చికిత్సనుగూడదెల్పి రుజాపహరణ సామర్థ్యముగల ఆయుర్వేదమున రుగ్వినిశ్చయమునకు నాడీజ్ఞానమే ముఖ్యతమమనియు, లోకసామాన్యమునకంతటికిని (అనగా ధనవంతులకును బీదవారికినిగూడ) నందుబాటులోనున్న సాధనసంపత్తినే వీలైనంతవరకు నెక్కువగ బోధించుచున్న యాయుర్వేదమునకు X-Rayలు మొదలను శ్రీమంతులకే లభ్యములగునట్టి సాధనము లేమాత్రమును బనిలేదనియు, ఇట్టి(రోగనిదానవిధానమువంటి) గ్రంథములాయుర్వేదము నుద్ధరింపజాలవనియు, 'ప్రస్తుతము మనకు తెలిసియున్న ఆయుర్వేదగ్రంథములు' బూర్తిగ నాయుర్వేద సంప్రదాయానుయాయులును తచ్ఛ్రద్ధాభక్తియుక్తులు నగునట్టి గురువులవద్ద లక్ష్యలక్షణసహితముగ నభ్యసించి యాయుర్వేదమునందలి గొప్పతనమును లోకులకు దెలియబరచుట దక్క వేరొక యుద్ధరణోపాయములేదు పనిలేదనియు, నిప్పటికైన నుత్తరిగి ఇకమీద ప్రచురింపబోవు నీగ్రంథావశిష్టభాగములందైనను ఆయుర్వేదవైద్యుల వ్యర్థముగ దూషింపక ఇట్టిపొత్తములు ఆయుర్వేదవైద్యవిద్యార్థుల కుపకరించుననెడి భ్రమమమాని కాలవశమున మూలబడియుండిన యాయుర్వేదము కొద్దిగ తలయెత్తుచున్న యీకాలమున అమాయికులగు లోకులగూడ భ్రమపడనీయక పాశ్చాత్యవైద్యమందలి విశేషవిషయములను, తత్సంప్రదాయములనుగూడ ఆంధ్రదేశీయులకు దెలియజేయవలయుననెడి యుద్దేశ్యమున్నచో నిట్లనే (రోగనిదానవిధానమువలెనే) విపులముగను సుబోధమునట్లును వ్రాసి గ్రంథకర్త ఘనతవహించెదరుగాక! 'గ'

హిందువులపండుగలు

గ్రంథకర్త: సురవరముప్రతాపరెడ్డిగారు, బి. ఏ. బి. యల్. ప్రకాశకులు: గోల్కొండ పత్రికా ముద్రాపకులు, హైదరాబాదు, దక్కన్ వెల ౧-౧౨-౦.

ఈగ్రంథమును హిందువులపండుగ లన నేమివిశేషమో యేమియు తెలియని మనుజులకై వ్రాయబడినదని గ్రంథకర్త తెలియజేసెను. మనపండుగలవిషయమై విద్యాధికు లనుకొనువారికె చాలమందికి తెలియదు. వారు తెలిసికొనుటకు ప్రయత్నించరు. ఆంగ్లవిద్యాభ్యాసమువలన మన నవనాగరికులు విశ్వసింపరు వానిని. అందులకు కొంతవరకు గ్రంథకర్తయే దృష్టాంతము. తులసీవ్రతమాహాత్మ్య సందర్భమున జలంధరుని వధించుటకు విష్ణువు బృందతో రమించెనను వృత్తాంతమును వీరు శంకించుటయేగాక పరిహసించుచున్నారు. జలంధరునిజంపుటకు విష్ణువు బృంద పాతివ్రత్యమును జెరచుటకు నట్టి స్త్రీయొక చెట్టుగా జన్మించుటకు నాజడపదార్థమును మానవులుపూజించి విష్ణువుతో నైక్యమొందుటను మనము నమ్మవలయునట యని గ్రంథకర్త ఆక్షేపించెను. విష్ణుడే ఇట్టి చర్యను గావించుట సమంజసము కానేరదట. తులసిని బూజించిన నాతనికి ముక్తి కలుగునమట దురూహ్యమట. తులసి పూజామహాత్మ్యమును నిర్వచించుట జనులమతమును భక్తిని వంచించుట యగునట.

ఆధ్యాత్మికదృష్టితో యోజించిన ఈ అవిశ్వాసము పటాపంచలగును. మనబుద్ధినిబట్టి భౌతికప్రపంచములో మునిగి తేలుచున్న మనము ఇందలి పరమార్థమును గ్రహింపజాలము.

మరియు జన్మాష్టమినిగూర్చి వ్రాయుచు కృష్ణుని పరమభక్తులే భక్తికొఱకై యాపరమపురుషునిచే చిన్నతనమున దొంగతనము చేయించినారు. వయసున వ్యభిచారమును చేయించినారనియు ఇట్లు వర్ణించుటచే శూద్రాదిజనులలో శ్రీకృష్ణుని గౌరవము తగ్గుచువచ్చెననియు గ్రంథకర్త వ్రాయదొడంగెను. శ్రీకృష్ణుని గౌరవము శూద్రులలో తగ్గుచున్నదన్న విషయమునకు ఈతర

గతివారే గ్రంథకర్తకు తగిన ప్రత్యుత్తర మీయగలరు. భౌతికదృష్టిపరులకు తగ్గనేమోగాని ఆధ్యాత్మికచింతగల వారి కేపాటియు శ్రీకృష్ణునియందు గౌరవము తగ్గలేదు సరికదా మరింత హెచ్చుచున్నది. గౌరవభావ మతిశ యించుచున్నది. స్థూలదృష్టితో మానవమాత్రునిగ శ్రీకృష్ణుని తలంచినను ఆయనలీలలు అటులనే పొడ గట్టును. మఱియు శ్రీకృష్ణపదమునుబట్టి శ్రీకృష్ణుడు నీలవర్ణుడని వర్ణించిరనియు అయ్యది తప్పనియు శ్రీకృష్ణ పదమునకు నలుపురంగనే అర్థముకాని మరొకటిగాద నియు అందుచే శ్రీకృష్ణుని నీలవర్ణుడనుట సరికాదనియు గ్రంథకర్త వ్రాసెను. కాని శ్రీకృష్ణశబ్దమునకు ఎవరును అట్టియర్థమును కల్పించలేదు.

గ్రహణ సిద్ధాంతమును, రాహుకేతువుల విష యమై, వీరు శంకించుచున్నారు.

గ్రంథకర్త మనపండుగుల గాథలను తెలియజేసి నందులకెంతయు స్తవనీయులే. కాని సొంతవిమర్శనలను గావింపకున్న బాగుండెడిది.

గ్రంథమును ఉచితముగ ముద్రించినను, గ్రంథ ముద్రణవ్యయమును దాతలెవరు భరించినను గ్రంథము వెల అత్యధికముగ నిర్ణయింపబడినది లేనిచో గ్రంథకర్త ఉద్దేశ్యము నెరవేరజాలదు. గ్రంథమునకు పీఠికను సర్, సర్వేపల్లి రాధాకృష్ణయ్య పంతులుగారు వ్రాసిరి.

జరుగుమిల్లి సాంబశివరావు బి. ఏ.

భౌతికశాస్త్రము

పదార్థ విజ్ఞానశాస్త్రము: రసాయనశాస్త్రము

కర్త. వేమూరి శ్రీరాములుగారు బి. ఏ., యల్. టి.

ప్రకాశకులు: యమ్. శేషాచలం అండ్ కంపెనీ, హిందూప్రెస్, మచిలీపట్టణము.

క్రౌను సైజు: ౧౪౦ + ౬౧ పుటలు.

పుస్తకముకూర్పు అచ్చుమొదలైనవన్నీ బాగు న్నవి. ఆంధ్రభాషలో ఈనాటికి పఠనీయగ్రంథములు బయలుదేరుట శుభావహము. అట్లని ప్రతివారును శాస్త్ర జ్ఞులైనంతమాత్రాన గ్రంథములు వ్రాయ వల్లపడదు. తెలుగుభాషాపరిచయము వ్రాతలో కొంత యుండ వలెను. లేనియెడల గ్రంథము అడ్డదిడ్డమై పఠనయోగ్యము గాకుండును. శాస్త్రగ్రంథములలోనిభాషకు జిగిలేకున్న చదువరికి దానిని పఠించుట యొక శాస్త్రపరిశోధనా గారమును పరికించినట్లుండును.

రెండు. గ్రంథమొక ప్రవంతివలె చదువరిని చివ రకు కొనిపోవలెను. పరిచ్ఛేదములకు సంబంధముండి ఒకదానికొకటి హారములోని ముత్యములవలె తోడ్పడ వలెను. శాస్త్రములో ప్రయోగములు, సూత్రములు, లెక్కలు, పఠకములు మొదలుగాగల వివిధాంశములుండ వలసి వచ్చును. వీటి కొండొంటికి బాంధవ్యముండక పోయినచో గ్రంథమొక 'మ్యూజియ' మగును.

మూడు. పరిభాష, పానకములోని పంచదార వలె గ్రంథమంతయు నిండి, స్థూలదృష్టికి కానరాకుండ వలెను. పరిభాషయే బలిసి దానియర్థము లోపించినచో నమరకోశమునకును గ్రంథమునకును భేదముండదు. ఒక సారి 'బిరడ' యని వేరొకమారు 'క్లిప్ప' నీ వ్రాయ రాదు. ఇట్లే యొకచోట 'భాగము' లని వేరొకచోట 'డివిజను' లని వ్రాయరాదు. పరిభాషకు గల యర్థము శబ్దరత్నాకరములో మందున ట్లుండకూడదు. సామాన్య ముగా వాడబడు మాటలను వాడవలసి వచ్చినను దానికి శాస్త్రవాతావరణము కల్పించవలెను. సంస్కృతభాషా జ్ఞాన ముండకున్న నిది సాధ్యపడదు. "ఊపు" (Vibration) అనుటకన్న 'లేపన' మ నుట మేలు. "విభాగింపబడినజాడీ" యనుటకన్న 'కొలపాత్ర' మ న్న మంచిది. మనమొకపదము వాడిన నది వేరొకచోట వాడుటకు వీలుగా నుండవలెను.

Weight అనుటకు 'బరువు' అని వ్రాసినారు గ్రంథకర్తగారు. దీనిని కాదనలేము కాని weight-box కి తూనికపెట్టె యన్నారు. భేదము వచ్చినది. Molecular weight అనుదానికే మనమందురో! "అణువుబరువు" అని కాబోలు. ఇందుకే సంస్కృతము వాడవలెనని నేనంట. అణుభారము, పరమాణుభారము (Atomic weight). భారోష్ణమాపకము (weight Thermometer) అని,

weight అన్నమాట ఎక్కడ వచ్చినను అక్కడ మాన పదము వాడుటకు వీలుండవలెను. గ్రంథములో లోపము లుండరాదు తూక మన్న నేమో చెప్పకుండ నీటి బిందువుయొక్క బరువు కనుక్కొన్నారు గ్రంథకర్త గారు. కొలతవిషయమై చెప్పి "ఇంక మిగిలినది బరువు, కాలము" అన్నారు. 'ఎంక' మిగిలినది? ప్రథమమున "ప్రమాణములు, మానములు" అని మొదలిడినచో నిట్లు వ్రాయుట సబబు. గుండుసూదుల పరిమాణమునకు స్థలాంతరపద్ధతి చెప్పినారు. ఇది శుద్ధతప్పు. ఒకగీతవరకు నీరు నింపుటలో ప్రయోగప్రమాదము చాల వచ్చును. వస్తువుయొక్క పరిమాణము ప్రమాదముకంటె చాలా ఎక్కువగా నుండినచే మన ప్రయోగము సరియైనదగును. గుండుసూదియొక్క పరిమాణము చాలకొంచెము. "గాజుపాత్ర" లోని గీతవరకు నీరు నింపుటలో ప్రమాదమువల్ల కొంచెము హెచ్చో తగ్గో అయినచో ఆనీటిలో ఒక గుండుసూది పరిమాణ మెగిరిపోవును. గోళమున కుపయోగించవలసిన ప్రయోగమును తాము ఉపజ్ఞ నుపయోగించి గుండుసూదికి తగిల్చినారు. వర్నియర్ అన నేమో చెప్పలేదు. 'క్యాలిపర్సు' మాత్రము బొమ్మ వేయించినారు. అది లేక ఇది నడువదు. ఇది యన నేల, కొలతలే నడువవు. ౩౦-వ పుటలో పార్శ్వపీడనమున కొకప్రయోగము నిచ్చినారు పార్శ్వపీడనమునకును అధఃపీడనమునకును వ్యత్యాసము పంక్తిలోనే గాని పరిమాణములో లేదు.

'శక్తి' యను పదము pressure, force, energy యను మూడు పదములకును వాడినారు. ఇది శాస్త్రీయవాతావరణమును చెడగొట్టుటయే గాక, కంగారుకూడ పుట్టించును. 'కర్బన' మను పదము calcium కీ carbon కీ, కూడా వాడినారు. దీని నేమనాలో తెలియలేదు.

మొత్తమున కీగ్రంథము సరిగా లేదు. ఉపాధ్యాయు లుపయోగించుట కిందు బోధనాపద్ధతులు లేవు. విద్యార్థుల కుపయోగించుటకు బిగి గాని, పఠనీయగ్రంథగుణమను గాని లేదు. ప్రపంచజ్ఞానమునకు వలయు వైపుల్యము లేదు. శాస్త్రగ్రంథరచనము సులభము కాదు.

'మూర్తి.'

తొలకరిచినుకులు

క్రౌను సైజు ౬౦ పుటలు. వెల రు. ౦-౬-౦. కాగితము, ముద్రణము, బైండు ముచ్చటగా నున్నవి. అనంతపురమునందలి రాయలసీమ కవి కుమారసమితివారు ప్రచురించిన ఖండపద్యకావ్యముల సంపుటి యిది. అనంతపురమున సాధనపుస్తకాలయమువారికి వ్రాసిన, గ్రంథము లభించును.

---

౧. శ్రీ ఆంగీరసనామసంవత్సర సిద్ధాంత పంచాంగము

డిమ్మీసైజు, పుటలు ౫౧. వెల తెలియరాదు. సిద్ధాంతి: విద్వాన్ తోగర్చేటి భాస్కర శాస్త్రిగారు, ఆదోని. ఇందు నిత్యకృత్యములకు వలసిన కేవల పంచాంగము కాక, కొన్ని విశేషకృత్యములకువలసిన జ్యోతిశ్శాస్త్ర, ధర్మశాస్త్రవిషయ విచారాదికముగల మంచి పీఠికయును గలదు. ఇం దధికభాగము సంస్కృతభాష నున్నది.

౨. శ్రీమదంగిరస్సంవత్సర పంచాంగము

డిమ్మీసైజు పు. ౬౦, వెల తెలియదు, సిద్ధాంతి: జనమంచి వేంకటసుబ్రహ్మణ్యశర్మగారు.

ఈ పంచాంగము గుణమున పైదానియట్టిదే. కాని పీఠికాభాగమంతయు సంస్కృతము. ఇట్లు పంచాంగముపీఠికను సంస్కృతముతో నింపుట గతానుగతికన్యాయము ననుసరించి యనూచానమయినది. జనసామాన్యమునకు దీనియుపయోగము తక్కువ. ఇందలి విషయములను తెలిసికొనుటకు ఒరులను ఆశ్రయించవలసి వచ్చుచున్నది. అక్షరాస్యులను తెలుసువా రందరికిని స్వయముగా నిందలి విషయములు బోధయగునట్లు తెలుగున నుండవలెను కాని శాస్త్రవచనము లక్కరలేదు. సిద్ధాంతులు లెక్కించి నిశ్చయించి తెలిపిన తిథి నక్షత్ర యోగ కరణాదుల పరిమాణములను విశ్వసించుచున్న జనసామాన్యము తక్కిన విషయములయందు వారి సిద్ధాంతమును విశ్వసింపకపోదు. కాపున సిద్ధాంతులు పంచాంగములకు పీఠికను తెలుగుభాషలోనే రచియించి ప్రకటించుట మేలు.

3. శ్రీఆంగీరసనామ సంవత్సర దినచర్య మాసఫలసహితఘంటలపంచాంగము

చిన్నసైజు పు. ౪౮. వెల రు. ౦-౩-౦.

సిద్ధాంతి: వేమూరి వెంకట్రామశర్మగారు, పేరూరు, అమలాపురంతాలూకా, తూ. గోదావరిజిల్లా.

పేరునుబట్టే పంచాంగముస్వభావము తెలియుచున్నది. ఈసిద్ధాంతిగారు తెలుగులోనే పీఠికను రచియించినారు కాని అక్కడక్కడ పంచాంగములకు పరిపాటి అయిన సంస్కృతవాక్యములు చేరబడక తప్పవవి కావు. ముందుకు అదికూడ తొలగించి యీసిద్ధాంతిగారు తెలుగున నిర్దుష్టముగ రచియింతురుగాక!

౪. శ్రీఆంగీరసనామసంవత్సర గంటల పంచాగము

చిన్నసైజున నూరుపుటలు గలది. మంచికాగితము. తపాలుఖర్చుకుగాను రు. ౦-౧-౬ బిళ్లలను పంపువారికి ఉచితముగా పంపబడును.

సిద్ధాంతి: ముంగండ వీరభద్రసిద్ధాంతిగారు. ప్రకాశకులు: రాజవైద్య పొన్నాడ భాస్కరం అండు బ్రదర్సు, రాజమండ్రి.

ఇందలి పీఠికయు తెలుగుననే కలదు. ఈసిద్ధాంతిగారు కూడ నిర్దుష్టముగా పీఠికను రచియింతురు!

మఱియు పంచాగములు సామాన్యవిషయములయందును ఒకదాని నొకటి పోలియుండవు. పైనాలుగు పంచాంగములలోనే కలదీవైపరీత్యము. ఇటు లేల అగుచున్నదో? దేశభేదము ననుసరించి సూర్యోదయకాలము, దినపరిమాణము మారుచుండును కాని తిథినక్షత్రయోగాదుల ప్రారంభపరిసమాప్తికాలము, పరిమాణములు నాయాదినమున భిన్నవిధములనుండును కాని తక్కిన విషయముల విభిన్నతకు కారణము కానరాదు. ఇంతేకాక, నిత్యకృత్యములయందు శుభాశుభకాలములను నిర్ణయించుకొనుటకు పరమప్రమాణముగా పరిగణింపబడుచున్న పంచాంగములు తప్పుల తడకలుగా అచ్చగుట ఆచారమయినది. సిద్ధాంతులీవిషయమున శ్రద్ధ గైకొన రేల?

విష్ణుపురాణము

కలిదిండి భావనారాయణ ప్రణీతము. చెన్నపురి విశ్వకలాపరిషత్తువారి ప్రాచ్యపరిశోధనాలయాంధ్రగ్రంథమాలయందు మొదటి ప్రచురణము.

సంపాదకులు: కె. రామకృష్ణయ్య, యం. ఏ., తెలుగురీడరు, పి. లక్ష్మీకాంతం, బి. ఏ., తెలుగుఫెల్లో గార్లు.

ఈ యిరువురిలో పింగళి లక్ష్మీకాంతంగారికి బదులుగా నియుక్తులయిన సుప్రసిద్ధాంధ్రపండితులు వజ్ఝల చినసీతారామస్వామిశాస్త్రి గారు ఈ గ్రంథము 3-వ యాశ్వాసము ౧౫౦-వ పద్యము మొదలు కొన్ని ప్రూఫులు చూచుటయందు సహాయపడిరట. దీనినిబట్టి శాస్త్రిగారికికూడ గ్రంథపరిష్కరణమున పాలు గలదని తెలియుచున్నది.

ప్రాచ్యపరిశోధనాలయము ప్రాచీనములు, అధునాతనములు నయిన వివిధగ్రంథముల బరిశోధించి, అందుపై విమర్శనలు వెలిపి తత్ఫలముగ సారస్వతలోకమున విజ్ఞానమును పెంపొందించుటకై యుద్దేశింపబడినది. దీనిని ప్రారంభించి కొన్ని యేండ్లు కడచినవి. తెలుగున దక్క తక్కినభాషలయం దేవో కొన్ని గ్రంథములు ఈ యాలయమునుండి వెలువడినవి. తెలుగున నిదే మొదటిది.

తక్కిన భాషల నటుంచి యీగ్రంథమును కొంచెము గమనించిన నీపరిశోధనాలయము పట్టి నేతిబీరకాయయనుట విశదమగుచున్నది. తెనుగువాఙ్మయమున నింతకంటె మంచిగ్రంథమే లేదనుటుల ఈమధ్య రకపు రచన వీరికి దొరికినది. సంస్కృత విష్ణుపురాణమున కిది యనువాదము. వెన్నెలకంటి సూరన యనువాద మొకటి విష్ణుపురాణమునకు కలదు. అది ముద్రితము. ఏవిధమున జూచినను ఈయనువాద మద్దానితో సరిపోలదు. మీదు మిక్కిలి యిది యసమగ్రానువాదము. విష్ణుపురాణములోని ఆరంశములలో నాలుగింటికిమాత్రమే ఈయనువాదము.

కృష్ణదేవరాయలనాటివి, తంజావూరి నాయకరాజులనాటివి అపూర్వగ్రంథము లముద్రితము లెన్నిగో

యుండగా నీవిష్ణుపురాణమే విశ్వకళాపరిషత్తువారి యాదరమునకు గురియైనది. ఇంతకంటెను పరిశోధనాల యాంధ్రశాఖవారు తమకు పరిచితములైన విషయముల పరిశోధనల ఫలిపి తత్ఫలములను ప్రకటించియుండిన బాగుండెడిది. ఆదర్శములుగ నుండదగిన విశ్వవిద్యాలయ ప్రచురణలకై యిట్టి మట్టరకపు గ్రంథము వెలువరచుట యెట్లు సంభవమయ్యెనో? విశ్వకళాపరిషత్తు వారేనిర్ణయించిరా? వారిచే నియుక్తమయిన ప్రత్యేకపండితసంఘము నిర్ణయించెనా? లేక సంపాదకులేనిర్ణయించిరా? నిర్ణయము ఎవరు కావించినను బాధ్యతమాత్రము విశ్వకళాపరిషత్తుది. బాధ్యతగల విశ్వకళాపరిషత్తువారుగూడ దీని పరిష్కరణ మెట్లు సాగుచున్నదో గమనించలేదు.

పోనిండు, ఆగ్రంథమైనను సరిగా పరిష్కరింపబడెనా, అదియును లేదు. ప్రాచీనరచనలను సంపాదించుట యన్న వ్రాతప్రతులను యథాస్థితిగ ముద్రించుటకాదు. వ్రాతప్రతులు వేరువేరు లేఖకుల చేతుల బడి తప్పుల కుప్పలైయుండుట సంభవము. అట్టిప్రతులను మరికొన్నిటితోను, అనువాదమైనచో మూలముతోను సరిచూచి కవి హృదయమును ఎరిగి, వలయు పరిష్కరణలను గావించుట సంపాదనము. ఇందు సంపాదకుల కెక్కువ బాధ్యత కలదు.

ఈవిష్ణుపురాణముపరిష్కరణము కొన్నియేండ్ల క్రిత మారంభమైనది. దీని కాధారములయినవి రెండు వ్రాతప్రతులు: ఒకటి ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారము (మద్రాసు) లోనిది. మరియొకటి శ్రీ బుర్రా శేషగిరి రావుగారిది. మొదటి ప్రతియం దెక్కుడుతప్పులుగాని, గ్రంథపాతములుగాని లేవని సంపాదకులే పీఠికయందు వ్రాసికొన్నారు. ఇట్లు వ్రాతప్రతులు మంచివగుటచేతను, పుస్తక మనువాదమే గనుకను, ఇదివరకే దీనికొక యనువాద ముండుటచేతను ఈ గ్రంథము సుసంస్కృత మగుటకు ఎంతేని యవకాశము కలదు. ఇట్టులుండియు నీగ్రంథ మిట్లు కుసంస్కృతమై యుండుట వింతగనున్నది. ఇంతకన్న యథామాతృకముగ ముద్రితమై యుండిన బాగుండెడిది. పాఠకులే యంతటి దోషములను సరిదిద్దుకొనియుందురు.

ఈపరిష్కరణమున భగ్నచ్ఛందములు, యతిప్రాసభ్రష్టములు, చ్యుతసంస్కారములు మొదలయినశాస్త్రీయ దోషములకుతోడు మూలాతిక్రమణములు పెక్కులు మూలములోని నామవాచకములకు కొన్నియెడల ఈపరిష్కరణమున నామాంతరములు కల్పింపబడినవి. ఇందలి దోషముల నన్నిటిని శృంగగ్రాహికగ చూపవలయునన్న గ్రంథము పెరుగును. వ్రాతప్రతులలో లేనిదోషములుగూడ ఇందు ప్రవేశించియుండుట ఈ పరిష్కరణమున నొక విశేషము. గ్రంథమును వదలి దీనికి కల పీఠిక ఇంచుక పరామర్శింపదగును. పీఠిక మూడవపుటయందు,

"౧. యజ్ఞవరాహావిర్భావఘట్టమున మూలములో లేని తన్మూర్తి విశేషవర్ణన మిందుగలదు. మూలమున—

'సామస్వరధ్వనిః శ్రీమాన్ జగర్జ పరిఘుర్ఘురః'

అనియున్న యేకవాక్యమును బురస్కరించుకొని యీకవి

'తనువు విదర్చ సంస్తబ్ధతనూరుహో
దతి కజాండంబు రంధ్రములు వోవ
వాలధి త్రిప్ప దుర్వారవాతాహతి
వబ్ధముల్ వలయాద్రి యవలి కేగ
ఘుర్ఘురధ్వని చేయ గోత్రసంఘాత్మక ని
ర్ఘాతారభటిశంక గడలుకొనగ
అడుగు వెట్టిన బలోదగ్రఖురాది ఘ
ట్టన నగేంద్రములైన దునిసిపోవ
హరియె యజ్ఞత్రయీమయంబైన ఘోణి
రూపధేయంబు దాల్చి యారూఢమహిమ
దనుజనస్థానవాసులై మునులు వొగడ
సంభృతోల్లాసభాసియై జలధి దోచ్చె.'

అను పద్యము పెంచి వ్రాసెను."

అని కలదు. ఈ పెంపుకు సంపాదకు లన్నట్లు 'సామస్వరధ్వనిః శ్రీమాన్ జగర్జ పరిఘుర్ఘురః' అనుదానికిగాదు. అది ధరాసముత్క్షేపసందర్భమునగలదు. పైపద్యమునకు మూలము ఈ క్రిందిది.—

'అకరోత్స్వతనూ మన్యాం కల్పాదిషు యథాపురా
మత్స్యకూర్మాదికాం తద్వ ద్వారాహం వపు రాస్థితః
వేదయజ్ఞమయం రూప మశేషజగతః స్థితౌ
స్థితః స్థిరాత్మా సర్వాత్మా పరమాత్మా ప్రజాపతిః
జనలోకగతైః సిద్ధైః సనకాద్యై రభిష్టుతః
ప్రవివేశ తదా తోయ మాత్మాధారో ధరాధరః.'

అం. ౧. అధ్యా. ౪. శ్లో. ౭-౧౦.

ఇంకొకచోట గ్రంథమందలి స్వతంత్రరచనల జూపుచు 'ఇందీకథ యంతయు యథామాతృకమే గాని తపము చేయబోవు ధ్రువుడు తల్లితో—

అమిత పరాభవానల శి
ఖావృతిగందిన నింక నుత్తమో
త్తమపదలాభ మెందెదవ వృ
థారచనంబులువల్కు నీపన
త్నిమదికి విస్మయం బొదవ
దల్లము తండ్రియు బొందనోప ను
త్తముడన నెంతయుం బిబు
ధప్రవరు ల్విమతించునట్లుగన్.

అని యాడినమాట మూలములో లేదనిరి.

లేక పోవనేమే? మరి ఈక్రింది శ్లోకములు దేనికి మూలము? చూడుడు:

"అంబ యత్త్వమిదం ప్రార్థప్రశమాయవచో మమ
నైత ద్దుర్వచసా భిన్నే హృదయే మమ తిష్ఠతి
సోహం తథా యతిష్యామి యథా సర్వోత్తమోత్తమమ్
స్థానం ప్రాప్స్యామ్యశేషాణాం జగతామభిపూజితమ్
సురుచి ర్దయితా రాజ్ఞస్తస్యా జాతోస్మినోదరాత్
ప్రభావం పశ్య మేంబ త్వం వృద్ధస్యాపి తవోదరే
ఉత్తమ స్స మమ భ్రాతా యోగర్భేణ ధృతస్తయా
స రాజాసన మాప్నోతు పిత్రా దత్తం తథాస్తు తత్
నాన్యదత్త మభీప్సామి స్థాన మంబ స్వకర్మణా
ఇచ్ఛామి తదహం స్థానం యన్న ప్రాప పితా మమ."

అం. ౧. అధ్యా. ౧౧. శ్లో. ౨౫-౨౯.

పరిష్కర్తలు మూలమును చూడనైన లేదనుటకు స్థాలీపులాకన్యాయమున నివి రెండుమాత్రము చాలును. ఈరీతిగ పరిష్కర్తల లోపములతోపాటు ముద్రాపకుల వనదగినవి పెక్కులు. వాటినన్నిటి నిట వ్రాయుట విస్తరమునకు కారణమగును.

కొండమ్రోతవ్వి యెలుకను బట్టినటులు వేనకువేలు ఖర్చుచేసి యిట్టి గ్రంథములను ప్రచురించుటలో విశ్వకళాపరిషత్తువారి యాశయ మేమో! తెలుగు గ్రంథములగతి యిట్టులున్నది. తక్కిన భాషల గ్రంథముల గతి యెట్టులున్నదో, ఆయాభాషల పండితులు పరిశీలించి కనుగొని లోకమున కెఱుక చేయవలయును.

ఈగ్రంథమందలి యొకభాగము విశ్వవిద్యాలయ పరీక్షకు పఠనీయగ్రంథముగ నిర్ణయింపబడినది. ఇది మరియు విశేషము. దీనినిబట్టి అధమరీతిని పరిష్కృతమైన యీమధ్యమశ్రేణి గ్రంథమును పాఠ్యగ్రంథముగ నిర్ణయించిన పాఠ్యగ్రంథనిర్ణయసంఘము సర్వత ప్రత్యేకము చెప్పబనిలేదు. ఈసంఘము విశ్వకళాపరిషత్తు నిర్ణయించినది. ఇట్టున్నది యీ విశ్వకళాపరిషత్తునకు దేశభాషలయెడగల యభిమానము! 'ఆచార్య'

గ్రంథస్వీకారము

తత్త్వత్రయము

The Three Tatvas

ఆంగ్లము శ్రీరామానుజ ప్రణీతము. ఆంగ్లానువాదకర్త: దివాన్‌బహాదూర్, వి. కె. రామానుజాచారిగారు, డిస్ట్రిక్టు, కుంభకోణము, ౧౯౩౭. డెమ్మీసైజు: ౩౬౬ పుటలు. వెల రు ౩.

పుస్తకములు దొరకుచోటు:— టి. టి. గోపాలాచారియార్, 1/94, అయ్యామొదలివీధి, చింతాద్రిపేట, మదరాసు.

జగన్మాత

శ్రీ అరవింద విరచితము. అనువాదకులు: స్వామి శుద్ధానందభారతి, చింతా దీక్షితులుగార్లు. భారతశక్తి నిలయము, వీరభద్రపురము, రాజమహేంద్రవరము.

డెమ్మీసైజు: ౯౬ పుటలు. వెల ౬ అ.

సువర్ణకోశము

గ్రంథకర్త:— శే. వెం. రాఘవఅయ్యంగారు, బి. ఏ., బి. ఇ. డి., బెజవాడ. ప్రసిద్ధాంగ్లకవుల కావ్యములు పెక్కులు తెలుగున అనువదింపబడి యిటకూర్చబడినవి. క్రౌనుసైజు: ౧౧౦ పుటలు. వెల తెలియరాదు.

---

౧ రమణగీత

'శ్రీరమణ మహర్షి గదితము. శ్రీగణపతి మునిగ్రథితము.' 'ఆంధ్రతాత్పర్యసహితము.' డెమ్మీ ౧౬ సైజు. ౧౮౩ పుటలు. వెల ౮ అ, ౬ అ, ౪ అ.(బైండునుబట్టి)

౨ రమణోపదేశమంజరి

డెమ్మీ ౧౬ సైజు: ౫౨ పుటలు. వెల: ౨ అ.

౩ వివేకచూడామణి

'శ్రీరమణ మహర్షి విరచిత ద్రావిడవచనము నకు ప్రణవానందాంధ్రీకృతము' డెమ్మీ ౧౬ సైజు: ౧౬౪ పుటలు.

౪ దేవీకాలోత్తరము

(జ్ఞానాచార విచారపటలము) డెమ్మీసైజు, ౪౪ (పుటలు) వెల ౨ అ.

౫ ఉన్నది నలుబది. నేనెవడను

శ్రీరమణమహర్షులవారి తత్వబోధక వాక్యములు. డెమ్మీసైజు : ౩౯ పుటలు వెల: ౨ అ.

౬ రమణమహర్షులవారి చరిత్రము

శ్రీ ప్రణవానందవిరచితము. డెమ్మీ ౧౬ సైజు: ౭౨ పుటలు వెల: ౨ అ.

౭ విచారసంగ్రహము

శ్రీ ప్రణవానందులచే ఆంధ్రీకృతము. క్రౌను సైజు: ౪౩ పుటలు.

౮ ఉపదేశసారము

శ్రీరమణ మహర్షి విరచితము. క్రౌనుసైజు : ౧౭ పుటలు. వెల ౧ అ.

ఈ పైఎనిమిదిగ్రంథములకువిలాసము: శ్రీరమణాశ్రమపుస్తకాలయము, తిరువణ్ణామలై.

సీమంతిని

నవల, ఆంధ్రప్రచారిణీ గ్రంథమాల: ౪౧. గ్రంథకర్త: కవిరాజహంస వోలేటి పార్వతీశముగారు, ఆంధ్రప్రచారిణీగ్రంథనిలయము, పిఠాపురము. డెమ్మీసైజు : ౨౦౪ పుటలు. వెల రు ౧-౮

---

౧. భువనమోహనవిజయము

ఏడంకముల నాటకము. డెమ్మీసైజు : ౮౦ పుటలు. వెల: ౮ అ.

౨. శ్రీహరిశతకము

వెల: ౧ అ.

పైరెండిటికి కర్త: ధన్నవాడ ఆనందరావుగారు, అమలాపురము, తూ. గోదావరిజిల్లా.

ఆదిశేష సహస్రనామస్తోత్రమ్

శ్రీమద్వినాయక భుజంగస్తోత్రసహితమ్. గ్రంథకర్త: జే. ము. బాలసుబ్రహ్మణ్య శాస్త్రిగారు, సెంట్రల్ జైలు, బళ్లారి.

విజ్ఞానవాచకములు

రెండవతరగతి—౬౨ పుటలు. ౩ అ.

మూడవతరగతి—౬౮ పుటలు. ౪ అ.

నాలుగవతరగతి—౭౬ పుటలు. ౫ అ.

క్రౌను సైజు. అన్నిటికిని కర్తలు: అడవి శంకరరావుగారు, బి. ఏ., యల్. టి.; డి. సోమలింగాచార్యులుగారు, తెనుగు పండితుడు; బి. సుబ్బారాయడుగారు, బి. ఏ. ప్రకాశకులు: శి. యస్. ఆచార్యులు అండ్ సన్స్, రాజమహేంద్రవరము.

---

౧. సంకీర్తనామృతము

క్రౌను సైజు: ౨౯ పుటలు.

౨. నగరసంకీర్తనము

క్రౌను సైజు : ౨౮ పుటలు. వెల ౨ అ.

పైరెండింటికికర్త : చిన్నకోట వెంకటరత్నశర్మగారు, బెజవాడ, వాణీ ముద్రాక్షరశాలయందు ముద్రితములు.

బ్రహ్మదేశచరిత్రము

(మొదటిభాగము) గ్రంథకర్త:—కొట్ర శ్రీరాములుగారు. ఆంధ్రపత్రికాముద్రాలయమునముద్రితము, చెన్నపురి. డెమ్మీసైజు: ౯౬ పుటలు.

వ్రాయుటయందు నిరుపమాన మైనవనియు డాక్టరు బర్గెస్సుగారు తమ "హైందవగుహాలయము"లను గ్రంథ



మున వ్రాసియున్నారు. నగలు, శిరోజములు నొకప్రక్క కెగురుచున్నటుల నుండుటచే నీ రాకాశమున నెగురు నటుల స్పష్టముగ గానవచ్చును. అజంతయందుగల చిన్న చిత్రములలో నిది పేరుగాంచినది.

ప్రాంగణమున కుడివైపుగోడమీద బుద్ధునినాశ నము గోరి దేవదత్తుడు పంపిన పిచ్చియేనుగుయొక్క చిత్రము కలదు. లోపల షడ్దంతజాతకచిత్రము కలదు. కాశీదేశపురాణి తనపూర్వజన్మమున నిప్పు డేనుగుల రాజుగ నున్నవానిచే నవమానముచేయబడెనని యను కొని యా యేనుగును బట్టితెమ్మని యాజ్ఞాపించెను. మృగయు లీయేనుగును బట్టిరి. కాని దానిదంతములను పెరుకలేకపోయిరి. బోధిసత్వుడను గజరాజు తనదంత ములను తానే తీసి యిచ్చుటకు బూనుకొనెను. రాణి కుదకు తనతప్పిదమును గ్రహించి విషాదముతో మరణిం చెను. అజంతయందలి సుప్రసిద్ధచిత్రములలో నిది యొకటి. బోధిసత్వుడు శాంతముతో దంతమును తీయు చుండుట, అతనివెన్నంటి వచ్చిన గజముల విషాదము చాల చక్కగ రచింపబడెను. మృగయులు దంతము లను బట్టియున్నారు. సుందరమైన యా రాణితనభర్తపై చేరబడియున్నది. పరిచారికలు పరిచర్యలను చేయు చున్నారు. వ్యక్తులయేర్పాటు, వారిసౌందర్యము, భావ ప్రదర్శనము అతినిపుణముగ వ్రాయబడెను. పదునారవ కందరమున గల చిత్తరువువందువలె నిచ్చటను రాణి యొక్క ముఖమున విషాదచిహ్నములు కానరావు కాని యీభావ మాయెయంగములయేర్పాటునందు స్పష్టముగ గానవచ్చుచున్నది.

"మహాకపిజాతకము"ను తెలియజేయుచిత్రమున బోధిసత్త్వుడను మర్కటము దానియనుచరులను మర్కట ములను కాశీరాజ్యాధిపతినుండి సంరక్షించుచున్నటులగలదు

"విశ్వంతరజాతక" చిత్రము చక్కగ నున్నది. శిబిచక్రవర్తిబంధువగు విశ్వంతరుడు మహాదాత. అడిగిన వానికి లేదనక తన సర్వస్వమును ధారపోయుచుండెను. తనకుగల మహత్తువలన సంపాదించి, కళింగరాజ్యమునకు వర్షమును బ్రసాదించిన గజరాజమునుగూడ దానము చేయ నాదేశపు ప్రజలకు జలము చాలనందున కోపము వచ్చెను. రాజు విశ్వంతరుని, అతనిభార్య యైన మాద్రిని, బిడ్డలను దేశమునుండి వెడల గొట్టెను. తన్నితరదేశములకు గొనిపోనున్న యశ్వము లనుగూడ ఇచ్చివేసెను. జూజాకుడను బ్రాహ్మణు డడుగ



తన బిడ్డలను కూడ సమర్పించెను. ఈ చిత్రమున గల బ్రాహ్మణునిముఖమున ఆశ, క్రౌర్యము మొదలగు భావములు బాగుగ కానవచ్చుచున్నవి. విశ్వంతరుని కిచ్చుటకు నగలు లేకపోవుటయు, అతనిముఖభావమును, రాణియొక్క యాత్రమును జూడతగ్గవి.




చెన్నపురి వాణిజ్యకళాశాల

ప్రపంచమున నెల్ల దేశముల యందును, వాణిజ్యము, పరిశ్రమలు నార్థికాభివృద్ధికి ముఖ్య కారణములు. వానిని చక్కగా నిర్వహించుకొని లాభమును పొందుటకు తద్విషయక విజ్ఞానము అధికముగ కావలెను. నాటికి నాడు వాణిజ్యము, పరిశ్రమలు నూతనయంత్ర సౌకర్యములతో పాటు, నూతన మార్గముల వెంట పెరుగుచున్నవి. వాని నారసి నేరుపుతో జరుపుకొనుచు ఎల్ల దేశములవారును ఒకళ్లను మించి యొకళ్లుగా ముందుకు వచ్చుచున్నారు. ప్రపంచమంతయు ననాగరకదశయం దుండిన కాలముననే అపూర్వవిజ్ఞాన సంపన్నమై విరాజిల్లిన భారత దేశముమాత్రము కొంతకాలము నుండి అన్నింటను ఇతర దేశములకంటె చాల వెనుకబడియుండ ప్రత్యేకించి వాణిజ్యము విషయమున పేర్కొనన బనిలేదు. కాని యీ దేశమునను, తక్కిన దేశములయందువలె కాకున్నను ఇపు డిపుడు క్రొత్త క్రొత్త త్రోవల వ్యాపారములకు కొందఱు కొందఱు ప్రారంభించుచున్నారు; బ్యాంకులు, పరపతిసంఘములు మొలకలెత్తుచున్నవి. భీమాకంపెనీలు బయలుదేరుచున్నవి. వీనిని నిర్వహించుటకును, తగ్గుమొగ్గులయందు నిలువబెట్టుకొనుటకును, వీనికి సంబంధించిన లెక్కపక్కలను సరిగా వ్రాసికొనుటకును, లాభనష్టములను దెలిసి క్రమముగా లాభకరము లగునట్లుగా వానిని వృద్ధిచేసికొనుటకును, వ్యాపారజ్ఞానము, వ్యవహారజ్ఞానము చాల ముఖ్యము.

ప్రకృతము భారతీయ యువకులు చాలమంది కల విత్తమును వెచ్చించి, ఎన్నియో కష్టములకు లోగి, విద్యాలయములయందు గౌరవప్రబదుకునకు కాని యలతివిద్యను నేర్చి తమకును, తమ దేశమునకును ఉపకరింపజాలని వారయి యున్నారు. వారికి గుమాస్తా నౌకరీ సైతము దొరకుట దుర్లభము. స్వతంత్రజీవితమునకు బనికివచ్చు పారిశ్రామికవిద్యలు, వాణిజ్యవిద్య మొదలయినవానిని నేర్చుకొనుటకు గల యవకాశము భారత దేశమున అల్పమాత్రముగ గలదు. అందును వాణిజ్యజ్ఞానార్జనావకాశము అల్పాల్పము. ఇదివఱకు చెన్నపురమున ప్రభుత్వమువారి వాణిజ్యవిద్యాలయ మొక్కటి యుండెను. అదియు నిటీవల నంతరించినది. తరువాత కడచిన సంవత్సరమున నెలకొనినది. ఈ

చెన్నపురి వాణిజ్యకళాశాల. కావున నిది దక్షిణభారతదేశమున మొట్టమొదటిది.

ఈ కళాశాలను నెలకొలిపినవారు శ్రీయుతులు చావలి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు, B.A. (Hons.), A. S. A. A.; రమణలాల్ బి. షాగారును, B. Com., G.D.A., A. S. A. A.



చావలి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు రమణలాల్ బి. షా గారు

శాస్త్రిగారు గుంటూరు మండలమువారు; ఆంధ్రులు. షాగారు బొంబాయిరాష్ట్రమందలి 'బ్రోచి' మండలమువారు. ఇరువురు లండను నగరమున ఉన్నత వాణిజ్యవిద్య నార్జించినవారు; ఉత్సాహవంతులగు యువకులు. వీరే కళాశాలకు ప్రధానాచార్యులు(Principals). కళాశాల శ్రీమంతులగు పెక్కురు చెన్నపురపౌర ప్రముఖులయొక్క పోషణమున వెలసినది. ప్రభుత్వపు అక్కౌంటెన్సి డిప్లొమా బోర్డువారి అంగీకారముద్రను బడసినది. ఈ కళాశాలయందు వివిధశాఖల పెరుగుచున్న వాణిజ్యమార్గముల ననుగమించుటకు కావలసిన అన్ని రకముల విద్యలను నేర్పుట కవకాశము కలిగింపబడుచున్నది. ప్రకృతము ముప్పదియారు శాఖల శిక్షణము జరిపి విద్యార్థులను పరీక్షలకు పంపుటకు వీలు కలదు. ఈ ప్రారంభసంవత్సరమున జి. డి. ఏ. పట్టముయొక్క శిక్షాక్రమముమాత్రము ప్రారంభమయ్యెను. తొంబదిముగ్గురు ఈ పరీక్షకు చదువఁజేరినారు. వారిలో నిరువదియేడ్గురు పట్టభద్రులు. ఇరువదియేగురు ఈయేడు పరీక్షకు వెళ్లినారు. తక్కిన శాఖలు రాబోవు సంవత్సరము ప్రారంభింపబడును. పరీక్షార్థముకాక వ్యాపారపరిజ్ఞానమును వర్తకులు మున్నగువారు కూడ నీసంస్థయందు శిక్షితులయి సంపాదించుకొనవచ్చును. ఈ కళాశాలయందు తయారయి వైదేశిక పట్టములను పొందుటకుగూడ నవకాశ మున్నది. తపాలుమూలమున పాఠములను నేర్పుపద్ధతియు కలదు. దీనివలన దూరమండలముల వారికి, విద్యాభ్యాసమునకయి దీర్ఘకాలమును, బహుళమగు పట్టణవాసవ్యయమును భరింపజాలనివారికి గొప్పసౌకర్యము కలిగినది. కళాశాలనియమములు, శిక్షాక్రమము మొదలగునవి అనుకూలములుగ నున్నవి.

కళాశాలకు అనుబద్ధముయు విద్యార్థిసంఘ మొకటి కలదు. దీనికి శ్రీయుతులు

యం. చిదంబరం శెట్టియారు అధ్యక్షులు. ఈ సంఘమువలని ప్రయోజనములు పెక్కులు. వానిలో వాణిజ్యాది విషయములను గూర్చి ఆయా విషయముల నారితేరినవారొసగు బహిరంగోపన్యాసములు ప్రజాసామాన్యమునకు చాల నుపకరించునవి.

ఇట్టికళాశాలను స్థాపించిన శ్రీయుతులు శాస్త్రిగారును, షాగారును ధన్యవాదములకు అర్హులు. దేశీయులును నీకళాశాలవలన పొందదగిన విజ్ఞానమును పొంది స్వతంత్ర సుఖజీవనులయి, తన్మూలమున దేశముయొక్క ఆర్థిక సంపద నభివృద్ధికి దెచ్చి మరుగుపడిన దేశప్రతిష్ఠను మరల ప్రపంచమున చాటుదురు గాక! నవాంకురమగు నీ కళాశాలయు శీఘ్రక్రమమున శాఖోపశాఖల విస్తరిల్లి చిరకాల ప్రతిష్ఠను గనునుగాక!

*   *   *

మదరాసు రాష్ట్రీయ పరపతిసంఘము
(Madras Provincial Co-operative Union)
గ్రామపునర్నిర్మాణకార్యక్రమము

౧౯౨౮-వ సంవత్సరమున రాజమహేంద్రవరమున కూడిన పదునారవ రాష్ట్రీయసహకారమహాసభయందు తీరుమానించిన తీరుమానము ననుసరించి మదరాసు రాష్ట్రీయపరపతిసంఘమువారు మదరాసు సెంట్రలు అర్బనుబ్యాంకుయొక్కయు, జిల్లా బ్యాంకుల యొక్కయు, జిల్లా ఫెడరేషనుల యొక్కయు సాహాయ్యమున గ్రామపునర్నిర్మాణకేంద్రముల నారింటి నేరుపరిచి గ్రామాభివృద్ధి కావింప తలపెట్టిరి. అట్లే ౧. లేపాక్షి (అనంతపురముజిల్లా), ౨. మల్పనగుడి (బళ్లారిజిల్లా), ౩. గుడ్లవల్లేరు (కృష్ణాజిల్లా), ౪. ఇందుకూరుపేట (నెల్లూరుజిల్లా), ౫. ఏలూరు (సేలముజిల్లా), ౬. తిరుపాచనూరు (దక్షిణ-ఆర్కాడుజిల్లా) కేంద్రములొకదానివెంట నొకటిగా మొలకెత్తినవి. వీనిలో మూడు ౧౯౨౮-వ సంవత్సరమునను, తక్కినమూడు ౧౯౨౯-వ సంవత్సరమునను ఏరుపాటయినవి. తరువాత ౧౯౩౦-వ సంవత్సరమున రామనాథజిల్లాలోని మహారాజపురమున నొక కేంద్రము స్థాపిత మయ్యెను. మదరాసు సెంట్రలు అర్బనుబ్యాంకు నిర్వాహకత్వముక్రింద చక్కగా సాగుచుండిన ఆలమూరు (గోదావరిజిల్లా) కేంద్రముకూడను ఈసంఘము ఆధిపత్యమును బడసెను. ఈ కేంద్రములయొక్క పర్యవేక్షణమునకయి యొకప్రత్యేకసంఘ మేరుపాటు చేయబడెను. దానికి శ్రీ వి. వెంకటసుబ్బయ్యగారు కార్యదర్శి. తొలుతటి ఆరు కేంద్రములును ౧౯౨౯-వ సంవత్సరము జూలయికి తరువాతనే సరిగా పనిచేయసాగినవి. కార్యదర్శి నియమితకాలముల నాయాకేంద్రములకు పోయి యచ్చటచ్చట జరుగుచుండిన కార్యములను పరిశీలించి సూపర్‌వైజరులకు సలహాల నొసగుచుండెను. ఒక్కొక కేంద్రమునకు సహకార నియమములను దెలుపుగ్రంథములు, గ్రామొఫోను ప్లేట్లు, మ్యాజికులాంతరు మొదలయిన

యుపకరణములు, ప్రచారమున కుపకరించునవి యొనగబడెను. ౧౯౩౦-వ సంవత్సరము చివర మాసములలో వ్యాయామోపదేశకు డొకడు నియమితు డయ్యెను. ఆతడు కేంద్రముననుండి కేంద్రమునకు పోవుచు ప్రజలకు శరీరవ్యాయామముపట్ల ఆసక్తిని గలిగించుచు, స్కౌట్లను తయారుచేయుచుండెను. ఈ కేంద్రములు తలపెట్టిన కార్యములు: ౧. సహకారసమితులకు సాహాయ్య మొనరించి వాని నభివృద్ధిగావించుట; ౨. గ్రామపంచాయతీలను ఏరుపరిచి వానిని వృద్ధిపొందించుట; ౩. సహాయపరిశ్రమలను (వడుకు నేతలు, కోళ్ల పెంపకము మున్నగునవి) మిగులవ్యాప్తికి దెచ్చుట; ౪. వ్యవసాయాభివృద్ధికరము లగు ప్రయోగములను (Demonstrations) చేసిచూపుట; ౫. త్రాగుడును తగ్గించుట; ౬. గ్రంథాలయములు మున్నగువానిద్వారమున వయసు మీరిన ప్రజాసామాన్యమునకు విద్యను నేర్పుట; ౭. ప్రజలను తమకు ఉపయోగకరము లగు ఇతర కార్యములయందు పురికొల్పుట మొదలగునవి. వీనిలో పంచాయతీల యేరుపాటొకతరబడిగా నయ్యెను. ఖద్దరుఉత్పత్తి అన్ని కేంద్రములయందును సంతృప్తికరముగా నుండెను. వ్యవసాయప్రయోగములవలన కొన్నిచోట్ల కొంత ప్రయోజనము కలిగెను. త్రాగుడు తగ్గుముఖమయ్యెను. గ్రంథాలయములు, ఉపన్యాసములు, పత్రికాపఠనము మున్నగువానివలన ప్రజలకు విద్య లభించెను; కొంతకొంత విజ్ఞానము నలవడెను. దేశము నలముకొనిన రాజకీయార్థిక క్లేశము కారణముగా ఈ కేంద్రములు-అందును, కృష్ణాగోదావరిజిల్లాలలోనివి-ఎక్కువ ఫలవంతములు కాకపోయినవి. కాని కలిగిన కొంతఫలమునకును ఆయా కేంద్రముల సూపర్‌వైజరుల స్వార్థరహితమగు పరిశ్రమయే కారణము. లేపాక్షి కేంద్రము సూపర్‌వైజరు శ్రీ వి. రామచంద్రరావుగారు వారిలో ప్రత్యేకము ఇట పేరుకొనదగినవారు. వీరివలన కేవలము కేంద్రమునకు సంబంధించిన గ్రామములయందే కాక జిల్లాఅంతటను ప్రబోధము కలిగినది.

౧౯౨౮-వ సంవత్సరము జూలయి మొదలు ౧౯౩౧-వ సంవత్సరము జూను చివరవరకు పైకనిన యెనిమిది కేంద్రములను, వీని పరిపాలనమునకయి నియమింపబడిన ప్రత్యేక సంఘమును, నిర్వహించుటకు రూపాయలు ౫౪,౧౭౬-౮-౬ వ్యయమయ్యెను. ఇందు ఏలూరు (సేలము) కేంద్రమున కొకదానికే రూపాయలు ౨౨,౬౪౪-౩-౪ వెచ్చింపబడెను.

ప్రత్యేక మన్ని కేంద్రములయందును దేశకాలపరిస్థితులను, ప్రజలసహకారమును, ఆయతినిబట్టి గ్రామాభివృద్ధికొరకు వలసిన సౌకర్యములు కలిగినవి — అనగా గ్రామపంచాయతీలు, పరపతిసంఘములు స్థాపింపబడినవి. బడులు (రాత్రిబడులు, ప్రత్యేకము పంచములకు బడులు), గ్రంథాలయములు, పఠనమందిరములు మొదలయినవిద్యాసంస్థలు నెలకొల్పబడినవి. పారిశుద్ధ్యవిధానము, వైద్యసాహాయ్యము సమకూర్పబడినవి. నూలు వడు

కుట, బట్టలు నేయుట మొదలగు గృహపరిశ్రమలు అభివృద్ధికి దేబడినవి. రోడ్లు, జలాధారములు నిర్మింపబడినవి. త్రాగుడు తగ్గినది. ప్రజలయందు విజ్ఞానము వ్యాపించినది. ఇటు లీయభివృద్ధి చాలినంత కాకున్నను గ్రామపునర్నిర్మాణప్రయోజనములను చాటునది గాన ప్రశంసకు దగియున్నది.

దేశాభ్యుదయమునకు మూలకందములయిన గ్రామములు నేడు దుస్స్థితిపాలయి యున్నవి. అచ్చటి ప్రజలు అధికసంఖ్యాకులు—ఇంచుమించుగ నెల్లరు అనవచ్చును—విద్యావివేకవిదూరులయి దురభ్యాసములకు, దుస్తంత్రములకు తగులుపడి దారిద్ర్యపీడితు లయినారు. అల్పమాత్రవ్యవసాయమునకు వినియోగమగు నత్యల్పకాలమునుతప్ప తక్కిన కాలమునంతయు సోమరులయి వ్యర్థప్రసంగములతో, పరస్పరకలహములతో వెళ్లబుచ్చుచున్నారు. ఐకమత్య మనుమాట లేక ద్వేషభావమునకు పుట్టినిండ్లగుచున్నారు. పలుకుబడి, ధనముగల స్వార్థపరుల దుర్నయములకు జిక్కి—ప్రాణమానరక్షణమునకేని చాలిన అన్నవస్త్రములు లభింపక అల్లలాడుచున్నారు. ఈస్థితి మారనంతవరకు గ్రామముల యభివృద్ధిమాట గగనకుసుమము. ఇక దేశాభివృద్ధి యునట్టిదియే.

ఈదుస్స్థితిని మాన్ప బహుముఖముల ప్రయత్నములు సాగవలెను. ప్రజలయందు తొలుదొల్త సౌహార్దము, ఐకమత్యము నెలకొనవలెను. విద్య, విజ్ఞానము, అధికముగా వ్యాప్తిజెందవలెను. స్వార్థపరుల దుర్నయములడుగంటి నయమార్గము సుప్రతిష్ఠితము కావలెను. ఆర్థికవిషయములయం దయినను జాతిమతవిభేదములు నశించి సమభావము సమకూరవలెను. ప్రజాసామాన్యము స్వయంసాహాయ్యమున కలవాటుపడవలెను. ఇందన్నిటికన్న నైకమత్యముపాలు అత్యధికము. విద్యావంతులు, సంస్కారులు, శ్రీమంతులునగు ప్రజాక్షేమపరాయణులు, దేశాభివృద్ధికాములు ఏవంవిధముగ పునర్నిర్మాణసంస్కారణమును కావింపదగుదురు. ప్రభుత్వమును అపారమగు సాహాయ్యమును చేయవలయును. తన్మూలమున గ్రామములు రసఖండములు కావలెను. అపుడు నిజమయిన దేశాభివృద్ధి. అంతవరకు అది మాటమాత్రమే యగును.

'చిక్రోడసికతాన్యాయము' ననుసరించి మద్రాసు రాష్ట్రీయపరపతిసంఘమువారు చేయుచున్న ఈగ్రామపునర్నిర్మాణకార్యము క్రమవికాసమును జెంది దేశాభ్యుదయమున కుపకరించునుగాక!

* * *

కాకతీయసంచిక

ఆంధ్ర - ఐతిహాసిక పరిశోధనమండలి (Aodhra Historical Research Society) తొలుదొలుత '(శ్రీ)రాజరాజనరేంద్ర పట్టాభిషేకసంచిక', ఇటీవల 'కళింగచరిత్ర' అను చరిత్రగ్రంథములను రెంటిని ఆంధ్రమున ప్రకటించెను. త్రైమాసికపత్రిక నొకదాని నాంగ్లమున నైదారేండ్లనుండి ప్రకటించుచున్నను

ఈచరిత్ర గ్రంథముల నాంధ్రమున ప్రకటించి తన 'ఆంధ్ర'శబ్ద సాహచర్యమును కొంతవఱకయిన సార్థకము చేసికొనగలిగెను. ఆంగ్లమున ప్రకటితమగుచున్న పత్రికవలన ఆంగ్లభాషాజ్ఞానము లేని ఆంధ్రులకు చరిత్రజ్ఞానము లభింపకున్నను, ఆంగ్లభాషాభిజ్ఞులగు మండలివారికి ఆంగ్లప్రపంచమున ప్రతిష్ఠ లభింపగలదని సంతోషింపదగును. ఇపు డీమండలి కాకతీయ వర్ధంత్యుత్సవ పురస్సరముగా కాకతీయ సంచికను ప్రకటింప సంకల్పించినది. వర్ధంత్యుత్సవము ఈనెల ౨౫, ౨౬, ౨౭ తేదులందు ఓరుగల్లున జరుగనున్నది.

"శ్రీరాజరాజనరేంద్ర పట్టాభిషేక సంచిక" వలెను, "కళింగసంచిక" వలెను, "కాకతీయసంచిక" ను ప్రచురించుచున్నాము. అందు, మన దేశచరిత్రయందలి కాకతీయయుగమునుగూర్చి యిప్పటివఱకు దెలియవచ్చిన చరిత్రాంశములను సంపూర్ణముగ, మూలాధారములతో గూడ సుప్రసిద్ధులగు చారిత్రకులచే వ్రాయించి ప్రకటింతుము.

అని మండలి చెప్పుటవలన నీసంచిక గుణసంపద స్పష్టమగుచున్నది. వెనుకటి రెండుసంచికల వలెనే యీసంచికయు నాంధ్రమున ప్రకటితమయి యాంధ్రులకు చరిత్రజ్ఞాన సంపాదనమున తోడ్పడగలదు. ఈగొప్పపనికి బూనుకొనినమండలి ప్రశంసార్హము. దేశము గొప్పదనము దేశచరిత్రవలన బయలుపడును. కావున దేశీయు లెల్లరును యథాశక్తిని, ధనమును, చరిత్రవిజ్ఞానమును సమకూర్చి దేశచరిత్రప్రకటనమునకయి పాటుపడుచున్నయీ మండలికి సాహాయ్యము చేయుట యావశ్యకము.

ఈమండలివారు ప్రకటించిన 'కళింగదేశ చరిత్ర' విమర్శనము భారతి-ఈసంచికయందు ప్రకటితమయినది. విమర్శకులు చరిత్ర చతురానన బిరుదాంచితులు శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారు చరిత్రపరిశోధకులకు కొన్ని హితవచనముల నందు నుడివిరి. అవి చరిత్రపరిశోధకులకు సర్వథా సమాదరణ పాత్రములు. ప్రాచీన చరిత్రము ప్రత్యక్ష గోచరము కాదు. ఆయాకాలములకు జెందిన చరిత్రజ్ఞుల వ్రాతలు, శాసనములు, వాఙ్మయము మొదలగువానిని సూక్ష్మబుద్ధితో బరిశీలించి, ఉపలబ్ధములగు చరిత్రాంశములను సేకరించి, వానినెల్ల సమన్వయించి దేశకాల స్వభావములకు విరుద్ధములు కాని సిద్ధాంతములను నెలకొలుపవలెను. ఇంతజాగరూకతతో చేసిన సిద్ధాంతములయినను శాశ్వతముగ నిలుచునవి కావు. పునఃపరిశోధనమున నవి పరాస్తము లగుచున్నవి. ఇపుడు లభించుచున్న చరిత్రను పరికింతుమేని నిట్టి వెన్నియో చూపట్టగలవు. గట్టిసిద్ధాంతములమాట యిట్టిది కాగా బూటకపుసిద్ధాంతములమాట చెప్ప బనిలేదు. అవి పరిశోధకంమన్యులను పరిహాసపాత్రులం జేయును. అదియటుండె.

ఇట్టి చరిత్రగ్రంథముల సంపాదనమును సులభసాధ్య మయినది కాదు. సంపాదకులు ప్రాచీనాధునాతన చరిత్రవిజ్ఞానసంపద, గుణదోష వివేచనాశక్తి, నిర్వహణసామర్థ్యము మిక్కుటముగా గలిగినవారు కనీసము

ఇద్ద అయిన నుండు టానశ్యకము. వారు చరిత్రజ్ఞుల వ్యాసములను పరిశీలించి యుత్తమము లగువానిని స్వీకరించి, చరిత్ర దృష్టితో వానిపౌర్వాపర్యమును నిశ్చయించి, ఆక్రమము వెంట ప్రకటింపవలెను. ప్రకటించిన వ్యాసముల ప్రయోజనమును తమసంపాదకీయమున వివరించి పాఠకులదృష్టిని వానివంకకు త్రిప్పి వారికి మార్గదర్శకులు కావలెను. ఇంకను ఎక్కువ సమర్థు లగుదురేని తాము కొన్ని చరిత్రపరికరములను సంపాదించి ఆ సంచికయందే వ్యాసరూపమున ప్రకటింపవచ్చును. అంతకన్న నేమియు చేయకుండుట యుక్తము.

ఆంధ్ర - ఐతిహాసిక పరిశోధనమండలి కాకతీయ చరిత్రమునకు సంబంధించిన పరికరములను సంపాదించి ప్రకటింపనున్న కాకతీయ సంచిక నుత్కృష్ట చరిత్రగ్రంథముగా సమర్థు లగు సంపాదకులచేత కూడినంత త్వరలో తయారుచేయించి యాంధ్రుల హస్తముల నలంకరించి వారి కృతజ్ఞతకు పాత్రమగును గాక!

Printed and Published by C. Seshagiri Rao, B.A., at the Andhra Patrika Press, No 7, ThambuChetty St., Madra
Editor: G. Subbaramayya